వీక్షణం

VEEKSHANAM, TELUGU MONTHLY
రాజకీయార్థిక, సామాజిక మాసపత్రిక

సంపుటి : 15 సంచిక : 11 హైదరాబాద్ 196 నవంబర్ 2017 పేజీలు : 68 రు. 20

- పెరుగుతున్న విద్యార్థుల ఆత్మహత్యలు
- ఉద్దానంలో ప్రాణాలు బలిగొంటున్న కిడ్నీ వ్యాధి
- బెనారస్ యూనివర్సిటీలో పితృస్వామ్యం
- బస్తర్‌లో భూసంబంధాలు
- కుదేలవుతున్న భారత ఆర్థిక వ్యవస్థ
- అమలు కాని దళితుల భూమి హామీ
- స్పెయిన్‌లో కాటలోనియా పోరాటం

ఆర్ ఎస్ రావు స్మారక సదస్సు 2017

విద్యారంగంలో ప్రత్యామ్నాయాలు – అవగాహన, ఆచరణ


నవంబర్ 12, ఆదివారం, ఉదయం 10 నుంచి

షోయబ్ హాల్ (సుందరయ్య విజ్ఞాన కేంద్రం), బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్

ప్రఖ్యాత మార్క్సిస్టు రాజకీయార్థిక శాస్త్రవేత్త, అరుదైన ప్రజామేధావి అమరుడు ప్రొ. ఆర్ ఎస్ రావు సంస్మరణలో గత ఆరు సంవత్సరాలుగా నిరంతరాయంగా జరుగుతున్న ఆర్ ఎస్ రావు స్మారక సదస్సు ఈ సంవత్సరానికి **నవంబర్ 12, ఆదివారం ఉదయం 10 నుంచి షోయబ్ హాల్ (సుందరయ్య విజ్ఞాన కేంద్రం), బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్**లో జరుగుతుంది.

ఎప్పటిలాగనే ఈసారి సదస్సులో కూడ అమరులు ఆర్ ఎస్ రావు గారు తీవ్రంగా కృషి చేసిన, సమాజం అత్యవసరంగా ఆలోచించవలసిన రాజకీయార్థిక విషయాల మీద పత్రాలు, ఉపన్యాసాలు, చర్చలు ఉంటాయి. ఈసారి సదస్సు ప్రధాన ఇతివృత్తం **'విద్యారంగంలో ప్రత్యామ్నాయాలు – అవగాహన, ఆచరణ'**. విద్యారంగంలో, బోధనలో, శిక్షణలో ప్రత్యామ్నాయాల గురించి ఆలోచనలు, అవగాహనలు, చర్చలు ఎన్నో దశాబ్దాలుగా సాగుతున్నాయి. ఆ అవగాహనలలో కొన్నిటిని ఆచరణాత్మకంగా పరీక్షించడం కూడ జరిగింది, జరుగుతున్నది. ఈ సదస్సులో ప్రత్యామ్నాయ అవగాహనల గురించి, సోవియట్ యూనియన్‌లో, చైనాలో అమలైన ప్రత్యామ్నాయ ఆచరణల గురించి, దండకారణ్యంలో అమలవుతున్న ప్రత్యామ్నాయ ఆచరణ గురించి, దేశంలోనే వ్యవస్థలో అంతర్భాగంగానే జరిగిన, జరుగుతున్న కిశోర్ భారతి వంటి ప్రత్యామ్నాయ ఆచరణల గురించి పత్రాలు ఉంటాయి.

అందరూ ఆహ్వానితులే



భారత సామాజిక చరిత్ర

బ్రాహ్మణవాదం–మూలాలు

డా. కత్తి పద్మారావు

లోకాయత ప్రచురణలు

పేజీలు: **498**

వెల: **రు. 300**

గ్రంథాలయ ప్రతి **రు. 600**

ప్రతులకు:

కత్తి స్వర్ణకుమారి

లోకాయత ప్రచురణలు, లుంబినీ వనం,

అంబేద్కర్ కాలనీ, పొన్నూరు – 522 124.

ఫోన్ :98497 41695

email: padmaraokathi@yahoo.co.in

196 ISSN 2231-6892

వీక్షణం

రాజకీయార్థిక, సామాజిక మాసపత్రిక

నవంబర్ 2017
సంపుటి : 15
సంచిక : 11

'వీక్షణం'లో అచ్చవుతున్న రచనలలో వ్యక్తమైన అభిప్రాయాలన్నిటితో సంపాదకులకు ఏకీభావం ఉండనవసరం లేదు. 'వీక్షణం'ను నిజమైన ప్రజాపక్ష రాజకీయార్థిక, సామాజిక విశ్లేషణ వేదికగా తీర్చిదిద్దడంలో అన్నిరకాల అభిప్రాయాలకు, భిన్నాభిప్రాయాల ఛాయలకు స్థానం కల్పించాలని సంపాదక వర్గం భావిస్తోంది.

'వీక్షణం' పేరిట రచనలు, ఎం.ఓలు, చెక్కులు,డి.డి లు పంపాల్సిన చిరునామా

వీక్షణం
VEEKSHANAM
మైత్రీ రెసిడెన్సీ, 3-6-394, స్ట్రీట్ నెం. 3, హిమాయత్‌నగర్,
హైదరాబాద్ - 500 029. ఫాక్స్, ఫోన్ : 040-66843495
Email : veekshanam2003@gmail.com
www.veekshanam.wordpress.com

ప్రింటర్స్ : చరితా ఇంప్రెషన్స్
ఆజామాబాద్, హైదరాబాద్. ఫోన్ : 040 - 27678411

వీక్షణం చందా వివరాలు

	సంస్థలకు / లైబ్రరీలకు	వ్యక్తులకు
విడి ప్రతి	రు. 20	రు. 20
సంవత్సరం	రు. 240	రు. 200
మూడు సంవత్సరాలు	రు. 600	రు. 540
ఐదు సంవత్సరాలు	రు. 1000	రు. 900
పది సంవత్సరాలు	రు. 2000	రు. 1700

ఆన్‌లైన్ ఆంధ్రబ్యాంక్ ద్వారా డబ్బులు పంపేవారు బ్యాంక్ స్లిప్‌లపై 'VEEKSHANAM' అని రాసి తమ పేరు కూడా రాయాలి. వీక్షణం అకౌంట్ నెంబర్ – **013911011002175** ఆంధ్రాబ్యాంక్, గగన్‌మహల్ బ్రాంచ్, హైదరాబాద్ పేరు మీద వేయాలి. ఇతర బ్యాంకులలో వేసేవారు **ANDB 0000139** నెంబర్‌తో పాటు తమ పేరు కూడా రాసి వేయాలి.

వీక్షణం చేస్తున్న కృషి పదికాలాల పాటు కొనసాగాలనే ఆకాంక్షతో మూలనిధికి 2017 సెప్టెంబర్ నెలలో వచ్చిన విరాళాలు - షేక్ అహ్మద్, సూర్యపేట- రు. 6000 ; ఆవునూరి సమ్మయ్య, హుజూరాబాద్ - రు. 3,000; శ్రేయోభిలాషి, హైదరాబాద్ - రు. 10,000; విరించి, గుంటూరు - రు. 5000; కార్తికేయ, గుంటూరు - రు. 5000. మిత్రులకు కృతజ్ఞతలు - సం.

వీక్షణం అక్టోబర్ సంచికలో ఎన్. వేణుగోపాల్ రాసిన 'సామాజిక స్మగ్లర్లు కోమటోళ్లు' వివాదం, వ్యాసంలో ఒక కులం అంశంను చూపెట్టి ఐలయ్యను వేణుగోపాల్‌గారు వెనుకేసుకు రావడం సరైనదిగా అనిపించలేదు. ఐలయ్య ఒక కులాన్ని తక్కువచేసి మాట్లాడడం సరయినదిగా నేను భావించడం లేదు. అందులో కూడా ఆర్థికంగా వెనుకబడిన వాళ్లు ఉన్నారు. ఈ రోజు మనం ఉన్నవారు, లేనివారు అనేదాన్ని గీటురాయిగా పెట్టుకొని ఆలోచిస్తే మనకు పరిష్కారాలు లభిస్తాయని బలంగా విశ్వసిస్తున్నాను.

- వి.వి.వి. సత్యనారాయణ
మండపేట

వీక్షణం అక్టోబర్ సంచిక బాగుంది. సంఘ్‌పరివార్ దూకుడు చూస్తుంటే హిట్లర్ ఒకవేళ బతికుంటే ఠపీమని చచ్చూరుకునే వాడు. ప్రతి ఒక్కరికీ వాక్ స్వాతంత్రం ఉంటుంది. ఇది ఇతరుల వాక్ స్వాతంత్రానికి భంగం కలిగించనంత వరకు. ఏ ఒక్క మతాన్ని, కులాన్ని కించపరుస్తూ మాట్లాడడం గాని, రాయడం గాని భావ్యం కాదు. 'సామాజిక స్మగ్లర్లు కోమటోళ్లు' వివాదం కళ్లకు కట్టినట్లుగా సంపాదకులు వివరించిన తీరు బాగుంది.

చర్విత చర్వణం గౌరీలంకేశ్ హత్య చదువుతుంటే మనసు మూగ బోయింది, రోదించింది. 'వ్యక్తిగత గోప్యత హక్కు - సుప్రీంకోర్టు తీర్పు' మోడీ తలపై మోదినట్టుగా ఉంది. భక్తి ముసుగులో అరాచకాలకు పాల్పడ్డ రాం రహీం నేర సామ్రాజ్యం ఆశ్చర్య చకితుల్ని చేసింది. జనం మధ్యన పెరిగిన మృగం సాధువైపోతుంది. కాని మనిషి మృగమై పోతున్నాడు. 'జిగిరి' నవల - రాజ్యాంగ నైతికత' బాగుంది. అలాగే ఈ నేల, ఇరుగు - పొరుగు, భూగోళం నడుస్తున్న చరిత్రకు అద్దం పట్టాయి.

- బిక్కునూరి రాజేశ్వర్
పొన్కల్, నిర్మల్

వీక్షణం అక్టోబర్ సంచికలో వచ్చిన 'సామాజిక స్మగ్లర్లు కోమటోళ్లు' వివాదంలో వ్యాస రచయిత పేర్కొన్నట్లు ఐలయ్య మీద దాడిని ఖండించడమంటే ఆయన రచనలోని ప్రతి అక్షరాన్ని సమర్థించడం కాదు. భావ ప్రకటన స్వేచ్ఛను గౌరవించడం. ఆర్యవైశ్య సంఘాలు, హిందుత్వ శక్తులు ఐలయ్యపై బెదిరింపులు, దాడులు ఆపాలి. ఆయన పాత చరిత్రను నేడు అందించారు అంతే. అందరు విజ్ఞతతో ఆలోచించాలి. వ్యాస రచయితకు అభినందనలు. భారతీయ సమాజం కుల-వర్గ సమాజం. దేశంలో బడా పెట్టుబడిదారులు ఒకే 'కులం' గొడుగు కిందలేరు. సామ్రాజ్యవాద ఆధిపత్యం కింద పెట్టుబడిదారీ వర్గం ఉంటుంది. రెండింటిని విడిగా చూడకూడదు. 2017 జూన్‌న 'భూమి బుక్ ట్రస్ట్' ప్రచురించిన ప్రొ. ఐలయ్య రచన 20 పేజీల 'సామాజిక స్మగ్లర్లు కోమటోళ్లు' రెండు తెలుగు రాష్ట్రాలలో చర్చ - వివాదానికి దారితీసింది. ఒక సామాజిక వర్గంలో చెలరేగిన అసంతృప్తిని సంఘ్‌పరివార్, కొన్ని మితవాద శక్తులు ఉపయోగించుకుంటున్నాయి. ఈ చిన్న పుస్తకానికి ఉన్న శీర్షిక రెచ్చగొట్టే విధంగా ఉంది. ఒక సామాజిక వర్గంపై ద్వేషపూరితంగా రాసినట్లుంది. 'ఇప్పుడు వ్యాపార రంగంలోకి దళిత బహుజనులు వచ్చి కోమట్లను వ్యవసాయ రంగంలోకి, సైనిక రంగంలోకి పంపే ప్రక్రియ మొదలు కావాలి' అని రాశారు. ఈ నిచ్చెన మెట్ల కుల - వర్గ సమాజంలో అన్ని రంగాలలో దోపిడి ఉంటుంది. దేశ రక్షణ కొరకు ఎవ్వరూ సైన్యంలో చేరరు. జీత భత్యాలు, పెన్షన్లు ఎవరూ వదులుకోరు. ఆర్థిక దోపిడీ అవినీతికి కులం మినహాయింపు కాదు. వారి శక్తి సామర్థ్యం, రాజకీయ అండ మూలం. గుప్తధనం, అత్యధిక ఆహారం తీసుకునేవాళ్లు కోమట్లని సూత్రీకరించారు. నేడు గుప్తధనం రాజకీయ నాయకుల అడ్డ, ఎన్నికల ఖర్చులే ఉదాహరణ. కులపరమైన వివక్షత దాడులు, నరమేథం జరుగుతూనే ఉన్నాయి. ఇందులో కోమటి సామాజిక వర్గం పాత్ర ఎంత? వాణిజ్యం, వ్యాపారాలపై వైశ్యుల పెత్తనానికి కాలం చెల్లింది. ఒకే కులంలోని వ్యక్తులందరినీ దోపిడీదారులు అనడం సరికాదు. అన్ని కులాలలోనూ ఆర్థిక అసమానతలున్నాయి. ఐలయ్య విశ్లేషణ పాక్షికంగా, వర్గ-రాజ్యం పాత్రను మినహాయింపుగా జరిగింది. దీనిని సాకుగా తీసుకొని పరివార్ హిందూ మతతత్వ శక్తులు పేట్రేగిపోతున్నాయి.

- తుంపాల శ్రీరామమూర్తి
గాజువాక, విశాఖపట్నం

వీక్షణం అక్టోబర్ సంచికలో డా. ఎ. పున్నయ్య రాసిన 'తెలంగాణ భూ సర్వే - పరిశీలన' వ్యాసం సర్వే ప్రారంభ దశలోనే రాశారు. తెలంగాణలో భూ రికార్డుల అవకతవకలు, కోర్టుల్లో కేసులు అసలు ప్రభుత్వ ఉద్దేశ్యం ఏమిటి? ప్రభుత్వం ఏమేరకు భూ సమస్యను పరిష్కరిస్తుంది? అనే విషయాలను వివరంగా చర్చించారు. తెలంగాణలో యువత ఉద్యోగాల గురించి, మూసివేసిన పరిశ్రమలు తెరిపించాలని అడుగుతుంటే ప్రభుత్వం వారిని పక్కదారి పట్టించే ఉద్దేశంతో ఈ పథకాన్ని ముందుకు తెచ్చి రైతుకు పెట్టుబడిగా సంవత్సరానికి ఎనిమిది వేలు ఇవ్వాలని చూస్తోంది. టిఆర్ఎస్ ఎన్నికల్లో ఇచ్చిన రైతుల రుణ మాఫీ ఇంతవరకు అమలు చేయకుండా, రానున్న అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొనే కొత్త కొత్త పథకాలను ముందుకు తెస్తోంది. గతంలో ప్రభుత్వాలు అమలుచేసిన భూసంస్కరణలు అసలు భూమిని కదిలించకుండానే సేద్యానికి ఉపయోగపడని కొంత భూమిని పంచి చేతులు దులుపుకున్నాయి. వ్యవసాయమే జీవనాధారంగా బతుకుతున్న దళితులకు ఇస్తానన్న భూమి హామీ నెరవేర్చకుండా ప్రాజెక్టులను నిర్మిస్తే వాటి వల్ల జీవనాధారం కోల్పుతున్నదెవరు? లాభపడుతున్నదెవరు? ప్రభుత్వం ఇప్పుడు నిర్వహిస్తున్న భూ సర్వే వల్ల తెలంగాణలో భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడి సాధించుకున్న భూమికి పట్టాలిచ్చి మళ్లీ దొరల భూముల్లో దళితుల్ని కూలీలుగా మార్చే అవకాశమే ఉంది. ఎందుకంటే ఉద్యమం బలంగా లేని ఈ కాలంలో భూ సర్వే భూస్వాములకే లాభాన్ని చేకూర్చి వారిని భూస్వాములుగా నిలబెట్టే ప్రయత్నమే కొనసాగుతోంది.

- యాదగిరి
హుస్నాబాద్

అసహజ మరణాల సూచి జిల్లాల కరస్పాండెంట్లు

తెలంగాణ : ఆదిలాబాద్ - సి.ఎచ్. శ్రీమన్నారాయణ మూర్తి; ఖమ్మం - సి.ఎచ్. గిరిజ; మెదక్ - ముత్తనగారి రాజేందర్‌రెడ్డి; మహబూబ్‌నగర్ - మహమ్మద్ ఇక్బాల్;

ఆంధ్రప్రదేశ్ : అనంతపూర్ - కె. నాగేశ్వరాచారి; చిత్తూరు - పలమనేరు బాలాజి; కడప - కొండ్రాయుడు; కర్నూలు - జి.వి. సుధాకర్ రెడ్డి; తూర్పు గోదావరి - కె.ఎస్. ప్రకాష్‌రావు; శ్రీకాకుళం - ఆర్. శ్రీలత; విశాఖపట్నం - పి.వి. రమణ

(ఈ సంచికలోని హైదరాబాద్, రంగారెడ్డి, నిజామాబాద్, వరంగల్, నల్గొండ, కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, విజయనగరం, ప. గోదావరి జిల్లాల అసహజ మరణాల వివరాలు అందిస్తున్నవారు ఎస్. వెంకటేశ్)

యశ్వంత్ సిన్హా అప్రూవర్ ప్రకటన

గత మూడున్నర సంవత్సరాలుగా నరేంద్ర మోడీ నాయకత్వంలోని భాజపా – ఎన్‌డిఎ ప్రభుత్వం ఎంతగా మతోన్మాద, విద్వేష, హంతక రాజకీయాలను అమలు చేస్తున్నదో, ఆ క్రమంలో దేశ ఆర్థిక వ్యవస్థ ఎంతగా చిన్నా భిన్నమైనా, దేశంలో ప్రజా జీవితం ఎంతగా అస్తవ్యస్తమైనా నిష్పూచీగా వ్యవహరిస్తున్నదో ఇప్పటివరకూ కొందరు విమర్శకులూ రాజకీయార్థశాస్త్రవేత్తలూ మాత్రమే వివరించారు. ఇప్పుడు ఇన్ని మాటల్లో కాకపోయినా, ఈ ప్రభుత్వ ఆర్థిక విధానాలు దేశ ఆర్థిక వ్యవస్థను ధ్వంసం చేస్తున్నాయనీ, దేశ ప్రయోజనాలకు వ్యతిరేకంగా ఉన్నాయనీ భారతీయ జనతా పార్టీకే చెందిన సీనియర్ నేత యశ్వంత్ సిన్హా ప్రకటించారు. ఆయన గతంలో ఒకసారి రెండు సంవత్సరాలూ, మరొకసారి నాలుగు సంవత్సరాలూ కేంద్ర ఆర్థిక మంత్రిగా పని చేశారు గనుక ఈ విషయాల లోగుట్టు ఆయనకు ఎక్కువగానే తెలిసి ఉండాలి. పాలకవర్గ నేతగా ఆయన ప్రజల వైపు నుంచి ఆలోచించే అవకాశం ఉందని అనుకోలేము గాని, నేరంలో భాగస్వామి అయి, ఆ నేరం విచారణకు వచ్చినప్పుడు ప్రత్యర్థి పక్షానికి అనుకూలమైన, తన సహచర నేరస్తులకు వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పే అప్రూవర్ పాత్ర పోషిస్తున్నారను కోవాలి. యశ్వంత్ సిన్హా అప్రూవర్ ప్రకటనకు ఆ రకంగా చాల విలువ ఉంది.

నరేంద్ర మోడీ ప్రధానమంత్రిత్వంలో మూడున్నర సంవత్సరాలలో భారత సమాజం మతోన్మాదుల హింసా స్వైర విహారానికీ ఇష్టారాజ్యానికీ ఎంతగా వేదిక అయిందో బుద్ధిజీవులకూ, ప్రచారసాధనాల పాఠకులకూ శ్రోతలకూ వీక్షకులకూ బాగానే తెలుసు. ఈ సామాజిక కల్లోలం వెనుక నిజంగా దాగి ఉన్న రాజకీయార్థిక కోణాల పూర్తి వివరాలు ఇంకా బైట పడడం లేదు. ప్రపంచీకరణ విధానాలను అమలు చేయడంలో గత ఇరవై ఐదు సంవత్సరాల ప్రభుత్వాలన్నిటినీ మించిపోయినది భాజపా నాయకత్వంలోని నేషనల్ డెమొక్రటిక్ అలయన్స్ ప్రభుత్వం. నిజానికి రాష్ట్రీయ స్వయం సేవక సంఘ్ పుట్టుకే దేశంలో సాగుతున్న వలసవాద వ్యతిరేక ప్రజా ఉద్యమాన్ని, మత ప్రాతిపదిక మీద చీల్చి బలహీనం చేసి వలసవాదుల ప్రయోజనాలు నెరవేర్చడం. అలా పుట్టిననాటి నుంచీ వలసవాదుల తొత్తుగా పనిచేసిన సంఘ్‌కూ, సంఘ పరివారంలోని అన్ని శక్తులకూ దళారీతనం వెన్నతో పెట్టిన విద్య. దేశ వనరులను, దేశ మార్కెట్ ను సామ్రాజ్యవాదులకు అప్పగించడం, వాళ్లు విదిల్చిన ఎంగిలి మెతుకులనే మహా ప్రసాదంగా స్వీకరించడం వారు చేయదలచిన పని.

పివి నరసింహా రావు, మన్మోహన్ సింగ్‌ల నేతృత్వంలో 1991లో ప్రారంభమైన ప్రపంచీకరణ ఆర్థిక విధానాలను ఎటువంటి మినహాయింపులు లేకుండా ఆ తర్వాత వచ్చిన అన్ని ప్రభుత్వాలూ, అన్ని పార్లమెంటరీ రాజకీయ పక్షాలూ అమలు చేసినవే. కొనసాగించినవే. మరింతగా పెంచినవే. సంఘ్ పరివార్ సామ్రాజ్యవాద అనుకూల భావజాలం అందుకు సరిగ్గా సరిపోతుంది గనుక ఈ పాలనలో ప్రపంచీకరణ విధానాల అమలు మరింత పెచ్చరిల్లింది. అందువల్లనే అరుణ్ శౌరి వంటి సంఘ్ పరివార్ సిద్ధాంతకర్త కూడ మరొక అప్రూవర్ గా మారి, నరేంద్ర మోడి నాయకత్వంలో ఎన్‌డిఎ అంటే యుపిఎ కు గోమాతను జోడించడమే అని వ్యాఖ్యానించాడు. సుబ్రహ్మణ్యం స్వామి, మోహన్ గురుస్వామి వంటి ప్రస్తుత, మాజీ సంఘ్ పరివార్ సిద్ధాంతకర్తలు కూడ క్రమక్రమంగా అప్రూవర్ ప్రకటనలు చేస్తున్నారు.

ఈ నేపథ్యంలో వెలువడిన యశ్వంత్ సిన్హా వ్యాసానికి మరింత ప్రాధాన్యత ఉంది. భారత ఆర్థిక వ్యవస్థ అంతర్గత విషయాలు తెలిసినవాడిగా, ఆ ఆర్థిక వ్యవస్థ నిర్వహణ యంత్రాంగానికి ఎన్నో సంవత్సరాలు అధినాయకత్వం వహించినవాడిగా, స్వయంగా అధికారపక్ష నాయకుడిగా ఆయన వ్యాఖ్యలు ఆసక్తికరమైనవి. ప్రభుత్వపు ఆర్థిక అవకతవకలుగా ఆయన చెప్పినవన్నీ అవకతవకలు కాకపోవచ్చు. ప్రజల వైపు నుంచి చూసినప్పుడు మరింత లోతైనవీ, మరింత సుదీర్ఘ ప్రభావం వేయగలవీ, మరింత దళారీవీ అయిన చర్యలెన్నో ఉండవచ్చు. ఆయన వ్యాఖ్యలలో కొన్ని ప్రజా ప్రయోజనకరమైనవి కాకపోవచ్చు, పాలకవర్గంలో ఒక ముఠా మీద మరొక ముఠా చేస్తున్న విమర్శలే కావచ్చు. కాని పాలకవర్గం నుంచే పాలకవర్గ అసమర్థత గురించీ, ప్రజావ్యతిరేకత గురించీ ఒప్పుదల ప్రకటన రావడం ఆహ్వానించదగినది. ఈ సందర్భంగా ఈ మూడున్నర సంవత్సరాలలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రకటించిన ప్రధాన ఆర్థిక విధానాలనూ, వాటి పర్యవసానాలనూ, ప్రజావ్యతిరేకతనూ మరొకసారి గుర్తించడం అవసరం.

అసలు ఎన్నికలకు ముందే, ఎన్నికల ప్రచారంలోనే నరేంద్ర మోడీ తన మత విద్వేష, మనువాద ఎజెండాను కూడ దాచిపెట్టి ఆర్థిక ఎజెండా ప్రకటించాడు. దేశాభివృద్ధి గురించి, గుజరాత్ అభివృద్ధి నమూనాను దేశానికి విస్తరించడం గురించి, ప్రతి ఒక్కరి వికాసం గురించీ మాట్లాడాడు. ఇటువంటి మాటలు రాజకీయనాయకులందరూ మాట్లాడేవే గాని, మోడీ ప్రత్యేకంగా, నిర్దిష్టంగా తాను అధికారంలోకి రాగానే ఈ దేశ సంపన్నులు విదేశాల్లో దాచుకున్న అక్రమ నిధులన్నిటినీ దేశానికి రప్పిస్తాననీ, తద్వారా దేశ జనాభాలో ప్రతి ఒక్కరి ఖాతాలో పదిహేను లక్షల రూపాయలు జమ చేస్తాననీ వాగ్దానం చేశాడు. ఈ ఆకర్షణీయమైన ఆర్థిక వాగ్దానం మూడున్నర సంవత్సరాలు గడిచినా అంగుళం కూడ ముందుకు కదలలేదు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల లోపల బహుళ జాతి సంస్థలనూ, దేశీయ దళారీలనూ మరింతగా ఆకర్షించేందుకు, మరిన్ని రాయితీలతో మేక్ ఇన్ ఇండియా కార్యక్రమం ప్రకటించాడు. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడిని ఆకర్షించడానికి రూపొందిన ఈ కార్యక్రమంలో కొత్తదనమేమీ లేదు సరిగదా, గడిచిన మూడు సంవత్సరాలలో వేల కోట్ల డాలర్ల విదేశీ పెట్టుబడి వచ్చిందని ప్రభుత్వం గొప్పలు చెపుతున్నది గాని పెద్దగా ఉద్యోగ కల్పన జరిగిందీ లేదు, దేశ ఆర్థిక వ్యవస్థకూ, ప్రజా జీవనానికీ ఒరిగిందీ లేదు. ఆ క్రమంలోనే డిజిటల్ ఇండియా, స్టార్టప్ ఇండియా, స్మార్ట్ సిటీస్ వంటి ఆర్థిక, సాంకేతిక పథకాలు కూడ ప్రవేశపెట్టారు గాని అవేవీ కూడ అట్టడుగు ప్రజాజీవనపు సంక్షోభాన్ని తగ్గించేవేమీ కావు, ఆర్థిక జీవనాన్ని మెరుగు పరిచేవేమీ కావు. ఇక ఈ పథకాలు చాలవన్నట్టు ప్రవేశపెట్టిన పెద్ద నోట్ల రద్దు, వస్తు, సేవల పన్ను ప్రజా జీవితం మీద, ఆర్థిక వ్యవస్థ మీద పెను ఉత్పాతాలు. అవి కేవలం బహుళ జాతి సంస్థల ప్రయోజనాల కోసం, బహుళ జాతి సంస్థల కనుసన్నల్లోనే వ్యాపారమంతా సాగడం కోసం, బహుళ జాతి సంస్థల ఆదేశాల మేరకు అమలు లోకి వచ్చినవే. ఈ పరోక్ష దాసోహ కార్యక్రమాలు మాత్రమే కాక డజన్ల సార్లు దేశదేశాలు తిరిగి భారత ఆర్థిక ప్రయోజనాలను తాకట్టు పెట్టే ఎన్నో విదేశీ ఒప్పందాలు కుదుర్చుకున్న ఘనత నరేంద్ర మోడీది. అన్ని రంగాలలో కోరలు చాస్తున్న ఈ ప్రజావ్యతిరేక పాలన ప్రజల్లో ఎండగట్టే బాధ్యతను బుద్ధిజీవులు మరింతగా చేపట్టవలసి ఉంది. వీ

సంపాదకీయ వ్యాఖ్య - తెలంగాణ

జిల్లాల విభజన ప్రజలకేం ఇచ్చింది?

సరిగ్గా ఏడాది కింద అక్టోబర్ 11న తెలంగాణ ప్రభుత్వం అప్పటికి ఉన్న 10 జిల్లాలను పునర్విభజించి ముప్పై ఒక్క జిల్లాలుగా మార్చింది. పాలనను మరింతగా ప్రజల దగ్గరికి తీసుకుపోవడానికి, వికేంద్రీకరణకు, పాలనా వ్యవస్థను హేతుబద్ధంగా ప్రజలకు అందుబాటులో ఉంచేందుకు ఈ పునర్వ్యవస్థీకరణ అవసరమని ప్రభుత్వం భావించింది. కాని ఈ పునర్విభజన జరిగిన ఏడాది తర్వాత చూస్తే ప్రకటిత లక్ష్యాలేవీ పూర్తిగా అమలైనట్టు కనబడడం లేదు. పాలన ప్రజల దగ్గరికి రావడం అంటే అధికారులు కూతవేటు దూరంలో ఉండడం మాత్రమే కాదు, అధికారుల ప్రవర్తన ప్రజలకు స్నేహితులుగా, ప్రజా ప్రయోజనాలకు అనుగుణంగా ఉండడం. అధికారులు, అధికార కేంద్రాలు గతంలో ఏ వంద కిలోమీటర్ల దూరంలోనో ఉండగా, ప్రస్తుతం యాభై కిలోమీటర్లకో, ఇరవై కిలోమీటర్లకో వచ్చి ఉండవచ్చు గాని దానితో ప్రజలకు ఒరిగినదేమీ లేదు. కొత్త జిల్లాల ఏర్పాటువల్ల కొత్తగా అవసరమైన అధికారవర్గాన్ని, ఉద్యోగులను నియమించడం ఇంకా పూర్తిగా జరగకపోవడంతో చాల జిల్లాలలో ఉన్న ఉద్యోగుల మీద పనిభారం పెరగడం, ప్రజలకు అవసరమైన సేవలు అందకపోవడం యథాతథంగా ఉన్నాయి. పైగా మిగిలిన అధికారుల సంగతి అలా ఉంచి, పోలీసు అధికార కేంద్రాలు అలా దగ్గరికి రావడంవల్ల, పోలీసు నియామకాలు మాత్రం జరగడం వల్ల తెలంగాణలో పోలీసు రాజ్యం అంతకు ముందెన్నటి కన్న ఎక్కువగా పెరిగింది. ఇప్పటికీ జిల్లా కేంద్రాలు జిల్లాలలో అన్ని ప్రాంతాలకూ సమాన దూరంలో హేతుబద్ధంగా ఏమీ లేవు. జిల్లాల విస్తీర్ణం హేతుబద్ధంగా ఏమీ లేదు. పునర్విభజనకు ముందు వేరు వేరు ప్రాంతాలలో ప్రజల నుంచి వచ్చిన ఆకాంక్షలను ఎంతమాత్రం పట్టించుకోకుండా పాలకుల ఇష్టారాజ్యంగా రూపొందించిన జిల్లాల వల్ల ఆయా ప్రాంతాల ప్రజలలో ఏర్పడిన అసంతృప్తి, వైమనస్యం ఇంకా సమసిపోలేదు. అంతమాత్రమే కాదు, ప్రతి కొత్త జిల్లా కేంద్రంలోనూ రియల్ ఎస్టేట్ వ్యాపారం పెరిగిపోయి, భూముల ధరలు ఆకాశాన్నంటి, సామాన్యులకు గృహవసతి గగనకుసుమం అయ్యే పరిస్థితి వచ్చింది. ఇంతకాలం తెలంగాణ లోని ప్రధాన నగరాలలో రియల్ ఎస్టేట్ వ్యాపారంలో కోస్తా, రాయలసీమ పెట్టుబడిదారుల పైచేయి ఉండగా, ఇప్పుడు కొత్తగా తెలంగాణ రియల్ ఎస్టేట్ వ్యాపారులు, దళారులు పుట్టుకువచ్చారు. అసలు జిల్లాల పునర్వ్యవస్థీకరణ ప్రారంభం నుంచే ప్రజల అవసరాలు, ప్రయోజనాల దృష్టితో కాక, అధికార, వ్యాపార వర్గాల దృష్టి నుంచి, రాజకీయ ప్రయోజనాల దృష్టి నుంచి జరగడం వల్ల ఏడాది గడిచినా ప్రజలకు కొత్త జిల్లాలు వచ్చిన మేలు ఏమీ కనబడడం లేదు. అధికార వర్గానికి కొత్త జిల్లాలు, కొత్త సౌకర్యాలు, కొత్త హోదాలు, కొత్త అవినీతి అవకాశాలు దక్కాయి. వ్యాపార వర్గాలకు కొత్త కాంట్రాక్టులు, కొత్త దళారీ అవకాశాలు, కొత్త రియల్ ఎస్టేట్ ప్రయోజనాలు దక్కాయి. నాయకులకు కొత్త జాగీర్లు, కొత్త పాలనా ప్రాంతాలు, కొత్త అవకాశాలు దక్కాయి. పోలీసులకు మరింత జులుం చలాయించే అవకాశాలు వచ్చాయి. ఏడాది గడచినా కోరుకున్న ప్రజలకైనా, కోరుకోని ప్రజలకైనా ఏ చిన్నపాటి ప్రయోజనమైన కలిగిందా అనేది ప్రశ్నే. ఇవాళ కొనసాగుతున్న వ్యవస్థలో పాలకవర్గాలు నిజంగా ప్రజల ఆకాంక్షలకు అనుగుణమైన పని చేస్తున్నామని ప్రకటించి, అమలు చేసినా అంతిమంగా ఆ అమలు ఎలా పాలకవర్గ ప్రయోజనాలను మాత్రమే నెరవేరుస్తుందో, ఎలా ప్రజలకు నిష్ప్రయోజనకరంగా, నష్టదాయకంగా కూడ మారుతుందో ఇదే నిదర్శనం. వీ

సంపాదకీయ వ్యాఖ్య - ఆంధ్రప్రదేశ్

భిన్నాభిప్రాయంపై దమనకాండ

చంద్రబాబు నాయుడు పాలన అంటే పోలీసు రాజ్యమని, ప్రజల మీద అంతులేని దమనకాండ సాగించడమనీ ఉమ్మడిరాష్ట్రంలో ఆయన పాలనాకాలం ఎన్నో రుజువులు చూపింది. ఆ దుర్భర, నిరంకుశ, పోలీసు పాలనకు ప్రజల ప్రతిస్పందన 2004 ఎన్నికలలో ఆయన మీద సానుభూతిని మించిపోయినందువల్లనే ఆయన ఓటమిని ఎదుర్కోవలసి వచ్చింది. ఆ తర్వాత పది సంవత్సరాల అధికార నిరుద్యోగ పర్వంలో తాను మారాననీ, తప్పులు చేశానని గుర్తించాననీ అన్నారు గాని, 2014లో మళ్లీ ముఖ్యమంత్రిగా మారిన తర్వాత చేస్తున్న పనులు ఈ పశ్చాత్తాపాన్ని ప్రదర్శించడం లేదు. పాత పోలీసు రాజ్యం, పాత పోలీసు నిర్బంధకాండ, దమననీతి యథాతథంగా సాగుతున్నాయి. బహుశా రెండాకులు ఎక్కువ కూడ సాగుతున్నాయి. ప్రజాసంఘాల కార్యకర్తలనూ నాయకులనూ నిర్బంధించడం, వారి మీద అక్రమ కేసులు బనాయించడం, హంతక ముఠాలను వారి మీదికి ఉసిగొల్పడం వంటి గత పాలనాకాలంలో అలవాటైన నిర్బంధ పద్ధతులు కొనసాగుతున్నాయి. వాటితో పాటు ప్రజాసంఘాల కార్యకర్త లనూ, నాయకులనూ అవమానించే, తప్పుడు ఆరోపణలు చేసే కరపత్రాలూ బానర్లూ ఫ్లెక్సీలూ బహిరంగంగా ప్రదర్శించే కొత్త ఎత్తుగడ చంద్రబాబు మలిపాలనలో సాగుతున్నది. ప్రత్యేకించి ప్రజాసంఘాల సభల దగ్గర, నిరసన ప్రదర్శనల దగ్గర పోటీ ప్రదర్శనలు నిర్వహించడం, అభ్యంతరకరమైన బానర్లు, ఫ్లెక్సీలూ ప్రదర్శించడం గత రెండు మూడు సంవత్సరాలుగా సాగుతున్నది. విప్లవోద్యమం వల్ల బాధితులమయ్యామని చెప్పుకుంటున్న వ్యక్తులను, కిరాయికి తెచ్చిన అమాయకులను ముందు పెట్టి మఫ్టీ పోలీసులు, పాలకపక్ష కార్యకర్తలు ఈ ప్రదర్శనలు నిర్వహిస్తున్నారు. ఉద్దేశపూర్వకంగా ఇరువైపుల ప్రదర్శనకారుల మధ్య ఘర్షణ వాతావరణం సృష్టించి, ఘర్షణ జరిగితే అది సాకుగా తీసుకుని మరింత దమనకాండ సాగించడానికి యూనిఫారం పోలీసులను సిద్ధంగా ఉంచుతున్నారు. ఏడాది కింద బహిరంగ స్థలాలలో, విద్యాసంస్థలలో ఒక మహిళా సంఘం కార్యకర్త లను మావోయిస్టులుగా చిత్రిస్తూ ఇటువంటి పోస్టర్లు వేసి, విద్యాసంస్థలకు వారిని రానివ్వవద్దని కరపత్రాలు పంచి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం, పోలీసులు ఈ దమననీతిని ప్రారంభించారు. అప్పుడు నిరసన రాగా కాస్త వెనక్కి తగ్గినట్టు, బుట్టలోకి వెళ్లిన ఈ విషసర్పం మళ్లీ పడగవిప్పి కోరలు చాస్తున్నది. గతవారం రాష్ట్రవ్యాప్తంగా మళ్లీ ఇటువంటి అభ్యంతరకరమైన బానర్లు కనబడగా, ఆ సంస్థ చొరవతో ప్రజాసంఘాలు విశాఖపట్నంలో నిరసన ధర్నా నిర్వహించాయి. ఆ ధర్నా స్థలంలో మరింత ఎక్కువగా, మరింత అభ్యంతరకరమైన బానర్లు, ఫ్లెక్సీలు కట్టడం మాత్రమే కాక, పోలీసులు ఒక కిరాయి ఊరేగింపును ధర్నా శిబిరం దగ్గరికి తీసుకువచ్చారు. హాండ్ మైక్ పెట్టుకుని దుర్భాషలు ప్రారంభించారు. ఆ బానర్లను, ఫ్లెక్సీలను తొలగించడానికి ప్రయత్నించిన మహిళా సంఘ కార్యకర్తల మీద దుర్మార్గమైన దాడికి, లాఠీచార్జీకి దిగి, చివరికి వారినే అరెస్టు చేసి పోలీసు స్టేషన్ కు తరలించారు. భిన్నాభిప్రాయాలు ఉన్నవారితో వ్యవహరించవలసిన పద్ధతి ఇది కాదని ఆంధ్రప్రదేశ్ పాలకులకు చెప్పినా తలకెక్కదు. కాని ప్రజా కార్యకర్తల మీద, నిరసన కారుల మీద ఇలాగే హంతక, కిరాయి ముఠా దాడులనే కొనసాగించిన జార్ చక్రవర్తి, హిట్లర్, నిజాం వంటి పాలకులే విజయం సాధించలేదని గుర్తు చేయవలసి ఉంది. వీ


ఇప్పుడిక 'జిన్‌పింగ్ ఆలోచనా విధానం'!

అక్టోబర్ 18 నుంచి 24 వరకు బీజింగ్‌లో జరిగిన చైనా కమ్యూనిస్టు పార్టీ పందొమ్మిదవ జాతీయ మహాసభలు ప్రత్యేకంగా చైనాను అధ్యయనం చేసే పరిశీలకులకు తప్ప మిగిలిన వారికి అంత ఆసక్తినేమీ కలిగించవు. డెంగ్ సియావోపింగ్ అధికారానికి వచ్చి, మార్క్సిజానికీ విప్లవానికీ మావో నెలకొల్పిన సోషలిస్టు పంథాకూ తూట్లు పొడిచినప్పుడే చైనా కమ్యూనిస్టు పార్టీ మీద ప్రపంచ వ్యాప్తంగానే ఆసక్తి సన్నగిల్లింది. మొదట విప్లవం తోనూ తర్వాత రెండు కాళ్ల మీద నడక, పెద్ద ముందంజ వంటి వినూత్న ప్రజా అభివృద్ధి నమూనాలతోనూ, ఆ తర్వాత శ్రామికవర్గ సాంస్కృతిక విప్లవం తోనూ ప్రపంచం దృష్టిని, ప్రత్యేకంగా ప్రపంచ పీడిత ప్రజల దృష్టిని అపారంగా ఆకర్షించిన చైనా, మావో మరణం తర్వాత ఆ స్థానాన్ని కోల్పోయింది. డెంగ్ సియావోపింగ్ అధికారానికి వచ్చి ప్రవచించిన ఆర్థిక సంస్కరణలు, నాలుగు ఆధునీకరణలు, సోషలిస్ట్ మార్కెట్, చైనీయ లక్షణాల సోషలిజం, పిల్లి తెల్లదైనా నల్లదైనా ఫర్వాలేదు వంటి సిద్ధాంతా లన్నీ చైనాలో పెట్టుబడిదారీ పునరుద్ధరణకు మార్గం సిద్ధం చేశాయి. డెంగ్ ప్రారంభించిన ఈ పెట్టుబడిదారీ పునరుద్ధరణ మార్గాన్ని ఆ తర్వాతి పాలకులు కొనసాగిస్తున్నారు, మరింత వేగంగా ముందుకు తీసుకువెళ్తూ చైనాను ఒక సామ్రాజ్యవాద శక్తిగా మార్చడానికి ప్రయత్నిస్తున్నారు. దేశంలో అతి భయంకరమైన శ్రమ దోపిడీ, తీవ్రమైన అసమానతలు, దారిద్ర్యం, అతి దారుణమైన అవినీతి, అత్యంత నిర్బంధపూరితమైన పాలన కొనసాగిస్తూ అంతర్జాతీయంగా పెట్టుబడులతో దేశదేశాల్లో తన ఆర్థిక ప్రయోజనాల కోరలు చాస్తున్న చైనా పాలకులు ఇంకా ఈ పనులన్నిటినీ సోషలిజం ముసుగు కిందనే సాగిస్తున్నారు. రంగు మార్చ కుండానే దిక్కు మార్చి చాలదూరం వెళ్లి కూడ ఇంకా అదే రంగు పాట పాడుతున్నారు. ఇవాళ ఒక కొత్త సోషల్ సామ్రాజ్యవాద శక్తిగా ఎదిగిన చైనా అధికారపార్టీ జరుపుకుంటున్న మహాసభ అందువల్లనే ఎటువంటి ఆసక్తినీ రేకెత్తించడం లేదు. కాకపోతే, ఈ మహాసభ కొన్ని హాస్యాస్పదమైన అంశాలను కూడ ముందుకు తెచ్చినందువల్ల దాని గురించి ఆలోచించడం, దిగజారిన మార్క్సిజం ఎంత వికృతమవుతుందో తెలుసుకోవడానికి అవసరం. "చైనీయ లక్షణాలతో నవయుగ సోషలిజంపై జీ జిన్‌పింగ్ ఆలోచనా విధానం" ఇక నుంచి మార్గదర్శక సూత్రంగా ఉంటుందని పార్టీ ప్రణాళికలో చేర్చారు. ఇప్పటిదాకా చైనా ప్రజలు మావో సిద్ధాంతాలను ఎలా అధ్యయనం చేశారో, ఇకనుంచి జిన్‌పింగ్ ఆలోచనలను అలా అధ్యయనం చేయాలనీ, నవయుగపు సోషలిజం గురించి తెలుసుకోవాలనీ, లోతైన సంస్కరణలు కావాలనీ ఈ మహాసభలు పిలుపునిచ్చాయి. జిన్‌పింగ్ ఆలోచనావిధానం అంటే పెట్టుబడిదారీ విధానాన్ని పెట్టుబడిదారుల కన్న క్రూరంగా, అమానవీయంగా అమలు జరుపుతూనే దానికి సోషలిజం అని పేరు పెట్టడం అని షెన్‌జెన్ ప్రత్యేక ఆర్థిక మండలంలో కార్మికులు చెపుతారు. దేశవ్యాప్తంగా అభివృద్ధి పేరిట నిర్వాసితులవుతున్న ప్రజలు చెపుతారు. కమ్యూన్లను రద్దు చేసి, సొంత ఆస్తిని పునరుద్ధరించి, జపాన్ సామ్రాజ్యవాదం రోజుల్లోకీ, కొమింటాంగ్ పాలన రోజుల్లోకీ దేశాన్ని నడిపించడమే నవయుగ సోషలిజం అని రైతాంగం చెపుతుంది. సోషలిజం సాధించడం మాత్రమే కాదు, సోషలిస్టు దశ అంతటా దాన్ని పరిరక్షించుకోవడానికి శ్రామికవర్గ సాంస్కృతిక విప్లవాలు నిర్వహించడం మాత్రమే కాదు, ఎంత దృఢంగా, సక్రమంగా కార్మికవర్గ నియంతృత్వాన్ని అమలు చేయవలసి ఉంటుందో, అన్యవర్గ భావజాలాన్ని ఎట్లా పరిహరించుకోవలసి ఉంటుందో దిగజారిన చైనా చరిత్రే పెద్ద నిదర్శనం. జిన్‌పింగ్ ఆలోచనా విధానం అనేదేదైనా ఉంటే, దాన్ని అది తెలుసుకోవడానికే చదవాలి. వీ




సరిగ్గా
10 గంటల
30 నిమిషాల
41 సెకండ్లకు
ముహూర్తం బాగుంది!
అటూ ఇటూ కాకుండా
ట్రిగ్గర్ నొక్కు!


సొంత బుర్ర ఉపయోగిస్తాడా!
ఇక వాడి పని రా!




❖ **హల్లో బస్తర్** – (మనకు తెలియని భారత మావోయిస్టు ఉద్యమ కథ) – రాహుల్ పండిత, తెలుగు అనువాదం: ఆర్. శశికళ – గోస్తనీ ప్రచురణ – 150 పేజీలు, 1/8 డెమీ, వెల రు. 120, ప్రతులకు: 13-408/8, జ్యోతినగర్, ఆరిలోవ, విశాఖపట్నం-40. సెల్: 9640325923




❖ **చారాణా** – కథలు – వహీద్‌ఖాన్ – తెలంగాణ సాహితి – 96 పేజీలు, 1/8 డెమీ, వెల రు. 100, ప్రతులకు: అబ్దుల్ వహీద్ ఖాన్, ఇ.నెం. 15-120/4బి, రహత్‌నగర్ కాలనీ, నాగర్‌కర్నూల్ – 509 209; ఫోన్: 9441946909




❖ **కామ్రేడ్ మావో – ఐదు తాత్విక వ్యాసాలు** – కా. మాదాల నారాయణస్వామి మెమోరియల్ ట్రస్ట్ – 116 పేజీలు, 1/8 డెమీ, వెల రు. 75, ప్రతులకు: ప్రజాపంథా కార్యాలయం, ఇ.నెం. 2-1-716 (బి-6, ఎఫ్-4), ఎస్.వి.ఇ.ఎస్. స్కూలు ఎదురుగా, ఒ.యు. రోడ్. విజ్ఞానపురి కాలనీ, విద్యానగర్, హైదరాబాద్-44; అన్ని ప్రముఖ పుస్తక కేంద్రాల్లో



❖ **సుగమ్ బాబు 'రెక్కలు'** – సమగ్ర సంపుటం – 384 పేజీలు, 1/8 డెమీ, వెల రు. 200, ప్రతులకు: ఎం.కె. సుగమ్‌బాబు, 502, సాయితేజ ఎన్‌క్లేవ్, సూరారం క్రాస్ రోడ్స్, హైదరాబాద్ – 55; సెల్: 80966 15202 ఈమెయిల్: mksugambabu@gmail.com



❖ **చుక్కలలోకం చుట్టొద్దాం!** – పిల్లల నాటికలు – డా. అమృతలత – 126 పేజీలు, 1/8 డెమీ, వెల రు. 100



❖ **గోడలకే ప్రాణముంటే...** నాటికల సంపుటి – డా. అమృతలత–120 పేజీలు, 1/8 డెమీ, వెల రు. 100


పై రెండు ప్రతులకు: డా. అమృతలత, విజయ హైస్కూల్, ముబారక్ నగర్, నిజామాబాద్ – 503 003; ఫోన్: 08462-237887; సెల్: 9848868068




❖ **మరో ముఖం** – కవిత – డా. ఎ.వి. వీరభద్రాచారి – విబిసి పబ్లికేషన్స్ – 134 పేజీలు, 1/8 డెమీ, వెల రు. 150, ప్రతులకు: డా. ఎ.వి. వీరభద్రాచారి (రాము), ఎల్ఐజి-48/4, 3వఫేజ్, కెపిఎచ్‌బి కాలనీ, కూకట్‌పల్లి, హైదరాబాద్ – 500 072. సెల్: 9391310886




❖ **దోసిలిలో నది** – కవిత్వం – దాట్ల దేవదానం రాజు – శిరీష ప్రచురణలు – 86 పేజీలు, 1/8 డెమీ, వెల రు. 60, ప్రతులకు: దాట్ల దేవదానం రాజు, 8-1-048, 'ఉదయిని', జక్రియనగర్, యానాం – 533464; సెల్: 9440105987
ఈమెయిల్: datladeva@gmail.com



❖ **ఎనిమిదో అడుగు** – కవిత్వం – డా. కొండపల్లి నీహారిణి – కొండపల్లి వేణుగోపాలరావు ప్రచురణ – 160 పేజీలు, 1/8 డెమీ, వెల రు. 80




❖ **మాగిపొద్దు** – కవిత్వం – డా. ఉదారి నారాయణ – పాలపిట్ట బుక్స్ – 120 పేజీలు, 1/8 డెమీ, వెల రు. 70 పై రెండు ప్రతులకు: పాలపిట్ట బుక్స్, ఫ్లాట్ నం. 2, బ్లాక్-6, ఎపిఎచ్‌బి, బాగ్ లింగంపల్లి, హైదరాబాద్-44; ఫోన్: 040 27678430
ఈమెయిల్: palapittabooks@gmail.com




❖ **చందాల కేశవదాసు – జీవితము-సాహిత్యము** – కొలిపాక మధుసూదనరావు – నవచేతన పబ్లిషింగ్ హౌస్ – 48 పేజీలు, 1/8 డెమీ, వెల రు. 40




❖ **సాహితీ దీపికలు** – డా. శ్రీమతి కె. అరుణావ్యాస్ – నవచేతన పబ్లిషింగ్ హౌస్ – 62 పేజీలు, 1/8 డెమీ, వెల రు. 40




❖ **హైదరాబాదు రాష్ట్రం – భారతదేశంలో విలీనం – చారిత్రక నేపథ్యం** – కందిమళ్ల ప్రతాపరెడ్డి – నవచేతన పబ్లిషింగ్ హౌస్ – 112 పేజీలు, 1/8 డెమీ, వెల రు. 75



❖ **గోలకొండ పత్రిక** – కథలు – వివిధ రచయితల కథా సంకలనం – 1926-1935 – సేకరణ, కూర్పు: యామిజాల ఆనంద్, డా. వి.వి. వెంకటరమణ – నవచేతన పబ్లిషింగ్ హౌస్ – 252 పేజీలు, 1/8 డెమీ, వెల రు. 190



❖ **శాంతి కృష్ణమూర్తి రచనలు** – నవచేతన పబ్లిషింగ్ హౌస్ – 334 పేజీలు, 1/8 డెమీ, వెల రు. 200



❖ **తెలంగాణ సాంస్కృతిక వైభవం** – ఆచార్య ఎస్వీ రామారావు – నవచేతన పబ్లిషింగ్ హౌస్– 252 పేజీలు, 1/8 డెమీ, వెల రు.175

పై పుస్తక ప్రతులకు: నవచేతన పబ్లిషింగ్ హౌస్, గిరిప్రసాద్ భవన్, జి.ఎస్.ఐ పోస్టు, బండ్లగూడ (నాగోల్), హైదరాబాద్-500 068, తెలంగాణ
ఫోన్ : 040-24224453/54
ఈమెయిల్: navachethanaph@gmail.com

పెరుగుతున్న విద్యార్థుల ఆత్మహత్యలు

***ప్రైవేట్ సంస్థలు లాభాపేక్షతో ర్యాంకుల కొరకు విద్యార్థులపై ఒత్తిడి పెంచడంతో వారు ఆత్మహత్యలు లాంటి తీవ్ర పరిణామాలకు పాల్పడుతున్నారని అంటున్నారు* చిమ్మే జాన్ బర్నబాస్**

ఎంతో భవిష్యత్తును ఊహించుకుని, పై చదువులు చదువుకోవాలని తల్లిదండ్రులు విద్యార్థినీ విద్యార్థులను ఇంటర్మీడియట్, ఇంజనీరింగ్, మెడిసిన్ తదితర కోర్సులలో అడ్మీషన్ ఇప్పించుకుని లేదా ఖరీదుకు కొనుక్కుని చేర్పించగా, వివిధ రకాల మానసిక ఒత్తిళ్లతో విద్యార్థినీ విద్యార్థులు ఇటీవల చాలా ఎక్కువ సంఖ్యలో మరణించారు (బలవన్మరణానికి పాల్పడ్డారు). ఇందులో కళాశాల అధ్యాపకుల ఒత్తిళ్లు, తల్లిదండ్రుల ఒత్తిళ్లు లేదా ప్రేమ వ్యవహారంలో అతిగా ఆలోచించడం వల్ల తమ చదువులకు, భవిష్యత్తుకు స్వస్తి చెపుతూ బలవన్మరణానికి పాల్పడడం చాలా విచారకరం. దీనికి ప్రభుత్వం, సమాజం బాధ్యత వహించాలి. ఈ నెలలోపు దాదాపు 50 మంది విద్యార్థినీ విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడినట్లు రికార్డులు చెబుతున్నాయి. ఎందుకనగా 'ఆత్మహత్యలన్నీ హత్యలతో సమానమే' అంటూ సుప్రీంకోర్టు చాలా సందర్భాలలో వ్యాఖ్యానించింది. ఏదో ఒక రకమైన 'మానసిక సంఘర్షణ'తో ప్రతిరోజూ మనిషి అనేవాడు జీవించవలసిందే. విద్యార్థినీ విద్యార్థులపై ఒకవైపు తల్లిదండ్రులు, మరోవైపు అధ్యాపకులు, ప్రైవేట్ కళాశాలలలోనైతే గ్రేడింగ్ వ్యవస్థతో, ఔన్సర్ల తన్నులతో అనేక రకాల మానసిక హింసను నేడు యువకులు, విద్యార్థినీ విద్యార్థులు ఎదుర్కుంటున్నారు. దీనిని ఎందుకు భరించాలనే నిర్లిప్తత, నిర్వేదం, అశాంతితో, తమకు ఈ జీవితం ఇక వద్దనుకుంటూ, అర్ధాంతరంగా తమ జీవితాలను ముగించుకుంటున్నారు. ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఇది చాలా బాధాకరం. మొత్తం వ్యవస్థనే ప్రభావితం చేసే అంశం. అయితే ఇవి ప్రతిరోజూ దాదాపుగా ప్రతి జిల్లాలో ఏదో ఒక మూలన, ఏదో ఒక కారణంతో జరుగుతూ ఉండడం చేత ప్రజలు కూడా సర్వసాధారణమైన అంశంగా పరిగణించే పరిస్థితి వచ్చింది.

తల్లిదండ్రుల బాధ్యతగా ఏదో పిల్లలను మంచి మంచి స్కూళ్లలో చదివిస్తున్నామని చెప్పుకుంటూ, తమకు తాముగా గర్వపడుతూ, సంతోషిస్తూ, ఎదుటి వారిని తక్కువగా చూస్తున్నారు. (ప్రభుత్వ పాఠశాలల్లో చదివించే తల్లిదండ్రుల పట్ల చిన్నచూపు చూస్తున్నారు.) ఇది ప్రతిచోటా కనిపిస్తూ ఉంటుంది. పిల్లలను చిన్నప్పటి నుంచే నువ్వు ఇది కావాలి – అది కావాలి అంటూ అనవసరంగా వారిపై బలవంతంగా తమ మదిలోని కోర్కెలను రుద్దే ప్రయత్నం చేస్తున్నారు. 2017 అక్టోబర్ 12న ఒకే రోజు రాష్ట్రంలో 5 చోట్ల ఇంటర్మీడియట్ విద్యార్థినీ విద్యార్థులు బలవన్మరణాలకు పాల్పడడం, అది కూడా శ్రీ చైతన్య – నారాయణ (కంబైన్డ్) కళాశాలల్లోని వారే కావడం యాదృచ్ఛికమే కాదు, వాస్తవం కూడా. దీనికి ప్రధాన కారణం అక్కడి విద్యార్థినీ విద్యార్థులపై మార్కుల పేరుమీద ఒత్తిడి, వేకువ జామున 4 గంటలు మొదలు రాత్రి 10 గంటల వరకూ వారిపై చదవడం – రాయడం ఒత్తిడి తప్ప మరేమీ ఉండదు. ఉదయం నిద్రలేయని వారిని కొట్టే వ్యక్తులు ప్రత్యేకంగా ఉంటారు. తల్లిదండ్రులు కూడా ఇవన్నీ తెలిసే పంపిస్తున్నట్లు ఉంటున్నది.

16 – 17 సంవత్సరాల వయస్సు ఉన్న పిల్లవాడు అయితే ఇంజనీరు కావాలి లేదా డాక్టర్ కావాలి అనే లక్ష్యాన్ని నిర్దేశించుకుని చదవడం వేరు. ఒకవేళ అది రాకపోయినట్లయితే వేరే కోర్సులు కూడా ఉన్నాయనే ప్రత్యామ్నాయ ఆలోచనలను వారికి కలిపించడంలో అటు అధ్యాపకులు కాని, (విద్యా వ్యవస్థ కాని) ఇటు తల్లిదండ్రుల వైపు సమాజం నుంచి కాని లేకపోవడంతోనే ఈ బలవన్మరణాలు కొనసాగుతున్నాయి. అందుకు విద్యా సంస్థల యాజమాన్యాలు ప్రధానంగా బాధ్యత వహించాలి. చదువు ఇష్టంతో, ప్రేమతో, విశ్వాసంతో చదవాలి తప్ప, యాంత్రికంగా మాత్రం కాకూడదు. అసలు అందుకు పునాది విద్యార్థులకు హైస్కూలు (6వ తరగతి నుంచి 10వ తరగతి) స్థాయిలోనే ఉపాధ్యాయులు తమ మెదళ్లలో కలిగించాలి. ఇక్కడ కూడా సరియైన విధంగా విద్యార్థినీ విద్యార్థుల మెదళ్లపై ఉపాధ్యాయుల 'మార్క్' పడడం లేదు. అన్నింటికన్నా ముఖ్యంగా ఈ సమాజంలో గొప్ప వ్యక్తులు – ప్రభావ వంతులంతా ఎన్నో కష్ట నష్టాలను చవిచూసినవారేననే చేదు నిజాన్ని విద్యార్థినీ విద్యార్థులకు కలిగించడంలో విఫలమవ్వడం చేతనే ఈ బలవన్మరణాలు కొనసాగుతున్నాయి. భారత స్వాతంత్ర్యోద్యమ చరిత్ర, మానవ పరిణామ క్రమం, వివిధ రంగాలలో నిష్ణాతులైన వారి జీవిత చరిత్రలు విద్యార్థినీ విద్యార్థులకు బోధించడంలో, వారి హృదయాలను గెలుచుకోవడంలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విఫలమవుతున్నారనేది నా భావన. అసలు ఇప్పుడున్న విద్యా వ్యవస్థలో విద్యార్థులకు – ఉపాధ్యాయులకు 'మానవ స్పర్శ' (హ్యూమన్ టచ్) లేకుండా పోయింది. నూజివీడు ట్రిపుల్ ఐటిలో ఇటీవల ఇద్దరు విద్యార్థులు ర్యాగింగ్ పేరుమీద జూనియర్ విద్యార్థిని వేధించడం చేత బలవన్మరణానికి పాల్పడినట్లు అర్థమవుతున్నది. (ఇందులో ఒకరు విద్యార్థిని మరొకరు విద్యార్థి. ఇరువురు కూడా మొదటి ద్వితీయ సంవత్సరం చదువుతున్నవారే).

చనిపోతున్న విద్యార్థినీ విద్యార్థుల పట్ల ఆయా కళాశాలల యాజమాన్యాలు వ్యవహరిస్తున్న తీరు, తల్లిదండ్రులకు సమాచారం ఇస్తున్న తీరు, మృతదేహాల పట్ల వారు వ్యవహరిస్తున్న పద్ధతి ప్రజాస్వామ్య బద్ధంగా లేదు. అసలు ఈ దేశంలో సామాన్య పౌరులకు 'రాజ్యాంగ హక్కులు' అమలవుతున్నాయా? లేవా? అనేది ఈ రోజు చర్చనీయాంశం. ప్రతి సందర్భంలోను, ఏదో ఒక సంస్థలో, ఏదో ఒక విధంగా 'పౌరహక్కులు' అణిచివేతకు గురవుతున్న పరిస్థితే మనం చవి చూస్తున్నాం. చాలా అమానవీయమైన పరిస్థితులు నెలకొన్నాయి. ఈ పరిస్థితులు కఠినంగా, ఓర్పుతో ప్రతిఘటించడం తప్ప మరో మార్గం లేదు.

రాష్ట్ర వ్యాప్తంగా ఒక విద్యా సంవత్సరానికి ఈ బలవన్మరణాలు

అన్నీ కలిపి వందల సంఖ్యలో ఉంటున్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. వీటిని నియంత్రించడానికి సరైన ప్రణాళిక – ప్రజల పట్ల వ్యవహరిస్తున్న తీరు అమానవీయంగా ఉంది. నారాణయ విద్యా సంస్థల అధినేత డా. పి. నారాయణ మున్సిపల్ శాఖా మంత్రిగా ఉన్నారు. వారి వియ్యంకుడు గంటా శ్రీనివాసరావు విద్యా శాఖా మంత్రిగా ఉన్నారు. నారాయణ విద్యా సంస్థలలో జరుగుతున్న బలవన్మరణాల పట్ల చాలా కఠినంగా వ్యవహరిస్తామని, అవసరమనుకుంటే విద్యా సంస్థలను మూసివేస్తామని 2017 అక్టోబర్ 12న మీడియా సమావేశంలో బహిరంగంగా ప్రకటించారు. మరీ ఏ విద్యా సంస్థపై ఇంతవరకూ ఎలాంటి చర్యలు తీసుకున్నదీ లేదు. వారిపట్ల ఏ రకమైన చర్యలు తీసుకున్నదీ వెల్లడించలేదు. ట్రిపుల్ ఐటిలన్నీ కూడా రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యక్ష పర్యవేక్షణలో ఉండే సంస్థలే. కానీ వాటిపైన కూడా రాష్ట్ర ప్రభుత్వ నియంత్రణ ఉన్నట్లు, ర్యాగింగ్ నిరోధక చట్టం సరిగా అమలులో ఉన్నట్లు కనిపించడం లేదు. కనీస పర్యవేక్షణ కూడా లోపించినట్లున్నది. ఇది భావితరాలకు అన్యాయం చేసినట్లవుతుంది. ఎన్నో పథకాలను ప్రవేశ పెడుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కనీస చట్టాలను ప్రయోగించడంలో విఫలమవుతున్నాయి. విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నాయి.

ప్రతి చిన్న విషయానికి పోలీసులను ఉసిగొల్పుతున్న రాష్ట్ర ప్రభుత్వం విద్యా సంస్థలలో ర్యాగింగ్ నిరోధానికి గాని, విద్యార్థుల మధ్య ఘర్షణలను నివారించడానికి గాని లేదా విద్యార్థులకు – యాజమాన్యానికి ఫీజుల విషయంలో కాని, సెలవుల విషయంలో ఏదైనా ఘర్షణ జరిగినప్పుడు పోలీసులు ఏమాత్రం ఆలోచించకుండా యాజమాన్యం వైపు నిలబడడం, మాట్లాడడం, కేసులు నమోదు చేయడం జరుగుతున్నది. ఇది ఇటీవల హైదరాబాద్‌లో కూడా నారాయణ విద్యా సంస్థల విషయంలో తెలంగాణ ప్రభుత్వం కూడా ఇదే వైఖరి అవలంభించింది. విద్యా సంస్థల యాజమాన్యంపై కేసులు నమోదు చేయడానికి పోలీసులు వెనుకంజ వేస్తున్నారు.

విద్యార్థుల జీవితాలను తల్లిదండ్రులు యాజమాన్యాలకు అప్పజెప్పి, వారికి ఏమీ సంబంధం లేదన్నట్లు వ్యవహరించడం కూడా యాజమాన్యాల విశృంఖలత, వికృత చర్యలకు ఊతమిచ్చినట్లు అవుతున్నది. యాజమాన్యాలపై హత్యకేసు నమోదు చేయాలి. విద్యార్థినీ విద్యార్థుల దగ్గర బహిరంగ విచారణ చేపట్టాలి. కేవలం డబ్బే పరమార్థంగా బతికే వ్యక్తులున్న వ్యవస్థలో మనం జీవిస్తున్నాం. ప్రజలు చాలా మంది డబ్బును ప్రేమించినట్లు కుటుంబ సభ్యులను కూడా ప్రేమించడం లేదు. అందువల్ల మేం ఏం చేసినా చెల్లుతుందనే స్థితిలో యాజమాన్యాలు ఉన్నాయి. అందులో కూడా బలమైన విద్యార్థి ఉద్యమం కొరవడింది.

విద్యార్థినీ విద్యార్థుల మానసిక పరిస్థితిని బలోపేతం చేసే దిశగా కొనసాగడం లేదు. కేవలం మార్కులు సాధించిపెట్టే యంత్రాలుగా వారిని తయారు చేస్తున్నారు. అంతే కాకుండా వారిలో ఒకరిపట్ల మరొకరికి సోదర భావం కన్నా విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా పోటీ తత్వాన్ని పెంచి పోషిస్తున్నారు. విద్యా విధానం ప్రజాస్వామ్య బద్ధంగా, విద్యార్థినీ విద్యార్థులను తీర్చిదిద్దే క్రమంలో వారిలో ఆత్మవిశ్వాసాన్ని, మానసిక స్థైర్యాన్ని పెంచే విధంగా ఉండడం లేదు. అందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఆ దిశగా ప్రయత్నించడం లేదు. కొఠారి కమిషన్ సిఫారసులు ఎంతవరకు అమలవుతున్నాయో అందరికీ తెలిసిన విషయమే. మొత్తం పాఠశాలలను పిట్టల గూళ్లలాగా, కోళ్ల ఫామ్‌ల మాదిరిగా మార్చివేసి, విద్యార్థులలో మానసిక ప్రవర్తన, మానసిక స్థైర్యాన్ని తీసుకొని రావడం చాలా కష్టం. జరుగుతున్న ఆత్మహత్యలకు రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించి, యాజమాన్యాలపై సెక్షన్ 306 ఐపిసి (306) (ఆత్మహత్యకు ప్రేరేపించబడడం – హత్య కేసుతో సమానం) నమోదు చేయాలి. వారిపై ప్రత్యేక కోర్టుల ద్వారా విచారణ జరిపి శిక్షించాలి. లేనిచో ఆత్మహత్యలు ఇదే విధంగా కొనసాగితే రాజ్యాంగ విలువలు – ప్రమాణాలు అన్నీ గాలిలో కలిసినట్లే అవుతుంది. అంతే కాకుండా ఆత్మహత్యలకు పాల్పడే విద్యార్థినీ విద్యార్థులంతా పేద, మధ్యతరగతి వర్గానికి చెందినవారే ఎక్కువగా ఉంటున్నారు. 'ఎద్దు ఏడ్చిన సేద్యం' రాణించదన్నట్లుగా ఆత్మహత్యలతో కూడిన విద్యా వ్యవస్థ కూడా అదే విధమైన పరోభివృద్ధే సాధిస్తుంది. ఒకవైపు ప్రతిభా అవార్డ్‌లు ఇస్తున్న ప్రభుత్వం, విద్యా సంస్థలలో ఆత్మహత్యలకు దారి తీస్తున్న పరిస్థితుల పైన, ఒత్తిళ్ల పైన ఎందుకు అధ్యయనం చేయడం లేదు. అందుకు అదే విద్యా సంస్థల అధికారులు కాకుండా న్యాయమూర్తుల చేత బహిరంగ విచారణ చేపడితే మరికొన్ని విషయాలు బయటపడే అవకాశం లేకపోలేదు.

నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటి యాక్ట్ 1987 ద్వారా జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ న్యాయమూర్తులు విద్యా సంస్థలను సందర్శించి, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించవచ్చు. విద్యార్థినీ విద్యార్థులను, ఉపాధ్యాయులను అధ్యాపకులను మార్గనిర్దేశం చేయవచ్చును. విద్యా సంస్థలు కూడా 'న్యాయ సేవాధికార సంస్థ' ద్వారా లభించే అన్ని సేవలను సద్వినియోగపరుచుకోవాలి. విద్యార్థులు కూడా తమకు జరుగుతున్న అన్యాయాలను న్యాయమూర్తులకు రాత మూలకంగా తెలియజేయడం ద్వారా సమస్యను పరిష్కరించుకోవచ్చు. అన్ని సేవలూ ఉచితంగానే లభిస్తాయి. ఎన్ఎఎల్ఎస్ఎ ప్రకారం ఉచిత న్యాయ సహాయానికి పేద, మధ్యతరగతి ప్రజలు, మహిళలు అందరూ అర్హులే.

రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం కూడా జరుగుతున్న ఆత్మహత్యలపై సుమోటొ కింద కేసు నమోదు చేసుకొని, విద్యా సంస్థల అధికారులను శిక్షించాలి. వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. దీనికొరకు ప్రజాస్వామిక వాదులంతా కృషి చేయాలి. ప్రైవేట్ విద్యా సంస్థల దోపిడీ చర్యలను అరికట్టడానికి, విద్యార్థినీ విద్యార్థులపై జరుగుతున్న ఒత్తిళ్లకు వ్యతిరేకంగా పోరాటం చేయాలి. ఏ సమస్యకైనా పోరాటంతోనే పరిష్కారం కనుగొనాలి. ఆత్మహత్యలను నివారించే క్రమంలో 'బతికి సాధించాలనే' విషయాన్ని విద్యార్థినీ విద్యార్థులకు తెలియజేయాలి. రాజ్యాంగం కల్పిస్తున్న ఆర్టికల్ 21 'జీవించే హక్కు' ప్రాధాన్యతను నొక్కి చెప్పాలి.

(రచయిత న్యాయవాది, ఒపిడిఆర్ రాష్ట్ర కమిటీ సభ్యుడు) వీ

పి. నాగభూషణం గారి స్మృతిలో

వీక్షణం కలకాలం కొనసాగాలని తలుస్తూ...

– ఎల్. లక్ష్మీకాంతమ్మ

విద్యార్థుల మెడకు కార్పొరేట్ చదువుల ఉచ్చు

***పాలకులు విద్యను వ్యాపార సరుకుగా మార్చడం విద్యార్థుల ప్రాణాల మీదికి వచ్చిందనీ, ప్రభుత్వం కామన్ స్కూల్ విధానాన్ని అమలు పర్చడమే ఈ సమస్యకు పరిష్కారమనీ అంటున్నారు* షేక్ కరిముల్లా**

'పిల్లలు ఒక సమాజం
వారు ఒక కుటుంబ సంపద కాదు
ఈ ప్రపంచం వెలగించవలసిన విద్యా దీపాలు'

మేరీ రాబిన్‌సన్, బాలల హక్కుల కార్యకర్త.

'సారీ మమ్మీ... సారీ డాడీ... ఐ మిస్‌యు సోమచ్... బై సన్నీ... బై అక్కా.. బాగా చదివి నాన్నకు మంచిపేరు తీసుకురండి... నాకోసం వెతకొద్దు ప్లీజ్... వేస్ట్ నారాయణ కాలేజ్... క్లోజ్ ది నారాయణ కాలేజ్... నారాయణ కాలేజ్ కిల్లింగ్ ద స్టూడెంట్స్ టు రీడ్... సో ప్లీజ్ హెల్ప్ ద స్టూడెంట్స్ ఫ్రం నారాయణ కాలేజ్. దే ఆర్ సఫరింగ్ ఇన్ దిస్ కాలేజ్, హాస్టల్స్... సారీ మమ్మీ డాడి'.

ఇది హైదరాబాద్ నారాయణ కాలేజీలో చదువుతూ తాజాగా అదృశ్యమైన విద్యార్థిని సాయి ప్రజ్వల వేదన. కార్పొరేట్ కాలేజీల ఒత్తిడికి తట్టుకోలేక ఇంటర్ విద్యార్థులు ఎలా రాలిపోతున్నారో ప్రత్యక్ష నిదర్శనం ఈ లేఖ. ఈ మూడేళ్లలో ఏకంగా 60 మంది విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడడం నారాయణ, శ్రీ చైతన్య తదితర కార్పొరేట్ కాలేజీలలో నెలకొన్న తీవ్ర ఒత్తిళ్లను స్పష్టం చేస్తుంది. ఒక్క వారం పది రోజుల వ్యవధిలోనే 8 మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. గడిచిన మూడేళ్లలో ఒక ఏపి లోనే 60 మంది ఇంటర్ విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నా ప్రభుత్వంలో చలనం లేదు. కార్పొరేట్ కాలేజీల అధిపతులు ఎన్నికలలో పార్టీలకు ఆర్థిక సహాయం చేయడం, ప్రభుత్వంలో క్యాబినేట్ మంత్రుల హోదాలో ఉండడంతో ఈ కాలేజీలకు ప్రభుత్వ పూర్తి సహకారం ఉండడంతో పరిస్థితి ఇంతగా దిగజారడానికి కారణం. విచారణల పేరుతో కాలయాపన తప్ప శిక్షలు పడ్డ జాడలేదు. నిజానికి ఇవి ఆత్మహత్యలు కావు. కార్పొరేట్ యాజమాన్యాలు చేసిన హత్యలని విద్యార్థుల తల్లి దండ్రులు ఘోషిస్తున్నా పాలకుల్లో చలనం లేదు. పైగా రైతాంగ ఆత్మహత్యలకు తప్పుడు కారణాలు చూపినట్లుగానే విద్యార్థుల ఆత్మహత్యల విషయంలోనూ ప్రభుత్వాలు అసత్య ప్రచారం సాగిస్తున్నాయి. విద్యార్థుల బలవన్మరణాలకు ప్రేమ వైఫల్యాలు, కుటుంబ సమస్యలని చెప్పి సమస్యను పక్కదారి పట్టిస్తున్నాయి.

ఎన్నికల్లో కార్పొరేట్ సంస్థలు ఇచ్చే నిధులతో గద్దెనెక్కిన ప్రభుత్వాలు వాటి ప్రయోజనాలను కాపాడడానికి ప్రయత్నిస్తాయి తప్ప కనీస చర్యలు కూడా తీసుకోవడం లేదు. ఫలితంగా కార్పొరేట్ కాలేజీల్లో విద్యార్థుల బలవన్మరణాలు నిత్యకృత్యంగా మారాయి. జాతీయ నేర గణాంక బ్యూరో నివేదిక ప్రకారం విద్యార్థుల ఆత్మహత్యల్లో ఆంధ్రప్రదేశ్ రెండో స్థానంలో ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో కూడా విజయవాడ, గుంటూరు, కడప, నంద్యాల, నెల్లూరు, తిరుపతి వంటి చోట్ల ఎక్కువగా విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఒక్క విజయవాడ నగర పరిధిలోనే ఏటా 700 నుంచి 1000 మంది వరకు విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. 2012లో ఆంధ్రాలో 6000 మంది, 2013లో 8,400 మంది, 2014లో 8,100 మంది బలవన్మరణాలకు పాల్పడ్డారు. 2017లో ఇప్పటి వరకు 5 వేల మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారు. ఇటీవల కాలంలో ఆంధ్రప్రదేశ్‌లో సగటున రోజుకు 28 మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుని తనువు చాలిస్తున్నారు. అంటే ఇంతకంటే విషాదం ఏముంటుంది. ఈ ఆత్మహత్యలు చాలా వరకు నారాయణ, శ్రీ చైతన్య కళాశాలల్లోనే సంభవిస్తున్నాయని లెక్కలు చెబుతున్నాయి.

ఈ కార్పొరేట్ కాలేజీలలో విద్యార్థుల ఆత్మహత్యలు రోజు రోజుకు పెరిగిపోవడానికి ప్రధాన కారణం భరించలేనంత ఒత్తిడి. ఈ కాలేజీలు పక్కా విద్యా వ్యాపార సంస్థలు వీరికి లాభం, ధన దాహం తప్ప మరే ఇతర విలువలు ఉండవు. ఇవి విద్యా సంస్థలు కానే కావు. ఇక్కడ బోధించేది విద్యకాదు. కాసుల కక్కుర్తితో ఇరుకు గదుల్లో విద్యార్థులను కుక్కుతారు. ఇద్దరు లేదా ముగ్గురు మాత్రమే సరిపోయే హాస్టల్ గదుల్లో ఏకంగా 8 నుంచి 10 మంది ఉంటారు. కార్పొరేట్ కాలేజీల్లో ఒక్కో క్యాంపస్‌లో ఇరుకిరుకు గదుల్లో 2,500 మంది నుంచి 3,000 వరకు విద్యార్థులు ఉంటున్నారు. ఏదో కొద్ది మంది విద్యా బోధకులతోనే ఈ వేలాది మంది పిల్లలకు బోధన చేయిస్తున్నారు. మరోవైపు నిబంధనల ప్రకారం ఒక్కో విద్యార్థి నుంచి ఏడాదికి ట్యూషన్ ఫీజు కింద రు. 2,800 మాత్రమే వసూలు చేయాల్సి ఉండగా, రు. 40,000 నుంచి రు. లక్ష వరకు గుంజుతున్నారు. హాస్టల్‌లో ఉంటే దీనికి మరో లక్ష రూపాయలు అదనం. ఇంతింత ఫీజులు వసూలు చేసినా కనీసం నివాసానికి వీలులేని, గాలి వెలుతురు రాని అపార్ట్‌మెంట్ గదుల్లో అపరిశుభ్ర వాతావరణంలో విద్యార్థులు మగ్గిపోతున్నారు. ఇదంతా ఇంటర్ బోర్డుకు తెలిసినా ఏమీ చేయలేని స్థితి. స్వయంగా నారాయణ విద్యా సంస్థల అధిపతి నారాయణ క్యాబినెట్ మంత్రిగా ఉండగా, ఆయన వియ్యంకుడు గంటా శ్రీనివాసరావు విద్యాశాఖా మంత్రిగా ఉన్నారు. కాబట్టి ఈ కార్పొరేట్ సంస్థలు ఆడిందే ఆట, పాడిందే పాట.

రాష్ట్రంలో 3,500 వరకు జూనియర్ కాలేజీలు ఉండగా, ఇందులో 525 మాత్రమే ప్రభుత్వ కాలేజీలు. తక్కిన కాలేజీలన్నీ కార్పొరేట్, ప్రైవేట్ యాజమాన్యాలవే. ప్రభుత్వ కాలేజీల్లో 3 లక్షల మంది, ప్రైవేట్ కాలేజీల్లో 7 లక్షల మంది చదువుతున్నారు. ఇంటర్మీడియట్ బోర్డులో

ఈ కార్పొరేట్ కాలేజీలదే పెత్తనంగా మారింది. 10వ తరగతి వరకు స్వేచ్ఛగా ఆట పాటలతో చదివిన విద్యార్థులు, ఒక్క సారిగా ఈ బందిఖానాలో పడడంతో బెంబేలెత్తిపోతున్నారు. పోటీ పరీక్షలంటూ తీవ్ర ఒత్తిడికి లోనవుతున్నారు. కార్పొరేట్ కాలేజీల్లో రోజువారి, వారాంతపు పరీక్షలు నిర్వహిస్తూ, అందులో వచ్చే మార్పుల ఆధారంగా గ్రేడ్లు ఇచ్చి రకరకాల పేర్లు పెట్టి సెక్షన్లలోకి మార్పులు చేస్తున్నారు. ఒక వారం ఒక సెక్షన్లో ఉంటే మరో వారం మరో సెక్షన్లోకి మారుస్తారు. దీంతో బోధకులు మారుతారు, పాఠ్యాంశాలు కూడా మారిపోతూ ఉంటాయి. దీంతో విద్యార్థులు తీవ్ర గందరగోళానికి గురౌతున్నారు. ఈ చదువుల ఒత్తిడితో దొరికిన కొద్ది సమయంలోనే కాలకృత్యాలు తీర్చుకోవలసిన దుర్గతిలో విద్యార్థులుంటున్నారు. ఉదయం 4 గంటల నుంచి క్యూలు. కాలకృత్యాలు కూడా పూర్తి చేసుకోలేని స్థితిలో విద్యార్థులుంటున్నారు. ఇక హాస్టళ్లలో అందించే ఆహారం చాలా నాసిరకం. ప్రశ్నించిన విద్యార్థులకు 'తింటానికి వచ్చావా?' అంటూ చెంప దెబ్బలే సమాధానం. ఇక ఉదయం 5 గంటల నుంచి మొదలయ్యే విద్యార్థుల దినచర్య రాత్రి 11 గంటల వరకు చదువు పేరుతో రుద్దుడు కార్యక్రమం ఉంటుంది. ఆదివారాలు, పండుగలు లాంటి సెలవు రోజుల్లో కూడా స్టడీ అవర్లు, క్లాసులు అంటూ ఒకటే రుబ్బుడు. విద్యార్థులను మనుషులుగా చూసే ధోరణి మారి మర మనుషులుగా చూస్తారు. ఆట పాట ఊసే ఉండదు. ఇలా విద్యార్థులను పీల్చి పిప్పిచేసే కర్మాగారాలుగా ఈ కార్పొరేట్ కాలేజీలు మారి పోతున్నాయి. దీంతో తీవ్ర మానసిక ఒత్తిడికి గురౌతున్న విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. నేరాలు చేసి శిక్షలు పడిన ఖైదీలకు కూడా కొన్ని హక్కులుంటాయి. కానీ ఈ పిల్లలకు ఏ హక్కులుండవు. ఇలా బాల్యం బందీఖానా అయ్యింది.

రేపటి బంగారు భవిష్యత్తు అనే ఒక ఊహాజనిత కలలు కంటూ డాక్టర్లు, ఇంజనీర్లు, సాఫ్ట్‌వేర్లు, కలెక్టర్లు అయిపోవాలంటూ పిల్లల ఇష్టా ఇష్టాలతో సంబంధం లేకుండా లక్షలు కుమ్మరించి మరీ తల్లిదండ్రులు పశువుల్ని తోలుకొని వచ్చినట్లు పిల్లల్ని తీసుకొచ్చి ఈ బందిఖానాలలో చేర్పిస్తారు. ఈ పిచ్చి గ్రామీణ అమాయక తల్లిదండ్రులకే కాదు, చదువుకుని ఉద్యోగాలు చేస్తున్నవారు, విద్యా వ్యవస్థ పట్ల కొద్దో గొప్పో అవగాహన ఉన్న ఉపాధ్యాయులు కూడా తమ పిల్లలను ఈ మరణాలయాల్లో చేర్చడం గమనార్హం. ఆర్థిక స్థితి ఉన్నా లేకున్నా ఇల్లు గుల్లచేసుకుని మరి అప్పులు చేసైనా, అనైతికంగానైనా ధనం అర్జించి ఈ బాయిలర్ కోళ్ల ఫారాలలో' చేరుస్తున్నారు. పిల్లల్ని ఐఐటీయన్లు, డాక్టర్లుగా, సాఫ్ట్‌వేర్లుగా ఊహించుకుంటూ మురిసిపోతున్నారంటే ఇంతకంటే అమాయకత్వం ఏముంటుంది. ఇక పిల్లలతో కలిసే అవకాశం ఉండే ఆదివారాలు వస్తే ఈ 'కోళ్ల ఫారాలు' ఉండే పట్టణ ప్రాంతాలకు ఉదయం నుంచే గుంపులు గుంపులుగా చేతి సంచుల్లో తినుబండరాలతో అమాయక తల్లిదండ్రులు చేరుకుంటారు. ఇలా వచ్చిన తల్లిదండ్రుల వైపు పిల్లలు బెంగతో చూడడం, బెదురు బెదురుగా ఇక్కడి నుండి తీసుకెళ్లమని ఏడవడం, బిక్క మొఖాలు పెట్టడం లాంటి దృశ్యాలు అక్కడ చోటు చేసుకుంటాయి. ఆ సందర్భంలో తల్లిదండ్రులు బాధపడుతూనే పిల్లలను బుజ్జగించి, లాలించి, బాగా చదువుకోవాలని మాత్రం గట్టిగా చెప్పి వెనుదిరిగే దృశ్యాలు జైళ్లలో ఖైదీలు ఆత్మీయులను కలిసే 'ములాఖత్' లా ఉంటాయి. అల్లారు ముద్దుగా పెంచుకునే మన పిల్లలు అక్కడ ఉండలేమని చెప్పినా జైళ్లకంటే ఘోరమైన ఈ కార్పొరేట్ కాలేజీల్లో వదలి రావడం ఎంత బాధాకరమో ఒక్కసారి ఆలోచించండి.

నేటి ప్రపంచీకరణ యుగంలో ఇలా మంచి విద్య అనే పేరుతో తల్లిదండ్రులు పిల్లల్ని చిన్ననాటి నుంచి వదిలించుకోవడం ఓ ఫ్యాషన్‌గా మారింది. తల్లిదండ్రుల ప్రేమకు, ఆత్మీయతకు దూరమైన పిల్లలు సామాజిక వైరుధ్యాలను అవగాహన చేసుకోలేరు. ప్రకృతిని పరిశీలించ లేరు. ఒక రోబోలుగా మారి భరించలేని ఈ చదువుల ఒత్తిడికి చివరికి సమిధలై పోతున్నారు. తల్లిదండ్రులారా! ఇకనైనా ఆలోచించండి. విద్య, వైద్యంను మనం ఎందుకు కొనుగోలు చేయాలి? నిత్యం మార్కెట్‌లో కొనుక్కునే ముడిసరుకు కాదు. ఐదేళ్ల కొకసారి ఓట్లు అంటూ, కలర్‌ఫుల్‌గా, రకరకాల వేషాలు వేసుకుని మన ముందుకొచ్చే కుహన రాజకీయ నాయకులను ప్రశ్నించండి. ఓటుకు నోటు ఇచ్చాం. ఇక మనకు ప్రజలతో పనిలేదు. అనుకుంటూ మనల్ని, ప్రకృతి వనరులను దోచుకునే ఈ రాజకీయ వ్యవస్థను సమాధి చేసేదాకా ఈ పరిస్థితి ఇంతే. 1980కి ముందు విద్య పూర్తిగా ప్రభుత్వ రంగంలో ఉండేది. ఇప్పటి ప్రపంచ స్థాయి మేధావి వర్గాలు ఈ ప్రభుత్వ విద్యా రంగం నుండి వచ్చినవారే. కాబట్టి విద్య, వైద్య రంగాలు పూర్తిగా ప్రభుత్వ రంగంలోనే ఉండాలి. అప్పుడు మాత్రమే ఈ పిల్లల ఆత్మహత్యలు ఉండవు. విద్య జ్ఞానం కోసం అని మరవరాదు. జ్ఞానం మాత్రమే ఒక పరిపూర్ణ మానవుణ్ని తయారు చేస్తుంది. ఈ మానవుడు మాత్రమే మెరుగైన సమాజాన్ని నిర్మించగలడు. జ్ఞానం ఇరుకు గదుల్లో, అపార్ట్‌మెంట్లలో లభించదు. జ్ఞానం ప్రకృతిలో ఉంది. జ్ఞానం సమాజంలో ఉందని గ్రహించాలి.

ఏ దేశంలోనైనా జాతి నిర్మాణానికి విలువలు కలిగిన విద్యార్థులను తయారు చేయాలంటే మంచి విద్యా విధానం అందరికి అందుబాటులో ఉండాలి. విద్య సామాజికం. బడి ఒక వ్యవస్థ. మానవ జాతి ఇప్పటిదాకా సంపాదించిన జ్ఞానాన్ని, చరిత్ర, సంస్కృతి, సాంప్రదాయాలు, సాహిత్యం సమస్త కళలను ఒక తరం నుండి మరొక తరానికి అందించే వ్యవస్థ. అట్టహాసంగా అపార్ట్‌మెంట్లలో ఎసి గదులతో వ్యాపారం చేసేది బడి కాదు. అక్కడ బోధించేది విద్య కాదు. బడి ఒక జాతి భవిష్యత్తును తీర్చిదిద్దే అత్యున్నత వ్యవస్థ. ఆ దేశ అభివృద్ధి ప్రణాళికలు, ఆ దేశం తనకు ఎలాంటి మనుషులను కోరుకుంటున్నదో, ఎలాంటి విజ్ఞానం కావాలని కోరుకుంటున్నదో బడిని చూస్తే చాలు తెలిసిపోతుంది. అందుకే డా. డి.ఎస్. కొఠారి కమిషన్ 'రేపటి తరం నేటి తరగతి గదుల్లో రూపుదిద్దుకుంటుంది' అని వ్యాఖ్యానించింది. విద్యను చట్టబద్ధమైన విద్యా బోర్డులకు అప్పజెప్పి, ప్రభుత్వమే విద్యా రంగాన్ని నడపాలని గట్టిగా సూచించినది. ఇంత ప్రాధాన్యత గల విద్యా రంగం మొదటి నుండి నిరాదరణకు గురవుతూ నేడు సరుకుగా మారి, విద్యార్థుల ప్రాణాలను బలితీసుకుంటుంది. వీటన్నింటికి ఒక్కటే పరిష్కారం. కొఠారి కమిషన్ సూచనలను అమలు చేయాలి. కొఠారి చెప్పిన 'కామన్ స్కూల్ విద్యా విధానాన్ని అమలు చేసి, పిల్లలకు ఒక మంచి నాణ్యమైన విద్యను అందించాలి. తద్వారా ఒక మెరుగైన సమాజాన్ని నిర్మించాలి.

(రచయిత సామాజిక విశ్లేషకులు) వీ

ఉద్దానంలో ప్రాణాలు బలిగొంటున్న కిడ్నీ వ్యాధి

***ఉద్దానంలో ప్రజలు కిడ్నీ వ్యాధితో చనిపోతున్నా పాలకులు శాశ్వత పరిష్కారాలకు ప్రాధాన్యత ఇవ్వడంలేదనీ, శాశ్వత చర్యలు చేపట్టకపోతే భావితరాలే లేకుండా అయ్యే ప్రమాదం ఉందని అంటున్నారు* అన్నెపు జ్ఞానానందం**

బ్రిటిష్ సామ్రాజ్యవాదుల నుండి నేటి ఉత్తరాంధ్రేతర పెట్టుబడిదారి, దళారి వలసపాలకుల వరకు ఉత్తరాంధ్ర ప్రాంతాన్ని వివిధ రూపాల్లో దోపిడి, పీడన, అణచివేతలకు గురిచేస్తున్నారు. ఇక్కడి ప్రజలకు ఆరోగ్యం, పోషకాహారం, మౌలిక వసతులు కల్పించకుండా సంపదలు దోచుకుంటూ ప్రజల జీవించే హక్కుపై దాడి చేస్తున్నారు. ఉత్తరాంధ్రలోని సిక్కోలు జిల్లా ఉద్దానం ఒకనాటి ఉద్యానవనం. ఎందరికో బతుకు పోరాటాలు నేర్పిన ఎర్రపూల వనం. త్యాగాలకు చిరునామా. ఒక వైపు జాతీయ రహదారి, రైల్వే లైను, మరొకవైపు చల్లని సముద్రపు అలలతో కలకలలాడే శ్రమైక సౌందర్యం. వీటికి తోడు పచ్చని పాడి పంటలు, కొబ్బరి, జీడిమామిడి, పనస తోటలతో స్వచ్ఛమైన ప్రాణవాయువునిచ్చే పేదల ఊటి. నేడు ఆ ఉద్దానం పల్లెలు గుండె బరువెక్కి కన్నీరు ఇంకిపోయి శవమై నేలలో కలసిపోతున్నాయి. వలస పాలకుల నిర్లక్ష్యం, వివక్షత, ప్రజావ్యతిరేక కార్పొరేటు వైద్య, ఆరోగ్య వ్యాపార అనుకూల విధానాల ఫలితంగా రెండున్నర దశాబ్దాల నుండి ఉద్దానం ప్రజలు అతి భయంకరమైన కిడ్నీ రోగ రక్కసి కోరల్లో చిక్కి 35 వేలకు పైగా మరణించారు. ఇంకను 40 వేలకు పైగా కిడ్నీ వ్యాధి మృత్యువుతో పోరాడుతూనే ఉన్నారు. వీరు రోజుకి 3 నుండి 5 వరకు ఒక్కొక్కరు పిట్టల్లా రాలిపోతున్నారు.

2017 ఆగస్టు 12, 13, 14 తేదీలలో ఉత్తరాంధ్ర అభివృద్ధి సాధన సమితి దాని భాగస్వామ్య (సంఘాలైన సిఎల్‌సి, కెఎన్‌పిఎస్, డిటిఎఫ్, ఎఐకెఎంఎస్, ఐఎఫ్‌టియు, ఎబిఎంఎస్, పికెఎస్, పికెఎం, పిడిఎం, పిడిఎస్‌యు, అరుణోదయ, ఉద్దానం రైతాంగ కమిటీ) ప్రజాసంఘాలతో కిడ్నీ వ్యాధి ప్రభావిత ఉద్దానం ప్రాంతంలో పర్యటించాయి. దీంతో బయటి ప్రపంచానికి తెలియని నిజాలు వెలుగులోకి వచ్చాయి.

కిడ్నీ వ్యాధి తీవ్రతను మండలాల వారిగా పరిశీలిస్తే...

1) పలాస మండలంలోని గొల్లమాకన్న పల్లెలో 125 కుటుంబాలుండగా అందులో 25 మంది కిడ్నీ వ్యాధితో చనిపోయారు. ప్రతి ఇంటిలోను ముగ్గురు లేదా నలుగురు కిడ్నీ రోగులున్నారు. మొత్తం జనాభాలో 90 శాతం కిడ్నీ రోగులే. గురుదాస్‌పూర్ గ్రామంలో 40 మంది వరకు చనిపోయారు. 100 మందికి పైగా కిడ్నీ రోగులున్నారు. గడూరులో 20 మంది చనిపోయారు. 60 మందికి పైగా రోగులున్నారు. గుణపల్లి గ్రామంలో 5 వేల జనాభా ఉండగా 90 మంది కిడ్నీ వ్యాధితో మరణించారు. 500 మందికి పైగానే కిడ్నీ రోగులున్నారు. ప్రతి ఇంటికి ఒక కిడ్నీ రోగి ఉండడం గమనార్హం.

2) వజ్రపు కొత్తూరు మండలంలోని బాతుపురం గ్రామాన్ని పరిశీలించగా గ్రామ జనాభా నాలుగు వేలు ఉండగా అందులో 15 మంది చనిపోయారు. 10 శాతం కిడ్నీ రోగులున్నారు. అక్కుపల్లిలో 60 శాతం కిడ్నీ రోగులున్నారు. ఈ మండలంలో ప్రతి గ్రామంలోను కిడ్నీ రోగులున్నారు.

3) మందస మండలంలోని గ్రామాలైన పెదలింబుగాంలో 250 కుటుంబాలు ఉండగా అందులో 50 మందికి పైగా చనిపోయారు. ఒక్క ఇంటిలోనే 4గురు చనిపోయారు. ఇక్కడ 45 శాతం పైగా కిడ్నీ రోగులున్నారు. చిన్న లింబుగాంలో 15 శాతం కిడ్నీ రోగులున్నారు. లోహరిబండలో 40 మందికి పైగా చనిపోయారు. 10 శాతం మంది కిడ్నీ రోగులున్నారు. ధర్మాన చిరంజీవి అనే 10 సంవత్సరాల బాలుడు కిడ్నీ వ్యాధితో పోరాడుతున్నాడు. లోహరిబండ కొత్తూరులో 600 జనాభా ఉండగా అందులో 70 మంది చనిపోయారు. 65 శాతం మంది కిడ్నీ రోగులున్నారు. గొల్లలపాలెం, గుడ్డిబధ్ర, బంజర కేశుపురం వంటి గ్రామాల్లో పదుల సంఖ్యలో చనిపోయారు. అలాగే 10 నుండి 15 శాతం మంది కిడ్నీ రోగులున్నారు.

4) సోంపేట మండలంలోని గ్రామాలైన బారువా, గొల్లగండి, శకుల్లా పుట్టుగ వంటి గ్రామాల్లో పదుల సంఖ్యలో చనిపోయారు. వందల సంఖ్యలో కిడ్నీ రోగులున్నారు. ఈ మండలంలోని అన్ని గ్రామాల్లోను 5 శాతం నుండి 10 శాతం వరకు కిడ్నీ రోగులున్నారు.

5) కంచిలి మండలంలోని గ్రామాలను పరిశీలిస్తే.. మాణిక్యపురంలో 20 శాతం మంది, సహ్లోళపుట్టుగ పంచాయతి గ్రామాల్లో 50 శాతం, ఆర్. బెలగాం పంచాయతి గ్రామాల్లో 10 శాతం, లండాలపుట్టుగ 15 శాతం, పెద్ద శ్రీరాంపురంలో 30 శాతం, చిన్నశ్రీరాంపురంలో 30 శాతం కిడ్నీ రోగులున్నారు. సమ్మెళిపుట్టుగ గ్రామంలో 20 కుటుంబాలుండగా 18 కుటుంబాలు కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నాయి. ఆ గ్రామానికి "కిడ్నీ గ్రామం" అని పేరు పెట్టారు. బెల్లుపడ పంచాయతిలో 40 శాతం, తలతంపర పంచాయతి గ్రామంలో 25 శాతం, కొక్కిలిపుట్టుగ పంచాయతి గ్రామాల్లో 20 శాతం, ఎం.ఎస్.పల్లి పంచాయతి గ్రామాల్లో 15 శాతం కిడ్నీ రోగులున్నారు. ఈ మండలంలోని అన్ని గ్రామాల నుండి పదుల సంఖ్య నుండి వందల సంఖ్యలో ప్రజలు కిడ్నీ వ్యాధితో మరణించారు.

6) కవిటి మండలంలోని గ్రామాలను పరిశీలిస్తే.. వరక పంచాయతి గ్రామాల్లో 40 శాతం బి.గోనాపుట్టుగ పంచాయతి గ్రామాల్లో 40 శాతం 50 మందికి పైగా చనిపోయారు. 12 మంది డయాలసిస్ చేయించు కుంటున్నారు. కవిటి పంచాయతి గ్రామాల్లో 30 శాతం కిడ్నీ రోగులు ఉన్నారు. గొండ్యాల పుట్టుగలో 20 శాతం, చిన్నమిలియా పుట్టుగలో 25 శాతం మంది, బొరివంకవీధిలో 30 శాతం మంది, లోళ్లపుట్టుగలో 25 శాతం మంది, జగితి పంచాయతి గ్రామాల్లో 20 శాతం, బొరివంక

పంచాయతి గ్రామాల్లో 35 శాతం డయాలసిస్‌కు వెళ్లలేని స్థితిలో 10 శాతం ఉన్నారు. నర్తుపుట్టుగలో 30 శాతం, కుసుంపురం గ్రామంలో 12 శాతం, పెద్దబల్లిపుట్టుగ గ్రామంలో 25 శాతం, చిన్నబల్లి పుట్టుగలో 20 శాతం, శిలగాం పంచాయతి గ్రామాల్లో 30 శాతం, రాజపురం పంచాయతి గ్రామాల్లో 35 శాతం, కొత్త కొజ్జీరియా పంచాయతి గ్రామాల్లో 20 శాతం, కరాపాడు పంచాయతి గ్రామాల్లో 25 శాతం, డి. గోనాపుట్టుగ పంచాయతిలో 10 శాతం, నెలవంక పంచాయతి గ్రామాల్లో 15 శాతం, కపాసుకుద్ది పంచాయతి గ్రామాల్లో 15 శాతం మంది కిడ్నీ రోగులున్నారు.

7) ఇచ్ఛాపురం మండలంలోని గ్రామాలను పరిశీలిస్తే... తిప్పన పుట్టుగ గ్రామంలో 20 శాతం మంది, కేశుపురం, సన్యాసిపుట్టుగ గ్రామాల్లో 5 శాతం మంది కిడ్నీ రోగులున్నారు. ఇప్పటికే ఈ గ్రామాల్లో పదుల సంఖ్యలో చనిపోయారు. నీలాపుట్టుగల గ్రామంలో కిడ్నీ వ్యాధితో ముగ్గురు చనిపోయారు. ఈ గ్రామంలో 2 శాతం కిడ్నీ రోగులున్నారు. మొత్తం ఉద్దానం ప్రాంతంలోని 7 మండలాల్లో ఇప్పటికే దాదాపు 35 వేల మందికి పైగా చనిపోయారు. మరో 40 వేలకు పైగా ప్రజలు కిడ్నీ వ్యాధితో పోరాడుతున్నారనేది వివిధ సర్వేలు చెప్తున్నాయి. మీడియాలో పతాక శీర్షికన వార్తలు వస్తూనే ఉన్నాయి. అలాగే ప్రతి గ్రామం నుండి పదుల సంఖ్యలో డయాలసిస్ చేయించుకుంటున్నారు.

ఉద్దానం ప్రాంతాన్ని మొత్తం చూస్తే కిడ్నీ రోగులు 30 శాతం పైగా ఉన్నారు. ప్రపంచంలోనే కిడ్నీ వ్యాధులు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ఉద్దానం 3వ స్థానంలో ఉంది. దక్షిణాఫ్రికా శ్రీలంకలు మొదటి, రెండు స్థానాల్లో ఉన్నాయి.

కిడ్నీ వ్యాధికి కారణాలు: ప్రభుత్వ, ప్రైవేట్ వైద్యసంస్థల అధ్యయనాలు – పరిశోధనలు

ఉద్దానం ప్రాంతంలో నిత్యం పలు అధ్యయన సంస్థలు, స్థానిక జాతీయ, అంతర్జాతీయ వైద్య బృందాలు పర్యటిస్తున్నాయి. 2010 సంవత్సరంలో ఎన్‌టిఆర్ హెల్త్ యూనివర్సిటీ నేతృత్వంలో అమెరికాకు చెందిన హార్వర్డ్ యూనివర్సిటీ, ఆంధ్ర మెడికల్ కళాశాల, గీతం వర్సిటీ బృందాలు పరిశోధనలు చేశారు. ఉద్దానం నెఫ్రోపతి నివేదికలు రూపొందించాయి. 6 మండలాల పరిధిలో 129 గ్రామాల్లోని భూగర్భ జలాలు, రక్త నమూనాలు, మట్టి పరీక్షలు నిర్వహించాలని సూచించాయి. న్యూయార్క్ యూనివర్సిటీ, స్టోనీ గ్రూపు సంస్థలు కొంతమేరకు మాత్రమే పరిశోధనలు చేశాయి. 2014 సంవత్సరంలో ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐ.సి.ఎం.ఆర్) ఆధ్వర్యంలో 7 సంస్థలు పరిశోధనలు నిర్వహించాయి. 1) బాబా ఆటమిక్ రీసెర్చ్ సెంటర్, 2) హార్వర్డ్ మెడికల్ స్కూలు, 3) డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (డిఎస్‌టి), 4) హైదరాబాద్‌లోని నిమ్స్, 5) సి.సి.ఎం.బి, 6) నేషనల్ జియోఫిజికల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్, 7) ఆంధ్ర మెడికల్ కాలేజీలు నిర్వహించిన పరిశోధనలు అర్థాంతరంగా నిలిచిపోయినవి. ఉద్దానం కొబ్బరి తోటలకు వేసే క్రిమిసంహారిక మందుల వలన కిడ్నీ వ్యాధులు వస్తున్నాయని అమెరికాకు చెందిన హార్వర్డ్ యూనివర్సిటీ వారు అనుమానిస్తున్నారు. మరికొన్ని సంస్థల పరిశోధనల్లో సి, డి, చేపల కాలేయం వలన కిడ్నీ వ్యాధులు వస్తున్నాయని అంటున్నారు. అలాగే భూజలాల్లో 16 మిల్లీ గ్రాముల కంటె తక్కువ ఉండవలసిన 'సిలికాన్' అనే భారలోహం 40 మిల్లీ గ్రాముల కంటె ఎక్కువగా ఉన్నందున ఈ నీటిని వినియోగించడం వలన కిడ్నీ వ్యాధులకు గురవుతున్నారని హార్వర్డ్ యూనివర్సిటీ బృందం చెబుతుంది. ఆహారపు అలవాట్లు, వాతావరణం, మానసిక వత్తిడి, అధిక రక్తపోటు, మధుమేహం, పెయిన్ కిల్లర్స్ వాడకం వలన కిడ్నీ వ్యాధులకు కారణమంటూ 2014లో ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసిఎంఆర్) చేసిన సర్వేలో తెలిపాయి. కిడ్నీ వ్యాధికి మంచినీటికి సంబంధం లేదని జాతీయ, అంతర్జాతీయ ప్రైవేట్ అధ్యయన సంస్థలు తెలియజేస్తున్నాయి. ప్రకాశం జిల్లా చీమకుర్తిలో జరిపిన పరిశోధనల్లో అక్కడ ఉండే నీటి వనరుల్లో 'సిలికాన్' శాతం అధికంగా ఉన్నప్పటికి కిడ్నీ వ్యాధి ప్రభావం లేదన్న అంశాన్ని రాష్ట్ర గ్రామీణ నీటి సరఫరా విభాగం చీఫ్ కెమిస్ట్ ఎం.వి.ఆర్. క్రిష్ణమూర్తి ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లారు. ఆంధ్ర యూనివర్సిటీ విద్యార్థుల పరిశోధనా బృందం చేసిన పరిశోధనల్లో భూమిలోపల విషతుల్యమైన లోహాలు, ఇకోలి బ్యాక్టీరియా కారణంగా నీరు, వాతావరణం కలుషితమవుతుంది. దీని ప్రభావం ఉద్దానంలోని కొబ్బరి, జీడిమామిడి, మునగ, పనస, అరటి, మామిడి వంటి తోటలపై పడుతుంది. అలాగే నీరు ఊరిన ఏరుల్లో జీవించే మట్టలు, బొమ్మిడాలు, సవళ్లు, ఇంగిలాలు వంటి చేపలపై ప్రభావం పడుతుంది అని తమ పరిశోధనల్లో తెలియజేశారు. ఉద్దానం ప్రజల జీవనోపాధి, జీవనాధారమైన ఈ వాణిజ్య పంటలు, తమకు ఆహారమైన చేపలను శత్రువుల్లా చూపిస్తున్నారు. ఇప్పటికే సామ్రాజ్యవాద బహుళజాతి సంస్థ ఉద్దానం ప్రజల కాళ్ల కింద ఉన్న విలువైన ఖనిజాలపై కన్నువేశారు. కాబట్టి ఈ ప్రాంతాన్ని ఖాళీ చేయించడానికో లేదా కబ్జా చేయడానికో జరుగుతున్న కుట్ర అంటూ ఈ పరిశోధనపై ఉద్దానం ప్రజలు అనుమానిస్తున్నారు. అలాగే ఈ మధ్యకాంలో జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా 184 ప్రాంతాల నుండి సేకరించిన నీటి నమూనాలు పరిశీలించగా పరిమితికి మించిన మూలకాలైన సిలికా, కాడ్మియం, క్రోమియం, సీసం వంటివి ఉన్నాయి. వాటి వలన మూత్రపిండాల వ్యాధి వస్తుందని నిమ్స్ మాజీ డైరెక్టర్ ప్రముఖ న్యూరోసర్జన్ డా. రాజారెడ్డి తెలియజేశారు. తరువాత ఉద్దానం నీరు సురక్షితమేనని అందులో ఎటువంటి ప్రమాదకర మూలకాలు లేవని శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ ప్రభుత్వం తరుపున ప్రకటించాడు.

ఇటువంటి తాత్కాలిక పరిశోధనలతో ఉద్దానం ప్రజలను మరింత గందరగోళంలోకి నెట్టిపడేస్తున్నారు తప్ప కిడ్నీ వ్యాధి నిర్మూలనకు శాశ్వత చర్యలు చేపట్టడం లేదు. 2010–2011 సంవత్సరంలో హార్వర్డ్ మెడికల్ స్కూలు విశాఖలోని కె.జి. హెచ్ సంయుక్తంగా ఉద్దానం కిడ్నీ వ్యాధులపై మొదటి దశ అధ్యయనాన్ని పూర్తి చేశారు. దీనికి కేటాయించిన 25 లక్షల రూపాయలు ఖర్చు అయిపోవడంతో అధ్యయనం ఆపివేశారు. రెండు, మూడు అధ్యయనాలు పూర్తి కావాలంటే మరో 85 లక్షల నిధులు కావాలని అడిగారు. ప్రభుత్వం నిధులు కేటాయించకపోవడం వలన ఉద్దానం కిడ్నీ వ్యాధులపై అధ్యయనం నిలిపివేయవలసి వచ్చిందని ఆంధ్రప్రదేశ్ మాజీ మెడికల్ డైరెక్టర్ టీ. రవిరాజు 2013లో తెలిపాడు. శ్రీలంకలో కిడ్నీ వ్యాధులపై జరిగిన అధ్యయనాలను దృష్టిలో ఉంచుకొని ఉద్దానం కిడ్నీ వ్యాధులకు గల కారణాలు తెలియాలంటే సమగ్రమైన పూర్తిస్థాయి పరిశోధన జరపాలని ఎఅఓఖీ టీమ్‌కు నాయకత్వం వహించిన వివేకానంద్ ఝా 2014లో తెలిపాడు.

ఉత్తరాంధ్రేతర పెట్టుబడిదారీ దళారీ వలస పాలకుల నిర్లక్ష్యం:

గతంలో హార్వర్డ్ యూనివర్సిటి వారు కిడ్నీ వ్యాధి శాశ్వత నిర్మూలనకై జరిగే పరిశోధనకు 30 కోట్లు అడిగితే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు

రాలేదు. అదే రహదారుల నిర్మాణాలకు విహారయాత్రలకు, పుష్కరాలకు, పార్కులకు, స్వాముల ఆశ్రమాలకు, పాలకుల విదేశీ పర్యటనలకు, విధ్వంసకరమైన అణువిద్యుత్ కేంద్రాలకు లక్షల కోట్లు ఖర్చు చేయడానికి సిద్ధపడుతున్నారు. ఉద్దానం పర్యటనలో మంత్రి కామినేని వాటర్ ప్లాంటుకు 50 కోట్లు ఇస్తామంటున్నాడు. కిడ్నీ వ్యాధి మూలాలను శాస్త్రీయంగా శోధించకుండా వాటర్ ప్లాంటుకు 50 కోట్లు ఇస్తే ఏమి ప్రయోజనం అంటున్నారు ఉద్దానం ప్రజలు.

సంవత్సరాల తరబడి ప్రజలు పాలకులపై వత్తిడి తెస్తే అరకొర సౌకర్యాలతో సోంపేట, పలాస, టెక్కలి, శ్రీకాకుళంలో డయాలసిస్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఈ డయాలసిస్ కేంద్రాలు మృత్యువును వాయిదా వేయడానికి ఉపయోగపడుతుంది తప్ప రోగి ప్రాణాలను కాపాడేందుకు కాదు. డయాలసిస్ చేయించుకుంటున్న రోగులకు రు. 2500 పెన్షన్ ఇస్తామని పాలకపక్షం, తాము అధికారంలోకి వస్తే రు. 5000 పెన్షన్ ఇస్తామని ప్రతిపక్షం అంటుంది. ఉద్దానం కిడ్నీ వ్యాధులను రాజకీయ పార్టీలు 'ఎన్నికల ప్రచార వస్తువు'గా ఉపయోగించు కుంటూ తమ వర్గ ప్రయోజనాల కోసం కిడ్నీ బాధితులను ఓటర్లుగానే చూస్తున్నారు తప్ప "మనుషులు"గా చూడడం లేదు. ఉద్దానం ప్రాంత ప్రజల ప్రాణాలను పాలకులు గడ్డిపోచల్లా చూస్తున్నారు.

బతుకులు చితికిపోయిన ఉద్దానం కిడ్నీ బాధితుల దయనీయస్థితి

ఉద్దానం ప్రాంతం నిత్యం బంధుమిత్రుల పరామర్శలతోను, హృదయ విదారకంగా కనిపిస్తుంది. ఉద్దానంలో ఏ పల్లెను తట్టిలేపినా అక్కడ కిడ్నీ బాధితుల కన్నీటిగాథలు, బాధలు, సమస్యలు వర్ణనాతీతం. కిడ్నీ బాధితుల్లో 95 శాతం మంది మధ్యతరగతి, పేద రైతు కూలీలు, దళితులు, మత్స్యకార్లు, యాదవులు, సామంతులు, రజకులు వంటి వృత్తిదార్లే ఉన్నారు. కిడ్నీ రోగి ప్రాణాలు కాపాడుకునేందుకు ఆయా కుటుంబాలు తమకున్న కొద్దిపాటి ఆస్తులు, భూములు తాళిబొట్లు సైతం అమ్ముకొని లక్షలాది రూపాయిల అప్పుల ఊబిలో కూరుకుపోయి అనాధలై నిరాశ్రయు లవుతున్నారు. ప్రతి పల్లెలోను బిడ్డలను కోల్పోయిన తల్లిదండ్రులు, తల్లిదండ్రులను కోల్పోయిన బిడ్డల ఆక్రందనలు, వేదనలు అరణ్యరోదన లుగా మిగిలిపోతున్నాయి. వయస్సుతో నిమిత్తం లేకుండా 8 సంవత్సరాల పిల్లల నుండి 80 సంవత్సరాల వృద్ధుల వరకు కిడ్నీ వ్యాధులు పొట్టన పెట్టుకుంటున్నాయి.

ఇచ్ఛాపురం మండలం నుండి కవిటి, బొరివంకలు మీదుగా 4 ప్రైవేటు బస్సులు కిడ్నీ రోగులతోనే విశాఖపట్నం వరకు ప్రతిరోజు తిరుగుతుంటాయి. విశాఖపట్నంలోని ఏ కార్పొరేట్ ఆసుపత్రి చూసినా ఉద్దానం కిడ్నీ వ్యాధులుతోనే నిండి ఉంటుంది. ఉద్దానం కిడ్నీ వ్యాధులు పెట్టుబడిదారీ వ్యాపారులకు లాభాలు తెచ్చిపెడుతున్నాయి. ఒకపక్క ప్రైవేట్ బస్సు యజమానులు, మరొకపక్క కోస్తాంధ్రా పెట్టుబడిదారీ కార్పొరేట్ ఆసుపత్రి యాజమానులు, ఇంకొకవైపు వాటర్ ప్లాంట్లు (ఆర్ఓ) పేరుతో మంచినీటి వ్యాపారం చేసుకుంటూ కిడ్నీ రోగులపై లాభాలు ఆర్జిస్తున్నారు. మరొకవైపు సినీకళాకారులు పవన్‌కళ్యాణ్ లాంటివారు కూడా తమ రాజకీయ ప్రయోజనాల కొరకు కూడా ఉద్దానం కిడ్నీ బాధితులనే వాడుకుంటున్నాడు.

కిడ్నీ వ్యాధుల వలన ఉద్దాన ప్రాంత యువతీ యువకులకు వైవాహిక సంబంధాలు సైతం రావడం లేదు. అలాగే ప్రభుత్వోద్యోగులు సైతం ఉద్దానం ప్రాంతానికి బదిలీలపై వెళ్లడానికి నిరాకరిస్తున్నారు. ఈ కిడ్నీ వ్యాధులు ఉద్దానం ప్రజల సాంఘిక, ఆర్థిక జీవనంపై పెను ప్రభావాన్ని చూపిస్తున్నాయి. ప్రతి కిడ్నీ రోగికి డయాలసిస్ సమయంలో కావలసిన సామాగ్రిని తామే సమకూర్చు కోవలసి వస్తుంది. ఎచ్.బి పెంచడానికి ఐరన్ మాత్రలు, అవసరమైనప్పుడు రక్తం కూడా రోగి సమకూర్చుకోవాలి. వీటన్నింటికి ఒక రోగికి నెలకు 15 వేలనుండి 25 వేల వరకు ఖర్చు అవుతుంది. ఉద్దానం ప్రజలు ఖర్చులు కూడా భరించలేని దయనీయ స్థితిలో ఉన్నారు.

ఉద్దానం ప్రజలు తమ జీవించే హక్కుకై ప్రభుత్వంపై చేస్తున్న డిమాండ్లు

1940కి ముందు యూరప్‌లోని బాల్కన్ ప్రాంతంలో అత్యధికంగా 30 శాతం కిడ్నీ వ్యాధులు నమోదు అయ్యాయి. భూగర్భ జలాల్లో లోపాలే అందుకు కారణమని గుర్తించారు. వెంటనే చర్యలు తీసుకున్నారు. ఇప్పుడు అక్కడ ఎలాంటి కిడ్నీ వ్యాధి సమస్య లేదు. ప్రస్తుతం ఉద్దానంలో 24 శాతం మందిలో సమస్యలున్నట్లు ఒక సర్వేలో తేలడం వలన అంతర్జాతీయ నిపుణులనే ఆశ్చర్యానికి గురి చేసింది. అత్యాధునిక వైద్యవిజ్ఞాన శాస్త్రం సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందుతున్నకాలంలో కిడ్నీ వ్యాధి నిర్మూలన పాలకులకు కష్టమైన పనేమికాదు. ప్రపంచంలోనే 80 శాతం కిడ్నీ రోగులు ఉద్దానం ప్రాంతంలోనే ఉన్నారని యు.ఎన్.ఓ. సహితం చెబుతుంది. తక్షణమే పరిశోధన సంస్థను ఏర్పాటు చేసి కిడ్నీ వ్యాధి మూలాలను కనుగొని కిడ్నీ వ్యాధి నిర్మూలనకు శాశ్వత చర్యలు చేపట్టకపోతే భావితరాల బిడ్డలను కాపాడుకోలేక మొత్తం ఉద్దానం ప్రాంతం భయంకర స్మశానవాటికగా చరిత్రలో మిగిలిపోతుంది.

1) ఉద్దానం ప్రాంతంలో యుద్ధ ప్రాతిపదికన హెల్త్ ఎమర్జెన్సి ప్రకటించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల బడ్జెట్ నుండి 2 వేల కోట్లు కేటాయించాలి.

2) కిడ్నీ వ్యాధి మూలాలను శోధించి కిడ్నీ వ్యాధి నిర్మూలనకై తక్షణమే సోంపేట కేంద్రంగా పరిశోధన సంస్థను నెలకొల్పాలి.

3) శ్రీకాకుళం సోంపేట, పలాస, టెక్కలి డయాలసిస్ కేంద్రాల వద్ద బ్లడ్ బ్యాంకులను ఏర్పాటు చేయాలి. అన్ని డయాలసిస్ సెంటర్లలో నెఫ్రాలజిస్టులు, టెక్నీషియన్లను తగినంత మందిని నియమించాలి. అన్ని డయాలసిస్ సెంటర్లలోను మౌలిక వసతులు కల్పించాలి.

4) ఉద్దానం కిడ్నీ రోగులకు ప్రజా ప్రతినిధులతో సమానంగా కార్పొరేట్ వైద్యసేవలందించాలి.

5) మరణించిన కిడ్నీ రోగి వారసులకు 10 లక్షలు ఎక్స్‌గ్రేషియా నెలకు రు. 15 వేల పెన్షన్ జీవితకాలం చెల్లించాలి.

6) ఆహారం, మందులు, ఐరన్ మాత్రలతో సహా డయాలసిస్ సమయంలో రోగికి అయ్యే ఖర్చులన్నిటిని ప్రభుత్వమే భరించాలి. కిడ్నీ బాధిత కుటుంబాల రుణాలను ప్రభుత్వమే మాఫీ చెయ్యాలి.

1992 నుండి నేటివరకు ఉత్తరాంధ్రేతర పాలకుల నిర్లక్ష్యం, వివక్షత వలన సిక్కోలు ఉద్దానం ప్రాంతంలో జరిగిన కిడ్నీ వ్యాధి మృత్యువులన్ని 'ప్రభుత్వ హత్యలే'. కనుక ఉద్దానం ప్రజలు తమ జీవించే హక్కుకై చేయబోయే అన్ని ప్రజాస్వామిక ఉద్యమాలకు కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలే బాధ్యత వహించాలి. ఉద్దానం ప్రజలకు మద్దతుగా నిలవాలసిన బాధ్యత ప్రజలపై ఉంది.

(రచయిత కన్వీనర్, ఉత్తరాంధ్ర అభివృద్ధి సాధన సమితి, శ్రీకాకుళం జిల్లా) వీ

బెనారస్ యూనివర్సిటీలో పితృస్వామ్యం

జ్ఞానాన్ని అందించి ముందుకు తీసుకెళ్లాల్సిన విశ్వవిద్యాలయాల్లో పాలకులు తమ అనుకూల సంఘ్ పరివార్ శక్తులను నియమించి పితృస్వామిక భావజాలాన్ని పెంచి పోషిస్తూ, ప్రశ్నించిన వారిపై నిర్బంధాన్ని ప్రయోగిస్తున్నారని అంటున్నారు బి. రామకృష్ణ

శాస్త్ర సాంకేతిక రంగాల్లో ఎంతో ప్రగతిని సాధించి ప్రపంచాన్ని కుగ్రామంగా మారుస్తున్న తరుణంలో అమ్మాయిలు, మహిళలపై అఘాయిత్యాలు, వివక్షతలు కొనసాగుతూనే ఉన్నాయి. సైన్స్‌లో ఎన్నో ప్రయోగాలు జరుగుతున్నాయి. ఆవిష్కరణలు చోటు చేసుకుంటున్నాయి. వాటి అభివృద్ధి ఫలాలు కొందరికే దక్కుతుండడం అనేది అసమ సమాజాన్ని ప్రతిబింబిస్తున్నాయి. ఈ దేశంలో కులతత్వం, మత తత్వాలకు ఇవి అడ్డుగా మారడం లేదు. మహిళలపై వివక్షతా భావజాలం కొనసాగుతూనే ఉన్నది. ఇది ప్రమాదకరమైన విషయం.

21 సెప్టెంబర్, 2017న బెనారస్ హిందూ యూనివర్సిటీ (బిఎచ్‌యు)లో సాయంత్రం 6 గంటల ప్రాంతంలో హాస్టల్‌కు తిరిగి వెళుతున్న విద్యార్థినిని మోటార్ సైకిల్‌పై వెళుతున్న ఇద్దరు యువకులు లైంగికంగా వేధించారు. ఈ సంఘటన ప్రాంతానికి వందమీటర్ల దూరంలోనే ఉన్న సెక్యూరిటీ గార్డ్‌ను ఆమె సహాయం అర్థించినా లాభం లేకుండా పోయింది. ఆ విద్యార్థిని హాస్టల్‌కెళ్లి స్నేహితులకు విషయాన్ని వివరించింది. వెనువెంటనే వారందరూ ప్రోక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. విద్యార్థినిపై జరిగిన లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా విద్యార్థినులకు రక్షణగా నిలువాల్సింది పోయి ఆలస్యంగా ఎందుకు హాస్టల్‌కు వెలుతున్నారని అధికారులు నిందాపూర్వకంగా మాట్లాడారు. విద్యార్థినులపై జరుగుతున్న లైంగిక వేధింపులను అరికట్టడానికి వైస్ చాన్సలర్ తగు చర్యలను తీసుకోవాల్సిందిగా కోరుతూ చాలా న్యాయమైన డిమాండ్‌లతో ధర్నాకు దిగారు. ఎంత సాధారణమైనవంటే వీధి దీపాలను, మహిళా భద్రతా సిబ్బందిని ఏర్పాటు చేయడం వంటివి. ఇవి కష్టతరమైన, సాధ్యంకాని విషయాలైతే కావు. విద్యార్థినులతో కనీసం మాట్లాడినా వారి సమస్యలు తెలిసి వచ్చేవి. అదీ జరుగలేదు. అసలు వారిని పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారు. అంతకు మించి అమ్మాయిలు చెప్పేది వినేదేంది అనే పితృస్వామిక అహంకార బావజాలాన్ని సభ్య సమాజం పట్టించుకోవాల్సి ఉన్నది. అమ్మాయిలకు జరిగిన అన్యాయంపై మాట్లాడకుండా ఆలస్యంగా(సాయంకాలం 6గం. ప్రాంతంలోనే) ఎందుకు వస్తున్నారు అనడంలో అమ్మాయిలు హద్దుల్లో ఉండాలని నిర్దేశించే పురుషాధిక్యత స్పష్టం అవుతున్నది.

అమ్మాయిలపై అఘాయిత్యాలకు పాల్పడిన వారిని పట్టుకోవడం, శిక్షించడమెలా అనేది, ప్రధానం కాకుండా పోయింది. లైంగిక హింసకు పాల్పడిన దుర్మార్గుల గురించి మాట్లాడకుండా, ఆ దుర్మార్గానికి బలైన వారినే నిందించే ప్రక్రియలో దాగున్న ప్రమాదకర భావజాలాన్ని చర్చించవల్సిన, ఎదుర్కోవల్సిన అవసరమున్నది. అసలు అమ్మాయిలను చులకనగా చూసే దోరుణులపై, వారినేమన్నా అనొచ్చు, వారిపట్ల ఎన్ని వెకిలి పనులయినా చేయొచ్చు అనే భావజాలంపై గురిపెట్టాల్సి ఉంది.

విద్యార్థినిపై జరిగిన అన్యాయం ఒకెత్తైతే యూనివర్సిటీ అధికారులు ముందుకు తెస్తున్న ఫ్యూడల్ భావజాల దోరణులు మరింతగా అవమాన పరుస్తున్నాయి. సభ్యసమాజాన్ని అగౌరవ పరుస్తున్నాయి. స్పందించాల్సిన భద్రతా సిబ్బంది మిన్నకుండి పోవడాన్ని నిరసిస్తూ తమ భద్రత గురించి పట్టించుకోవాలని తమను లైంగికంగా వేధించిన వారిపై చర్యలు తీసుకోవాలని, విజ్ఞప్తి చేస్తున్న విద్యార్థులతో సంబంధిత అధికారులు గానీ, యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ గానీ మాట్లాడకపోవడాన్ని, పట్టించుకోకపోవడాన్ని ఎలా అర్థం చేసుకోవాలి. ధర్నా చేస్తూ నిరసన తెలుపుతున్న వారితో చర్చించకపోవడం అంటే వారిలో ఆందోళనను, అసంతృప్తులను పెంచడం, మరింతగా వారిని అభద్రతలోకి నెట్టివేయడం కాక మరేమవుతుంది. అసలే అవమానం పాలైన విద్యార్థినికి కనీసం స్వాంతన చేకూర్చే విధంగా మనోధైర్యాన్ని ఇవ్వడం పోయి, వారు ముందుకు తెస్తున్న విజ్ఞప్తులనైనా వినే ఓపికా లేకుండా పోయింది. వేధింపుల ఘటన జరిగినప్పటి నుండి 48 గంటలుగా తమ కష్టాలను, ఆవేదనలను, అవమానాలను, తమపై జరుగుతున్న వేధింపులను బహిరంగంగా వెల్లడి చేస్తున్నప్పుడు నిర్లక్ష్యంగా, నిమ్మకు నీరెత్తినట్లు, ఏ మాత్రం పట్టించుకోని అధికారుల వైఖరిలో దాగున్న భావజాలం గురించి ఆలోచించాలి.

ఎంతకూ సంబంధిత అధికారులు స్పందించకపోవడంతో విద్యార్థులు వైస్ ఛాన్సలర్‌ను స్వయంగా కలిసే ప్రయత్నం చేశారు. నిజానికి వీసీనే విద్యార్థులతో మాట్లాడాల్సి ఉండింది. వైస్ ఛాన్సలర్‌ను కలవడానికి వచ్చిన వారిపై, అలాగే క్యాంపస్ గేట్ వద్ద నిరసన తెలుపుతున్న విద్యార్థినీ విద్యార్థులపై పోలీసులచే దాడికి అవకాశం ఇచ్చిన వైస్ ఛాన్సలర్‌ను తప్పు పట్టకుండా ఉండడం సాధ్యం కాదు.

విద్యార్థినులు రాత్రి 8 అయ్యిందంటే తాముండే హాస్టల్స్ విడిచి రావద్దు. సాయంత్రం 6 గంటలలోపే హాస్టల్‌లో ఉండాలనడం, అదే అబ్బాయిలకైతే రాత్రి 10 గంటల వరకు అవకాశమివ్వడం జరుగుతున్నది. మాంసాహారాన్ని విద్యార్థినులకు నిషేధించడం, పురుష విద్యార్థులకు అలాంటి ఆంక్షలేమి లేకపోవడం, మహిళ విద్యార్థులు షార్ట్స్, స్కర్ట్‌లు వేసుకోవడాన్ని చిన్నచూపు చూడడం, మోరల్ పోలీసింగ్ జరుగుతున్నదని విద్యార్థులు నిరసన తెలుపుతున్నారు. మహిళా విద్యార్థులు మాంసాహారం తీసుకుంటే అపవిత్రులు అవుతారని, అమ్మాయిలు, అబ్బాయిలు కలిసి మాట్లాడుకోవడం, భారతీయ విలువలకు

వ్యతిరేకమనుకోనే దోరణి దేనికి సంకేతం. వాలెంటైన్స్ డేను జరుపుకోవడాన్ని 'ఎ' కేటగిరీ శిక్షగా భావించడం అందుకు సస్పెండ్ చేయవచ్చనే ప్రకటనలు దేన్ని సూచిస్తున్నాయి.

రాత్రి పది దాటాకా సెల్ ఫోన్‌ల వినియోగంపై నిషేదం, 24 గంటలు లైబ్రరీ వినియోగాన్ని రాత్రివేళల్లో నిరాకరించడంపై విద్యార్థినులు ప్రశ్నిస్తున్నారు. సైబర్ లైబ్రరీ సౌకర్యాన్ని విద్యార్థినీలకు నిరాకరించడం, అదేమంటే 'పోర్నోగ్రఫీ'ని చూస్తారనడం జరుగుతున్నది. అబ్బాయిలకు ఇది వర్తించదా అంటే సమాధానం ఉండదు. పోర్నోగ్రఫీనే ప్రధాన కారణం అని అనుకుంటే ఆ వెబ్‌సైట్‌లను కట్టడి చేయగలిగే ప్రత్యామ్నాయాలను ఆలోచించవచ్చు, అందుకోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరవచ్చు. సిలబస్‌ను దాటి చదవాల్సిన అవసరమేం లేదని చెప్పడం ద్వారా యూనివర్సిటీ చదువుల అర్థాన్ని ఎంతగా కుదించేయడం జరుగుతున్నదో అర్థం చేసుకోవచ్చు.

'నస్త్రీ స్వాతంత్ర మర్హతే' అన్న భావజాలాన్ని కొత్తరూపంలో బనారస్ హిందూ యూనివర్సిటీ పాలనా విభాగం మరో రూపంలో ముందుకు తెస్తున్నది. మహిళా విద్యార్థుల ఆహారపు అలవాట్లను, వేసుకునే దుస్తుల తీరును, పొద్దుపోకముందే హాస్టళ్ల చేరుకోవాలనే ఆంక్షలు, లైబ్రరీ సదుపాయంపై ఆంక్షలు, అబ్బాయిలతో మాట్లాడ కూడదనే అనధికారిక ఆంక్షలు, ఇవన్నీ కూడా వారి భద్రత కోసమేననడంలో పితృస్వామిక భావజాలపు సంకెళ్లను మరోరూపంలో వేయాలనుకోవడమే అసలు ఉద్దేశంగా అర్థం చేసుకోవాలి. ఒకవేళ విద్యార్థినుల భద్రత గురించే గనుక చిత్తశుద్ధి ఉంటే విద్యార్థులు డిమాండ్ చేస్తున్న వీధి దీపాలు, సీసీ కెమెరాలు మహిళా భద్రతా సిబ్బందిని ఏర్పాటు చేయవచ్చు. వ్యక్తిగత భద్రతపై అవగాహన కల్పించవచ్చు. విపత్కర పరిస్థితులను ఎదుర్కోవడంపై శిక్షణలివ్వవచ్చు. అటు వైపుగా అడుగులు వేయొచ్చు. నేటివరకు యూనివర్సిటీ ఏర్పడి 100 ఏళ్లు పూర్తయినా ఒక్కసారి కూడా ప్రొక్టర్‌గా మహిళను నియమించలేదు. మొన్న జరిగిన ఆందోళనల తర్వాత రోయాన్‌సింగ్ అనే మహిళను నియమించారు.

ఎన్నో ఏళ్ల నుండి కూడా పురుషులకో నీతి, మహిళలకో నీతి దాదాపుగా అన్ని రకాల మతాలు, ఆచారాలు, పాటిస్తూనే ఉన్నాయి. ప్రజాస్వామిక వ్యవస్థల్లో సహితం ఇదే వివక్షత కొనసాగుతుండడం సహింపరానిది. ప్రజాస్వామిక వ్యవస్థగా చూడబడుతున్న దేశంలో అనేక రకాల రాజ్యాంగబద్ధ సంస్థల్లో ఏదో ఒక రూపంలో ఈ వివక్షతలు చాలాసార్లు అనధికారికంగా, కొన్నిసార్లు అధికారికంగానే పాటించ బడుతున్నాయి. అయితే సమాజానికి విజ్ఞానాన్ని, రాజ్యాంగ విలువలను, స్ఫూర్తిని అందివ్వాల్సిన విశ్వవిద్యాలయాల్లో సంకుచితమైన తిరోగమన, అప్రజాస్వామిక పద్ధతులు పాటించబడడం దురదృష్టకరం. అలా అని సరిపెట్టుకోవడం కాకుండా వాటికి వ్యతిరేకంగా అక్కడ విద్యార్థులు గొంతెత్తడం, ప్రజాస్వామ్యానికి ఎంతో కొంత ఊపిరినివ్వడానికి సిద్ధపడడం సంతోషించదగ్గదే. గతంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ, జవహర్ లాల్ నెహ్రూ యూనివర్సిటీ (జెఎన్‌యు), ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌టిఐఐ), అలహాబాద్, జాదవ్‌పూర్ యూనివర్సిటీల్లో జరిగిన జరుగుతున్న విద్యార్థుల ఉద్యమాలు కొంతమేరకు ఆశను కలిగిస్తున్నాయి.

జనవరి 2017లో బెనారస్ యూనివర్సిటీలలో కొందరు విద్యార్థులు గాంధీ హత్యకు సంబంధించి రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ పాత్రపై చర్చ జరిపితే రాష్ట్రీయ స్వయం సేవక్‌సంఘ్‌ను నిందించడం సరైందికాదని గత ప్రొక్టర్ ఓంకార్ నయన్‌సింగ్ అడ్డుకున్నారని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. స్వయంగా వైస్ చాన్సలర్ త్రిపాఠీ (ఇప్పుడు సెలవులో ఉన్నాడు. నవంబర్ 2017లో రిటైర్ కాబోతున్నాడు) తాను రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ వ్యక్తినని, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ భావజాలంను కలిగి ఉన్నానని బహిరంగంగానే ప్రకటించుకుని ఉన్నాడు.

మోదీ కేంద్ర ప్రభుత్వంలోకి వచ్చాక అనేక విద్యా సంస్థలకు అధిపతులుగా ఆర్‌ఎస్‌ఎస్ అనుకూలురనే కారణంగానే నియమించడం జరిగింది. వీరిలో చాలామందికి ఆయా సంస్థల అధిపతులుగా ఉండడానికి కావల్సిన అకడమిక్ పరిశోధన గాని, అధ్యయనం గాని, అనుభవం గాని, ప్రచురించిన పరిశోధనా గ్రంథాలు, పరిశోధనా వ్యాసాలు, పత్రాలు గాని దాదాపుగా లేవంటే అతిశయోక్తి గాదు. ఇందుకు బెనారస్ హిందూ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్‌గా 2014లో నియమించ బడిన త్రిపాఠి మినహాయింపేమికాదు.

విద్యార్థినులు విశ్వవిద్యాలయంలో చేరేటప్పుడు తాము ఎలాంటి ఉద్యమాల్లోగాని, నిరసన కార్యక్రమాల్లో గాని పాల్గొనబోము అని ప్రమాణ పత్రం సమర్పించాల్సి ఉంటుంది. ఇలా అంటే విశ్వవిద్యాలయంలో జరిగే ఎలాంటి అవినీతిని గాని, అస్తవ్యస్తతలను గాని, అప్రజాస్వామిక చర్యలను గానీ, వివక్షతలను గానీ ప్రశ్నించకుండా చేయడమే. విశ్వవిద్యాలయాల కుండే విశాల దృక్పథం, జ్ఞాన రంగంలో సమాజానికి పనికి వచ్చే సంవాదాలు, ఒకటి మరోదానితో సంఘర్షిస్తూ సత్యాల వైపుకు సాగడం వంటి ఉన్నత ప్రజాస్వామిక విలువలకు భావ ప్రకటనా స్వేచ్ఛకు భంగకరం.

లైంగిక వేధింపుల విషయంలో స్పందించమని మొదలైన విద్యార్థుల ఆందోళన ఎన్నో ఏళ్ల నుండి విద్యార్థినులపై అమలవుతున్న వివక్షతలకు, ఆంక్షలకు, పురుషాధిక్య భావజాలానికి వ్యతిరేకంగా స్వేచ్ఛ, సమానత్వాల కోసం డిమాండ్ చేయడం రూపుదిద్దుకున్నది. అధికారికంగా, అనధికారికంగా, సాంప్రదాయాలు ఆచారాలు, మతాలు, కులాల ఏవైతేనేమి వాటి ఆధారంగా బాలికలు, మహిళలపై రుద్దబడుతున్న ఆంక్షలు, వివక్షతలను వ్యతిరేకిస్తూ స్వల్పకాలంలోనే పెద్ద ఎత్తున బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం విద్యార్థులు సమీకృతమై ఉద్యమించడం జరిగింది. అసమ సమాజంలోని క్షీణ, హీన, వ్యతిరేక విలువల స్థానంలో ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సామ్యవాదం, సమానత్వం, సామాజిక న్యాయం, శాస్త్రీయత మొదలైనవి సమాజంలో వేళ్లూనుకోవడానికి యూనిర్సిటీల్లో ప్రయోగాలు, పరిశోధనలు జరగాల్సి ఉంటుంది. సమాజంతో నిత్య సంబందాల్లో ఉంటూ, సమాజంలోని అనేకానేక రుగ్మతలకు, సమస్యలకు పరిష్కారాలను, క్షేత్రస్థాయి, అధ్యయనాలు, పరిశోధనలతో కనుగొనాల్సి ఉంటుంది. అలాంటి విశ్వవిద్యాలయాలకు అధిపతులుగా మతతత్వ వాదులు, సాంప్రదాయక హీన విలువలకు ప్రతీకలుగా నున్న వారు నియమించబడడం జరుగుతున్నది.

విద్యార్థుల, అధ్యాపకుల ప్రజాస్వామిక స్వేచ్ఛలు, హక్కులు, నిర్భయంగా జరుగవల్సిన అధ్యయనాలు, పరిశోధనలు, ఆచరణలపై

అసహనం, బలప్రయోగాలు, ఒక రకమైన భయాన్ని కలిగించే ధోరణులు పెరుగుతున్నాయి. విశ్వ విద్యాలయాల్లో భిన్నాభిప్రాయాలను గౌరవించడం దాదాపుగా కనుమరుగవుతున్నది. అధికార పాలకపక్షం అభిప్రాయం తప్పిస్తే భిన్నమైన, అనేక రకాల ప్రత్యామ్నాయ ఆలోచనల ప్రవంతులను రకరకాల పేర్లతో (జాతి వ్యతిరేకులు, దేశద్రోహులు) అణచివేస్తున్నారు. పోలీసు బల ప్రయోగాలను నిత్య కృత్యం చేస్తున్నారు. నిజానికి పోలీసుల జోక్యం ఎంత తక్కువ ఉంటే అది అంత ప్రజాస్వామికమైనదని అనుకోవాలి. పాలకులు ప్రజలు సంవాదాలతో సాగుతూ ప్రగతిశీల, శాస్త్రీయతల వైపు కదలడమే ప్రజాస్వామ్యం అవుతుంది. మరీ ప్రధానంగా యూనివర్సిటీల్లో టీచర్లు, విద్యార్థుల మధ్య ఆలోచనలు, సిద్ధాంతాల కలబోత, నిరంతర పరస్పర అధ్యయనాలు, పరిశోధనలు జరుగుతున్న సందర్భాలలో నూతన జ్ఞాన సృష్టి జరుగుతుంది.

మానవతా వాదానికి, సహనానికి, హేతువుకు, సాహసమైన ఆలోచనలు, సత్యాన్వేషణలకు విశ్వవిద్యాలయాలు నిలబడతాయని 1947లో అలహాబాద్ విశ్వవిద్యాలయం స్నాతకోత్సవ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ విశ్వ విద్యాలయ లక్ష్యాలను ప్రకటించాడు. కొఠారి కమిషన్ విశ్వవిద్యాలయాల గురించి చెబుతూ అవి సత్యం కోసం నిర్భయత్వం, నూతన అవసరాలు, ఆవిష్కరణల వెలుగులో పాత జ్ఞానాన్ని, విశ్వాసాలను వివరించాలి. సామాజిక ప్రయోజనాల నేపథ్యంలో సమాజానికి సమర్థవంతమైన వ్యవసాయ, ఆర్ట్స్, వైద్యం, సైన్స్–టెక్నాలజీ వంటి మరెన్నో రంగాల్లో సుశిక్షితులైన మహిళలను, పురుషులను అందివ్వాలి. సమానత్వాన్ని సామాజిక న్యాయాన్ని ప్రోత్సహిస్తూ సామాజిక, సాంస్కృతిక అంతరాలను తగ్గించడానికి తపించాలి. ఈ నేపథ్యంలో బెనారస్ యూనివర్సిటీలో నెలకొన్న వివక్షాపూరిత వాతావరణంను చూస్తున్నప్పుడు విశ్వవిద్యాలయాల పయనమెటువైపు అనే ఆందోళన కలుగుతుంది. అదే సందర్భంలో అక్కడి విద్యార్థుల చైతన్యం ఒక ఆశను కల్పిస్తున్నది.

బెనారస్ యూనివర్సిటీ విద్యార్థుల ఆందోళనలు దేశవ్యాప్తంగా తెలిసి వైస్ ఛాన్సలర్‌పై వత్తిడి పెరిగింది. ఆ సందర్భంలో వీసీ స్పందిస్తూ నిజమైన సమస్యలను పరిష్కరించడానికి సుముఖంగా ఉన్నామని, అయితే సమస్యలు తెలియ చెప్పడానికి ధర్నాలు చేయడం సరైంది కాదని అన్నాడు. ఎంత కపటమో, మోసకారితనమో చూడండి. తనను కలువడానికి విద్యార్థులు ప్రయత్నిస్తే కలువనీయకుండా చేసి పోలీసులను ఉపయోగించి వారిపై తీవ్రమైన లాఠీచార్జీ చేయించారు. లైంగిక వేధింపులు జరిగిన కొన్ని గంటల్లోనే ఫిర్యాదు చేయడానికి వచ్చిన విద్యార్థులతో భద్రత అధికారులు సరిగ్గా స్పందించి ఉంటే ధర్నాకు పోవల్సిన అవసరం ఏం ఉండేది. పోని వారు ధర్నా మొదలుపెట్టిన కొన్నిగంటల్లోనైనా విద్యార్థులతో మాట్లాడి ఉంటే కూడా సరిపోయేది. అవేమి చేయకుండా నంగనాచిలా మాట్లాడటం అనేది వెకిలితనాన్ని సూచిస్తుంది.

విద్యార్థి ప్రతినిధులు వీసీని కలిసే ప్రయత్నాన్ని అడ్డుకొని వారిపై అలాగే క్యాంపస్ గేట్ వద్ద ధర్నా చేస్తున్న వారిపై ఎలాంటి సూచనలు గాని, హెచ్చరికలుగాని లేకుండా విచక్షణా రహితంగా లాఠీలతో ఏకపక్ష దాడి చేసారు. రాత్రి సమయంలో మహిళా విద్యార్థులను కొడుతూ ఉరికించారు. హాస్టళ్ల వైపు పరుగెడుతూ కిందపడి లేవలేక పోతున్నవారిని లేచి మళ్లీ పరిగెత్తే దాకా కొట్టే రాక్షసత్వం కొనసాగింది. మహిళా విద్యార్థులున్నారు కనీసం మహిళా పోలీసులను వినియోగిస్తామనే స్పృహ కూడా లేకుండా పోయింది. మహిళా పోలీసులైతే మాత్రం న్యాయంగా ప్రవర్తించాలనేముంది గాని పడిపోయిన విద్యార్థిని లేవడానికి సహాయ పడుతున్న మహిళా అసిస్టెంట్ ప్రొఫెసర్‌ను తీవ్రంగా కొట్టారు. నేను టీచర్‌ను అని చెబుతున్నప్పటికీ వినిపించుకోలేదని ఆమె పత్రికలకు తెలియజేసింది. ఈ సందర్భంలో అసహాయతలో కొన్ని ఆవేశపూరిత చర్చలు జరిగే అవకాశాన్ని కాదనలేము కాని దానికి కారకులు అధికారులు, పోలీసులేనన్నది గుర్తుంచుకోవాలి.

విద్యార్థులే రెచ్చిపోయి ఆస్తుల విధ్వంసానికి పాల్పడ్డారనే తప్పుడు వాదనను ఎప్పటిలాగే ముందుకు తెచ్చారు. బయటివాళ్లు ఇదంతా చేశారని పోలీసులపైకి రాళ్లు విసిరారని, వైస్ ఛాన్సలర్ లాడ్జ్‌ను, హాస్టళ్లను ధ్వంసం చేసారని చెప్పారు. 1,000కి పైగా విద్యార్థులపై ఈ ఘటనకు సంబంధించి తీవ్రమైన సెక్షన్ల కింద పోలీస్ స్టేషన్‌లో కేసులు నమోదు చేసారు. వైస్ ఛాన్సలర్ లేదా ఉత్తరప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం లేదా కేంద్ర ప్రభుత్వం అనుకుంటే విద్యార్థులను విచక్షణా రహితంగా పోలీసులు కొట్టేవారా? ప్రశ్నించే గొంతుకలను, అన్యాయాలకు పరిష్కారం అడిగే శక్తులపై అణచివేతను ప్రయోగించడం ప్రజాస్వామిక ప్రభుత్వాల లక్షణం కాదు. ఈ ఘటన సందర్భంలో గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని జర్నలిస్టులు కలిసే ప్రయత్నాలను పోలీసులు అడ్డుకున్నారు. ఎందుకో అంత నిరంకుశత్వం. ఇలా అవసరం లేని ఆధిపత్యాలు, అణచివేతలు పోలీసుల రూపంలో బయటకు వస్తుంటాయి. మరోవైపు పాలకులు చట్టం తనపని తాను చేసుకుపోతుందని చాలా సింపుల్‌గా చేతులు దులిపేసుకుంటారు. కాదు కావాలనే అలా చేస్తుంటారు. తాము అణచేయాలనుకున్న వారిపై పోలీసు వ్యవస్థను, జైళ్లను ప్రయోగిస్తుంటారు. ఇదంతా ప్రజాస్వామ్య పాలన పేరుతోనే జరుగుతుంటుంది సుమా.

విశ్వవిద్యాలయాల్లో రాజకీయాలకు స్థానం లేదంటున్న వీసీ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ భావజాలాన్ని యూనివర్సిటీల్లో రుద్దే ప్రయత్నం చేస్తున్నారు. మహిళలపై ఆంక్షల అమలు, భద్రత పేరు చెప్పి మహిళలకు ఆత్మగౌరవానికి విలువ లేకుండా చేస్తున్నారు. రాజ్యాంగ విలువైన సమానత్వానికి, భావ వ్యక్తీకరణకు చోటులేకుండా చేస్తున్నారు. సంఘ్ పరివార్ భావజాలంతో ఉన్న విద్యార్థులు, నిర్వహించే ర్యాలీలు, సమావేశాలకు ఏ ఇబ్బంది ఉండదు. ప్రభుత్వ విధానాల పట్ల విమర్శనాత్మకంగా ఉండే ఆలోచనలకు మాత్రం అలిఖిత పూర్వక ఆంక్షలు అమల్లో ఉంటాయి. విద్యార్థులు మీడియాతో మాట్లాడకూడదు. సభలు, సమావేశాలు జరుపుకోకూడదు. రామన్ మెగసెసే అవార్డు గ్రహీత, సామాజిక కార్యకర్త అయిన సందీప్ పాండే ను నక్సలైట్ల అలాగే జాతి వ్యతిరేక కార్యక్రమాల్లో పాల్గొంటున్నాడని 2016లో బెనారస్ యూనివర్సిటీ నుండి బయటకు పంపేసారు. ఆర్.ఎస్.ఎస్.కు వ్యతిరేకంగా మాట్లాడినందుకే ఈ పని చేసారని సందీప్ పాండే చెప్పాడు. విశ్వవిద్యాలయాలనేవి విద్యార్థులచే బట్టీ పట్టించే కేంద్రాలు కావు. విద్యార్థులు, అధ్యాపకులు పరస్పరం ప్రభావితులౌతూ ప్రజాస్వామిక చర్చలు, అధ్యయనాలు, శాస్త్రీయ పరిశోధనలను కొనసాగించవల్సి

నాగా ఉద్యమంపై పాలకుల అణచివేత

***నాగా జాతి ప్రజల స్వయం నిర్ణయాధికార ఆకాంక్షను బ్రిటిష్ వారి నుండి నేటి భారత పాలకుల వరకు నిర్బంధాల ద్వారా అణచివేస్తున్నారని అంటున్నారు* జి. రామదేవుడు**

పాక్‌పై సర్జికల్ దాడి ట్విట్టర్ పోస్ట్
నోట్ల రద్దు నల్లధనం అంతంకే – సామాజిక మాధ్యమాలలో ఊదర
ఒకే దేశం ఒకే పన్ను వాట్స్‌యాప్, ఫేస్‌బుక్‌లో జిఎస్‌టి బాదుడు
నాగా చొరబాటుదారులపై మెరుపుదాడి భారత ఈశాన్య సైనిక విభాగం ట్విట్టర్‌లో పోస్ట్. దేశ పౌరులలో ముఖ్యంగా సామాజిక మాధ్యమాలే ఊపిరిగా జీవిస్తున్న యువతలో పై పోస్టులతో పెరిగిన దేశభక్తి లెవెల్స్.

ఓటు బ్యాంకును పెంచుకుంటున్న అధికార పార్టీలు.

ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్న పాలక పార్టీ యువతను పెడదారి పట్టించడానికి, చరిత్ర వక్రీకరించడానికి, వాస్తవ చరిత్రకు దూరంగా ఉంచడానికీ దేశభక్తి పేరుతో దీర్ఘకాలిక దుష్ఫలితాలను కప్పివేయడానికి పోస్టల ఫోజులతో ప్రధానమంత్రి నుండి ఆయన పార్టీ వరకూ 'సాఫ్ట్‌వేర్' నిపుణులను నియమించుకున్నారు.

నాగా జాతి విముక్తికారులపై ఇండో–మయన్మార్ సరిహద్దులో భారత ఈశాన్య సైనిక విభాగం మయన్మార్ సరిహద్దు దాటి 10 నుంచి 15 కిలోమీటర్ల లోపల 'సర్జికల్' దాడులు చేసి 30కి పైగా నాగా పోరాటకారులను 27 సెప్టెంబర్ 2017 తెల్లవారుజామున చంపివేసినట్లు మొదట్లో వార్త ప్రచారంలోకి వచ్చింది. ఆ తరువాత అది సర్జికల్ దాడి కాదని, సైన్యం పొరుగు దేశం సరిహద్దు మీరలేదని ప్రకటిస్తూ నాగాలపై దాడి వాస్తవమే కానీ సరిహద్దు లోపలేనని నాగాలకు భారీ ప్రాణ నష్టం జరిగింది. సైన్యానికి ఎటువంటి నష్టం లేదని ట్విట్టర్‌లో భారత ఈశాన్య సైనిక విభాగం ప్రకటించింది. నేషనల్ సోషలిస్ట్ కౌన్సిల్ ఆఫ్ నాగాలాండ్ (కప్లాంగ్) – ఎన్ఎస్‌సిఎన్ (కె)కు చెందిన గుర్తు తెలియని వ్యక్తులు సైనిక శిబిరంపై దాడి చేయగా, సైనికులు జరిపిన ఎదురుదాడిలో చాలామంది చొరబాటుదారులు చనిపోయారని సైన్యం పేర్కొంది. అయితే పత్రికలలో, వచ్చిన వార్తల ప్రకారం నాగా పోరాటకారులు ఉన్న తాత్కాలిక క్యాంపు ఉన్న చోటుకు సంబంధించి కోవర్టు ద్వారా అందిన సమాచారం మేరకు సైన్యం దాడి చేసినట్లు తెలుస్తోంది. 9 జూన్ 2017 నాడు మయన్మార్ సరిహద్దు దాటి సైన్యం దాడి చేసి రెండు మిలిటెంట్ల క్యాంపులను ధ్వంసం చేసింది. ఆ తరువాత 5 రోజులకు ఎన్ఎస్‌సిఎన్ (కె) మణిపూర్‌లో సైనిక కాన్వాయ్‌పై దాడి చేసిన ఘటనలో 18 మంది సైనికులు చనిపోయారు. దీనికి ప్రతీకారంగా సైన్యం సెప్టెంబర్ 27న చేసిందని చెబుతున్నారు. దీనిపై ఎన్ఎస్‌సిఎన్ (కె) స్పందిస్తూ భారత సైన్యం మయన్మార్ సరిహద్దు దాటి 15 కిలోమీటర్ల దూరంలో వున్న లాంగ్‌ఖు గ్రామంలో కాల్పులు జరిపినట్లు ఒక ప్రకటన చేసింది.

భారత సైన్యానికి ఎన్ఎస్‌సిఎన్ (కె)కు మధ్య సుమారు 12 ఏళ్ల పాటు 'కాల్పుల విరమణ' ఒప్పందం ఉంది. 2015లో ఈ ఒప్పందం పొడిగించబడలేదు. అయితే ఎన్ఎస్‌సిఎన్ (కె) నుండి విడిపోయి ఏర్పడిన ఎన్ఎస్‌సిఎన్ (ఆర్), మరో సంస్థతో భారత ప్రభుత్వం కాల్పుల విరమణ ఒప్పందం కుదుర్చుకొని, మళ్లీ పొడిగింపు కూడా చేసుకుంది. బిజెపి కేంద్రంలో అధికారం చేపట్టిన వెంటనే మోడీ ఈశాన్య రాష్ట్రాల పర్యటనలో నాగా సమస్యకు నవంబర్ 2014 నుండి 18 నెలల కాలం పరిష్కారంకు ప్రయత్నించాలని ప్రకటించాడు. దీనికి కారణం అక్కడ శాంతిని నెలకొల్పి నాగాలాండ్, మణిపూర్‌లను బ్యాంకాక్ ఒప్పందంతో ఏర్పడిన పదిదేశాల (ఇండోనేషియా, మలేషియా, సింగపూర్, ఫిలిప్పీన్స్, థాయ్‌లాండ్, కాంబోడియా, మయన్మార్, బ్రూనై, లావో పిడిఆర్,

ఉంటుంది. తప్పిస్తే ఆదిపత్యాలకు , వివక్షతలకు తావిచ్చే కేంద్రాలుగా ఉండడం సరైంది కాదు.

ఓ వైపు 'బేటీ బచావో, బేటీ పడావో' అనే ఆకర్షణీయ నినాదాన్ని ఇస్తుంటారు. మరోవైపు బేటీలను వివక్షతలకు, ఆంక్షలకు గురి చేస్తుంటారు. దీనికి ప్రత్యక్ష ఉదాహరణ బెనారస్ హిందూ యూనివర్సిటీలో జరుగుతున్న ఆందోళనలు అవి ముందుకు తెస్తున్న ప్రజాస్వామిక డిమాండ్లు. బెనారస్ హిందూ యూనివర్సిటీ ఉన్న ప్రాంతం మోదీ ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజక వర్గ పరిధిలోనిది. విద్యార్థులు ఆందోళన చేస్తున్న సందర్భంలో ప్రధానమంత్రి మోదీ అదే పట్టణంలో పర్యటించారు. కాని విద్యార్థుల ఆవేదనలను పట్టించుకోలేదు. మోదీ వారణాసి పర్యటనలో ఉన్నప్పుడు ధర్నా చేస్తున్న విద్యార్థులను పోలీసులచే దిగ్బంధనం చేసారు. ఆయన వెళ్లాక విద్యార్థులపై దాడులు చేసారు. సంఘ్ పరివార్ భావజాలంలో ప్రజాస్వామ్యానికి, సమానత్వానికి, కులరహిత సమాజానికి స్థానమేలేదు. సాంప్రదాయాలు, ఆచారాలు, భారతీయ సంస్కృతి విలువల పేరు మీద పితృస్వామ్యాన్ని, పురుషాధిక్యతను, నిచ్చెనమెట్ల కులవ్యవస్థను సమర్థించదలుచుకున్నారు, నిలబెట్టాలనుకుంటున్నారు. వాటిని కొనసాగించడానికి కంకణబద్ధులై ఉన్నారు. ఇతర మతాలపై, విశ్వాసాలపై మౌలిక మార్పుకోసం జరుగుతున్న ప్రత్యామ్నాయ రాజకీయ, సామాజిక ఉద్యమాలపై అణచివేతను కొనసాగించడానికి సంఘ్ పరివార్ చేతిలో రాజకీయ పాలనాధికారం ఉండడం ప్రమాదకరమైనది. దీన్ని సంఘటితంగా ఎదురించాల్సి ఉంది. ప్రత్యేకించి విద్యార్థుల్లో, యువతలో ప్రజాస్వామిక, లౌకికవాద, విలువల పరిరక్షణకై చైతన్యం, సమరశీలత పెరగవల్సి ఉంది.

(రచయిత ఉపాధ్యాయులు) వీ

వియత్నాం) అసోషియేషన్ ఆఫ్ సౌత్ ఈస్ట్ ఆసియన్ నేషన్స్ (ఎఎస్ఇఎఎన్)కు 'వ్యాపార గేట్‌వే'గా తయారు చేయాలనేదే పథకం. నాగాల దేశభక్తి, స్ఫూర్తిని, స్వాతంత్ర ఆకాంక్షను కించపరుస్తూ ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసే విధంగా కాల్పుల విరమణను భారతదేశం మానసికంగా వాడుకుంటుందని, దీని వలన ప్రయోజనం లేదని 2015లో ఎన్ఎస్‌సిఎన్(కె) 'కాల్పుల విరమణ' ఒప్పందం నుండి వైదొలిగింది. 2015 జూన్‌లో ఆర్మీ కాన్వాయ్‌పై జరిగిన దాడి తరువాత ఎన్ఎస్‌సిఎన్ (కె)తో కాల్పుల ఒప్పందం రద్దు అయ్యింది. ఎన్ఎస్‌సిఎన్ (కె)ను ప్రభుత్వం నిషేధించి టెర్రరిస్ట్ సంస్థగా ప్రకటించింది. ఆ సంస్థ నాయకుడు కాప్లాంగ్ (77 సంవత్సరాల వయస్సు) 2017 జూన్ నెలలో గుండెపోటుతో మరణించాడు.

నాగా జాతి విముక్తి ఉద్యమం:

ప్రపంచవ్యాప్తంగా జాతి విముక్తి పోరాటాలు పెల్లుబికి వివిధ దశలలో కొనసాగుతున్నాయి. ఈ పోరాటాలన్నీ ప్రభుత్వాల నిర్బంధం, అణచివేతను తీవ్రస్థాయిలో ఎదుర్కొంటున్నాయి. పెట్టుబడిదారీ విధానం తొలుత 'స్వాతంత్ర దేశాల' ఏర్పాటుకు తన వర్గ ప్రయోజనాల దృష్ట్యా సహకరించినా, రానురాను తన మార్కెట్ల విస్తరణ కోసం జాతీయ భావాలను, ప్రజాస్వామిక విలువలను తుడిచివేసే క్రమంలో నిరంకుశంగా మారింది.

తమిళ ఈలం (శ్రీలంక), కుర్దిస్థాన్ (టర్కీ, సిరియా) చచెన్యా (రష్యా), ఫిలిప్పీన్స్, ఐర్లాండ్, తైమూర్, పాలస్తీనా, ఆఫ్రికా అమెరికా నల్లజాతీయులు, లాటిన్ అమెరికాతో బాటు భారతదేశంలో నాగా, కశ్మీర్, పంజాబ్, జార్ఖండ్, ఉత్తరాఖండ్, గోర్ఖాలాండ్, మణిపూర్ జాతి విముక్తి ఉద్యమాలు ప్రపంచవ్యాప్తంగా అనేక ఆటుపోట్లతో బాటు, తీవ్ర నిర్బంధం మధ్య పెల్లుబికాయి. జాతుల హక్కులు, స్వయం నిర్ణయాధికారం, స్వీయపాలన ఆధారంగా జాతి విముక్తి ఉద్యమాలు తలెత్తాయి.

భారత ఈశాన్య భాగపు తూర్పు హిమాలయ పర్వత శ్రేణులలో బ్రహ్మపుత్ర నదీ పరివాహక ప్రాంతంలో చిన్న, పెద్ద లోయలతో ఈ ప్రాంతం ప్రకృతి రమణీయంగా ఉంటుంది. అస్సాం, అరుణాచల్ ప్రదేశ్, మణిపూర్, మేఘాలయా, మిజోరాం, నాగాలాండ్, త్రిపుర ఉండగా సిక్కిం 1975లో ఈశాన్య రాష్ట్రాల్లో చేరింది. ఏడు ఈశాన్య రాష్ట్రాలు మిగిలిన భారతదేశ ప్రధాన భూభాగంతో కేవలం 21 కిలోమీటర్ల సిలిగురి కారిడార్ (చికెన్ నెక్ కారిడార్)తో కలపబడి ఉన్నాయి. చైనా, నేపాల్, మయన్మార్, బంగ్లాదేశ్, భూటాన్ సరిహద్దు దేశాలు. బ్రిటిష్ వలస పాలన కిందికి చివరిగా వచ్చి చేరిన భారత ఉపఖండ ప్రాంతాలు ఈశాన్య రాష్ట్రాలే.

ఈశాన్య రాష్ట్రాల ప్రజలు 'మంగోలాయిడ్' జాతికి చెంది ప్రత్యేకమైన సంస్కృతి, ఆచార వ్యవహారాలు, భాషలు భిన్న జాతుల సమూహంకు చెందిన వారు. స్వేచ్ఛా జీవనంకు అలవాటు పడినవారు. ఈశాన్య భారతం జాతి రీత్యా మిగిలిన భారత భూభాగంకు అత్యంత భిన్నమైనదని ప్రముఖ మానవ హక్కుల న్యాయవాది నందితా హాక్సర్ పేర్కొన్నారు. స్వయం నిర్ణయాధికారం కోసం ఈశాన్య ప్రాంతాల ప్రజలు ముఖ్యంగా నాగాలాండ్‌లో నాగాజాతి ప్రజలు అరవై ఏండ్లకు పైగా సాగిస్తున్న జాతి విముక్తి ఉద్యమం ప్రధానంగా వలసవాద, విస్తరణవాద, సామ్రాజ్యవాద వ్యతిరేక ఉద్యమం.

జాతుల హింస, తీవ్రవాదం, చొరబాటుదారులు వంటి కట్టుబడి పద ప్రయోగాలతో జాతి విముక్తి ఉద్యమాలను భారత ప్రభుత్వం, సామ్రాజ్యవాదం స్వేచ్ఛా స్వాతంత్ర పోరాటాలను కేవలం శాంతి భద్రతల సమస్యగా కుదించివేస్తున్నాయి.

నాగాలు ఎవరు? ఎందుకు పోరాటం?

ప్రాథమికంగా నాగా జాతి విముక్తి ఉద్యమం లక్ష్యం 'నాగాజాతి దేశం' ఏర్పాటు. స్వయం నిర్ణయాధికారం, స్వేచ్ఛ, రాజకీయ సార్వభౌమ నాగా ప్రాంత ఏర్పాటు వారి లక్ష్యం. జాతి గుర్తింపు వారి సమస్య. నాగా సమస్యకు ప్రధాన కారణాలు బ్రిటిష్ వలసవాదం, భారత విస్తరణవాదం, సామ్రాజ్యవాదం, రెండో ప్రపంచ యుద్ధం, సమస్య పరిష్కారంలో భారత కేంద్ర ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేకపోవడం.

బ్రిటిష్ పాలనకంటే ముందు భారతదేశంకు చెందిన ఏరాజు, రాణి కూడా ఈశాన్య ప్రాంతంలో పాలన చేయలేదు. బ్రిటిష్ వలసవాదులు కూడా మొత్తం ఈశాన్య భూభాగాలను తమ ఆధీనంలోకి తెచ్చుకోలేదు. స్థానిక స్వతంత్ర రాజులు, గిరిజన పెద్దలే ఈశాన్య రాష్ట్రాలను పాలించారు. దీనిలో భారత ప్రధాన భూభాగంతో ఈశాన్య ప్రజలకు పెద్ద సంబంధాలు లేవు. ఆ ప్రాంత ప్రజలు సంపూర్ణ స్వేచ్ఛా వాతావరణంలో జీవిస్తూ ఆ ప్రాంత మూలవాసులుగానే ఉండి భారత భూభాగంకు సంబంధం లేకుండా ఆగ్నేయాసియా కొండ ప్రాంత సమాజాలుగానే భావిస్తాయి. వారి చరిత్ర లిఖితంకన్నా మౌఖికంగానే అధికం.

బ్రిటిష్ వారి నుండి అధికార మార్పిడి అనంతరం భారత పాలక వర్గం బలమైన రాజ్యస్థాపన కోసం విస్తరణ వాద ప్రయత్నాలలో భాగంగా బ్రిటిష్ ఇండియాలో పూర్తిగా లేదా పాక్షికంగా మినహాయించబడ్డ ఈశాన్య ప్రాంతాలను సైతం 'ఇండియన్ యూనియన్'లో బలవంతంగా కలుపుకుంది. ఈ ప్రాంతంలో నివసించే ప్రజలు వెనుకబడిన గిరిజన తరగతులకు చెందినవారు. భారత ప్రభుత్వ విస్తరణ లక్ష్యానికి భిన్నంగా, దానికి నిరసనగా నాగాలు తమకున్న 'భిన్న జాతి' లక్షణాలను, ప్రత్యేక చరిత్ర కారణంగా స్వయం నిర్ణయాధికారం కావాలనే డిమాండ్‌ను ముందుకు తెచ్చారు. ఇండియన్ యూనియన్‌లో తమను భాగం చేయడం నాగాలకు సహించలేదు. భారతదేశ పాలన, ఆధిపత్యం, ప్రభుత్వంపై తమ స్వయం నిర్ణయాధికారంతో బాటు 'విడిపోయే హక్కు' కోసం ఆరంభంలో నాగాలు శాంతియుత పోరాటాలనే సాగించారు. అయితే నాగాల తిరుగుబాటును తేలికగా సాయుధ బలగాలతో అంతం చేయవచ్చునని భారత ప్రభుత్వం భావించింది. దీనితో నాగాలు స్వతంత్ర రాజ్యం కోసం సాయుధ పోరాట మార్గం చేపట్టారు.

భారతదేశ వైశాల్యంలో సుమారు 7.6 శాతం వైశాల్యం, జనాభాలో 3.6 శాతం వాటాతో ఈశాన్య ప్రాంతం ఉంటుంది. భారతదేశంలో నివసిస్తున్న వివిధ ప్రజా సమూహాల, జాతుల గణనలో సమాచార లోపం ఉందని, 'పీపుల్ ఆఫ్ ఇండియా' పథకాన్ని 1985లో ఆంత్రోపాలాజికల్ (మానవశాస్త్ర) సర్వే ఆఫ్ ఇండియా ప్రారంభించింది. పీపుల్ ఆఫ్ ఇండియా నివేదిక ప్రకారం దేశంలో 5633 కమ్యూనిటీలు ఉండగా దానిలో 635 గిరిజన సమూహాలుగా గుర్తించారు. వీటిలో ఈశాన్య ప్రాంతంలో 213 గిరిజన సమూహాలు ఉన్నట్లుగా తెలిపారు. దీని ప్రకారం 325 భాషలలో 175 భాషలు టిబెట్-బర్మన్, మాన్‌ఖేర్

కుటుంబానికి చెందిన ఈశాన్య ప్రాంతంలో ఉనికిలో ఉన్నాయి. కొన్ని గిరిజన తెగలు మైదాన ప్రాంతంలో నివసిస్తున్నా చాలా స్థానిక మూలవాసులు కొండలు, గుట్టల్లోనే జీవనం సాగిస్తున్నారు. దేశంలో సుమారుగా 12.28 శాతం గిరిజన తెగల ప్రజలు ఈశాన్య ప్రాంతంలోనే ఉన్నారు. ఈశాన్య ప్రాంతం జాతుల విషయంలోనే కాకుండా ప్రకృతి సంపదలో కూడా భిన్నత్వం కలిగివుంది. భారతదేశంలో 25 శాతం అడవులు అక్కడే ఉన్నాయి. ప్రపంచంలో ఉన్న 25 అత్యంత అనుకూల జీవ వైవిధ్య ప్రాంతాలలో ఈశాన్య ప్రాంతం ఒకటి.

టిబెట్-బర్మన్ కుటుంబానికి చెందిన గ్రేటర్ మంగోలియన్ జాతి వారైన నాగాలు నాగాలాండ్, అస్సాం, మణిపూర్, అరుణాచల్ ప్రదేశ్, చైనా, ఇండియా, మయన్మార్‌లలో విస్తరించి ఉన్నారు. సుమారు 33 తెగల ప్రజలు నాగాజాతిగా సమీకృతమయ్యారు. తెగల మధ్య పరస్పర ఘర్షణలు ఉన్నా వారి గ్రామీణ కుటుంబ సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, స్వయం సమృద్ధి, స్వయంపాలనతో ఆ ఘర్షణలను కొంతవరకూ నివారించుకున్నారు. ఇటు భారత రాజుల కింద, అటు బ్రిటిష్ పాలకుల కిందా నాగాలు లేరు.

స్వయం ప్రతిపత్తి గల నాగా ప్రాంతాలలో బ్రిటిష్ పాలకులు పరిపాలనా సౌలభ్యం కోసం, చైనా, రష్యాల నుండి దాడులను తప్పించుకోవడం కోసం తేయాకు తోటల పెంపకంతో ప్రారంభించి, అస్సాం నుండి మణిపూర్‌కు చేపట్టిన రోడ్డు నిర్మాణంతో నాగాలు ఆందోళన చెందారు. బ్రిటిష్ పాలకులను ఎదురించడం ప్రారంభించారు. 1839 సంవత్సరం నుండి నాగాలపై సైనికదాడులను బ్రిటిష్ పాలకులు ప్రారంభించారు. కోహిమా కేంద్రంగా ఏర్పడిన జిల్లా చుట్టు ప్రక్కల ప్రాంతాలలో బ్రిటిష్ ప్రాబల్యం ఉన్నప్పటికీ, తూర్పు, ఉత్తర ప్రాంతాలు నాగాల స్థానిక పాలనలోనే ఉన్నాయి. 1881లో నాగా కొండ ప్రాంతాలు బ్రిటిష్ ఆధీనంలోనికి వెళ్లాయి. నాగాలపై బ్రిటిష్ దురాక్రమణ 1832లోనే ప్రారంభమైనా 1879 సంవత్సరం నాగాలను బ్రిటిష్ పాలకులు జయించారు. బ్రిటిష్ దురాక్రమణను నాగాలు వీరోచితంగా ఎదుర్కొన్నారు. 1886 సంవత్సరం నాగా హిల్స్ డిస్ట్రిక్ట్‌ను ఏర్పాటు చేశారు. బ్రిటిష్ ప్రభుత్వాన్ని నాగా ప్రజలు గుర్తించలేదు. అయితే ఈ సమయంలో నాగా ప్రాంతాలలో క్రైస్తవ మత వ్యాప్తి జరిగింది.

బ్రిటిష్ పాలన అనంతరం ఏర్పడిన భారత ప్రభుత్వంతో నాగాల పోరాటం మొదలైంది. భారత ప్రభుత్వం నాగ తెగల మధ్య విభజనకు ప్రయత్నించి నాగా ఉద్యమాన్ని నీరుగార్చే యత్నాలు మొదలు పెట్టింది. 1918 లోనే ఏర్పడిన 'నాగా క్లబ్' తమ మానాన తమను వదిలివేసి పూర్వం వలే స్వాతంత్ర్యంగా బతుకుతామని 1929లో 'సైమన్ కమీషన్'కు లేఖ ఇచ్చింది.

అంగ్‌మీ జాపు ఫిజో నాయకత్వాన ఏర్పడిన నాగా జాతీయ కౌన్సిల్ (ఎన్ఎన్‌సి) 14 ఆగస్టు 1947నాడు నాగాలాండ్‌ను స్వతంత్ర సార్వభౌమ రాజ్యంగా ప్రకటించింది. 1951లో జరిగిన రిఫరెండంలో 99 శాతం నాగా ప్రజలు స్వాతంత్ర నాగాలాండ్‌కే పట్టం కట్టారు.

షిల్లాంగ్ ఒప్పందాన్ని తిరస్కరిస్తూ 1980లో నేషనల్ సోషలిస్ట్ కౌన్సిల్ ఆఫ్ నాగాలాండ్ ఏర్పడింది. 1988లో అది ఎన్ఎస్‌సిఎన్ (ఐఎం) గ్రేటర్ నాగాలిమ్ ఏర్పాటును డిమాండ్ చేసింది.

1947లో నాగా-అక్బర్ హైదరీ ఒప్పందం ప్రకారం నాగాలు తమ ఆకాంక్షల మేర స్వంతంగా, స్వేచ్ఛగా ఉండే హక్కును గుర్తించడం జరిగింది. అస్సాం గవర్నర్ ఇండియా తరుపున ఏజెంట్‌గా ఉంటూ 10 సంవత్సరాల పాటు ఒప్పందం అమలును పర్యవేక్షించి, ఆ తరువాత కొనసాగాలా? వద్దా! అనేది నిర్ణయిస్తాడు.

1960 జూలైలో 16 సూత్రాల ఒప్పందంతో ప్రత్యేక నాగాలాండ్ రాష్ట్రం ఏర్పడి భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ కిందికి వచ్చింది. నాగా నేషనల్ కౌన్సిల్ ఈ ప్రతిపాదనను తిరస్కరించింది. ఆ తరువాత వచ్చిన 'నాగాలాండ్ పరిరక్షణ చట్టం-1962' ద్వారా పౌర నిర్వహణ పేర భారత అధికారులకు ఎనలేని అధికారాలు వచ్చాయి. 1960లో జరిగిన నాగా పీపుల్ కన్వెన్షన్ ప్రకారం నాగాల మత సంబంధ లేదా సాంఘిక ఆచారాలకు చెందిన, కొన్ని సివిల్, క్రిమినల్ న్యాయాలకు భారత పార్లమెంట్ చేసిన ఏ చట్టం లేదా న్యాయ సూత్రాలకు నాగాలాండ్ శాసనసభ అనుమతి లేకుండా చట్టబద్ధత ఉండదు.

శాంతి చర్చల పేరుతో ఎన్ఎస్‌సిఎన్ (ఐఎం) నాయకులతో 1995లో పారిస్‌లో అప్పటి ప్రధానమంత్రి పి.వి. నరసింహారావు కలిసాడు. 1997లో దేవెగౌడ, 1998లో వాజపాయి ప్రధానమంత్రి హోదాలో నాగా నాయకులతో విదేశాలలో చర్చలు జరిపారు. మోడీ ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ పాత కాపు పి.బి. ఆచార్యను నాగాలాండ్ గవర్నర్‌గా నియమించింది. నాగాల నాయకత్వానికి, భారత ప్రభుత్వ బృందాలకు జరిగిన చర్చలు విఫలం అయ్యాయి. నాగాలు మొదటి నుండి స్వయం నిర్ణయాధికారం కోసం పట్టుపడుతూనే వస్తున్నారు. ప్రభుత్వం మాత్రం భారతరాజ్యాంగ పరిధిలోనే పరిష్కారం అని, స్వయం నిర్ణయాధికారం కుదరదని చెబుతూ వస్తోంది. నాగాలాండ్‌లో భారత రాజ్యాంగం అమలు అత్యంత దుర్మార్గంగా, పాశవికంగా, అప్రజాస్వామికంగా చేయబడుతోంది.

క్రూర చట్టాలు, నిర్బంధం, అణిచివేత

నాగా ప్రజలపై విస్తరణవాద ప్రభుత్వ దమనకాండను మాటల్లో వర్ణించలేం. రాజ్యాంగంలో ఆరవ షెడ్యూల్ కల్పించిన ప్రత్యేక హోదాను నాగా ప్రాంతంలో ప్రభుత్వం, దాని కార్యనిర్వాహక వర్గం వాస్తవంగా అమలు చేయలేదు. మాటలకు చేతలకు పొంతన లేకపోవడంతో నాగాల పోరాటం ఉధృతం అయ్యింది.

సైనిక బలగాల ప్రత్యేక అధికారాల చట్టం-1958 నెహ్రూ ప్రధానమంత్రిగా ఉన్న పార్లమెంట్ ఆమోదించింది. నాగాల తిరుగుబాటును అణిచివేయడానికి కింది స్థాయి సైనిక అధికారులకు కూడా విశేష అధికారాలు ధారాదత్తం చేసింది ఈ చట్టం. నాగాలాండ్ మొత్తానికే కాక ఈశాన్య రాష్ట్రాలన్నింటిలోనూ కొన్ని ప్రాంతాలు మినహా ఈ క్రూర చట్టాన్ని అమలు పరిచారు. ఈ చట్టం ఇచ్చిన అధికారాలను సైనిక బలగాలు విశృంఖలంగా ఉపయోగించుకున్నాయి. గృహ దహనాలు, వ్యక్తుల అపహరణ, మాయం చేయడం, బూటకపు ఎదురు కాల్పులు, గ్రామాల మీద సామూహిక హత్యాకాండ, స్త్రీలపై అత్యాచారాలు, అమాయకులను అనుమానంపై అరెస్ట్ చేసి కరెంట్ షాక్‌లు ఇవ్వడం, మర్మావయవాల్లో ఇనుపకడ్డీలు దూర్చడం, రోజువారీ సాధారణ కార్యక్రమాలుగా సైనిక బలగాలు నాగా ప్రాంతంలో విచ్చలవిడిగా కొనసాగించాయి. ఇంచుమించు ప్రతీ నాగా కుటుంబంలో కనీసం ఒక్కరైనా సైనిక బలగాల బాధితులుగా ఉన్నారంటే అతిశయోక్తి

కాదు. నెహ్రూ సైనిక బలగాలు బ్రిటిష్ సైనిక బలగాలను మించి నాగాలాండ్‌లో దుశ్చర్యలకు పాల్పడ్డాయి. నాగాలాండ్ మొత్తం కల్లోల ప్రాంత చట్టం అమలైంది. భారత ప్రభుత్వం నాగా జాతీయ కౌన్సిల్‌ను, నాగా సమాఖ్య ప్రభుత్వాన్ని 'చట్ట వ్యతిరేక కార్యక్రమాలు (నివారణ) చట్టం–1967' కింద నిషేధించింది. పౌర అధికారాలకు మద్దతు పేరుతో సైనిక బలగాలు చేసిన ఆకృత్యాలపై, సైనికాధికారుల చర్యలపై కొన్ని సంఘటనలపై విచారణ కోసం వేసిన జస్టిస్ డి.ఎం. సేన్ విచారణ సంఘం సైనికాధికారుల చర్యలను తీవ్రంగా విమర్శించింది. పౌర చట్టాల పరిధిలోనే సైనిక అధికారులు నడుచుకోవాలని ప్రకటించింది. భారత ప్రభుత్వం కొత్త చట్టాలు నాగా ప్రాంతంలో మరింత అలజడిని సృష్టించి సమస్యను జటిలం చేసాయి గానీ పరిష్కారాన్ని చూపలేకపోయాయి.

నాగా సమస్యపై ప్రధాని మోడీ ప్రకటన చారిత్రాత్మకమేనా?

ఆ జాయింట్ ఇంటెలిజెన్స్ కమిటీ చైర్మన్‌గా ఐబిలో పనిచేసిన ఐపిఎస్ అధికారి ఆర్.ఎన్. రవిని కేంద్ర ప్రభుత్వం నియమించింది. ఈశాన్య రాష్ట్రాల వ్యవహారాలలో అనుభవం ఉన్న రవిని ప్రధాని మోడీ నాగాలాండ్ గవర్నర్ పి.బి. ఆచార్యకు తోడుగా, నాగా సంస్థలతో (ఎన్ఎస్‌సిఎన్–ఐఎం) చర్చలు జరపడానికి మధ్యవర్తిగా నియమించింది. 18 ఏళ్లుగా సాగిన 80 దఫాల చర్చల అనంతరం ఎన్ఎస్‌సిఎన్–ఐఎం ప్రధాన కార్యదర్శి తుయింగలెంగ్ ముయివాకు భారత ప్రభుత్వ మధ్యవర్తి రవి ఆగస్టు 3 'శాంతి ఒప్పందం'పై ప్రధాని మోడీ (2015 ఆగస్టు 3 నాడు జరిగింది) సమక్షంలో సంతకాలు చేశారు. ఈ ముయివా – రవి శాంతి ఒప్పందం చారిత్రాత్మకమైనదని ప్రధాని ప్రకటించడం జరిగింది. అయితే కేంద్ర సహాయ హోం మంత్రి కిరణ్ రిజిజు, నాగాలాండ్ ముఖ్యమంత్రి టి.ఆర్. జెలియాంగ్ మాత్రం ఇది కేవలం 'కార్యాచరణ ఒప్పందం' మాత్రమేనని ప్రకటించారు. అలాగే కిరణ్ రిజిజు కొద్దికాలం క్రితం మాట్లాడుతూ ఎన్ఎస్‌సిఎన్ (ఐఎం) 'నాగా సార్వభౌమాధికారం' డిమాండ్‌ను వదులుకుందని ప్రకటించగా, దిమాపూర్ పట్టణంలో ముయివా 69వ నాగా స్వాతంత్ర్య దినోత్సవం జరిపి, ఎన్ఎస్‌సిఎన్ ఎప్పుడూ నాగా సార్వభౌమత్వాన్ని వదులుకోదని స్పష్టంగా ప్రకటిస్తూ ఇండో–నాగా తుది పరిష్కారం 'భాగస్వామ్య సార్వభౌమత్వం (షేర్డ్ సావర్‌నిటి)' భావన ప్రతిపాదికన ఉంటుందని చెప్పడం గమనించాలి.

నాగా ప్రజలు తమ స్వయం నిర్ణయాధికారం, సార్వభౌమత్వ హక్కులను వదులుకొనే స్థితిలో లేరు. భారత ప్రభుత్వం ఒకపక్క శాంతిచర్చలు అంటూ మరొక పక్క సైనిక బలగాల ద్వారా నాగాలాండ్‌లో తీవ్ర నిర్బంధం అమలు చేస్తుంది. గత 70 ఏండ్లుగా భారత ప్రధాన మంత్రులు తమను మోసం చేస్తున్నారని నాగాలు భావిస్తున్నారు. 1952లో జరిగిన తొలి సాధారణ ఎన్నికలు నాగాలు బహిష్కరించి తమ సమస్యకు పరిష్కారం కావాలని డిమాండ్ చేశారు. 1953లో తమ డిమాండ్లపై విజ్ఞాపన పత్రాన్ని నెహ్రూకు అందచేయాలని నాగాలు ప్రయత్నించగా వాటిని స్వీకరించకుండా, కనీసం వారి మాటలు వినకుండా వెళ్లడం జరిగింది. మా మాటలు వినని నెహ్రూ సభలలో తాము కూడా ఆయన మాటలు వినమని సుమారు ఐదువేల మంది సభ నుండి ఒక్కరు కూడా మిగలకుండా వెళ్లిపోయారు. మరునాడే నాగా నాయకులు అరెస్ట్ కాబడ్డారు. గ్రామాలపై దాడులు జరిగాయి. అంగమి తెగ న్యాయమూర్తి జసిబాటె అంగమిని భారత సైన్యం కాల్చి చంపింది.

నాగా నాయకులు గాంధీజీని కలిసినప్పుడు గాంధీ నాగా జాతి సమస్యపై మాట్లాడుతూ – "నాగాలు భారత జాతి ప్రజలు కాదనుకుంటే, వారు భారత భూభాగంకు చెందకపోతే ఇక విషయం ఏముంది? ఇండియన్ యూనియన్లో చేరమని నాగాలను ఎవరు బలవంతం చేయజాలరు. స్వతంత్రంగా ఉండడం నాగాల హక్కు. నేను సహోదరతను నమ్ముతాను గానీ బలవంతపు ఐక్యతపై నాకు నమ్మకం లేదు". 1947 ఆగస్టు 5నాడు నాగాలుగా మేం స్వాతంత్ర్యం ప్రకటించుకుంటాం అని చెప్పగా, గాంధీ – "అంత వరకూ ఎందుకు ఈ రోజే (14 ఆగస్టు) ప్రకటించుకోవచ్చునని" చెప్పడం జరిగింది.

బ్రిటిష్ వలస పాలకులతో సుమారు 48 ఏండ్లు నాగా పోరాడి, వారితో ఎటువంటి ఒడంబడిక చేసుకోలేదు. 70 ఏండ్లుగా భారత ప్రభుత్వ నిర్బంధ, అణిచివేతలకు వ్యతిరేకంగా తమ స్వయం నిర్ణయాధికారం కోసం అలుపెరగని పోరాటాన్ని నాగాలు కొనసాగిస్తు న్నారు. 'జాతుల హక్కుల'ను గౌరవిస్తూ ప్రజాస్వామిక, ప్రగతిశీల ఉద్యమాలు, వ్యక్తులు నాగా పోరాటాలకు సంఘీభావం తెలపాలి. స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను సాయుధ బలగాల శక్తితో, నిర్బంధం అణిచివేతతో అడ్డుకోవాలనుకోవడం అరచేతితో సూర్యకాంతిని ఆపాలనుకోవడమే.

(రచయిత అధ్యాపకులు) వీ

నేనిక మాట్లాడక తప్పదు

కేంద్ర ప్రభుత్వ ఆర్థిక విధానాలు ఎంత విధ్వంసకరంగా అమలవుతున్నాయో వివరిస్తున్నారు భారతీయ జనతా పార్టీ నాయకుడు, కేంద్ర మాజీ ఆర్థిక మంత్రి యశ్వంత్ సిన్హా

ప్రస్తుత ఆర్థిక మంత్రి ఆర్థిక వ్యవస్థను ఎంత గందరగోళం చేశారో ఇప్పటికైనా మాట్లాడకపోతే నేను నా జాతీయ బాధ్యతను నిర్వర్తించడంలో విఫలమైనట్టే. నేను చెప్పబోయే విషయాలు భారతీయ జనతా పార్టీలోనూ, బైటా ఉన్న అత్యధిక సంఖ్యాకుల మనోభావాలను ప్రతిఫలిస్తు న్నాయని, కాని వారు భయంతో మాట్లాడలేక పోతున్నారని కూడ నా నమ్మకం.

ఈ ప్రభుత్వంలోకెల్లా అత్యుత్తముడని, అత్యంత ప్రతిభావంతుడని అరుణ్ జైట్లీకి పేరుంది. కొత్త ప్రభుత్వంలో ఆయనే ఆర్థికమంత్రి కాబోతున్నాడనేది 2014 ఎన్నికలకు ముందే నిర్ణయమైపోయింది. అమృత్ సర్ నుంచి పోటీ చేసి ఎన్నికల్లో ఓడిపోయినప్పటికీ ఆయన నియామకానికి ఆ ఓటమి అడ్డు తగలలేదు. ఇటువంటి పరిస్థితిలోనే అటల్ బిహారీ వాజపాయి జస్వంత్ సింగ్ నూ, ప్రమోద్ మహాజన్ నూ నియమించడానికి నిరాకరించారని గుర్తు తెచ్చుకోవడం అవసరం. నిజానికి వారిద్దరూ ఆయనకు అత్యంత సన్నిహితులు, అయినా ఆయన వారిని 1998లో తన మంత్రివర్గంలో చేర్చుకోలేదు.

అరుణ్ జైట్లీ ఎంతగా పక్కన పెట్టడానికి వీలు లేని వ్యక్తో మరొక ఉదంతం కూడ రుజువు చేసింది. ప్రధానమంత్రి ఆయనకు కేవలం పెట్టుబడుల ఉపసంహరణ మంత్రిత్వశాఖతో సహా ఆర్థిక మంత్రిత్వ శాఖను మాత్రమే కాదు, రక్షణ మంత్రిత్వ శాఖనూ, కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖనూ కూడ అప్పగించారు. ఒకేసారి నాలుగు మంత్రిత్వ శాఖలు, వాటిలో ఇప్పుడు ఆయన మూడిటిని నిర్వహిస్తున్నారు. నేను కూడ ఆర్థిక మంత్రిత్వశాఖను నిర్వహించాను గనుక ఆ ఒక్క చోటనే ఎంత ఎక్కువ, కష్టమైన పని ఉంటుందో నాకు తెలుసు.

ఆర్థిక మంత్రిత్వ శాఖలో మామూలు సమయంలోనే పనులు సక్రమంగా జరగాలంటే అధిపతి మరేవైపూ చూడకుండా శ్రద్ధపెట్టవలసి ఉంటుంది. ఇక కష్టభరితమైన పరిస్థితులలో రోజుకు ఇరవైనాలుగు గంటలూ, వారానికి ఏడురోజులూ చేసినా తీరని పని ఉంటుంది. సహజంగానే అరుణ్ జైట్లీ వంటి మహా శక్తిమంతుడు కూడ ఆ కర్తవ్యానికి న్యాయం చేయడం కుదరదు.

మొట్టమొదట, జైట్లీ చాల అదృష్టవంతుడైన ఆర్థిక మంత్రి. సరళీకరణ విధానాల అనంతర యుగంలో ఆర్థిక మంత్రులందరి కన్న ఎక్కువ అదృష్టవంతుడు. అంతర్జాతీయ ముడి చమురు ధరలు తగ్గిపోవడంతో లక్షల కోట్ల రూపాయలు ఆయన అందుబాటులోకి వచ్చాయి. ఈ కనీవినీ ఎరుగని కానుకను జాగ్రత్తగా, ఊహాత్మకతతో వాడవలసి ఉండింది. ఆగిపోయిన పథకాలు, బ్యాంకుల మొండి బకాయిలు వంటి వారసత్వంగా వచ్చిన సమస్యలు అట్లాగే ఉన్నాయి గాని, ముడి చమురు కానుక లాగనే వాటితో కూడ ఆలోచనాత్మకంగా వ్యవహరించి ఉండవచ్చు. కాని ఆ చమురు కానుకను వృథా చేయడం జరిగింది. వారసత్వంగా వచ్చిన సమస్యలను కొనసాగనివ్వడం మాత్రమే కాదు, ఇంకా దిగజారనిచ్చారు.

అందువల్ల, ఇవాళ భారత ఆర్థిక వ్యవస్థ స్థితి ఏమిటి? గత రెండు దశాబ్దాలలో ఎన్నడూ లేనంతగా ప్రైవేటు పెట్టుబడి కృశించిపోయింది. పారిశ్రామిక ఉత్పత్తి కుప్పకూలిపోవడమే తరువాయి. వ్యవసాయం సంక్షోభంలో ఉంది. శ్రామిక శక్తికి అతి ఎక్కువగా ఉపాధి కల్పిస్తున్న నిర్మాణ పరిశ్రమ కష్టాల్లో ఉంది. మిగిలిన సేవా రంగాలన్నీ నత్తనడక నడుస్తున్నాయి. ఎగుమతులు తగ్గిపోయాయి. ఆర్థిక వ్యవస్థలో ఒక రంగం తర్వాత మరొక రంగం సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయి. పెద్దనోట్ల రద్దు అడ్డూ ఆపూ లేని ఆర్థిక విధ్వంసంగా రుజువైంది. అపసవ్యంగా రూపొందించి, అసమర్థంగా అమలు చేసిన వస్తు, సేవల పన్ను వ్యాపార రంగంలో బీభత్సం సృష్టించింది. ఎన్నో వ్యాపారాలను ముంచివేసింది. లెక్కలేనంతమంది, కోట్లాది మంది తమ ఉద్యోగాలు పోగొట్టుకున్నారు. మరొకవైపు శ్రామిక మార్కెట్ లోకి వస్తున్న కొత్తవారికి ఎటువంటి కొత్త అవకాశాలూ రావడం లేదు. ఒక త్రైమాసికం తర్వాత మరొక త్రైమాసికం ఆర్థిక వ్యవస్థ వృద్ధిరేటు దిగజారుతూ వస్తున్నది. చివరికి వర్తమాన ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో అది కనిష్టస్థాయికి 5.7 శాతానికి పడిపోయింది. ఇది గత మూడు సంవత్సరాలలో అత్యంత కనిష్ట వృద్ధి రేటు. ప్రభుత్వ ప్రతినిధులు ఈ వృద్ధిరేటు తగ్గుదలలో పెద్దనోట్ల రద్దు బాధ్యత ఏమీ లేదని నమ్మబలుకుతున్నారు. వారు చెప్పేది నిజమే. ఈ తగ్గుదల చాల రోజుల ముందే మొదలయింది. పెద్దనోట్ల రద్దు అగ్నికి ఆజ్యం పోసింది. అంతే.

అంతేకాదు, ప్రస్తుత ప్రభుత్వం జాతీయాదాయాన్ని గణించే సంవిధానాన్ని 2015లో మార్చిందని గమనంలో ఉంచుకోవాలి. తత్ఫలితంగా గతంలో లెక్కించిన వృద్ధి రేటు వార్షికంగా సంఖ్యాత్మకంగా 200 మౌలిక పాయింట్లు పెరిగింది. అంటే, పాత పద్ధతిలో గనుక లెక్కిస్తే, ప్రస్తుత వృద్ధి రేటు చెపుతున్నట్టుగా 5.7 శాతం కాదనీ, వాస్తవంగా 3.7 శాతంగానీ, అంతకంటె తక్కువగానీ కావచ్చునని తెలుతుంది.

చివరికి, ఈ తగ్గుదల క్షణికమైనదో, “సాంకేతిక”మైనదో కాదని, ఇది ఎక్కువకాలం ఉండబోతున్నదని, డిమాండ్ తగ్గుదల మొత్తం పరిస్థితిని మరింత విషమంగా మార్చిందని దేశంలోని అత్యంత పెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకు అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎన్నడూ లేనంత స్పష్టంగా ప్రకటించింది. గత త్రైమాసికంలో తగ్గుదల “సాంకేతిక”మైన అంశమనీ, అది త్వరలోనే సరి అవుతుందనీ భారతీయ జనతా పార్టీ

అధ్యక్షుడు అంతకు కొద్ది రోజుల ముందే చేసిన ప్రకటనను స్టేట్ బ్యాంక్ ప్రకటన బహిరంగంగా ఖండించింది. ఒత్తిడికి గురవుతున్న రంగాల పొడవాటి జాబితాలోకి తాజాగా టెలికాం రంగం కూడ చేరిందని ఎస్ బి ఐ చైర్మన్ ప్రకటించారు.

ఈ పతనానికి కారణాలు మరీ ఎక్కువేమీ కావు, అవేవీ హఠాత్తుగా ఊడిపడలేదు. వాటిని దీర్ఘకాలంగా పేరుకుపోనిచ్చారు. చివరికవి ప్రస్తుత సంక్షోభానికి దారి తీశాయి. వాటిని ఊహించడం, వాటికి వ్యతిరేకంగా చర్యలు తీసుకోవడం కష్టమేమీ కాదు. కాని ఆ పని చేయాలంటే ఆ పనికే సమయం కేటయించాలి. మనసు పెట్టి శ్రద్ధగా ఆలోచించాలి. అందులో ఇమిడి ఉన్న అంశాలను అర్థం చేసుకోవాలి. వాటితో వ్యవహరించడానికి ఒక ప్రణాళికను సిద్ధం చేసుకోవాలి. ఎన్నో అదనపు బాధ్యతలు నిర్వహిస్తూ ఇప్పటికే చాల బరువు మోస్తున్న వ్యక్తి నుంచి ఇవన్నీ ఆశించడం అత్యాశ కావచ్చు. అటువంటి పని చేయనందువల్ల ఫలితం ఏమిటో అందరికీ కళ్ల ఎదురుగా ఉంది.

ప్రధానమంత్రి చాల విచారంలో ఉన్నారు. ఆర్థిక మంత్రినీ, ఆ మంత్రిత్వ శాఖ అధికారులనూ పిలిచి ఒక సమావేశం ఏర్పాటు చేయాలనుకున్నారు. కాని ఆ సమావేశం నిరవధికంగా వాయిదా పడుతూ వస్తోంది. వృద్ధిని పునరుద్ధరించడానికి ఒక ప్యాకేజి ప్రకటిస్తానని ఆర్థిక మంత్రి వాగ్దానం చేశారు. మేమందరం ఊపిరి బిగబట్టి ఈ ప్యాకేజి కోసం ఎదురుచూస్తున్నాం. అది కూడ ఇంతవరకూ వెలువడలేదు. జరిగిన కొత్త విషయమేమంటే ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలిని పునర్నిర్మించారు. పంచపాండవుల లాగ ఈ ఐదుగురు సలహాదార్లు మనకోసం మహాభారత యుద్ధంలో విజయం సాధించి పెట్టనున్నారు.

ఈ సంవత్సరం వర్షాకాలం కూడ అనుకున్నంత ఆశాజనకంగా ఏమీ లేదు. అంటే, ఇది గ్రామీణ సంక్షోభాన్ని మరింత దిగజారుస్తుంది. కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు "భారీ" రుణ మాఫీ పథకాలు ప్రకటించాయి. ఆ "భారీ" వరాలు కొన్ని సందర్భాలలో ఒక్క పైస నుంచి కొన్ని రూపాయల వరకూ ఉన్నాయి. దేశంలోని నలభై ప్రధాన కంపెనీల మీద దివాళా విచారణ క్రమం నడుస్తోంది. మరెన్నో కూడ ఈ దివాళా ఎత్తిన కంపెనీల జాబితాలో చేరనున్నాయి. చిన్న, మధ్యతరహా వ్యాపార రంగం కనీవినీ ఎరగని మనుగడ సంక్షోభంతో కునారిల్లుతున్నది. వస్తు, సేవల పన్ను మొత్తం రు. 95,000 కోట్లు వసూలు అయిందని చెపుతుండగా, ఇన్ పుట్ పన్ను పరపతి (సంస్థలు చెల్లించిన పన్నులో నుంచి తిరిగి ఇవ్వవలసిన భాగం) అతి ఎక్కువగా రు. 65,000 కోట్లు అంటున్నారు. ఈ పన్ను పెద్దమొత్తంలో తిరిగి రావాలని కోరిన సంస్థల మీద దాడులు చేయమని ప్రభుత్వ ఆదాయ పన్ను శాఖలకు ఆదేశాలు ఇచ్చింది. ఎన్నో కంపెనీలకు, ప్రత్యేకంగా చిన్న, మధ్యతరహా రంగంలో, చేతిలో డబ్బు ఆడని స్థితి తలెత్తింది. కాని ఆర్థిక మంత్రిత్వ శాఖ ప్రస్తుత వ్యవహార సరళి ఇది. మేం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు దాడుల రాజ్యం నడుస్తున్నదని నిరసించాం. కాని ఇవాళ అదే నిత్యకృత్యమై పోయింది. పెద్ద నోట్ల రద్దు తర్వాత కోట్లాది మంది ప్రజల జీవితాల మీద ప్రభావం వేసే లక్షలాది కేసులను పరిశోధించే బాధ్యత ఆదాయపు పన్ను శాఖకు అప్పగించారు. మరొకవైపు ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ దగ్గరా, సిబిఐ దగ్గరా నిండుగా కేసులున్నాయి. ప్రజల మనసుల్లో భయాన్ని నింపడమే ఇవాళ సాధారణమైపోయింది.

ఆర్థిక వ్యవస్థలను నిర్మించడం కన్న విధ్వంసం చేయడం చాల సులభం. దిగజారుతున్న ఆర్థిక వ్యవస్థను 1998లో స్వీకరించిన మాకు దాన్ని పునరుద్ధరించడానికి 1990ల చివరా, 2000ల మొదటా నాలుగు సంవత్సరాల కష్టభరితమైన, కఠోరమైన కృషి అవసరమైంది. రాత్రికి రాత్రే ఆర్థిక వ్యవస్థను పునరుద్ధరించడానికి ఎవరిదగ్గరా మంత్ర దండమేదీ లేదు. ఇవాళ తీసుకునే చర్యలు ఫలితాలు ఇవ్వడానికి ఎంతో కాలం తీసుకుంటాయి. కనుక, రానున్న లోకసభ ఎన్నికల నాటికి ఆర్థిక వ్యవస్థ పునరుద్ధరణ జరగడం దాదాపు అసాధ్యమని అనిపిస్తున్నది. హఠాత్తుగా కుప్పకూలడం అనివార్యమని అనిపిస్తున్నది. అబద్ధాలు చెప్పడం, డంబాలు పలకడం ఎన్నికలకు పనికొస్తుంది గాని గడ్డు వాస్తవం ముందర అది ఆవిరైపోతుంది.

పేదరికాన్ని అత్యంత దగ్గరిగా చూశానని ప్రధానమంత్రి చెపుతూ ఉన్నారు. బహుశా భారతీయులందరూ అంతగానే పేదరికాన్ని దగ్గరిగా చూసేలా చేయడానికి ఆయన ఆర్థికమంత్రి ఎక్కువ కష్టపడు తున్నట్టున్నారు.

(భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు, 1990-91లో, 1998-2002లో కేంద్ర ఆర్థిక మంత్రి యశ్వంత్ సిన్హా కేంద్ర ప్రభుత్వ ఆర్థిక విధానాలపై అతి తీవ్రమైన ప్రతికూల వ్యాఖ్యలతో ఇండియన్ ఎక్స్ప్రెస్‌లో సెప్టెంబర్ 27, 2017న రాసిన వ్యాసం) వీ

కుదేలవుతున్న భారత ఆర్థిక వ్యవస్థ

***మోడీ ప్రభుత్వం అమలు పరుస్తున్న విధానాల వల్ల దేశ ఆర్థిక వ్యవస్థ దిగజారిపోతోందనీ, తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే అసలు సమస్యలను పక్కదారి పట్టించి, భావోద్వేగాలు రెచ్చగొడుతున్నారనీ అంటున్నారు* ఎ. నర్సింహా రెడ్డి**

నరేంద్ర మోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వ పాలన గత మూడేళ్లుగా ఉన్నది లేనట్టు, లేనిది ఉన్నట్టు ప్రచార ఆర్భాటంతో సాగిపోతోంది. నిన్నటి వరకు ప్రతిపక్షాలు, ప్రజా సంఘాలు, ప్రజాస్వామిక మేధావులు మోడీ పాలనలోని ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకించారు. ఇవాళ సొంత మనుషులే చీదరించుకునేంత అసంబద్ధమైన ఆర్థిక విధానాలు అవలంభిస్తూ 'అచ్ఛేదిన్'కు అవే పెద్ద 'సౌభాగ్య వెలుగు దివ్వె'లంటూ ప్రచార బాకాలూదుకోవడం మోడీకే చెల్లింది. పారిశ్రామిక, మార్కెట్ సూచీలు పాతాళం వైపు పరుగులెడుతున్నా... రూపాయి నానాటికి చితికిపోతున్నా కాషాయ పాలకులకు చీమకుట్టినట్టు కూడా లేదు. ప్రపంచంలోనే అతి వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా 8 శాతం జిడిపితో భారత్ రికార్డుల కెక్కడానికి ఘనత వహించిన మోడీ, జైట్లీల జోడీయే కారణమని కార్పొరేట్ మీడియా ఊదరగొట్టింది. అయితే ఇప్పుడేమైంది. దేశంలో పారిశ్రామిక ఉత్పత్తి కుదేలైంది. వ్యవసాయం సంక్షోభంలో పడింది. సేవారంగం మందగించింది. ఎగుమతులు చతికిలబడ్డాయి.

ఆర్థిక వ్యవస్థ స్వస్థత గూర్చి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రచారానికి వాస్తవానికి పొంతన కుదరడం లేదని 2017 తొలి త్రైమాసిక (ఏప్రిల్-జూన్) ఆర్థిక ఫలితాల గణాంకాలు తెలియజేస్తున్నాయి. ఈ మూడు మాసాల్లో జిడిపి వృద్ధిరేటు 5.7 శాతంగా నమోదైంది. 2014 మే నెలలో నరేంద్రమోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఇదే అతి తక్కువ వృద్ధిరేటు. వృద్ధిలో క్షీణింపు నమోదు కావడం ఇది వరుసగా ఆరవ త్రైమాసికం. దేశ ఆర్థిక వ్యవస్థ వృద్ధి మందగమనంలో కొనసాగుతున్న ఒక ధోరణిని ఇది సూచిస్తున్నది. జిడిపి వృద్ధిరేటు గత సంవత్సరం (2016-17) చివరి త్రైమాసికం (జనవరి-మార్చి)లో 6.1 శాతం కాగా 2017-18 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికం (ఏప్రిల్-జూన్) జిడిపి వృద్ధి రేటు 5.7 శాతానికి పడిపోయింది. 2017-18 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో ఆర్థిక వ్యవస్థకు చేకూరిన అదనపు స్థూల విలువ (జివిఎ) 5.6 శాతం. గత సంవత్సరం అదే కాలంలోని 7.6 శాతంతో పోల్చితే చాలా తక్కువ. వృద్ధికి మరో ముఖ్య సూచిక అదనంగా చేకూరిన స్థిర పెట్టుబడి (జిఎఫ్‌సిఎఫ్) గత సంవత్సరం ఇదే త్రైమాసికంలోని 31 శాతం నుంచి ఈ సంవత్సరం మొదటి త్రైమాసికంలో 29.8 శాతానికి పడిపోయింది. అంటే కార్పొరేట్ రంగం ఉత్పత్తిని విస్తరించలేదు. ప్రైవేట్ పెట్టుబడులు పెరగడం లేదంటే మార్కెట్‌లో వస్తువులకు గిరాకి లేనట్టు భావించాలి.

'మేక్ ఇన్ ఇండియా' గూర్చి మూడేళ్లుగా పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నా, వస్తూత్పత్తి (మాన్‌ఫ్యాక్చరింగ్) రంగం పుంజుకోలేదు. 2017-18 తొలి త్రైమాసికంలో వృద్ధిరేటు తగ్గడానికి ప్రధాన కారణం ఈ రంగంలో మందగింపే. సంవత్సరం క్రితం ఇదే మాసాల్లో 10.7 శాతం ఉన్న వృద్ధి ఈ ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో 1.2 శాతానికి కుప్పకూలింది. మైనింగ్, క్వారీయింగ్ 0.7 శాతం నెగటివ్ వృద్ధిని నమోదు చేయగా, నిర్మాణరంగం వృద్ధి 2 శాతమే. ఇదిలా ఉండగా క్రూడ్ ఆయిల్, రిఫైనరీ ఉత్పత్తులు, ఎరువులు, సిమెంట్ తదితర 8 కీలక రంగాల్లో వృద్ధి జూలైలో 2.4 శాతానికి మందగించినట్లు అధికారిక గణాంకాలు తెలుపుతున్నాయి. జిడిపి మందగించడమంటే కొత్త ఉపాధులు రాకపోగా ప్రస్తుతమున్నవి తగ్గడం, ప్రైవేటు పెట్టుబడులు నెమ్మదించడం కూడా. అంటే ఉపాధిరహిత వృద్ధిని మోడీ ప్రభుత్వం కొనసాగిస్తున్నదని అర్థం.

ఆర్థిక వ్యవస్థ వృద్ధి మందగమనంలో పడడానికి ముఖ్య కారణాలను ఇటీవల పార్లమెంటుకు సమర్పించిన రెండవ ఆర్థిక సర్వే ఇలా పేర్కొన్నది. పరపతి వృద్ధి అతి తక్కువగా ఉండడం, పారిశ్రామిక ఉత్పత్తి ముఖ్యంగా మాన్‌ఫ్యాక్చరింగ్ కుదింపు కొనసాగడం, బ్యాంకుల్లో మొండి బకాయిలు పెరగడం, ప్రైవేటు పెట్టుబడి పుంజుకోకపోవడం, వ్యవసాయంలో దుస్థితి (గతేడాది మంచి వర్షాలతో పంటలు బాగా పండినా తృణధాన్యయేతర పంటల ధరలు పడిపోయి రైతుల ఆదాయం తగ్గింది), టెలికం రంగంలో పెరుగుతున్న ఆర్థిక ఇబ్బందులు, వ్యవసాయ రుణమాఫీలు, రూపాయి మారక విలువ రేటు పెరుగుతూ ఉండడం. వ్యవసాయం, పరిశ్రమ, సేవారంగం మూడింటిలో వృద్ధి మందగించడం ఆందోళన కలిగించే అంశం. ఉద్యోగులవద్ద, ఇతర శ్రమజీవుల వద్ద ఆదాయ మిగులు లేకపోవడం వస్తువులకు డిమాండ్ తగ్గడానికొక ముఖ్యకారణం. జిఎస్‌టి వల్ల వారు 40 శాతం పరోక్ష పన్నులు చెల్లిస్తున్నారు.

ప్రపంచబ్యాంకు, అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ, ప్రపంచ వాణిజ్య సంస్థ, అంతర్జాతీయ ద్రవ్య సంస్థలు నిర్దేశించిన విధానాల గమనంలో సంవత్సరం క్రితం జరిగిన పెద్ద నోట్ల రద్దు (డీమానిటైజేషన్) కీలకమైంది. ఇది ఒక భారీ క్రూర ప్రయోగం. అక్రమ సంపదను చట్టబద్ధం చేసుకోవడానికి, దివాళ తీసిన బ్యాంకులకు చేవ కల్పించడానికి, ప్రజల సొమ్ముతో బ్యాంకుల ఖజానా నింపి కార్పొరేట్లకు రుణాలు ఇవ్వడానికి దోహదపడిందే కాని, భారత ఆర్థిక వ్యవస్థకు తొడ్పడింది శూన్యమే. మరోవైపు సమాజాన్ని నగదు రహితం వైపు నెట్టడం అంతర్జాతీయ ద్రవ్య సంస్థల ఒత్తిడి ఫలితమే. అమెరికా ఆర్థికవేత్త నార్బర్ట్ హేరింగ్ దీని వెనుక సాగిన కుట్రను వెలుగులోకి తెచ్చాడు. ఈ విధానపరమైన కుట్ర వెనుక వాషింగ్టన్ కేంద్రంగా పనిచేసే కార్పొరేటు ఆర్థికవేత్తల బృందం ఉంది. సిఐఎ, పెంటగాన్, వాల్‌స్ట్రీట్ కూటమి ఆధీనంలో

వ్యూహాత్మక స్థానాల్లో కొలువు తీరిన కొందరు మేధావులు భారత ఆర్థిక వ్యవస్థను తమ గుప్పిట్లోకి లాగారని అర్థమవుతుందని హేరింగ్ తెలిపారు. ఈ ముఠాకి ప్రపంచాధిపత్యం కావాలి. అందుకు భారతదేశ ఆర్థిక స్వావలంబనను, స్వేచ్ఛా స్వాతంత్ర్యాలన్నిటినీ స్వాధీనం చేసుకోవాలి. అందుకు ప్రధాని మోడీ సహకరించడం అసలు సిసలైన దేశద్రోహం.

దేశ ఆర్థిక వ్యవస్థ ఇప్పుడు సంక్షోభాన్ని ఎదుర్కొంటోందనేది వాస్తవం. నోట్లరద్దు, జిఎస్‌టి అమలు వంటి అస్తవ్యస్థ విధానాలు మూలిగే నక్కపై తాటిపండు పడ్డ చందంగా దిగజారుతున్న ఆర్థిక వ్యవస్థను మరింత సంక్షోభంలోకి నెట్టేశాయి. మొత్తం మీద ఆర్థిక వ్యవస్థ మాంద్యంలోకి ప్రవేశించే ప్రమాదంలో పడిందన్నది స్పష్టం. జిడిపి ఉరకలు పరుగులు పెడుతున్నప్పుడే దేశంలో నిరుద్యోగం రాజ్యమేలింది. ఉపాధి రహిత అభివృద్ధి దీనికి కారణమని విశ్లేషించారు. ఇప్పుడు జిడిపి దిగజారిపోతుంటే ఉపాధి పరిస్థితి మరింత ఘోరంగా తయారవుతుంది. సంక్షోభ భారాన్ని సామాన్య ప్రజలపై నెట్టేయడానికి పాలక వర్గాలు చేస్తున్న ప్రయత్నాలు దేశంలో సామాన్య ప్రజల బతుకులు ఛిద్రం చేస్తున్నాయి. పెద్దనోట్ల రద్దు, జిఎస్‌టి రెండూ ప్రజలపై భారాలు మోపాయి. ఆర్థిక రంగాన్ని కుంగదీశాయి. ముఖ్యంగా అవ్యవస్థీకృత రంగంలోని సంస్థలు, వ్యాపారుల జీవనోపాధిని ప్రభుత్వ చర్యలు గల్లంతు చేశాయి. ప్రభుత్వ ప్రతిష్ట మసకబారింది. కార్మికులు, రైతాంగం, చిన్న వ్యాపారులు ఒకరేమిటి అన్ని వర్గాల ప్రజల జీవన ప్రమాణాలు రోజురోజుకూ దిగజారుతున్నాయి.

ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్థ నిర్వహణ వల్ల సామాన్యుల జీవనం దుర్భర మవుతుండగా, సంపద కార్పొరేట్ల పాలవుతోంది. వెయ్యికోట్ల రూపాయలు, ఆ పైన సంపదగల వారి సంఖ్య గత సంవత్సరకాలంలో రెట్టింపు కావటమే ఇందుకు తిరుగులేని సాక్ష్యం. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామన్న హామీతో అధికారంలోకి వచ్చిన నరేంద్రమోడీ ప్రభుత్వం గడిచిన మూడేళ్లలో ఒక లక్షా 36 వేల ఉద్యోగాలు మాత్రమే కల్పించింది. జిడిపి వృద్ధిరేటు రెండేళ్లుగా తిరోగమిస్తూ ఈ ఆర్థిక సంవత్సరం తొలి మూడు మాసాల్లో 5.7 శాతానికి దిగజారింది. గత నవంబర్‌లో పెద్ద నోట్ల రద్దుకు చెప్పిన ఘనమైన లక్ష్యాలేవీ నెరవేరకపోగా అది ఆర్థిక వ్యవస్థను కుంగదీస్తున్నది. హామీల మాట అటుంచి ఉన్న ఉద్యోగాలకే దిక్కు లేకుండా పోయింది. చిన్న, మధ్యతరహా పరిశ్రమల్లో, భవన నిర్మాణం వంటి సేవారంగాల్లో లక్షలాది మంది ఉపాధులు కోల్పోయారు.

విద్యావంతులకు కొత్త ఉద్యోగాలు దొరక్కపోగా, ఐటి తదితర రంగాల్లో ఆటోమేషన్ కారణంగా నెలనెలా వేల సంఖ్యలో ఉద్యోగాలు కోల్పోతున్నారు. ఒక నివేదిక ప్రకారం దేశంలోని 200 అతి పెద్ద కంపెనీలు ఉద్యోగుల సంఖ్యను తగ్గించాయి. ఉత్పాదక రంగంలోకి ప్రైవేటు పెట్టుబడులు రావడం లేదు. బ్యాంకులు మొండి బకాయిల భారంతో కుంగిపోతున్నాయి. ప్రభుత్వరంగ బ్యాంకులు ఒత్తిడికి గురి అవుతున్నాయనే పేరుతో ప్రభుత్వం వాటిని ప్రైవేటీకరించాలని అనుకోవడం ఒక వింత! ప్రభుత్వం ఒత్తిడి చేసి ప్రైవేటు కంపెనీలకు అప్పులు ఇప్పించి ప్రభుత్వ రంగ బ్యాంకులను సంక్షోభంలో పడేలా చేసింది. ఇప్పుడు అదే ప్రభుత్వం 'ప్రైవేటు బ్యాంకులు అప్పులు ఇవ్వడంలో తెలివిగా వ్యవహరిస్తాయనే' పేరుతో ప్రభుత్వరంగ బ్యాంకులను ప్రైవేటీకరించాలని ప్రయత్నిస్తోంది!

ఇక జిఎస్‌టిని కార్పొరేట్లకు విశాల మార్కెట్ ఏర్పరచడానికి ప్రపంచబ్యాంక్, అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థల ఒత్తిడితో ఆదరాబాదరా ప్రవేశపెట్టడంతో వ్యాపారుల్లో నెలకొన్న గందరగోళం అటుంచి ప్రజలపై పన్నుల భారం పెరిగింది. అక్టోబర్ 6న జరిగిన జిఎస్‌టి కౌన్సిల్ 22వ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు, చేసిన మార్పులు ప్రజలను, వినియోగదారులను దృష్టిలో ఉంచుకొని చేసినట్లుగా కనిపించడం లేదు. గుజరాత్ రాష్ట్రంలో ఓటు బ్యాంకుగా ఉన్న ట్రేడర్లు, ఎగుమతిదారులను తృప్తి పరచడానికి తీసుకున్న చర్యగా కనిపిస్తోంది. జిఎస్‌టి అమలు వల్ల ద్రవ్యోల్బణం మళ్లీ ఊర్థ్వముఖం పట్టింది. ఆర్థిక వ్యవస్థ వృద్ధి తిరోగమనం తాత్కాలిక లక్షణం కాదని, స్థిరంగా ఉండబోతుందని ఆర్‌బిఐ నిర్మొహమాటంగా చెప్పింది. ఆర్థిక వ్యవస్థకు ప్రోత్సాహమివ్వడానికి ప్రజాపనులపై ప్రభుత్వ వ్యయాన్ని పెంచడమే మార్గమని ఆర్థికవేత్తలు చెబుతున్నారు. ఆర్థికవృద్ధి రేటు తగ్గడమంటే సామాన్యులకు జీవనావకాశాలు మరింత సన్నగిల్లటం, ఈతిబాధలు పెరగడమే.

మోడీ ప్రభుత్వం ప్రజలకు ఆశలు గొలిపే మాటలు, కార్పొరేట్లకు మూటలు సమకూర్చే విధానాలు అనుసరిస్తున్నదనేది సర్వవిధితం. హురున్ రిపోర్ట్ గ్లోబల్ విడుదల చేసిన భారత సంపన్నుల జాబితా దీనికి అద్దం పట్టింది. మరోవైపు ఆరున్నర దశాబ్దాలుగా ఫెడరల్ వ్యవస్థగా కొనసాగిన ప్రణాళికా సంఘాన్ని రద్దు చేసి, దాని స్థానంలో ఏర్పాటు చేసిన కేంద్రీకృతమైన నీతి ఆయోగ్ నిష్ఫలమైంది. మోడీ ప్రభుత్వం మూడేళ్ల తదుపరి ఆర్థిక సలహామండలిని ఏర్పాటు చేయటం అంటే తన తప్పును పరోక్షంగా అంగీకరించడమే. అది ఇప్పటికిప్పుడు అద్భుతాలు సృష్టించజాలదు. పెద్దనోట్ల రద్దు, జిఎస్‌టి ప్రతికూల ప్రభావం అసంఘటిత రంగంపై తప్ప, సంఘటిత రంగంలో సంపద పోగుపడడంపై ఏమాత్రం పడలేదని అది వెల్లడించింది. ఆ నివేదిక ప్రకారం మన దేశంలో రు. 1000 కోట్లు, ఆపైన సంపద ఉన్నవారు 2017 జూలై 31 నాటికి 617 మంది ఉన్నారు. అంతకు క్రితం సంవత్సరం వారి సంఖ్య 248. ఆ సంపన్నులందరి సంపద విలువ 640 బిలియన్ డాలర్లు. అది మన దేశ గత సంవత్సరం జిడిపిలో నాల్గవవంతు.

మోడీ అధికారం చేపట్టిన నాటి నుండి అంబానీలు, అదానీలు మూడు పూలు ఆరుకాయలు అన్నచందంగా సంపదలు పెంచుకుంటున్నారు. భారత సంపన్నుల్లో రిలయెన్స్ ఇండస్ట్రీస్ చైర్మన్ ముఖేశ్ అంబానీ అగ్రస్థానంలో ఉన్నారు. అతని సంపద 58 శాతం పెరిగి రు. 2.57 లక్షల కోట్లకు చేరింది. తర్వాత స్థానం రు. 89 వేల కోట్లతో సన్‌ఫార్మా అధినేత దిలీప్ సంఘ్వీది. ఉక్కు దిగ్గజం లక్ష్మీ మిట్టల్ రు. 88,200 కోట్లతో మూడవ స్థానంలో ఉన్నారు. పతంజలి సిఇఓ ఆచార్య బాలకృష్ణ ఉన్నతస్థాయి 10 మందిలోకి దూసుకు వచ్చారు. గతేడాది 25వ స్థానంలో ఉన్న ఆచార్య సంపద 173 శాతం పెరిగి రు. 70,000 కోట్లకు చేరింది. ఈ మహా కోటీశ్వరుల్లో 182 మంది బొంబాయిలో, 117 మంది ఢిల్లీలో, 51 మంది బెంగళూరులో ఉండగా, 26 మంది కొత్తవారితో అహ్మదాబాద్ ఐదవ స్థానంలోకి వచ్చింది. మరోవైపున, కార్పొరేట్ల లక్షల కోట్ల బ్యాంక్ మొండిబాకీలను ప్రభుత్వం రద్దు చేస్తున్నది. మోడీ పాలన సంపన్నులకు 'అచ్చాదిన్', సామాన్యులకు 'బురాదిన్'. కాదనగలమా?

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ, బిజెపి అధ్యక్షులు అమిత్ షా త్రయం వీటిని స్వల్పకాలిక కుదుపులుగానూ,

సాంకేతిక అవరోధాలుగానూ అభివర్ణిస్తోందే తప్ప వ్యవస్థీకృతమౌతున్న సంక్షోభంగా అంగీకరించకపోవడం సిగ్గుచేటు. నిత్యం అబద్ధాల నేర్పుతో ప్రతికూల పరిస్థితుల్లోనూ సానుకూల ప్రచారం చేయించుకోగలిగే ప్రచార్భాట నేతలకు వాస్తవాలను అంగీకరించే సత్తా ఉంటుందని కోరుకోవడం అత్యాశే అవుతుందేమో. ప్రతిపక్షం, స్వపక్షం చేసిన ఘాటు విమర్శలతోనైనా గుణపాఠం నేర్చుకోవాల్సిన మోడీ–జైట్లీ ద్వయం వ్యక్తిగత ప్రత్యారోపణలకు దిగడం వారి దివాళాకోరు వైఖరికి నిదర్శనం. భారత ఆర్థిక వ్యవస్థను మోడీ–జైట్లీ జోడి ధ్వంసం చేసిందనీ, నోట్లరద్దుతో చిన్న పరిశ్రమలు కుదేలయ్యాయి. తొలిసారిగా 40 పెద్ద కంపెనీలు దివాలా తీశాయి.

జిఎస్టీ అమలు తీరు దరిద్రంగా ఉందనీ, నిరుద్యోగ యువత ఆశలపై నీళ్లు కుమ్మరించిందనీ ఆచరణలో రుజువైంది. వాస్తవానికి మోడీ వినాశనకర ఆర్థిక విధానాలపై పలువురు ఆర్థిక నిపుణులు అంతక్రితం నుండే హెచ్చరిస్తూ వచ్చారు. నోట్ల రద్దు దేశ జిడిపి పెరుగుదలను 2 శాతం తగ్గించేస్తుందని మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్, ఆర్‌బిఐ మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్, ఆర్థికవేత్త కౌశిక్ బసులు అప్పుడే చెప్పారు. ఇవన్నీ అర్థం పర్థం లేని ప్రతిపక్షాల విమర్శలని కొట్టేసిన పాలక పార్టీ నేతలకు స్వపక్షం నుండే వస్తున్న విమర్శలు గొంతులో పచ్చి వెలక్కాయ పడేశాయి. స్వదేశీ, విదేశీ కార్పొరేట్‌లకూ మేలుచేసి దేశంలోని విస్తారమైన ప్రజానీకపు కడుపుకొట్టే విధానాలే నేడు మన ఆర్థిక మందగమనానికి కారణం.

ప్రపంచంలో భిన్న రకాలుగా పేదరికం అనుభవిస్తున్న జనాభాలో 31 శాతం భారత్‌లోనే ఉన్నారు. అత్యంత వేగంగా పురోగమిస్తున్న ఆర్థిక వ్యవస్థగా పేరొందిన భారత్‌లో ఇంతమంది పేదలు ఉండటం నిజంగా విడ్డూరమే. ఇందుకుగల లోతైన కారణాలు అన్వేషిస్తే తప్ప సమస్య పరిష్కారం సాధ్యపడదు. పేదరికాన్ని కేవలం వార్షికాదాయం, వినియోగ వ్యయం, పౌష్టికాహారం ప్రాతిపదికన లెక్కకట్టి – నిర్దిష్ట రేఖకు పైనున్న వాళ్లంతా పేదలు కాదని, దానికింద ఉన్నవారంతా దారిద్ర్యంలో కొట్టుమిట్టాడుతున్నారనీ తేల్చడం అశాస్త్రీయం. నిజానికి పేదరికం అన్నది ఇలాంటి నిర్దిష్ట నిర్వచనాలకు అందేది కాదు. కొన్నిసార్లు ఉత్పాదకత పెరగడంవల్ల కొందరు తాత్కాలికంగా పేదరికం నుంచి బయటపడుతుంటారు. మరికొన్నిసార్లు ఉపాధి కోల్పోవడం తదితర కారణాలవల్ల పైన ఉన్నవారు సైతం పేదలుగా మారిపోతుంటారు. దారిద్ర్య నిర్మూలన పథకాలను అమల్లో ఉన్న నిర్వచనం పరిధిలోకి వచ్చినవారికి మాత్రమే వర్తింపజేయడం వల్ల ఎంతోమంది సామాజిక వికాసానికి దూరంగా మిగిలిపోతున్నారు. కొన్నిసార్లు అనర్హులు లబ్ధి పొందుతున్నారు.

గత మూడు సంవత్సరాలుగా మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న స్వదేశీ, విదేశీ కార్పొరేటు అనుకూల ఆర్థిక విధానాలపట్ల ప్రజల్లో క్రమంగా వ్యతిరేకత పెరుగుతోంది. దేశంలోని అనేక రాష్ట్రాల్లో ముఖ్యంగా బిజెపి పాలిత రాష్ట్రాల్లో రైతాంగం గతంలో ఎన్నడూ లేనంత పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపట్టారు. నోట్ల రద్దు, జిఎస్‌టి అమలు వల్ల దెబ్బతిన్న చిన్న వ్యాపార వర్గాలు దేశ వ్యాపితంగా ఆందోళనలకు దిగారు. మేకిన్ ఇండియా, మేడ్ ఇన్ ఇండియా, స్టార్ట్ అప్ ఇండియా వంటి శుష్క నినాదాలతో విసిగిపోయిన నిరుద్యోగ యువత అశాంతితో ఊగిపోతోంది. ఇలాంటి పరిస్థితుల్లో మోడీ ప్రభుత్వం సంస్కరణల పేరుతో మరింతగా ప్రజల ఉపాధి అవకాశాలు దెబ్బతీసే విధానాలను చేపడితే ఇప్పుడు ఇంటా బయటా వినిపిస్తున్న నిరసన స్వరాలు మరింత పెరిగి ప్రభంజనాలై మోడీ ప్రభుత్వాన్ని ముంచేయడం ఖాయం.

2014లో మోడీ ప్రధాని కావడానికి గట్టిగా మద్దతు ఇచ్చిన మధ్య తరగతి యువత ఇప్పుడు ఆయన ఆర్థిక విధానాల పట్ల అసంతృప్తిలో ఉన్నారు. ఇది త్వరలోనే ఆగ్రహంగా పరిణమించవచ్చు. 'ఆర్థిక వ్యవస్థ పతనం ఆఖరి అంచుకు చేరింది'. అది ఎప్పుడైనా కూలిపోవచ్చు. ఇప్పుడు పతనమైన ఆర్థికవ్యవస్థను పునరుద్ధరించడం ఎలా అన్నది తెలియకపోవడంతో జనాకర్షక అంశాలను ప్రస్తావిస్తూ మతపరంగా ప్రజలను విభజించే పనిలో మోడీ నిమగ్నమయ్యారు. ఇది దేశానికి మరింత ప్రమాదకరమైనది. అక్టోబర్ 4న కంపెనీ సెక్రెటరీల సంస్థ స్వర్ణోత్సవాల్లో మోడీ ప్రసంగిస్తూ విమర్శలకు సమాధానాలు చెప్పకుండా దేశం వృద్ధి పథంలోనే ఉందని మరోసారి బుకాయించారు.
జిడిపి పతనంపై జాతియావత్తు గగ్గోలు పెడుతుంటే మోడీ మాత్రం తన తప్పిదాలను అంగీకరించే స్థితిలో లేరు.

అక్టోబర్ 4న ఢిల్లీలో జరిగిన ఒక సమావేశంలో పాల్గొన్న మోడీ మళ్లీ తన 'ఘన' విజయాలంటూ డబ్బా కొట్టుకోవడం ఆత్మహత్య సదృశ్యం. 'సర్వేజన సుఖినోభవంతు' అన్న శుష్క నినాదాలతో తన బాధ్యతా రాహిత్యాన్ని బయట పెట్టుకున్నారు. పెద్ద నోట్ల రద్దు, వస్తు సేవా పన్ను (జిఎస్‌టి) ఈ రెండింటి వల్లనే ప్రస్తుత ఆర్థిక విపత్తు అని ప్రభుత్వ నివేదికలే ఘంటా పథంగా చెపుతున్నాయి. దేశ ఆర్థిక పరిస్థితి ఇంతగా తీవ్ర సంక్షోభంలో ప్రమాదపుటంచున కొట్టుమిట్టాడుతున్న ఇప్పటికీ ఆ సత్యాన్ని బిజెపి సర్కారు ససేమిరా అంగీకరించట్లేదు. 'సంస్కరణ'లు, ఇంకా వేగంగా అమలు చేస్తామంటున్నారు ప్రధాని మోడీ. అదే జరిగితే ఆర్థిక సంక్షోభం మరింత పెరుగుతుంది. ప్రజల స్థితిగతులు దిగజారతాయి. ఆర్థిక, సామాజిక అంతరాలు తీవ్రమవుతాయి. దేశ ప్రజలందరికీ ఉపకరించే ప్రత్యామ్నాయాల వైపు పోకుండా విఫలమైన చర్యలను పట్టుకొని వేలాడుతూ ఆర్థిక స్థిరత్వం సాధిస్తామనడం రోగమొకటైతే మందొకటి అన్న చందంగా ఉంది.

మోడీ ప్రభుత్వం మూడున్నరేండ్ల పాలనలో ఏమున్నది గర్వ కారణం. ఓ వైపు మతపరమైన విభజన, అసహన వాతావరణం పెంచడం, అన్ని రంగాల్లో వృద్ధిని దెబ్బతీయడం తప్ప మోడీ సర్కారు సాధించినది శూన్యం అని తేలిపోతున్నది. మరోవైపు ప్రజాస్వామ్యం బలహీనపడడం, స్వేచ్ఛాస్వాతంత్ర్యాలపై దాడులు పెరగడం, నియంతృత్వ పోకడలు విస్తృతం కావడం, దేశ ఆర్థిక వ్యవస్థ పతనం కావడం.... ఇలా అన్ని రంగాల్లోనూ, అన్ని విధాలా మోడీ సర్కారు వైఫల్యాన్ని మూటగట్టుకొంది. ఉద్యోగ ఉపాధి అవకాశాలు క్షీణించాయనే వాస్తవాలను అధికారపార్టీ గుర్తించ నిరాకరించవచ్చు కానీ యువత మాత్రం ఆగ్రహంతో రగిలిపోతున్నది. సమస్య పరిష్కారానికి పాలకులు ప్రయత్నించకపోగా నిరుద్యోగుల అసలు సమస్యలను పక్కదారి పట్టించి, భావోద్వేగాలు రెచ్చగొట్టే చర్యలు చేపట్టడాన్ని, సర్కారు దుర్మార్గపు వ్యూహాన్ని యువత అర్థం చేసుకొంటున్నది. మోడీ ఎన్ని కాకమ్మ కబుర్లు చెప్పినా, కాగితాల్లో అంకెల గారడీ చేసినా ప్రజలు నమ్మే పరిస్థితి లేదు. ఎదురు తిరిగేందుకు మానసికంగా సంసిద్ధమయ్యేరనేది వాస్తవం. అందుకు దేశంలో పెల్లుబికిన రైతాంగ, వస్త్ర పరిశ్రమ, చిన్న వ్యాపారుల, విద్యార్థుల, దళితుల ఉద్యమాలే నిదర్శనం.

(రచయిత ఉపాధ్యాయ ఉద్యమ నాయకులు, రాజనీతిశాస్త్ర విద్యార్థి) వీ

చేనుకు 'కంచ' వరం

కంచ ఐలయ్య రాసిన పుస్తకాన్ని నిషేధించాలని సాగుతున్న నిరసనలు భావ ప్రకటనా స్వేచ్ఛను హరిస్తున్నాయనీ ఇది అప్రజాస్వామికమనీ అంటున్నారు **కృష్ణతేజ**

> *వీక్షణం అక్టోబర్ 2017 సంచికలో వెలువడిన 'సామాజిక స్మగ్లర్లు కోమటోళ్లు' వివాదం వ్యాసంపై విస్తృత ప్రతిస్పందన వచ్చింది. వ్యాసం సంయమన దృష్టితో ఉందని అన్నవారు, ఐలయ్య తప్పుడు వాదనల గురించి మరింత వివరంగా రాయవలసి ఉండిందని అన్నవారు, ఈ సందర్భంలో ఐలయ్య సంవిధానం గురించి ప్రతికూల వ్యాఖ్యలు చేయడం సరైంది కాదని అన్నవారు ఎందరో ఉన్నారు. ఐలయ్య పుస్తకాన్ని విమర్శిస్తూనూ, ఐలయ్య మీద దాడిని ఖండిస్తూనూ వీక్షణంకు రచనలు వచ్చాయి. ఆ రచనల్లో నుంచి రెండిటిని ఇక్కడ ప్రచురిస్తున్నాం. – సం.*

అభ్యుదయ దర్శకుడు గూడవల్లి రామబ్రహ్మం 1938లో వెండితెర కెక్కించిన తెలుగుసినిమా 'మాలపిల్ల'. ఆనాడు ఈ సినిమాను బ్రాహ్మణిజం వ్యతిరేకించింది. ఇది దళితులకు ఊతం ఇస్తూ తీసిన సినిమా. బ్రాహ్మణ సమాజం ఈ సినిమాను చూడరాదని తమ కులానికి ఆజ్ఞలు జారీ చేసింది. ఈ సినిమా చూసిన బ్రాహ్మణ యువకులను మైల స్నానం చేయందే ఇళ్లలోనికి రానివ్వ లేదు.

వ్యభిచారం అనర్థదాయకమని హాస్య భరితంగా ప్రభోదించిన చింతామణి నాటకాన్ని నేటికీ వైశ్యులు నిరసన తెలుపుతున్నారు. అంతెందుకు, 1969 జూలై 20న అమెరికా శాస్త్రజ్ఞులైన నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్, అల్‌డ్రిన్‌లు తొలిసారిగా చంద్రమండలంపై అడుగిడినారు. అందుకు ప్రపంచమంతా సంబురాలు చేసుకున్నారు. కాని మన దేశంలోని హిందూ మతోన్మాదులు చంద్రునిపై పశు మాంసహారులు కాలీడినందుకు నిరసనగా యజ్ఞాలు చేసి పులకించారు. నాస్తిక, హేతువాద, జనవిజ్ఞాన వేదిక లాంటి సంస్థలపైన హిందూ మతోన్మాదులు దాడులు చేసిన సంఘటనలు తెలుగు రాష్ట్రాల్లో ఎన్నో ఉన్నాయి.

ఈ అప్రజాస్వామిక, అశాస్త్రీయ నేపథ్యమున్న బ్రాహ్మణ, వైశ్యులు భారతదేశం గర్వించదగిన మేధావి కంచ ఐలయ్య కలం నుండి జాలువారిన పుస్తకాలను నిషేధించాలని డిమాండ్ చేయడంలో ఆశ్చర్యం లేదు. కాని విచిత్రమేమంటే ఎనిమిది సంవత్సరాల క్రితం ఇంగ్లిష్‌లోను, తెలుగులోను వెలువడిన పుస్తకం నుండి 'సామాజిక స్మగ్లర్లు కోమటోళ్లు' టైటిల్‌తో ప్రత్యేకంగా ముద్రించడంతో ఈ వివాదం తలెత్తింది. ఈ పుస్తకం ఈ సంవత్సరం జూలైలో విడుదలైంది. నేను హిందువునెట్లయిత? దేవుడి రాజకీయతత్వం, హిందూ మతాంతర భారతదేశం వంటి ప్రభావవంతమైన పుస్తకాలు వెలువడిననాడు లేని తీవ్ర అభ్యంతరాలు హిందువులు ఇప్పుడెందుకు సృష్టించారు? ఈ వివాదం వెనుక అసలు రహస్యం ఏమిటి?

సారెతిప్పు – సాలుదున్ను: సాంకేతికంగా ఎంత అభివృద్ధి చెందిన దేశానికైనా వ్యవసాయమే జీవనాధారం. ఆ అవకాశం లేని చమురు ఉత్పత్తి దేశాలు కూడా ఈనాడు వ్యవసాయ ఉత్పత్తుల దిగుమతికే అధిక ప్రాధాన్యత ఇవ్వక తప్పడం లేదు. ఎంతో ప్రాధాన్యత ఉన్న ఈ వ్యవసాయ రంగాన్ని మన పాలకులు నిర్లక్ష్యం చేశారు. దీనికి తోడు అనాదిగా ఈ రంగంలో అనుబంధ వృత్తులను నిర్వహిస్తున్న శ్రామికులను బ్రాహ్మణ సమాజం కులాలుగా విభజించి శ్రమైక జీవన సౌందర్యాన్ని అంటరానితనంగా మార్చింది. ఈ పరిణామ క్రమంలోనే కుమ్మరి కుండలు చేయడానికి, చాకలి బట్టలుతకడానికి, మాదిగ చెప్పులు కుట్టడానికి నిర్దేశించ బడితే, వైశ్యులు వ్యాపారానికి, బ్రాహ్మణులు పౌరోహిత్యానికి పరిమిత మైనారు. ఈ రెండు కులాలు అసలు శ్రమించడమే అమర్యాదగా, అగౌరంగా సూత్రీకరించు కుని నిచ్చెన మెట్ల కులవ్యవస్థలో కింది కులాలపై సాంస్కృతిక పెత్తందారితనం కొనసాగిస్తున్నారు.

ఉత్పత్తిలో ఈ రెండు కులాలు ఎప్పుడూ భాగస్వాములుగా లేవు. ఉత్పత్తి ప్రక్రియలో లేకుండా సులభంగా డబ్బును సంపాయించే మార్గాలకు వ్యూహరచన చేశాయి. వీరు తర్వాతి కాలంలో ఆధునిక పద్ధతుల ద్వారా కొత్త జీవన మార్గాలను ఎంచుకున్నారు. వస్తు మార్పిడి, దండికొట్టడం, వడ్డీ వ్యాపారం నుండి చక్రవడ్డి, సైబర్ క్రైంలు, బ్యాంకుల నుండి సులభంగా రుణాలు పొందడం, వాటికి ఎగనామం పెట్టడం లాంటి చర్యలకు రూపకల్పన చేశారు. దేశంలో పేరుకుపోయిన లక్షల కోట్ల రూపాయల మొండి బకాయిల జాబితాలో ఈ ఆధిపత్య కులాలదే అగ్రస్థానం. డైరక్టర్ల స్థానాలలో ఈ రెండు కులాల వారు 80 శాతానికి పైబడి ఉండడమే ఇందుకు కారణంగా చెప్పవచ్చు. భారతదేశం మన మాతృ భూమి అని, భారతీయులందరూ సహోదరులని ఘోషించే హిందూ సమాజం, ఈ దేశంలోని దళితులను తమలో ఇముడ్చుకోలేక పోయింది. నిచ్చెనమెట్ల కుల వ్యవస్థ నిర్మాణమే అందుకు కారణం. ఇప్పటికైనా ఈ ఆధిపత్య కులాలు సారెతిప్పడం, సాలు దున్నడం, బట్టలుతకడం, చెప్పులు కుట్టడం లాంటి శారీరక శ్రమ కలిగిన వృత్తులను దైవత్వంగా భావించాలి. ఆధిపత్య కులాలు తమకు తాము సంస్కరించుకోవాలి. వేల సంవత్సరాలుగా దళితుల్ని సాంస్కృతికంగా, ఆర్థికంగా దోపిడీ చేసినందుకు క్షమాపణలతో ముగింపు పలకడం సముచితం.

జగమెరిగిన దోపిడి

వైశ్యులందరూ వ్యాపారం చేయనట్టే, వ్యాపారులందరూ వైశ్యులు కారు. పట్టణాలు, నగరాలు మినహాయిస్తే తెలంగాణలోని 10,434, ఆంధ్రప్రదేశ్‌లోని 17,363 రెవెన్యూ గ్రామాల్లో వ్యాపార రంగంలో స్థిరపడ్డవారిలో అగ్రస్థానం వైశ్యులదే. వైశ్యులలో వ్యాపారం వృత్తిగా కలవారిని 'కోమటోళ్లు' అంటారు. వీరు ఈ 28 వేల గ్రామాల్లో కిరాణ, అపరాలు, బట్టల వ్యాపారంలో స్థిరపడ్డారు. ఈ మధ్య కాలంలో డీజిల్, పెట్రోల్, మద్యం బెల్టు షాపులు కూడా నిర్వహిస్తూ శ్రీమంతులయ్యారు. వీరే కాదు, మనదేశంలో ఏ వ్యాపారవేత్త సామాజిక సేవకోసం వ్యాపారం చేయరు. కేవలం అక్రమంగా లాభం సంపాయించడమే వీరి ఉద్దేశం. వ్యాపారంలో కోట్లకు పడగలెత్తినవారు తమ అక్రమార్జన కప్పిపుచ్చుకోవడానికి అప్పుడప్పుడూ సామాజిక సేవ ముసుగు ధరిస్తారు. స్వచ్ఛంద సంస్థలు నిర్వహిస్తారు. తమ కులం వారికి సత్రాలు నిర్మిస్తారు. గుడులు కట్టిస్తారు. ధాన ధర్మాలు చేస్తారు.

ఇవి చాలా సందర్భాలలో వారికి కవచకుండలాలుగా, సేఫ్టీవాల్ లాగా ఉపయోగపడతాయి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని మార్కెట్ యార్డుల్లో వ్యాపారస్తులు రింగుగా ఏర్పడి రైతులను ఎలా దగా చేశారో ఈ మధ్యకాలంలో మనం చూశాం.

కందులు, మిర్చి, పసుపు, పత్తి రేట్లు కనిష్ట స్థాయికి తగ్గించుకొని రైతుల నిర్బంధానికి, ఆత్మహత్యలకు వ్యాపారస్తులు కారణమయ్యారు. ఇప్పటికీ ఏజెన్సీ ప్రాంతాలలో షావుకార్లు కొనబోతే పెద్దబ్బాయితో, అమ్మబోతే చిన్నబ్బాయితో వ్యాపారం నిర్వహించి ఆదివాసులను మోసం చేస్తూనే ఉన్నారు.

పెట్రోల్ బంకులో పనిచేసిన ఒక సాధారణ ఉద్యోగి దీరూబాయి అంబానీ వ్యాపారంలో వేల కోట్లు వెనుకేసుకోవడంలో సామాజిక సేవ ఉందా? స్మగ్లింగ్ ఉందా? వైశ్యులు ఆలోచించాలి.

దేశానికి స్వాతంత్రం వచ్చి 70 సంవత్సరాలు నిండినా రిలయన్స్, జిఎంఆర్ సంస్థలలో పనిచేస్తున్న లక్షలాది మంది కార్మికులకు కనీస వేతనాలు కరువే. ఏ రాజ్యాంగ వ్యవస్థకు వీరిని కట్టడి చేసే శక్తిలేదు. కేంద్రం, రాష్ట్రాలలో ఏ ప్రభుత్వం ఉన్నా వీరి కనుసన్నల్లో పాలన సాగించాల్సిందే. దేశంలో ప్రజల ఆకలి చావులు, ఆర్తనాదాలు, ఆత్మహత్యలకు ఈ పెద్ద మనుషుల అత్యాశే కారణం. ఇప్పటికైనా అంబానీని, అన్నం మెతుకుని వేరు చేయకపోతే అంటిల్లా లాంటి ఆధునిక రాజ ప్రసాదాలు అభాగ్యుల జీవితాలలో విషం చిమ్ముతూనే ఉంటాయి.

హద్దులు దాటిన అసహనం

హిందుత్వం మతం కాదు, ధర్మం, జీవన విధానం అని చెప్పడమంతా బూటకం మరొకటి లేదు. హిందూ మతంలో సంస్కరణలకు ప్రయత్నించిన ప్రతి వారిపై దాడులు జరిగాయి. హిందుత్వంలోని రుగ్మతలను వెలికితీసిన సామాజిక శాస్త్రవేత్తలను హత్య చేస్తున్నారు.

కంచ ఐలయ్య రాసిన 'సామాజిక స్మగ్లర్లు కోమటోళ్లు' పుస్తకంపై టెలివిజన్ చర్చల్లో పాల్గొంటున్న హిందూ, వైశ్య ప్రతినిధుల వైఖరి చూసిన వారికి, హిందూ మతం ఎంత ప్రమాదకరమైందో ఇట్టే తెలుస్తుంది. వారు టెలివిజన్ చర్చల్లో ఉన్నామన్న బెరుకు కూడా లేకుండా అప్రజాస్వామికంగా, అశాస్త్రీయంగా వ్యవహరిస్తున్నారు. హిందువులు పరమపూజ్యంగా భావించే పరిపూర్ణానంద స్వామి కూడా దళిత రచయితను ఒరేయ్, పిచ్చోడా, గొట్టంగాడివి, నీ అంతుచూస్తా లాంటి అరాచక పదాలతో అగౌరవపర్చాడు.

గాంధీ, పొట్టి శ్రీరాములు వారసులం అని చెప్పుకుంటున్న వైశ్యులు ప్రజాస్వామ్యంపై హద్దుమీరిన అసహనం ప్రదర్శిస్తున్నారు. కంచ ఐలయ్య దిష్టి బొమ్మలను దగ్ధం చేయడం, చెప్పులతో కొట్టడం, నాలుక కోస్తాం, చంపుతామని బెదిరించడం, దాడి చేయడం, డోరు మ్యాట్లపై ఐలయ్య బొమ్మలను ముద్రించడం, అంతేగాక కొందరు వైశ్య యువకులు ఐలయ్య బొమ్మలపై మూత్ర విసర్జన చేసి పైశాచికానందం పొందడం ప్రజాస్వామిక వాదులెవ్వరూ హర్షించరు. కలానికి కులంతో, కత్తితో సమాధానం చెప్పుతామనడం హిందూ టెర్రరిజమే అవుతుంది.

కోమటోళ్లను సామాజిక స్మగ్లర్లు అన్నందుకే క్షమాపణను డిమాండు చేస్తున్న హిందుత్వ వాదులు, ఈ దేశంలో దళితుల మూతికి ముంత, నడుముకి చీపురు కట్టుకోవాలని ఆంక్షలు విధించి, వేల సంవత్సరాలు అమలు చేసినందుకు ఏ మూల్యం చెల్లిస్తారు? వేదాలు వింటే చెవుల్లో సీసం పోయడం, చదివితే నాలుక కోయడం లాంటి పనులు చేసిన హిందూ సమాజం ఎప్పుడైనా పశ్చాత్తాపం చెందిందా?

కులాలకు ఆలంబనగా ఉన్న మనుస్మృతి, రుగ్వేదం నిషేదించాలి. గాంధీ కాని, పొట్టి శ్రీరాములు కాని ఏనాడు డిమండ్ చేయలేదు. అమెరికాలో నల్లజాతి బానిసలుగా చూసినందుకు ఆ దేశ శ్వేత జాతి పాలకులు పలు సందర్భాలలో పశ్చాత్తాపం ప్రకటించారు. ఆ మాత్రం ఆదర్శం కూడా ఇక్కడ హిందూ సమాజానికి లోపించడం గమనార్హం.

ఈ దేశంలోని ఆదివాసులు, దళితులు, వెనుకబడిన కులాలు కూడా హిందూ సమాజంలో అంతర్భాగమే అని ప్రవచనాలు వల్లించే పీఠాధిపతులు గరగపర్రు, నేరెళ్ల దళితులపై జరిగిన దాడులను ఎందుకు ఖండించలేదు. గరగపర్రులో కోమటోళ్లు ఆ ఊరి దళితులకు నిత్యావసర సరుకులు అమ్మడాన్ని కూడా నిరాకరించారు. వాకపల్లిలో అత్యాచారానికి గురైన గిరిజన మహిళలు, కారంచేడు, చుండూరు దళితులు, మంథని మధుకర్ కుటుంబ సభ్యులు హిందూ మతాన్ని ఎందుకు గౌరవించాలో పీఠాధిపతులు సెలవివ్వాలి.

భారతదేశం అన్నపూర్ణని శ్లాఘిస్తున్న పరిపూర్ణానంద స్వామికి ఈ దేశంలో 80 కోట్ల మంది ప్రజలకు రోజుకు 20 రూపాయల విలువ చేసే ఆహారం కూడా ఎందుకు పొందలేకపోతున్నారో తెలియదా? 42 శాతం పసిపిల్లలు పోషకాహార లోపంతో ఎందుకు బాధపడుతున్నారో, ఇప్పటికీ ఈ దేశంలో చాలాచోట్ల రెండు గ్లాసుల సిద్ధాంతం ఎందుకు అమలవుతున్నదో స్వామీజీ తెలుసుకోవాలి.

దేశంలో హిందూ అనుకూల పాలన కొనసాగుతుండడంతో అసహనం హద్దులు దాటుతుంది. అందులో భాగంగానే గతంలో ఎన్నడూ లేని విధంగా దభోల్కర్, పన్సారే, కల్బుర్గీ, గౌరీలంకేశ్ వంటివారి హత్యలు జరిగాయి. కంచ ఐలయ్య ఇందుకు మినహాయింపు కాదేమో! నూరుపూలు వికసించనీ, వెయ్యి ఆలోచనలు సంఘర్షించనీ అన్న కవి వాక్కు హిందూ మతోన్మాదుల చెవికెక్కపోవడం ఈ దేశంలోని దళితుల దురదృష్టం.

(రచయిత ఫ్రీలాన్స్ జర్నలిస్టు) వీ

రచయిత స్వీయ నియంత్రణ పాటించాలి

***ఐలయ్య తన నిరసనను తెలియజేయవచ్చు కాని కోమటోళ్లు దొంగలు, మోసగాళ్లు, పిసినారులు, స్మగ్లర్లు అంటూ కించపరచడం ప్రజాస్వామికమా బుద్ధిజీవులు ఆలోచించాలని అంటున్నారు* వై.ఎచ్.కె. మోహన్‌రావు**

'మహా మేధావి మానసిక వికలాంగుడు' అనే నానుడి ఉంది. ఈ నానుడిని ఐలయ్య షఫర్డ్‌కు అన్వయించే సాహసం నేను చేయలేను. ఎందుకంటే! ఈయన నేటి సమాజంలోని కొన్ని కులాల పట్ల కరుడుగట్టిన ద్వేషాన్ని వ్యక్తం చేసే మేధావి గనుక. భారత స్వాతంత్ర పోరాట కాలంలో అప్పటి కమ్యూనిస్టు పార్టీ (ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ) అగ్ర నాయకుడు పిసి జోషీతో సిద్ధాంత పరమైన చర్చ సందర్భంగా 'మహాత్ముడు' పౌరుషంగా మాట్లాడాడట. అనంతరం కారాగార జీవితం అనుభవిస్తున్న 'మహాత్ముడు' జోషీకి తనను కలువవలసిందిగా వర్తమానం పంపితే, మరింత గట్టిగా తన వాదనను మహాత్ముడు వినిపిస్తాడేమోననే సంశయంతో జోషీ కారాగారంలో ఉన్న ఆయనను కలిశాడట. జోషీని చూసిన బాపూ ఒక్క సారిగా తనను క్షమించమని కోరాడట. క్రితంలో సిద్ధాంత పరమైన చర్చ సందర్భంలో తాను కటువుగా మాట్లాడినట్లు, తను ప్రదర్శించిన వైఖరికి తదుపరి తానే చింతించినట్లుగా బాపు చెప్పాడట. ఈ ఒక్క సంఘటన చాలు మానవజాతి నడవడిని మంచిగా అలవరుచుకోవడానికి. నేను కూడా జాతిపితను అనుసరించి ఈ నా వ్యాసాన్ని ప్రారంభించి ముగిస్తాను.

భారతదేశానికి స్వాతంత్ర్యం లభించి ఏడు దశాబ్దాలు పూర్తిచేసుకున్న ఈ ప్రజాస్వామ్య వ్యవస్థలో గొల్ల కులస్థులను యాదవులుగా, చాకలి కులం వారిని రజకులుగా ఒక గౌరవప్రదమైన సంభోదనతో ఇతరత్రా కులాలను సైతం చెప్పుకుంటున్నాం. ఈ పూర్వ రంగంలో ఇదివరలోనే రూపుదిద్దుకుని ఇటీవల అనువాదమైన తెలుగులో ముద్రణకు నోచుకున్న ఐలయ్య రచన 'సామాజిక స్మగ్లర్లు కోమటోళ్లు' పై ధోరణిని పరహసిస్తుంది. ప్రస్తుతం కోమటోళ్లకు కూడా గౌరవ సూచకమైన పర్యాయం వైశ్యులు అనే శబ్దం వినిపిస్తుంది. బహుశా కొంత మందికి కోమటోళ్లు అంటే తెలియదు కూడా! ఆధునిక యువత వద్దకు వెళ్లి ప్రశ్నిస్తే ఈ విషయం భోదపడుతుంది. వాస్తవానికి ప్రభుత్వ ధరఖాస్తులలో, సర్టిఫిట్లలో, కుల దృవీకరణలలో, పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలు జారీ చేసే సర్టిఫికెట్లలో కూడా కులం విషయంలో కోమటోళ్లు అని గానీ, కోమటి అని గానీ దృవీకరించరు. 'వైశ్య' అని మాత్రమే నమోదు చేస్తారు. బహుశా వైశ్య అనే పదం వర్ణానికి చెందినది కావచ్చు. అయినా కోమటిని వైశ్య అనే సంభోదిస్తున్నారన్నదే విస్మరించలేని వాస్తవం. ఏ కులానికైనా ఆత్మగౌరవం, మర్యాద ఇవ్వాలని ప్రజాస్వామ్యం నిర్దేశిస్తుంది.

అయితే ఐలయ్య ఈ పరిశుద్ధమైన సంప్రదాయాన్ని విడనాడి మకుటంలోనే ఒక అనైతిక ధ్వనిని వినిపించారు. శీర్షిక నిర్ణయించు కోవడంలోనే దోషభూయిష్టం. వేరుకే పురుగన్నమాట. అసూయ, ద్వేషం, కసి, చుప్పనాతి తనం, కక్ష, హేళన, దూషణ, బూతు, తిట్టు ఇట్లాంటి వన్నింటినీ కలగలసి 'సామాజిక స్మగ్లర్లు కోమటోళ్లు' పుస్తకాన్ని ఆవిష్కరించినట్లుగా తోస్తుంది. విషం చిమ్ముతూ ప్రారంభమైన రచన గరళం కక్కుతూ ముగించాడాయన. ఐలయ్య ఐచ్చిక రచన అంతా అంధ దృష్టి, అసత్యాల దృష్టితో సాగినవే. ఈ రచనను పరిశోధన అంటే ఆ పదానికే అవమానం. పరిశోధకులంతా చిన్నబోయే సందర్భం. ప్రమాణాలు, గణాంకాలు కొరవడిన రచన పరిశోధన ఎట్లా అవుతుంది? ఐలయ్య తన మనసుకు తోచిన వ్యాఖ్యానాలు గుదిగుచ్చి పుస్తకానికి పిన్నులు బిగించాడు.

ఇటీవల ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావు తన ప్రవచనంలో భాగంగా యాదవుల గురించి వాడుకలో ఉన్న ఒక నానుడిని యథాలాపంగా ప్రస్తావించారు. ఈ వ్యాఖ్యానం పట్ల సామాజిక వర్గం తీవ్ర మనస్థాపానికి లోనైంది. పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు. చాగంటి పై పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదులు చేసి కేసు నమోదు చేయించారు. ఆయన ఇంటి వద్దకు వెళ్లి కూడా తమ నిరసన వ్యక్తం చేశారు. కఠిన పద ప్రయోగం చేశారు. ఈ నిరసనలతో దిగివచ్చిన చాగంటి విచారం వ్యక్తం చేశారు. క్షమాపణలు కూడా కోరారు. ఈ సందర్భంలో కుటుంబ సభ్యుల ఒత్తిడితో తను ప్రవచనాలను కూడా మాని వేస్తున్నట్లు ప్రకటించారు. యాదవుల ఆందోళన సమంజసమే. బహుశా ఐలయ్య కూడా అదే సామాజిక వర్గమనుకుంటాను. ఇలాంటి పరిస్థితులను ఆకళింపు చేసుకుంటూ కూడా ఐలయ్య వైశ్యుల గురించి ఇంత బాధాకర వ్యాఖ్యలు చేయడం సమంజసం అనిపించుకోదు.

ఆయన చెప్పదలచుకున్నది ఎంతటి నిరసననైనా ప్రజాస్వామిక భాషలో చెప్పడాన్ని ఎవరూ వ్యతిరేకించరు. కానీ! ఇదెక్కడి బూతు పదజాలం. కోమటోళ్లు దొంగలు, మోసగాళ్లు, పిసినారులు, స్మగ్లర్లు ఇలాంటివెన్నో కించపరిచే ప్రయోగాలు, కథనాలు రచనంతా నిండి ఉన్నాయి. ఈ పద్ధతి ఎంత మాత్రం ప్రజాస్వామికమో! బుద్ధిజీవులంతా ఆలోచించుకోవాలి. ఐలయ్య వరుస పెట్టాడు, తూలనాడుతున్నాడు. ఇప్పుడు వైశ్యుల వంతు. గతంలో కొన్ని కులాలకు చెళ్లుమనిపించాడు. భవిష్యత్‌లో ఎవరినీ వదలడేమో!

ఈ రచన చేయడానికి పూర్వం ఐలయ్య సామాజిక పునాదులలోకి వెళ్లినట్లు తోచదు. వైశ్యుల మూలాలను, వారి కాల ప్రయాణాన్ని సంపూర్ణంగా అధ్యయనం చేసినట్లు కనిపించదు. మిడిమిడి అవగాహనతోనే రచనకు ఉపక్రమించినట్లు అనిపిస్తుంది.

ఆయన రెండో పుటలో ప్రస్తావించిన విషయమేమంటే 'బ్రాహ్మణ,

కోమటి వర్గాల మధ్య జరిగిన ఒప్పందంలో భాగంగా కోమటి కులానికి కూడా ఆధ్యాత్మిక ద్విజత్వాన్ని ప్రసాదించారు. వీరికి జంజం వేసుకునే హక్కు ఈ క్రమంలో వచ్చింది. ఆ ఒప్పందంలో ఇతర కులాలకు అసలు ప్రమేయమే లేదు' ఇక్కడే ఆయన అధ్యయన, అవగాహన లోపం స్పష్టంగా కనిపిస్తుంది. క్షత్రియ, విశ్వ బ్రాహ్మణ, పద్మశాలి, లింగబలిజ, జగం, మాలదాసరులు కూడా జంజం ధరిస్తారనే విషయం ఐలయ్యకు తెలియకపోవడం ఆయన మేధస్సును నిలదీస్తుంది. 'ఈనాడు కూడా కోమటోళ్లెవరూ పూజారులుగా మారే అవకాశం లేదు' అంటూ అదే పేజీలో చెప్పుకొచ్చాడు. ఇది కూడా అర్ధసత్యమే. చాలా కాలంగా కొన్ని వాసవీ మాత ఆలయాల్లో వైశ్యులే అర్చకులుగా ఉన్న విషయాన్ని గమనించకపోవడం శోచనీయం.

పదహారవ పుటలో ఆయన 'వాళ్లు (కోమటోళ్లు) తరతరాల నుంచీ అనుసరిస్తూ వస్తున్న వ్యాపార విధానాన్ని ఏమి మార్చుకోలేదు. ఈ కారణంగానే కోమటి కులం నుంచి ఒక జాతీయ నాయకుడిగా, రచయితగా, భారతీయ నాగరికత, సంస్కృతి, విధానాల వ్యాఖ్యాతగా మహాత్మా గాంధీ ఆవిర్భవించేంత వరకూ ఈ వర్గం ఒక్క సాహితీ వేత్తను గానీ, సంస్కృతి సంస్కర్తను గానీ సృష్టించలేకపోయింది' అంటారు ఎంత వాస్తవ విరుద్ధమైన కథనం. ఉపమాకాళిదాసస్య/భారవే రర్ధ గౌరవం/ దండినఃపదలాలిత్యం/మాఘేసంతిత్ర యోగుణాః11. ఈ సంస్కృత శ్లోకంలోని చివరి వ్యాక్యంలో ఉన్న సంస్కృత కవి మాఘుడు వైశ్యుడు. ప్రసిద్ధి చెందిన గొప్ప కవి. కాళిదాసు ఉపమానాలలోను, భారవి అర్థంలోను, దండి లలితమైన పద ప్రయోగాలలో సుప్రసిద్ధులు. ఈ సుప్రసిద్ధ మహా సంస్కృత కవులలోని గొప్ప గొప్ప గుణీచిత్యాలను పుణికి పుచ్చుకుని తన కవితా రీతులను కొనసాగించిన తిరుగులేని కవి మాఘుడని లోకం కవన ముద్ర వేసింది. మాఘుడు 6-7 శతాబ్దాలకు చెందినవాడు.

12వ శతాబ్దాకి చెందిన మహిళా సామాజిక సంస్కర్త అక్క మహాదేవి వైశ్య వనిత. కర్ణాటకలో చెన్న బసవడి సామాజిక ఉద్యమం కొనసాగింపుగా మహిళా స్వేచ్ఛ కోసం పోరాడిన ధీర. సంపదలను, సౌఖ్యాలను వదిలి బ్రహ్మచర్యం స్వీకరించి అనాచారాలపై పోరాడిన యోధ అక్క మహాదేవి. ధైర్యం, సాహసం, బుద్ధి, మనో వికాసాలతో సమాజాన్ని ప్రభావితం చేసిన ధీశాలి. భాషలో, భావంలో, కవనంలో అమృత తత్వాన్ని నింపిన గొప్ప కవి. వేలాది సామాజిక అంశాలతో నిండిన ద్విపద వచనాలను ఆశువుగా అల్లిన విప్లవ మూర్తి. వాటిలో ఆమె విరచిత వచనాలు ప్రస్తుతం 453 మాత్రమే జనశృతిలో ఉన్నాయి. ఆనాటి సమాజం అక్క మావదనాలను వేనోళ్ల కొనియాడి శిరోధార్యంగా భావించింది. స్త్రీ సర్వతోముఖాభివృద్ధికై జీవిత పర్యంతం పోరాడిన సామాజిక విప్లవ స్ఫూర్తి అక్క మహాదేవి. ఈ చారిత్రక నేపథ్యాలన్నింటినీ గ్రహించకపోవడం ఐలయ్య సంకుచిత ధోరణిని, వైశ్య కులం పట్ల ఆయన దురుద్దేశ వైఖరిని వెల్లడిస్తాయి.

తొమ్మిదో పుటలో 'కొనుగోలు చేసేటప్పుడు కోమటోళ్లు తక్కువ ధర చెల్లిస్తారు. అమ్మేటప్పుడు ఎక్కువ ధర వసూలు చేస్తారు'. మూడవ పుటలో 'కోమటి పెట్టుబడి స్వార్థ దృష్టికలిగిన ఆర్థిక వ్యవహారాలకే వెచ్చించబడేది'. పదవ పుటలో 'సామాజిక దొంగ వ్యాపారం కోమటి వ్యాపారం' అని చెపుతారు. ఈ దేశంలోనే కాదు, విశ్వ విపణి వీథిలో కొనుగోలు చేసే సమయంలో వ్యాపారి ఎక్కువ ధర చెల్లించి, విక్రయించే సమయంలో వినియోగదారునికి తక్కువ ధరకు అందజేసే వాణిజ్య వేత్తలెవరైనా ఉన్నారా? అదే విధంగా లాభాపేక్ష, మిగులుబాటు లేని వ్యాపారాన్ని ఎవరు ఆకాంక్షిస్తారు? నిస్వార్థం వ్యాపారం ఎట్ల అవుతుంది? సామాజిక సేవా వ్యాపారం, ప్రజాసేవ వ్యాపారం, దేశ సేవా వ్యాపారం, వాణిజ్యం, అమ్మకం కొనుగోళ్లు ఏ విధంగా ఉంటాయో ఆయన వివరిస్తే, వశ్యేతరులైనా ఆ మార్గంలో ప్రయాణిస్తే ఆనందిద్దాం. అమలుకాని ఉద్బోదాలు, ఆచరనకురాని ఆలోచనలు ఎవరిని ఉద్ధరిస్తాయో! అర్థం కాని ఆయాసం. ఈ క్రమంలోనే వ్యవసాయం నుండి వైశ్యులు వ్యాపార రంగానికి ఎగబాకి సుఖాన్ని అనుభవిస్తున్నారని ఐలయ్య కడుపు మంట. ఎవరు మాత్రం ఎదగడానికి ప్రయత్నించరూ? ఉన్న స్థితి నుండి ఉన్నత స్థితికి చేరుకోవాలనేది సగటు మనిషి లక్ష్యం. బహుశా ఆ లక్ష్య సాధనలో వైశ్యులు కొంతమేర కృతకృత్యులు అయి ఉండవచ్చు. అంతమాత్రం చేత వ్యాపారం, వాణిజ్య రంగాలు మొత్తంగా వైశ్యుల ఆధీనంలోనే లేవనేది ఆయన ఎరుకలోకి తెచ్చుకోవాల్సిన అవసరం ఉంది. పారిశ్రామికంగా లెక్కలు తీసుకుంటే వైశ్యేతరులవే అత్యధికంగా ఆ రంగాన్ని గుప్పిట పెట్టుకున్నారు. చలన చిత్ర రంగమైతే మచ్చుకూడా కనిపించదు. అంతదాక ఎందుకు ఐలయ్య తన కుల వృత్తిని కొనసాగిస్తున్నాడా? ఆయన ఆచార్య స్థాయికి చేరుకుని నెల చివరి రోజునే జేబులు పట్టని జీతంతో సుఖించడం వాస్తవం కాదా? ఆయనేమి చెమటలు కాలువ కట్టించడం లేదుకదా?

ఏమైనా ఒక విషయాన్ని విశ్లేషించే సమయంలో రంధ్రాన్వేషణ, అంధాన్వేషణ సరియైన దృక్పథం కానేకాదు. కాగా ఐలయ్య రచనలో పరస్పర విరుద్ధమైన అంశాలు తికమకగా చెప్పుకుంటారు. ఒక సందర్భంలో చెప్పిన విషయానికి భిన్నంగా మరో సందర్భంలో వ్యాఖ్యానిస్తారు. నాల్గవ పుటలో కోమట్లు పిసినారులు అంటూనే పందొమ్మిదవ పుటలో ఖరీదైన శాఖాహార వంటలని, మిఠాయిలని పరిమితంగా తింటారని అంటారు. బ్రాహ్మణుల తర్వాత అతి భోజన ప్రియులు కోమట్లే అని చెపుతారు. వాళ్లు ఉండే ఇండ్లు, ధరించే బట్టలు, బంగారు వెండినగలు, ఇంకా కార్లు తదితర సౌకర్యాలు పుష్కలంగా అనుభవిస్తారని అక్కసు వెళ్లగక్కారు. పిసినారి తను కూడా అనుభవించడనే విషయాన్ని ఐలయ్య కనీసం ఇతరుల నుంచైనా గ్రహిస్తే మంచిది. వైశ్యులు తమ అనుభవంలోకి తెచ్చుకోవడమే కాకుండా అనేక విద్యా వ్యవస్థలు నెలకొల్పిన విషయాన్ని, గత కాలంలో బావులు, చెరువులు తవ్వించి సమాజహితానికి పాటుపడిన సంగతులను ఎరిగితే సమంజసంగా ఉంటుంది.

వర్ణాల పరంగా చూస్తే వైశ్యులు బ్రాహ్మణ, క్షత్రియుల మాదిరిగా ఉచ్ఛ స్థితిలో ఏమీలేరు. శూద్రులవలే వైశ్యులు కూడా వేదాధ్యయనానికి, గీతాధ్యయనానికి అర్హులు కాదని సనాతన శాస్త్రాలు, సాంప్రదాయాలు చెబుతూనే వచ్చాయి. పాద నమస్కారాలు, సాష్టాంగ ప్రణామాలు చేసే స్థాయిలోనే ఉన్నారు. ఇప్పుడిప్పుడే తేరుకుని శాస్త్రాలలోకి, భగవద్గీతలోకి ప్రవేశించి ఆ దిశగా దృష్టిసారించారు. అయినా సరే ఇప్పటికీ వైదిక ఉచ్చులోనే ఉన్నారు. సాంప్రదాయాల్లో, ఆచారాలలో మూఢత్వం వారిని వెంటాడుతూనే ఉంది. వాటి నుంచి వెలుపలికి వచ్చేందుకు ఈ సామాజిక

వర్గం కొత్తగా ఆలోచించాలి, మరెంతో విశ్లేషించుకునే ప్రయత్నం చేయాలి. ఎన్నో రంగాలలో వెనుకబడి ఉన్న వైశ్య కులం పాలితులుగానే కొనసాగుతుంది. రాజకీయాలలో ఇతర కులాల భుజ బలంపై, శక్తి యుక్తులపైనే ఆధారపడి నడుస్తుంది. భౌతికంగా ఇంకా బలపడవలసి ఉంది.

తన స్వేచ్ఛను కాలరాస్తున్న నియంతృత్వ పోకడను నిరసించి ఆత్మాహుతి అయిన వాసవీమాత త్యాగాన్ని, అహింసతో భారతదేశానికి స్వాతంత్ర్యాన్ని సాధించిన గాంధీజీ సత్య శోధనను ఒక ఆదర్శ ఔన్నత్యంగా ఎంచకుండా సాగిన ఐలయ్య కలానికి కాస్తా కనుచూపు మంద గించకుండా ఉంటే రచన మరీ ఇంత దారుణంగా ఉండేది కాదు. అప్రియ వచనాలు ఉండవచ్చు. అసహ్య వాక్యాలు అప్రజాస్వామికం కదా? రచయితకు స్వీయ నియంత్రణ ఉండాలి కదా? అట్లాగే ఐలయ్య కూడా పద హద్దులు దాటకుండా ఉంటే ఆచార్యునిగా ఆయన గౌరవ ప్రతిష్టలు మరింత ఇనుమడిస్తాయి. వరసపెట్టి కులాల వారీగా దూషించుకుంటూ కూర్చుంటే ఇప్పుడున్న నిచ్చెనమెట్ల వ్యవస్థ వివక్ష రహితంగా పరిణామం చెందుతుందా? పూర్వమెప్పుడో మీ పూర్వీకులు చిన్నచూపు చూశారు గాన, మిమ్మల్ని ఇప్పుడు తిట్టుకుంటూ పోతా! అనడం సమంజసమేనా? కులాల పేరుతో దళితులను, తెగలను దూషించడం శిక్షార్హమైన నేరంగా పరిగణిస్తూ ఎస్‌సి, ఎస్‌టి అత్యాచార నిరోధక చట్టాన్ని అమల్లోని తెచ్చుకుని రెండున్నర దశాబ్దాలకు పైగా కాలం గడిచింది.

ఈ చట్టం ఆశయం కేవలం ఎస్‌టి, ఎస్‌సిలను మాత్రమే తూలనాడకూడదు, ఇతర కులాల వారిని అవమానాలకు గురిచేయవచ్చని కాదుకదా! నేటి ఆధునిక సమాజంలో ఒకరి కులాన్ని మరొకరు గౌరవించుకుంటూ పోతేనే కదా! వివక్ష దూరమయ్యేది. మేధావి అయిన ఐలయ్యకు ఈ మాత్రం ఎరుకలేకపోవడం శోచనీయమే. అక్షరం రచయిత వద్ద ఉన్నంత మేరకు దాని ఉనికి అచేతనమే. ముద్రణలోకి వస్తే అదే అక్షరం ఒక విస్ఫోటం. ఈ విశ్లేషణను ప్రతి రచయితగా గుర్తెరిగి పద ప్రయోగంతో రానున్న ఉత్పాతాలను గుర్తెరగాల్సి ఉంది.

ఐలయ్య పుస్తక వివాదం ప్రారంభమైన పిదప 'పార్వతీపురం కుట్ర, ఇతరత్రా కేసుల్లో ఉండి నిర్దోషిగా బయటకొచ్చిన ఒకనాటి నక్సలైట్ యాక్టివిస్ట్‌కి' నేను ఒక ప్రశ్న సంధించాను. అదేమిటంటే 'పల్లెలో రైతులు పండించిన తమ లక్షలాది రూపాయల పంటను ఎట్లాంటి రాతపోతలు, హామీలు లేకుండానే, కేవలం ఒక మాటపైననే వైశ్యులకు ఎట్లా ఇస్తారు?' అని. అందుకు ఆయన సమాధానంగా చెప్పిందేమంటే 'నమ్మకంగా సొమ్ము తిరిగి అప్పగిస్తారని' అన్నాడు. ఐలయ్య ఈ మాత్రం వైశ్యుల నమ్మకం గురించి నెమరులోకి తెచ్చుకోలేకపోవడం విజ్ఞత కాదనిపిస్తుంది. ఐలయ్య తాను గ్రామీణ వాతావరణం నుండి వచ్చానని చెప్పుకుంటున్నాడు కదా! ఈ మాత్రం విషయం ఆయన ఎరుగరా?

ఆయన 'సామాజిక స్మగ్లర్లు కోమటోళ్లు' పుస్తకం మొత్తాన్ని అసంబద్ధ విషయాలతోనే నింపాడు. అర్ధ సత్యాలు, అసత్యాల సమాహారంతో ఆత్మానందం పొందాడు. ఆ పుస్తకంలోని సంగతులు ఈనాటి పరిస్థితులకు అన్వయమౌతున్నాయో? లేదో? బుద్ధిజీవులంతా ఆలోచన చేయాలి. తప్పుగా రాసిన విషయాలను తను మళ్లీ మళ్లీ సమర్థించుకుంటూ ఇతరత్రా సంఘాలను రెచ్చగొట్టడం పెద్దరికానికి ప్రభనివ్వదు. పుస్తకంలో రాతకు మించి కనిపిస్తున్న రోత ఐలయ్య మేధస్సుకు గౌరవాన్ని తెచ్చిపెట్టదు. ఐలయ్య పక్షం వహించి మద్దతుగా నిలుస్తున్నవారు, తమను అవమానపరచాడని ఆందోళనకు దిగిన వైశ్య కులస్థులు ఈ వివాదానికి పరిష్కార మార్గాన్ని వెతకాలి. వారు, వీరు సభలు, సదస్సులు, రౌండ్ టేబుల్ సమావేశాలు, పాదయాత్రలు పెట్టి వివిధ హెచ్చరికలు, వ్యాఖ్యానాలతో రగులుతున్న మంటకు ఆజ్యాన్ని జోడించి జ్వాలను మరింత మండిస్తున్నారు. ముగింపు పలకడానికి అనువైన దారులను అన్వేషించడం లేదుకదా? ఆ దిశగా ఆలోచన, ప్రయత్నం చేయడంలేదు.

వైశ్యుల్లో ఎంతో మంది వాణిజ్యానికి, వ్యాపారానికి గతంలో దూరంగా ఉన్నారు. ప్రస్తుతం ఉంటున్నారు. సేవలు, ఉద్యోగాలు, ఇతరత్రా వృత్తుల్లో కొనసాగేవారు అనేక మంది ఉన్నారు. రహదారి పక్కనే భార్యా భర్తలిద్దరూ ఒక తోపుడు బండిపెట్టుకుని ఉదయం నుండి రాత్రి పొద్దుపోయే వరకూ రెక్కలు ముక్కలు చేసుకునేవారు అనేక మంది ఉన్నారు. దుకాణాల్లో గుమస్తాలుగా కాలం వెళ్లదీసే వారూ ఉన్నారు. భుజంపై ఒక తినుబండారాల బొచ్చె పెట్టుకుని ఎండనకా, వననకా బస్సుల వెంట తిరుగుతూ పొట్టపోసుకునే పేద వైశ్యులను అనేక మందిని చూస్తూనే ఉన్నాం.

వర్తమాన కాలంలో వ్యాపార, వాణిజ్య రంగాలు ఒక్క వైశ్యులకే పరిమితం కాదనేది విస్మరించలేని నిర్వివాదం. రియల్ ఎస్టేట్, నిర్మాణం, కాంట్రాక్టులు వంటి ఇబ్బడి ముబ్బడి మిగులు బాటుకు ద్వారాలు తెరిచిన సరికొత్త రంగాలు వాణిజ్య, వ్యాపారాలలోకి వచ్చి చేరాయి. ఐలయ్య వెలిబుచ్చిన ఆక్షేపణీయ అంశాలు తాకకుండా జీవించే వైశ్య కుటుంబాలు, వ్యక్తులు కొల్లలు. వైశ్యుల్లో సగభాగంగా ఉన్న మహిళా సమూహాలకు ఐలయ్య ఆరోపణలు, ఆక్షేపణలు అన్వయం కుదరదనే విషయం బహిరంగ రహస్యమే. వీరందరినీ వేరు చేయకుండా మొత్తంగా, మొత్తం కులాన్నే మోసగాల్లుగా, నేరస్తులుగా దూషించడం ఏ మేరకు సక్రమం.

ఈ నేపథ్యంలో ఐలయ్య, ఆయన శ్రేయోభిలాషులు, వైశ్యులు ఈ వివాదానికి పరిష్కారాన్ని శోధించాలి. 'మంట ప్రారంభమైన తావునే ఆర్పివేయాలి' అనేది ప్రసిద్ధ నానుడి. ఒక్క సవరణతో ఐలయ్య ఈ దుమారానికి మంగళం పలకవచ్చు. 'తన రచన వైశ్యులందరిని ఉద్దేశించి రాసింది కాదని, అట్లా మోసాలకు, నేరాలకు, మర్మాలకు దూరంగా ఉండే వారికి తన వ్యాఖ్యలు వర్తించవని, అట్లాంటి వారెవరైనా తన ఆరోపణలకు మనోవ్యాకులత చెంది ఉంటే, తను చింతిస్తున్నాననే' నాలుగు ఉపశమన పదాలతో ఈ అలజడికి శుభం పలకవచ్చు. అయితే ఆ మేరకు తన పుస్తకంలో కూడా పొందుపరచవలసి ఉంటుంది. మొత్తం కులానికి ఆపాదించబడే మాటలను సరిచేసుకుంటే వేడెక్కిన ఈ వాతావరణాన్ని చల్లపరచవచ్చు. ఈ సవరణలు ఆయన ప్రతిష్టను ఇనుమడింప జేస్తాయి. ఆయన వ్యక్తిత్వాన్ని శిఖర సమానం చేస్తాయి. ఇలాంటి నైతిక నిర్ణయం ఆయనకు శిరోభూషితమే కానీ, శిరోభారం ఎంత మాత్రం కాదు. ఈ విధమైన విశాల దృక్పథం మాత్రమే ఆరోగ్యకర సమాజ పోకడకు, స్నేహపూర్వక జీవనాకికి, ప్రశాంత వ్యవస్థకు ఉపకరిస్తుంది.

(రచయిత గౌరవాధ్యక్షులు, గుంటూరు జిల్లా రచయితల సంఘం) వీ

అమలు కాని దళితుల భూమి హామీ

***కుల సమాజంలో ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా వెనుకకు నెట్టివేయబడ్డ దళితులకు ప్రభుత్వాలు అమలు పరుస్తున్న భూసంస్కరణల వల్ల ఎటువంటి ప్రయోజనాలు చేకూరలేదని అంటున్నారు* నలమాస క్రిష్ణ**

'**భూ**మి వ్యవసాయ సమాజంలో, ఉత్పత్తి సాధనాల్లో ప్రధానమైనది. భూమి జీవనోపాధిని, జీవన భద్రతనిస్తుంది. భూమి సమాజంలో ఒక గౌరవ ప్రదమైన స్థాయిని, స్థానాన్ని కల్పిస్తుంది. ఆత్మవిశ్వాసం, ఆత్మగౌరవం పెరుగుతుంది. ప్రజల ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక అభివృద్ధి కూడా భూమిపై ఆధారపడి ఉంటుంది. పేద ప్రజల అభివృద్ధి జరగాలంటే, వారికి సామాజిక న్యాయం అందుబాటులోకి రావాలంటే వారికి భూమిపై యజమాన్యం హక్కు ఉండాలి, అధికారం ఉండాలి." (నడుస్తున్న తెలంగాణ ప్రత్యేక సంచిక పేజీ నెం 18, కె.ఆర్. చౌదరి)

ఒక విధంగా చూస్తే కులాలు ప్రధానంగా రెండు రకాలు

భూమి కలవాళ్లు, భూమి లేని వాళ్లు. గ్రామంలో భూమి, రాజకీయార్థికాధికారం కలిగి ఉండిన కులాలు పై వరుసలో ఉండగా అదిలేని కులాలు వరుసలో సాధారణంగా కింది స్థాయిలో ఉంటారు. గ్రామీణ ప్రాంతాలలో బలప్రయోగాన్ని అమలు చేసే కర్తవ్యాన్ని పై కులాలు ఈనాటికీ పునరుత్పత్తి చేస్తున్నాయి. ఈ క్రమం చారిత్రకంగా మరికొన్ని కొత్త ఆధిపత్య కులాలను సృష్టించింది. (స్త్రీవాద దృక్కోణంలో జెండర్–కులం. పేజీ నెం 28, ఉమా చక్రవర్తి, 2017)

2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణ మొత్తం జనాభా 35.1 మిలియన్లు. వీటిలో 15.44 శాతం షెడ్యూల్డ్ కులాలు (ఎస్‌సిలు). షెడ్యూల్డ్ కులాలు (సవరణ) చట్టం, 1976, తెలంగాణలోని ఎస్‌సిలలో 59 కులాలను ప్రకటించింది. జీవనోపాధి ప్రధాన వనరు వేతన ఆదాయాలు లేదా వ్యవసాయం. ఎస్‌సిలలోని 14.22 శాతం మాత్రమే 55.51 శాతం కాని ఎస్‌సి జనాభాతో పోలిస్తే . ఎస్‌సిల విరమణ రేట్లు అదే తరగతి పరిధిలో 40.32 శాతం ఉంటారు. ఎస్‌సిలలో 17 శాతం పట్టణ ప్రాంతాలలో దారిద్ర్య రేఖకు దిగువన, గ్రామీణ ప్రాంతాలలో 41 శాతం నివసిస్తున్నారు. తరతరాలుగా భమికి దూరంగా నెట్టివేయబడి భూమిని నమ్ముకొని జీవనం సాగిస్తున్న దళిత కులాల ప్రజలకు భూమిపై హక్కు దక్కాలంటే అగ్రకుల బ్రాహ్మణీయ భూస్వామ్య వ్యవస్థలో దళారీ దోపిడీ పాలక వర్గాలు ఇంకా ఎన్ని వేల సంవత్సరాలైన కల్పించలేవు.

భూమి సమస్య ఆర్థికమైనదే కాదు అది సామాజికమైనదీ, రాజకీయమైనదీ కూడా. ఒక్క మాటలో చెప్పాలంటే భారతదేశంలో అత్యంత నిర్ణయాత్మకమైన ఉత్పత్తి సాధనం కూడా. మనం దేశంలోని అసమానతలకు మూలమైన కుల, వర్గ వ్యవస్థకు హైందవ సనాతన ధర్మాలు పునాదులేశాయి. అవి ఒక్కో కాలంలో ఒక్కొక్క విధంగా రూపాలు మార్చుకుంటూ వచ్చాయి. వాటిలో మనుధర్మ శాస్త్రం, కౌటిల్యుని అర్థశాస్త్రం రెండు ప్రముఖమైనవి. 'అర్థశాస్త్రంలో కౌటిల్యుడు నాలుగు వర్ణాలతో పాటు, మరో 15 వంకర వర్ణాలను గూడా'అంత్యవాసినులు" అనే పేరిట ఉటంకించాడు. బహూశా అగ్రవర్ణాలకీ "అధమ" వర్ణాలకీ పుట్టినవారే ఈ అంత్యదాసిలై ఉండాలి. గ్రామం పొలిమేరల చివర నివసించేవారే అంత్యదాసిలు. (అంత్యదాసిలు) వీరు స్మశానాలలో ఉండాలనీ అతడు శాసించాడు. వీరే పంచములుగా, చండాలురు, శ్వపచులు. వీరి స్థితి శూద్ర బానిసలకన్నా అధ్వాన్నంగా ఉండేది. శూద్రులు అగ్రవర్ణాలకు బానిసలైతే, శ్వపచులు గ్రామం మొత్తానికి బానిసలు. (సాముదాయక గ్రామ బానిసలు). (కౌటిల్యుని అర్థశాస్త్రం: పుట్టుపూర్వోత్తరాలు. పేజీ నెం 129) దళితులు ఈనాడు ఎదుర్కొంటున్న అనేక రుగ్మతలకు, వైరుధ్యాలకు మూలాలు హిందూ ధర్మ శాస్త్రాలలో ఉన్నాయనేది స్పష్టం. 2000 సంవత్సరాల నాడు అక్షరబద్ధం చేయబడ్డ కుల ఆధారిత సామాజికార్థిక రాజకీయ ఆధిపత్య సిద్ధాంతానికి అత్యంత లోతైన పునాదులు వేయబడ్డాయి.

వర్గానికి, కులానికి ఉన్న సంబంధాన్ని అర్థం చేసుకోవాలంటే భారతీయ సమాజంలో రెండు అధికార శ్రేణులు కొనసాగుతున్నాయనే విషయాన్ని గ్రహించాలి. అందులో ఒకటి బ్రాహ్మణులు అత్యున్నత స్థాయిలోనూ, అస్పృశ్యులు అట్టడుగు స్థాయిలోనూ ఉన్నది కాగా– రాజకీయ, ఆర్థిక హోదా కలిగిన భూస్వాములు అత్యున్నత స్థానంలోనూ, భూమిలేని నిరుపేదలు అట్టడుగు స్థానంలోనూ ఉన్న శ్రేణి మరొకటి. ఈ క్రమంలో పవిత్ర– అపవిత్రతలనే వ్యత్యాసం వలన ఏర్పడే జీవితానుభవాలనుబట్టి భౌతిక వనరులనూ, అధికారాన్నీ పొందే అవకాశాల నడుమ అసమానతలను ఏర్పరచడమన్నది కుల వ్యవస్థ సహజసిద్ధమైన లక్షణం.

భూమిపై హక్కు పొందకపోవడానికి కారణాలు

బలవంతంగా కొనసాగిన బహిష్కరణ, వెలివేత పర్వాల చరిత్ర అనంతమైనది. ఆ క్రమంలోనే 2014లో పాలమూరు జిల్లా పాతపల్లి దళితుల కుటుంబం వివాహం సందర్భంగా దేవాలయ ప్రవేశం చేస్తే దానికి బదులుగా దళితేతర కులాలు దళితుల ఇంటి స్థలాల్లో శవాలను పాతిపెట్టి భూములు ఆక్రమించేవరకు సాగుతూనే ఉంది. ఈ భూమిపోరు భూమిపై మనిషి పుట్టినప్పటి నుంచి ప్రకృతితోను, ఆ తర్వాత ప్రకృతిలో ఆధిపత్యం వహిస్తున్న మనిషికి, మనిషికి మధ్యన సాగుతూనే ఉంది. (దీనికి ఒక ప్రజాస్వామ్యయుత తార్కిక ముగింపు లభించేంతవరకు భూమిపోరు ఉంటుంది.)

భూమిపై సకల సంపదపైన అధికారం చెలాయిస్తూ "కులాన్ని బట్టి జన్మను స్థిరీకరించి, కులాన్ని బట్టి మనుషులను వర్గీకరించి, రాజుల ఆర్థిక దోపిడీకి, బ్రాహ్మణుల సామాజిక దోపిడీకి అనువుగా సామాజిక వ్యవస్థను పటిష్టం చేసి రాజుల రాజరికాన్ని ఎదిరించడానికి వీలు

లేకుండా ప్రజా సమూహ సంద్రాన్ని కులాల పిల్ల కాల్వలుగా చీల్చి ఆధిపత్యానికి, ఆధీన భావానికి మధ్య జరిగేట్టు వక్రీకరించి వర్గ పోరాట తత్వాన్ని చంపి, కుల పోరాట తత్వాన్ని పెంచిన హిందూ పురోహిత దుష్ట తత్వాన్ని ఎదిరించి పోరాడిన ప్రజా ఉద్యమం" (కులం పునాదులు., పేజీ నెం: 44) చార్వాకులది. భారతదేశంలో చార్వాకున్ని రాక్షసుడిగా చిత్రీకరించి చంపడం కనిపిస్తుంది. ఇలా చార్వాకులు, శంభూకులు, తాటకీలు చరిత్ర నిండా కనిపిస్తారు. కుల ఆధారిత బ్రాహ్మణీయ భూస్వామ్య సమాజంలో ఉత్పత్తి విధానం వ్యవస్థ రూప సారాల కన్నా భిన్నంగా ఉండదు. కనుక, ఆనాటివర్గ పోరాటమంటే వర్ణాల మధ్య జరిగిన పోరాటమే. రాజ్యాలు మారినా, రాజులు మారినా వందల వేల సంవత్సరాలు గడిచినా నేటికీ బ్రాహ్మణీయ మనుధర్మ నీతి ఒక సామాజిక చట్టంగా పని చేస్తుంది. కనుకనే దళితులకు భూమిపై హక్కు దక్కడమనేది ఎండమావిగా మిగిలిపోతుంది.

స్వాతంత్ర్యోద్యమంలో కూడా దళితుల భూమి సమస్య, స్వయం గౌరవ సమస్య చర్చించకుండా నాడు బ్రాహ్మణ వర్గాలు జాగ్రత్త పడ్డాయి. ఈ నేపథ్యంలో డా.అంబేద్కర్ లేవనెత్తిన దళిత సమస్యకు జవాబు సూటిగా చెప్పలేకపోయిన మహాత్మాగాంధీ లండన్ రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్ తర్వాత హరిజనోద్యమం చేపట్టి ఆర్థిక సామాజిక సమస్యను దేవాలయ ప్రవేశానికి కుదించాడు. " దీనిని నాటకంగా అభివర్ణించిన అంబేద్కర్ దేవాలయ ప్రవేశాలు జరగడానికి జరుగుతే జరిగాయి కానీ, పాడు పడిపోయిన దేవాలయాలకు మాత్రమే దళితులను తీసుకెళ్లారనీ, అసలు పూజలు చేయడం మానివేసి మూతపడిన దేవాలయాలలో మాత్రమే వీరికి ప్రవేశం కల్పించడం జరిగిందని నిరూపించారు" (దళితులు-రాజ్యం. పేజీ నెం: 43, బొజ్జా తారకం, హెచ్‌బిటి హైదరాబాద్. 2008) గాంధీ నాయకత్వంలోని ఆనాటి దళితులు దేవాలయ ప్రవేశానికి నేడు భారత పాలక వర్గాలు దళితుల కోసం అమలు జరుపుతున్నామని చెపుతున్న ఆకర్షణీయమైన నినాదాలకు తేడా లేదు. వీరు మౌలిక భూ సంస్కరణలకు వ్యతిరేకమని చెప్పవచ్చు.

తెలంగాణ దళితులు – భూ కమతాలు

'తెలంగాణలో ఎస్‌సి ఉపకులాలు 59గా ఉన్నాయి. వీరి జనాభా 54,08,800గా ఉంది. వీరిలో గ్రామీణ ప్రాంతంలో 40,72,243 మంది నివసిస్తున్నారు.' (డైరెక్టరేట్ ఆఫ్ సెన్సస్ ఆపరేషన్స్, హైదరాబాద్)

వీరంతా ప్రత్యక్షంగా, పరోక్షంగా వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నవారే. అక్షరాస్యత 58.90 శాతం. ఇది రాష్ట్ర అక్షరాస్యత శాతం కన్నా 10 శాతం తక్కువ. మహబూబ్‌నగర్ జిల్లాలో దళితుల అక్షరాస్యత కేవలం 47.72 శాతం ఉంది. ఈ గణాంకాలు ప్రాథమిక అక్షర జ్ఞానం కలిగిన వారివే. బ్రాహ్మణీయ వ్యవస్థ దళితులకు అక్షర జ్ఞానాన్ని, చదువును ఎంత దుర్మార్గంగా నిరాకరించిందో, రక్తం ప్రవహింపజేసిందో వర్ణనాతీతం. ఒకటి జ్ఞానంపై గుత్తాధిపత్యం కోసం శ్రమ చేయని సోమరి వర్గం ఉత్పత్తి శక్తులకు చదువుని నిషేధించి చెవులలో సీసం కరిగించి పోయమని శాసనం చేశారు. రెండోది సంపదపై సర్వాధికారాల కోసం దళితులకు భూమి ఇతర ఉత్పత్తి సాధనాలపై ఎట్టి అధికారం ఉండరాదని, కేవలం పై కులాలకు సేవకులుగా మాత్రమే ఉండాలని, దాన్ని ఉల్లంఘిస్తే దళితులను చంపేసినా పాపం లేదని మను శాసనం అమలు జరుపబడింది. అందుకే నేటికీ తెలంగాణలో కూడా సామాజిక శాసనాలు అమలు అవుతున్నాయి.

'సామాజిక ఆర్థిక ప్రజాస్వామ్యం లేనిదే రాజకీయ ప్రజాస్వామ్యం మనుగడ సాగించలేదు.' అని అంబేద్కర్ నొక్కి చెప్పినట్టు సామాజిక మార్పు ఏ ఒక్క రంగంలో విడివిడిగా సాధింపబడేవి కావన్నది నిజం. మన వ్యవస్థలో ఎవరివద్దనైతే అధికారం, వనరులు ఉంటాయో వారే భూమిపై పెత్తనం చెలాయిస్తున్నారు. 'ఏ కులాలయితే మొదటి నుండి సాంఘిక, ఆర్థిక ప్రాభల్యాన్ని సంపాదించి ఉంచుకున్నాయో అవే రాజకీయ అధికారాన్ని చేజిక్కించుకో గలిగాయి. స్వాతంత్ర్యం సంపాదించిన తర్వాతా అదే పరిస్థితి' (9 పేజీ నెం.63, దళితులు-రాజ్యం) మనదేశంలో ఆగస్టు 15 ఇప్పటికీ 70 సార్లు వచ్చిపోయినా దళితుల జీవితాల్లో మార్పు తగినంతగా రావడం లేదనేదే ప్రశ్న. భూమిపై భూమిని నమ్ముకొని తమ శ్రమను ధారపోస్తున్న దళితులు (వాస్తవంగా దళితులంటే ఆధిపత్య సమాజం చేత అణిచివేతకు, వివక్షకు, పీడనకు గురౌతున్న వర్గాలు అనే అర్థాన్ని దళిత పాంథర్స్ ఇచ్చారు).

భూమి సమస్య పరిష్కారానికి దళితుల సామాజిక, ఆర్థిక, రాజకీయ అభివృద్ధికి ఉన్న కీలక సంబంధాన్ని వివిధ భూస్వామ్య వ్యతిరేక పోరాటాలలో తమదైన భాగస్వామ్యాన్ని దళితులు కలిగి ఉన్నారు. కుల ఆధారిత భూస్వామ్యంలో భూమి కేంద్రంగానే మార్పులు చోటు చేసుకుంటాయి. భూమి గ్రామీణ వ్యవస్థలో ప్రధాన ఉత్పత్తి సాధనమే కాదు, సామాజిక హోదాకు, గౌరవం పొందడానికి గీటురాయిగా ఉంటుంది. అందుకే ఈ దేశ కులవ్యవస్థ మూలంగా తమకు నిరాకరించబడిన హక్కులను సాధించే క్రమంలో ఆకలి-అంటరానితనం రెండింటిని కలిపి అర్థం చేసుకొని విప్లవ రైతాంగ పోరాటంలో అత్యధికంగా భాగమైనారు. (ఆ సందర్భాల గురించి అనేక చర్చలు, వాదనలు జరిగాయి) నిజాం కాలంలో దళితులకు పట్టణాల్లో అక్కడక్కడ ప్రధానంగా హైదరాబాద్ నగరంలో సైన్యంలో సాధారణ సైనికులుగా ఏ కొద్ది మందో చేరినారు. దాదాపు గ్రామీణ జనాభా అంతా కూడా వ్యవసాయ ఆధారితమైనదే.

భూమికోసం జరిగిన పోరాటంలో దళితులు

ఉత్పత్తి సంబంధాలనేవి హోదా స్థాయికి నిర్ణాయకాంశాలుగా మారిపోయి, భూమిపైన, ఆదాయంపైన పట్టున్న కులాలకూ, శ్రమకు కట్టివేయబడిన కులాలకూ మధ్య స్థూలమైన విభజనకు దారితీసింది. పోరాట క్రమంలో చరిత్రలో కులాల చలనశీలత వలన కొన్ని మార్పులు సంభవించాయి. అవి వర్గ, కుల నిర్మాణంలోనూ కొన్ని స్వల్ప మార్పులకూ దారితీశాయి. దళితులను భూమికి దూరంగా నెట్టడంలో మొదటిది భౌతిక అణిచివేత, రెండు సామాజిక వ్యవస్థ, మూడు భావజాల దాడి పని చేశాయి, చేస్తున్నాయి. వర్గానికీ, కులానికీ ఉన్న సంబంధాన్ని అర్థం చేసుకోవాలంటే భారతీయ సమాజంలో రెండు అధికార శ్రేణులు కొనసాగుతున్నాయనే విషయాన్ని గ్రహించాలి. అందులో ఒకటి బ్రాహ్మణులు అత్యున్నత స్థాయిలోనూ, అస్పృశ్యులు అట్టడుగు స్థాయిలోనూ ఉన్నది కాగా-రాజకీయ, ఆర్థిక హోదా కలిగిన భూస్వాములు అత్యున్నత స్థానంలోనూ, భూమిలేని నిరుపేదలు అట్టడుగు స్థాయిలోనూ ఉన్న శ్రేణి మరొకటి.

దేశంలో జరిగిన దళిత పోరాటాలు అంటరానితనానికి వ్యతిరేకంగా, ఆధిపత్య కుల, సంస్కృతిని ధిక్కరిస్తూ జరిగిన పోరాటాలుగా కనిపిస్తాయి. అదే క్రమంలో భూమి సాధన కోసం జరిగిన పోరాటాలలో కుల అణచివేతకు భూమికున్న సంబంధాన్ని గమనించవచ్చు. ఇటీవల

లక్ష్మింపేట (శ్రీకాకుళం జిల్లా) లో దళితులపై జరిగిన ఊచకోత ఇలాంటి అనేక ప్రశ్నలను లేవనెత్తింది. తెలంగాణలో జరిగిన భూస్వామ్య వ్యతిరేక పోరాటంలో పాల్గొన్నది ఉత్పత్తి కులాల ప్రజలే. చరిత్ర వీరిని తగినంతగా గుర్తించలేదనే విమర్శ ఉంది. ఉత్పత్తి కులాలలో శూద్ర, దళిత కులాలవారే అధికం. ఏ కులాలవారైతే ఆనాటి తెలంగాణ భూస్వామ్య వెట్టిచాకిరి నుండి నరకయాతనను అనుభవిస్తూ విముక్తి కోరుకున్నారో ఆయా కులాల వారే ప్రాణాలకు తెగించి పోరాటంలో ముందు వరుసలో నిలిచారు. 1940 నాటి అనంతవరం గ్రామంలోని భూ సంబంధాలను విశ్లేషిస్తూ పుచ్చలపల్లి సుందరయ్య ఇలా పేర్కొన్నారు. 'షెడ్యూల్డ్ కులాల జాతుల కుటుంబాలలో నూటికి 81 శాతం మంది అసలే భూమిలేని వారు, ఎకరం లోపు భూమి ఉన్న వారు 17 శాతం. రెండున్నర ఎకరాల లోపు భూమి గలవారు కేవలం 2 శాతం మంది ఉన్నారు.' (సుందరయ్య రచనల సంకలనం, సుందరయ్య విజ్ఞాన కేంద్రం, 2012 పేజీ నెం: 135,136)

95 శాతం మంది దళితులు భూమిలేని నిరుపేదలుగా వెట్టిచాకిరి చేస్తూ దుర్భరమైన జీవితాలు గడపవలసి వచ్చింది. ఆనాడున్న కరడుగట్టిన అగ్రకుల భూస్వామ్య దోపిడీకి దళితులు మిగతా కులాల వారికన్నా అన్ని విషయాలలో తీవ్ర అణిచివేతలను, పీడనను అనుభవించారు. దళితులకు ఇతరుల కన్నా తక్కువ కూలీ రేటు ఇచ్చేవారు. 'హరిజనులకు, ఇతర కులాల వారికి మధ్య జీత భత్యాలలో తేడా చూపడం జరుగుతూ ఉంది. హరిజనులు తదితరులందరూ ఉపయోగించే బావులు, చెరువులు, వీధులు, స్మశాన వాటికల నుండి బహిష్కరించబడుతున్నారు. అంటరాని వారని ఇండ్లలోకి రానివ్వకపోవడం అలాంటి ఇతర ఆటంకాలు పెడుతున్నారు. తామూ సృష్టించిన ఈ అంటరానితనాన్ని ఒక సాకుగా చూపి ఇతర కులస్థులు ఇచ్చే జీతాల కన్నా హరిజన పాలేర్లకు తక్కువ జీతాలిస్తున్నారు. పాలేర్లను కూలీలలోనూ ఈ కుల భేదాలను రెచ్చగొట్టి వారు కలిసి ఐక్యంగా సంఘాలు పెట్టుకొని తమ న్యాయమైన కోర్కెల కోసం పోరాడకుండా చీల్చి ఉంచడానికి భూస్వాములు ఎంతో ప్రయత్నిస్తున్నారు' (సుందరయ్య రచనలు పేజీ నెం.131)

ఇటువంటి క్లిష్ట పరిస్థితుల నడుమ దళిత ప్రజలు పీడిత వర్గాలతో కలిసి ఐక్యంగా భూస్వామ్య వ్యతిరేక పోరాటంలో పాల్గొన్నారు. 1980ల నాటికి తెలంగాణ గ్రామాలలో కరడుగట్టిన భూస్వామ్యం అమలు అయ్యేతీరును విప్లవోద్యమం వివరించిన విషయాలు కొన్ని పరిశీలిస్తే ఆనాడు దళిత పీడిత కులాలపై కొనసాగిన దాష్టికాలు అర్థం చేసుకోవచ్చు.

బాండెడ్ లేబర్: గ్రామాలలో వ్యవసాయ కూలీలకు తమ ఇష్టం వచ్చిన చోటకు కూలికి పోవడానికి, తమకు నచ్చిన వారివద్ద పాలేరుగా ఉండడానికి కూడా పూర్తి స్వేచ్ఛలేదు. తాతతండ్రుల నాటి బాకీ సాకుతో తప్పనిసరిగా దొర దగ్గర పాలేరుతనం ఉండక తప్పదు. ఈ అప్పు ఎప్పటికి తీరేది కాదు. అసలు బాకీ నిజమో అబద్ధమో ప్రశ్నించే హక్కు ఎవరికీ లేదు. పెళ్లికి, జబ్బుకు, చావుకు, దేవుడి కొలువుకు, పంచాయితీలో వేసిన తప్పుకు ఇలా సవాలక్ష అవసరాల కొరకు రైతు కూలీలు ఎప్పుడో ఒకప్పుడు అప్పు చేయక తప్పదు. భూస్వామికి పాలేరుగా ఉండకనూ తప్పదు.

ఇక వ్యవసాయ పనులకు, రోజువారీ కూలీలకు పోయే జనం భూస్వాముల చేలల్లో కూలీపనులు అన్నీ పూర్తయిన తదుపరి తప్ప ఇంకొకరి పనులకు పోవడానికి వీల్లేదు. కూలి రేటు కూడా ఇతరులు ఇచ్చే దానికన్న దొరలు ఇచ్చేది తక్కువగా ఉంటుంది. అయినా ఎక్కువ కూలీ దొరికే తావుకు పోవడానికి వీల్లేదు. ఎవరన్నా అతిక్రమిస్తే తన్నులు, తిట్లు, జరిమానాలు తప్పవు. బాండెడ్ లేబర్లను చాలా మందిని విముక్తి చేయించుతున్నట్లు తరుచుగా అధికారుల ప్రకటనలు వెలువడుతున్నాయి. అవి కాగితాలపైన మాత్రమే ఉంటాయి.

గ్రామ బహిష్కరణః దొరకు కోపం వస్తే కుటుంబాలకు కుటుంబాలను గ్రామం నుంచి వెళ్లగొట్టగలడు. వాళ్ల భూమి, గొడ్డు గోదా అన్నీ విడిచి పెట్టి ఊరు వదిలి అడుక్కుతినాల్సిందే. వాళ్లనెవరూ ఆదుకోవడానికి వీలుండదు. ఇలాంటి కథలు ప్రతి గ్రామంలోనూ తటస్థపడతాయి.

వెట్టి నాగళ్లు: దొరల వ్యవసాయానికి గ్రామంలోని రైతులందరూ ఉచితంగా తమ నాగళ్లను, పశువులను తోలుకొని పోరు. వాళ్ల భూములు ఊరికే దున్నిపెట్టాలి. రైతు, దొరపని ముగిసిన తర్వాతనే తన పని చూసుకోవాలి. నాగలి దున్నడానికి మగాడు పోతే అతని వెనుక ఆడమనిషి కూడా నాట్లు విత్తనాలు చల్లడం లాంటిది ఉచితంగా చేసి రావాలి.

వెట్టి మనుషులు: రోజు ఇరవై నాలుగు గంటలు దొర పిలుస్తే పలికి ఏదంటే అది చేసి పెట్టడానికి సర్వ సిద్ధంగా అతని గడీల వద్ద మనుషులు కనిపెట్టుకొని ఉండాలి. వీరికి జీతం అంటూ ఏమీ ఉండదు. ఇలా వెట్టి మనుషులను హాజరుపెట్టడం గ్రామ బాధ్యత అన్నమాట. అందుకే గ్రామంలోని కుటుంబాలవారు వంతుల వారిగా మనుషులను హాజరుపెట్టాలి.

రైతుల పట్టాభూముల ఆక్రమణ: దొరకు అనుకూలంగా ఉండని రైతుల పట్టా భూమిని బేదఖలు చేయడం భూస్వామి అధికారి పరిధిలోని ఒక శిక్షగా పద్ధతిగా చెల్లుబాటు అవుతుంది. రైతును తన స్వంత పట్టాభూమి నుండి బలవంతంగా వెళ్లగొట్టి దొర స్వంతం చేసుకుంటాడు. అంతేకాక ఒక్కోసారి ధర చెల్లిస్తానని కూడా తీసుకొని ఎన్నడూ ఖరీదు చెల్లించిన పాపానపోరు.

దళిత కులాలకు భూమిపై హక్కులు - మార్పులు

1982లో భూకమతాలలో అసమానత కొట్టవచ్చినట్టు కనబడేది. 'అప్పుడు గౌరవెల్లి గ్రామ జనాభాలో 5 శాతం మంది చేతుల్లో 44 శాతం భూమి, మాణిక్యాపూర్‌లో 5 శాతం మంది చేతిలో 39 శాతం భూమి కేంద్రీకృతమై ఉండేది. మరొక చివర, గౌరవెల్లి జనాభాలో 50 శాతం మంది, మాణిక్యాపూర్ జనాభాలో 48 శాతం మంది భూమిలేని నిరుపేదలుగా, చిన్న రైతులుగా ఉండేవారు. ప్రస్తుతం చూస్తే, 30 ఎకరాలకన్న ఎక్కువ భూమి ఉండి, భూస్వాములుగా లెక్కించదగిన వారు రెండు గ్రామాలలోనూ లేరు. ఇది గత 30 సంవత్సరాలలో కుటుంబాల లోపల జరిగిన విభజనల వల్ల కావచ్చు, లేదా భూస్వాములు తమ భూమిని అమ్ముకొని వెళ్లినందువల్ల కూడా కావచ్చు. అయితే గ్రామాలలో భూమిలేని నిరుపేదల, చిన్న కమతాల రైతుల సంఖ్యలో చెప్పుకోదగిన తరుగుదల కనబడలేదు. నిజానికి ఆ చిన్న కమతాలు కూడా ఎంత చిన్నవీ, వ్యవసాయం గిట్టుబాటు కానివీ అంటే వారిని కూడా భూమిలేని నిరుపేదల కిందనే లెక్కగట్టవచ్చు. భూమిలేని నిరుపేద కుటుంబాలు, చిన్న రైతు కుటుంబాలు యథాతథంగా కొనసాగుతున్నాయని చూపడానికి గౌరవెల్లిలో మొత్తం 490 కుటుంబాలలో 100 కుటుంబాలు పూర్తిగా భూమిలేని కుటుంబాలు. కాగా 85 దళిత కుటుంబాలు చిన్న రైతులుగా లెక్కకు వస్తున్నప్పటికీ ఆ 85 కుటుంబాలకు కలిసి ఉన్న మొత్తం భూమి 56 ఎకరాలు మాత్రమే.

అలాగే మాణిక్యాపూర్‌లోని మొత్తం 600 కుటుంబాలలో 150 కుటుంబాలు పూర్తిగా భూమి లేకుండా ఉన్నాయి. వారిలో 50 కుటుంబాలు దళితులవే. అలాగే మధ్యతరగతి రైతాంగం పెరుగుదల జరిగి, వారి కమతాలలో చెప్పుకోదగిన వృద్ధి ఉంది. కాని నీటిపారుదల సౌకర్యాల కొరత వల్ల, ఉత్పత్తి కారకాల ధరలు హెచ్చుగా ఉండడం వల్ల ఈ మధ్యతరగతి రైతుల వ్యవసాయం కూడా సంక్షోభంలో ఉంది. చాలా కుటుంబాలు పట్టణాలకు వలస వెళ్లి ఇతర వృత్తులలో స్థిరపడిన తర్వాత కూడా గ్రామంలో తమ భూమిని యథాతథంగా ఉంచుకుంటున్నారు. తమ ఆదాయంలో ఎక్కువ భాగాన్ని పన్ను కట్టనక్కరలేని వ్యవసాయాదాయంగా చూపుకోవడానికే భూమిని అలా ఉంచుకుంటున్నారు. అలాగే ఒక రక్షణగా, హోదాకు చిహ్నంగా కూడా భూమి ప్రాముఖ్యత ఇంకా తగ్గిపోలేదు. మొత్తం మీద గ్రామంలో భూ యాజమాన్యపు అసమానత రూపం మారినప్పటికీ ఇతర రూపాలలో అసమానత కొనసాగుతూనే ఉంది.' (ఊరిదారి. పేజీ నెం 115, 116) ఎన్‌ఎస్‌ఎస్ 2016 డేటా ప్రకారం భారతదేశంలో గ్రామీణ ప్రాంతంలో 46.6 శాతం గ్రామీణులకు ఇండ్ల స్థలాలు తప్ప ఇతరత్రా భూమి లేదు. ఆదివాసుల కంటే దళితులలో భూమిలేని వారు అధికంగా ఉన్నారు. (ఎన్‌ఎస్‌ఎస్ సెన్సస్)

తెలంగాణ రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతంలో నివసిస్తున్న కుటుంబాలకు అసలు ఏ మాత్రం భూమి లేదు. వీరు కేవలం వ్యవసాయ కూలీలుగానే జీవనం సాగిస్తున్నారు. మిగిలిన 3 లక్షల కుటుంబాలకు కేవలం 2 ఎకరాల లోపు భూమి మాత్రమే ఉన్నది.

1949లో ప్రారంభమైన మొదటి దశ భూ సంస్కరణలు అమలు నాటికి తెలంగాణలో/ఉమ్మడి రాష్ట్రంలో దళితులకు భూమి ఎకరాలు అసైన్డ్ చేయబడింది. లేదా ప్రభుత్వం నుంచి మంజూరు చేయబడిందని ప్రభుత్వ గణాంకాలు చెబుతున్నాయి. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం ఒక పెద్ద భరోసాను కలిగించింది. భూమిపై హక్కులు రైతాంగం పొందగానే కొద్ది కాలానికే ఉద్యమంపై పెద్ద ఎత్తున సాగిన అణచివేత, నాయకత్వ ద్రోహం కలిసి భూమిలేని వారి ఆశలపై నీళ్లు చల్లారు. అయినప్పటికీ పోరాట ఫలంగా 1949 నాటికి జాగీర్దారీ రద్దు చట్టం, 1950లో హైదరాబాద్ కౌల్దారీ వ్యవసాయ భూముల చట్టం వచ్చింది. కౌలు చెల్లింపును క్రమబద్ధీకరిస్తూ. కౌలుదార్ల తొలగింపును 'నిషేధించడం వల్ల 6 లక్షల మందికి సుమారుగా రక్షణ లభించిందని అంచనా' (ఎస్ఆర్ శంకర్, 2004 స్నేహ ప్రచురణలు, నిజామాబాద్ కరపత్రిక.10) ఈ క్రమంలో సామాజిక స్థితిరీత్యా వారికి చెందవలసిన వాటా ప్రకారం చూస్తే...లబ్దిపొందిన వారిలో దళిత కుటుంబాల సంఖ్య జనాభా నిష్పత్తికి సమానంగా ఉండే అవకాశం కూడా తక్కువే. ఎందుకంటే ఆనాటికి దళితులు స్వతహాగా వ్యవసాయ కమతాలను నిర్మించుకొని నిలబెట్టుకునే స్థితిలో ఉన్నవారు కాదు. ప్రధానంగా వ్యవసాయ కూలీలుగా, పాలేర్లుగా, మరోవైపు కులవృత్తిదారులుగా జీవిస్తున్నారు.

1961 ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ భూ పరిమితి చట్టం రూపంలో భూ పంపకానికి మొదటి ప్రయత్నం జరిగినా అమలు శూన్యంగా మారింది. తిరిగి 1973లో వచ్చిన భూ గరిష్ట పరిమితి చట్టం కొంత భూమిని కదిలించింది. దాని ద్వారా 30 లక్షల ఎకరాలు వస్తుందనుకున్నారు. కానీ, తేలింది 8 లక్షల ఎకరాలు. పంచింది 5.11 లక్షల ఎకరాలు. ఈ భూమి ఎలాగు నాసిరకంగా ఉంటుందనే దానిలో మరో అనుమానం అవసరం లేదు. 'మిగులుగా వచ్చిన 5.11 లక్షల ఎకరాలు, 37.29 ఎకరాల బంజరు భూమి మొత్తం కలిసి 43,21,376.37 ఎకరాలు. దీన్ని 19.13లక్షల మందికి పంపిణీ చేసినట్టుగా ఇందులో ఎస్‌సిలకు 6.06 లక్షలు, ఎస్‌టిలకు 9,79,315.91 లక్షల ఎకరాలు(22 శాతం) పంచినట్టుగా కోనేరు రంగారావు కమిటీ నివేదిక నాటి లెక్కలు చెబుతున్నాయి. 'రాష్ట్రంలో 2004 నాటికి దళితుల భూమి పరిస్థితి దయనీయంగా మారింది. 1975-76 దళితులకు సగటు కమతం 1.19గా ఉంటే 1995-96 నాటికి 0.83 శాతంగా ఉంది. '1961-1991 సంవత్సరాల మధ్య ఎస్‌సిలు ఒక లక్ష మంది తమ భూములను కోల్పోయినారు. 1961లో పని చేయగలిగే వారికి 23 శాతం భూమి ఉండగా 1991 నాటికి ఇది 12 శాతానికి పడిపోయింది.' (కోనేరు రంగారావు కమిటీ నివేదిక)

1991 నాటికి ఎస్‌సిలు 64 శాతం, ఎస్‌టిలు 36 శాతం వ్యవసాయ కూలీలుగా ఉన్నారు. ఇతర కులాల వారు 31 శాతం ఉన్నారు. 2004లో ప్రారంభించబడిన భూ పంపిణీ కార్యక్రమం ద్వారా 2014 వరకు 7 విడుతలుగా పంపిణీ చేయబడింది.

షెడ్యూల్డ్ క్యాస్ట్స్ భూ కమతం సగటు పరిమాణం

షెడ్యూల్డ్ కులాల సగటు పరిమాణం 0.6 నుండి 0.79 హెక్టార్ల నుండి 2010-11 సెన్సెస్ 2005-06తో పోలిస్తే తగ్గింది. ఉపాంత పరిమాణం సమూహంలో ఎటువంటి మార్పు లేదు. చిన్న, మధ్యస్థ పరిమాణ సమూహాలలో పెరిగింది. సెమీ, మధ్య, పెద్ద పరిమాణ సమూహాలలో వరుసగా 1.17, 42.82 లతో సగటు తగ్గింది.

2005-06, 2010-11 సంవత్సరాల్లో అన్ని పరిమాణ తరగతుల్లో షెడ్యూల్డ్ కులాల ద్వారా నిర్వహించబడే కమతాలలో 7.43 లక్షల కుటుంబాల షెడ్యూల్డ్ కులాల వారి చేతిలో మొత్తం భూమి 5.68 లక్షల హెక్టార్ల విస్తీర్ణం 5.87 లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో ఉంది. దీంతో 2005-06 లెక్కలతో పోల్చినప్పుడు 5.24 శాతం వాటాను పెంచి, 3.14 శాతం క్షీణించింది. 9.02 శాతం షెడ్యూల్డ్ కులాల ద్వారా నిర్వహించబడుతున్న కమతాలలో సంఖ్య పెరుగుదల ఉంది. ఇది 9.02 శాతం పెరుగుదలను చూపించింది. 2010-11 జనాభా లెక్కల ప్రకారం 5.24 శాతం పెరిగింది. 2005-06 జనాభా లెక్కల ప్రకారం షెడ్యూల్డ్ కులాలచే నిర్వహించ బడుతున్న కమతాల సగటు పరిమాణం 2010-11 సెన్సస్ ప్రకారం 0.79 హెక్టార్లు, 2005-06 సర్వే ప్రకారం 0.86 హెక్టార్లు నమోదయ్యాయి.

2017 తెలంగాణ ప్రభుత్వ లెక్కల ప్రకారంగా తెలంగాణలోని దళిత కులాల చేతిలో ఎకరాల భూమి ఉంది.

రోజు రోజుకూ భూ సమస్య తీవ్రత పెరడగం ఒకవైపు, భూమిని నమ్ముకుని కష్టం చేస్తున్న రైతుల ఆత్మహత్యలు మరోవైపు కనిపిస్తున్నాయి. భూమిపై ఆధారపడ్డ రైతు బలవంతపు చావుకు నెట్టబడడంలో దేశంలోనే తెలంగాణ ముందు వరుసలో నిలిచింది. ఈ నేపథ్యంలో భూమి కావాలనే పేద రైతాంగం ఆకాంక్ష వైరుధ్యపూరితంగా కనిపిస్తుంది. దీని నుండి భూమికి మనిషికున్న సంబంధాన్ని అర్థం చేసుకోవచ్చు. ఇది నిస్సందేహంగా భూమి కోసం ప్రాణాలకు తెగించి పోరాడిన అట్టడుగు కులాల శ్రామిక వర్గ విజయం ఫలితంగా సుదీర్ఘ కాలంగా జరిగిన భూ పోరాటాల నేపథ్యం వల్లనే దేశంలో జరిగిన భూ సంస్కరణల్లో ఓ మేరకైనా తెలుగు రాష్ట్రాలు ముందు వరుసలో ఉంటాయి.

(ఇంకా ఉంది)

(రచయిత తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షుడు) వీ

బస్తర్‌లో భూసంబంధాలు

***జనతన సర్కార్ ఆధ్వర్యంలో సాగుతున్న బస్తర్‌లో భూసంబంధాలు ఎలా ఉన్నాయో తన పరిశోధన ద్వారా తెలియజేస్తున్నారు* విశ్వం**

బస్తర్ పరిచయం

అత్యధిక సంఖ్యలో ఆదివాసులు నివాసముంటున్న ప్రాంతం బస్తర్. 2011 జనగణన ప్రకారం బస్తర్ జనాభా 30,84,414. ఇందులో 66.9 శాతం (20,69,155) ఆదివాసులు. ఆదివాసేతరులతో పోల్చితే ఆదివాసులు రెండింతలున్నారు. బస్తర్ సంబాగ్‌లోని బీజాపూర్‌లో ఆదివాసులు అత్యధికంగా 80 శాతంగా ఉంటే, కాంకేర్ జిల్లాలో 55.5 శాతం మాత్రమే ఉన్నారు. కాంకేర్ జిల్లాలో ఆదివాసేతరుల నిష్పత్తిలో పెరుగుదల ప్రత్యేకమైనది. ఇక్కడ బాందే, పఖాంజూర్ ప్రాంతాలలో బంగ్లాదేశ్ శరణార్థులను సెటిల్‌మెంట్ చేయడం ద్వారా అలా ఉంది. ఆ కారణంగా కాంకేర్ జిల్లాలో ఆదివాసేతరులు 45 శాతం వరకు ఉన్నారు. జిల్లాలో మొత్తంగా ఏడు లక్షల జనాభాలో కేవలం బెంగాలీల జనాభాయే మూడు లక్షలకు పైగా ఉంది. బస్తర్‌లో గ్రామీణ జనాభా 90 శాతం పైనే ఉంటుంది. కాంకేర్‌లో గ్రామీణ జనాభా 95.6 శాతం కాగా, పట్టణ జనాభా 4.39 శాతం మాత్రమే. దంతెవాడ గ్రామీణ జనాభా 92.77 శాతం కాగా, పట్టణ జనాభా 7.23 శాతం. అది కూడా బైలదిల్లా గనుల కారణంగా.

39 వేల చదరపు కిలోమీటర్ల విస్తీర్ణం గల బస్తర్ కేరళ రాష్ట్రంతో సమానమైనది. నేటికి ఇక్కడ 60.6 శాతం అడవి ఉంది. బస్తర్‌లోని మొత్తం భూ భాగంలో మూడింట ఒకవంతు భూమి మాత్రమే సాగవుతున్నది. మొత్తంగా సాగు భూముల విస్తీర్ణం 5.79 లక్షల హెక్టార్లు. సంబాగ్‌లోని మొత్తం 5.5 లక్షల గ్రామీణ కుటుంబాలకు గానూ భూమి లభ్యతా సగటున ఒక హెక్టారు మాత్రమే. నేడే కాకుండా మొదటి నుండి ఇక్కడ సాగు భూముల విస్తీర్ణం చాలా తక్కువగా ఉంది. ప్రకృతి వనరులు పుష్కలంగా గల బస్తర్‌లో 35కు పైగా చిన్న పెద్ద నదులు సంవత్సరం పొడుగుతా పారుతున్నప్పటికీ, సాగుభూములకు నీటి వసతి మాత్రం 2.9 శాతమే ఉంది. ఇక్కడ గల 288 చిన్న, మధ్య తరహ నీటి పారుదల ప్రాజెక్టులు 73,959 హెక్టార్లకు నీరందించగల క్షమత కలిగి ఉన్నా పారుదల మాత్రం అందులో 1/3 వంతు (24.665 హెక్టార్లు) బాగానికి మాత్రమే అందుబాటులో ఉన్నది. ఇక రెండో పంట కేవలం ఒకే ఒక శాతం భూమిలో సాగవుతున్నది.

బస్తర్‌లో ప్రతి సంవత్సరం 5.8 లక్షల హెక్టార్ల భూమిలో 5.68 లక్షల టన్నుల ధాన్యోత్పత్తి జరుగుతున్నది. అంటే ఎకరాకు సగటున 3.92 క్వింటాల్ (392 కెజి). వ్యవసాయంలో ఇంకనూ పురాతన పద్ధతులనే అనుసరిస్తూ ఆధునిక పద్ధతులు అలవడకపోవడంతో వచ్చే పంట దిగుబడి చాలా తక్కువ. 30 లక్షల జనాభా గల (ప్రధానంగా గ్రామీణ) బస్తర్‌లో 5.61 లక్షల టన్నుల ధాన్యోత్పత్తి జరిగితే, 8 లక్షల జనాభా గల దమ్‌తరి జిల్లాలో 6.5 లక్షల టన్నులు, పది లక్షల జనాభా గల మహసముంద్ జిల్లాలో 9.2 లక్షల టన్నుల ధాన్యోత్పత్తి జరిగింది. బస్తర్ సంబాగ్‌లో ధాన్యం తరువాత పెద్ద పంట చిరుధాన్యమైన 'కోహలా'.

ఒకనాటి విశాలమైన బస్తర్ నేడు ఏడు జిల్లాలుగా విభజితమైంది. బస్తర్ (జిల్లా) కొండగావ్, కాంకేర్ జిల్లాలు సాపేక్షికంగా అభివృద్ధి చెందిన జిల్లాలు. బస్తర్ సంబాగ్‌లో పండే మొత్తం ధాన్యంలో, ఒక్క కాంకేర్ జిల్లాలోనే సగానికి పైగా పంట దిగుబడి ఉంది. అందులో బాందే, పఖాంజూర్‌లలోని బెంగాలీల వాటా ఎక్కువగా ఉంది. 2013-14 సంవత్సరంలో సంబాగ్‌లోని సహకార సంఘాల ద్వారా 3,20,294 టన్నుల ధాన్య సేకరణ జరిగితే, అందులో సగం బెంగాలీలు అధికంగా ఉన్న కాంకేర్ జిల్లాలోనే 1,55,969 టన్నుల ధాన్య సేకరణ జరిగింది. కాగా బస్తర్ (జిల్లా)లో 75,276, కొండగావ్ 30,531, దంతెవాడ 60,986, బీజాపూర్ 13,863, సుక్మా 10,666, నారాయణపూర్ 4,756 టన్నుల ధాన్య సేకరణ జరిగింది. అదే సంవత్సరం 'ధాన్‌కాకటోరీ'గా పేరుగాంచిన ఛత్తీస్‌గఢ్‌లోని ఒక్క మహసముంద్ జిల్లాలోనే 8 లక్షల టన్నుల ధాన్య సేకరణ జరిగింది.

బస్తర్‌లోని మెజారిటీ ఆదివాసులు గతంలో గాని, ఇప్పుడు గాని పూర్తిగా వ్యవసాయం మీదనే ఆధారపడి జీవించడం లేదు. నేటికి వారి జీవితాన్ని అడవియే సగం వరకు ఆదుకుంటున్నది. నేటికి 60.57 శాతం అడవి ఉంది. అడవిపై ఆధారపడడం, అటవోత్పత్తుల సేకరణ, ఆదివాసులను మిగతా సమాజం నుండి వేరుచేసి చూయిస్తున్నది. అదే వారికున్న ప్రత్యేకత.

బస్తర్‌లో ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగాల్లో విప్లవాత్మకమైన మార్పులు జరిగి ఒక సామాజిక పరివర్తనగా ఫ్యూడలిజం ఉనికిలోకి రాలేదు. ఏ సామాజిక వ్యవస్థకైనా దాని ఉత్పత్తి విధానమే పునాదిగా అనుకున్నప్పుడు, ఆదివాసులు ప్రాథమిక వ్యవసాయాన్ని చేస్తున్నంత మాత్రాన్నే వారు భూస్వామ్య సమాజంలోకి అడుగు పెట్టినట్లుగా పరిగణించలేం. కాసిన్ని తిండి గింజలను పండించే వ్యవసాయంతో పాటు ఆటవోత్పత్తులపై ఆధారపడి ఉండడం ఆదివాసులకున్న ప్రత్యేకత. వేలాది సంవత్సరాలుగా ఆదివాసి సమాజాలకు పక్క పక్కనే ఇతరత్రా సామాజిక వ్యవస్థలు కొనసాగుతూ వచ్చినప్పటికీ, బ్రిటిష్ వాడు భారతదేశంలో అడుగు పెట్టేంత వరకు కూడా వారు తమదైన ఆర్థిక, రాజకీయ, సామాజిక వ్యవస్థలను కాపాడుకుంటూ వచ్చారు. అవి నేటికి పూర్తిగా కనుమరుగవలేదు.

బస్తర్‌లోకి (దండకారణ్యం) కోయలు క్రీస్తు పూర్వం 18వ శతాబ్దంలో సింధూ ప్రాంతం నుండి వచ్చారని, ఎడతెగకుండా జరుగుతున్న ఆర్యుల

భూములు ఎకరాల వారీగా

క్ర.	గ్రామం	మొత్తం కుటుంబాలు	మొత్తం ఎకరాలు	భూమి లేనివారు	ఎకరం వరకు	2.5 ఎకరాలు	5 ఎకరాల వరకు	8 ఎకరాల వరకు	10-12 ఎకరాలు	20 ఎకరాలు ఎకరాలు	25-30 ఎకరాలు
	హర్రెకొడెర్										
1	పటేల్‌పార	36	62.7	11	9	11	4	–	1	–	–
2	పూజారిపార	25	170.8	–	–	14	4	–	4	1	2
3	గోండీపార	19	131	1	–	7	4	3	–	1	2
4	జతకుంటపార	21	54.1	2	3	15	–	–	–	1	–
5	మంజిపార	18	52.1	–	2	13	–	2	1	–	–
6	దిప్పపార	23	72.2	2	7	7	5	1	–	1	–
7	దనాజీపార	17	65.5	–	1	10	2	3	1	–	–
8	పిచ్‌కొడ్డెర	59	225	1	2	11	20	25	–	–	–
	మంగనారు										
9	కొడ్డలిపార	29	86.4	4	1	14	6	3	1	–	–
10	గోండీపార	28	141	–	1	16	3	5	–	3	–
11	మొరస్‌మెట్ట	38	178.5	1	–	12	19	3	3	–	–
	బోద్‌గాట్										
12	ఈతమెట్ట	25	83	6	–	6	11	2	–	–	–
13	పావుల్	17	80.5	–	3	5	7	1	–	–	1
	దుసకొదరా										
14	కప్పెమారి	18	85.5	1	–	1	15	1	–	–	–
15	ఇర్పనారు	24	125.5	1	–	7	13	3	–	–	–
16	ఆదేవేడ	20	101.7	–	–	6	5	6	3	–	–
17	తొండవేడ	26	142	–	1	7	9	6	3	–	–
18	వట్టెకల్	16	106	1	–	2	2	7	4	–	–
19	బట్‌వేడ	15	77.5	–	1	2	7	3	2	–	–
20	తాడ్‌నారు	17	82	1	–	5	6	5	–	–	–
	మొత్తం	**490**	**2143**	**31**	**31**	**169**	**144**	**79**	**23**	**7**	**5**

దాడుల నుండి తప్పించుకుంటూ, క్రమంగా తిరోగమిస్తూ దండకారణ్యం లోని దట్టమైన అటవీ ప్రాంతాలలో తమ నివాసాలు ఏర్పరచుకుని ఉండవచ్చని చరిత్ర కారుల అభిప్రాయం. క్రీ.శ. 14వ శతాబ్దంలో కాకతీయులు, ఆపై కల్చూరీలు బస్తర్‌లోకి ప్రవేశించి ఆదివాసుల ఆర్థిక వ్యవస్థలను ఓ మేరకు ప్రభావితం చేసినప్పటికీ, బస్తర్‌లో గ్రామీణ భూస్వామ్యాన్ని ప్రతిష్టించలేకపోయారు. రెండు, రెండున్నర శతాబ్దాల క్రితం వరకు పెద్దగా మార్కెట్ సంబంధాలు లేని బస్తర్ ఆదివాసులు నిజామాబాద్ – జగ్‌దల్‌పూర్ రహదారిపై జగ్దల్‌పూర్‌కు గాడిదలపై ఉప్పును తీసుకెళ్లే లంబాడాలపై దాడిచేసి ఉప్పును దోచుకెళ్లిన రికార్డులున్నాయి. బ్రిటిష్‌వారు భారతదేశంలోకి ప్రవేశించేంత వరకు ఆదివాసులు అడవిలో 'స్వేచ్ఛ'గా తమదైన ఆర్థిక, రాజకీయ, సామాజిక వ్యవస్థలలో జీవించారు. అడవితో ఆదివాసులకున్న అనుబంధం అలాంటిది. బస్తర్‌లో విశాలమైన అరణ్యాలతో పాటు భూ గర్భంలో అపారమైన ఖనిజ సంపదల భండారాలున్నాయి. బస్తర్ సంబాగ్ మొత్తంగానే షెడ్యూల్డ్ ప్రాంత పరిధిలోనిది. సంబాగ్‌లోని 1108 గ్రామ పంచాయితీలలో 3244 గ్రామాలున్నాయి.

గ్రామాలలో అధ్యయనం కోసం 2015లో దంతెవాడ, బీజాపూర్, నారాయణపూర్ జిల్లాలో 20 గ్రామాలలోని మొత్తంగా 490 కుటుంబాలను పరిశీలించడం జరిగింది. ఏ సామాజిక మార్పులకైనా ఆర్థికాంశాలే కీలకమైనవి గనుక వారి కుటుంబాల ఆదాయ వ్యయాలపైనే ప్రధానంగా కేంద్రీకరించడం జరిగింది. ఈ 20 గ్రామాలలో, ఇంద్రావతి ఒడ్డున గల నాలుగు గ్రామాలు ఆదివాసేతరులవి కాగా, మిగతా పదహారు గ్రామాలు ఆదివాసులవి. ఇందులో కొన్ని లోతట్టు గ్రామాలు కూడా ఉన్నాయి. ఈ 20 గ్రామాల్లోనూ గత 30 సంవత్సరాలుగా మావోయిస్టు కార్యకలాపాలు కొనసాగుతున్నాయి.

భూ సంబంధాలు

20 గ్రామాలలోని మొత్తం 490 కుటుంబాలకు గానూ 2.143 ఎకరాల భూమి ఉంది. ఇందులో 31 కుటుంబాలకు మొత్తంగానే భూమి లేదు. ఎకరం వరకు భూమి ఉన్న కుటుంబాలు 31 ఉండగా మరో 169 కుటుంబాలకు 1.5 ఎకరం నుండి 2.5 ఎకరాలవరకు ఉంది. 5 ఎకరాలవరకున్న కుటుంబాలు 144 ఉన్నాయి. 8 ఎకరాల వరకు 79, 10–12 ఎకరాల వరకు 23, 20 ఎకరాల వరకు 7 కుటుంబాలు ఉండగా, 25 – 30 ఎకరాలున్న కుటుంబాలు 5 వరకు ఉన్నాయి. మొత్తంగానే భూమిలేని వారు 7 శాతం. భూములు లేనివారిలో అధికంగా దళితులే ఉన్నారు. అలాగే ఆదివాసేతరులైనా దాకడ్, యాదవ్‌లతో పాటు

ఆదివాసులలో కూడా భూములు మొత్తానికే లేనివారు ఉన్నారు. భూములు అతి తక్కువగా ఉన్న వారిలో (ఎకరం – ఎకరంన్నర) ఆదివాసుల కంటే ఆదివాసేతరులలోనే ఈ సంఖ్య అధికంగా ఉంది.

బోద్‌ఘాట్ జల విద్యుత్తు ప్రాజెక్టు కింద ముంపుకు గురయ్యే ఇంద్రావతి నది ఒడ్డునగల ఆదివాసేతరుల గ్రామమైన హర్రెకొడ్డెర్ పటేల్‌పారలోని మొత్తం 36 కుటుంబాలకున్న సాగుభూమి కేవలం 62 ఎకరాలు మాత్రమే. అయితే వీరితో పోల్చి చూసినప్పుడు ఆదివాసులు అధికంగా నివసించే లోతట్టు గ్రామాలలో భూముల లభ్యతా కొంత మెరుగ్గా ఉంది. అలా అని ఆదివాసులలో భూమి లేనివారు, తక్కువ భూములు ఉన్నవారు లేరని కాదు. ఈ గ్రామంలో ఎక్కువ మందికి భూములు లేకపోవడానికి లేదా భూములున్నా చాలా తక్కువగా ఉండడానికి ప్రధాన కారణంగా, భూములన్నీ భూస్వాముల చేతుల్లో కేంద్రీకరింపబడి ఉన్నాయనీ అనుకోలేం. మొదటికే బస్తర్‌లో సాగు భూముల విస్తీర్ణం చాలా తక్కువనే విషయాన్ని ముఖ్య కారణంగా చూడవచ్చు.

హర్రెకొడ్డెర్, పిచ్‌కొడ్డెర్ గ్రామాలు

ఈ రెండు గ్రామాలు పది గూడెంలుగా ఉన్నాయి. ఇందులో జతకుంటపార, మంజిపార, పటేల్‌పారలు ఆదివాసేతరులవి కాగా, మిగతావన్నీ కూడా ఆదివాసి గ్రామాలే. ఈ రెండు గ్రామాల భౌగోళిక విస్తీర్ణం 192 చదరపు కిలోమీటర్లు. (19,200 హెక్టార్లు). 90 శాతం అడవి ఉంది. ఈ రెండు గ్రామాల్లో మొత్తంగా 218 కుటుంబాలు ఉన్నాయి. ఇందులో గోండులు – 127, యాదవులు 35, దాకడ్ – 46, దళితులు – 9, గాండో వారిది – 1 కుటుంబాలున్నాయి. జనాభా 1108 కాగా, మహిళలు – 570, పురుషులు 537 మంది ఉన్నారు.

ఈ రెండు గ్రామాలలోని 218 కుటుంబాలకు మొత్తంగా 834 ఎకరాల భూమి ఉన్నది. 17 మందికి అసలుకే భూమి లేదు. ఇందులో భూమిలేని కుటుంబాలు ఆరు ఉన్నాయి. 218 కుటుంబాలలో ఎకరం లోపు భూమి ఉన్నవారు 20 మంది కాగా, 2.5 వరకు 73, 3–5 ఎకరాల వరకు 75, 6–8 ఎకరాలవారు 15, 10–12 ఎకరాలవారు 10, 18–20 ఎకరాలవారు 4, 25–30 ఎకరాలున్నవారు 4 ఉన్నారు. భూమిలేని వారిలో ఆరు దళిత కుటుంబాలుండగా, గోండులవి 4, దాకడ్ వాళ్లవి 3, యాదవులవి 3 కుటుంబాలున్నాయి. భూములున్న వారిలో 120 గోండు కుటుంబాలకు 584 ఎకరాలు, 34 యాదవ కుటుంబాలకు 140 ఎకరాలు, 43 దాకడ్ కుటుంబాలకు 95 ఎకరాలుండగా, మూడు దళిత కుటుంబాలకు మొత్తంగానే 3.5 ఎకరాలుంది. ఒకే ఒక్కటిగా ఉన్న గాండో కుటుంబానికి ఒక ఎకరం మాత్రమే ఉంది. ఇక భూములున్న కుటుంబాలను సగటున చూస్తే గోండులకు 4.67 ఎకరాలు, యాదవులకు 4.67 ఎకరాలు, దాకడ్‌లకు 2.22 ఎకరాలు, దళితులకు 1.22 ఎకరాల చొప్పున భూమి ఉన్నది.

ఈ రెండు గ్రామాల్లో భూమిలేని వారిని కూడా కలుపుకొనగా పేద, చిన్న తరగతికి చెందినవారే 86.5 శాతం ఉన్నారు. మిగతా వారంతా మధ్య తరగతికి మించిలేరు. 3–5 ఎకరాలున్న 75 కుటుంబాలలో కేవలం మూడెకరాలున్నవారే 36 మంది ఉన్నారు. భూములు ఎక్కువ కెక్కువగా ఉన్న 20–30 ఎకరాలున్న వారిలో ఐదుగురు ఆదివాసులు కాగా, ఒకరు యాదవ కుటుంబానికి చెందినవారు ఉన్నారు. వీరికి మిగతా వారికంటే భూములు కొంత ఎక్కువగా ఉన్నా అవి మరీ నాసిరకానికి చెందినవి కావడంతో, వాటి ఉత్పాదక క్షమత మరీ తక్కువగా ఉండి, వారి ఆర్థిక స్థితిగతులు మిగతా వారికంటే ఏమంతా మెరుగ్గా లేవు. ఈ రెండు గ్రామాలలోని 86.6 శాతంగా ఉన్న పేదలకు, ఈ కాస్త ఎక్కువ భూములున్నవారి కారణంగానే భూములు లేకుండా పోయాయనలేం. హర్రెకొడ్డెర్‌లోని పటేల్‌పార్‌లో మొత్తంగా 36 ఆదివాసేతర కుటుంబాలున్నాయి. వీరికున్న మొత్తం భూమి 62.5 ఎకరాలు మాత్రమే. భూములు లేకపోవడంతో గ్రామాల్లోని యువతరానికి ఉపాధి అవకాశాలు కరువైపోవడంతో పట్టణాలకు వలసలు పోకతప్పడం లేదు. గ్రామాల్లో భూములు లేకపోవడం సమస్య కాదు. అవసరమున్న రైతాంగానికి భూములు దక్కకపోవడం సమస్యగా ఉంది.

ఇక భూములెక్కువగా ఉన్నవారిని పరిశీలించగా, 30 ఎకరాలున్నతను 100 కండీల (కండీ 30 కేజీలు) ధాన్యాన్ని పండించగా, 25 ఎకరాలున్న మరొకతను 50 కండీలు మాత్రమే పండిస్తున్నాడు. అలాగే 20 ఎకరాలు గల ఒకతను 100 కండీల ధాన్యాన్ని పండిస్తుండగా, అంతే భూమిగల మరొకతను కేవలం 20 కండీలు మాత్రమే పండిస్తున్నాడు. ఇంకా 27–30 ఎకరాలు గల మరో ఇద్దరు చెరో 60–60 కండీల ధాన్యాన్ని పండిస్తున్నారు. ఈ ఆరుగురి మొత్తం భూమి 152 ఎకరాలు గాకా, దీని మొత్తం పంట దిగుబడి కేవలం 340 కండీలు. (100 క్వింటల్స్) అంటే ఎకరాకు సగటున 2.2 కండీ (క్వింటల్ కూడా కాదు) లు. ఈ భూముల్లో కొంత పప్పు ధాన్యాలు పండిస్తున్నప్పటికీ వాటి దిగుబడి నామ మాత్రంగానే ఉంది. దీన్నిబట్టి భూములు ఎంత నాసిరకానికి చెందినయో, వారి సాగు పద్ధతులు ఎంతగా వెనుకడి ఉన్నాయో చెప్పకనే అర్థమవుతుంది.

గతంలో పోడు వ్యవసాయం వ్యాప్తిలో ఉండడంతో ఈ ఉన్న భూములన్నీ తమ తాతల తండ్రుల కాలంలో అడవిని నరికి, ఎవరికి చేతనైన మేర వారు స్వాధీనం చేసుకున్నటువంటిదే. వీరిలో ముందు చూపు ఉన్న కొంతమంది, కొంత ఎక్కువగానే అడవిని నరికారు. కొంత ఎక్కువున్న భూములు ఇతరుల నుండి కాజేసినటువంటివి కావు. అలాగే ఆ భూములు ఇతరుల శ్రమపై ఆధారపడి సాగులోకి తెచ్చినవి కావు. ఉదాహరణకి చూస్తే, 30 ఎకరాలుండి వంద కండీల ధాన్యాన్ని పండించే రసియా కశ్యాప్ అనే ఆదివాసి రైతుది 17 మంది సభ్యులు గల ఉమ్మడి కుంటుంబం. కుటుంబంలో మూడు పొయ్యిలున్నాయి. కుటుంబ సభ్యులు ఎక్కువగా ఉండి ఉమ్మడి కుటుంబం కావడంతో ఆదాయంలో కొంత మిగులు ఉంటున్నది. అయితే ఆ మిగులు కూడా ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రేషన్ కార్డులపై రెండు రూపాయలకే కిలో బియ్యం పథకం మొదలైన తరువాతనే. ఇప్పుడున్న భూమిని రేపు రేపు వారి పిల్లలు పంచుకుంటే ఎంతెంత వస్తుందో చూడాలి. మిగతా వారితో పోల్చినప్పుడు ఆ కుటుంబానికి భూమి కొంత ఎక్కువగా ఉన్నప్పటికీ, భూమి ఆధారంగానే ఈ కుటుంబాన్ని భూస్వామిగానో, ధనిక రైతుగానో నిర్ధారించలేం. ఇక్కడి సమాజం ఇది ఓ మేరకు వెసులుబాటు గల మధ్యతరగతి కుటుంబమే.

ఈ రెండు గ్రామాల్లోనూ 12–12.5 ఎకరాలున్న కుటుంబాలు మరో ఐదున్నాయి. 12 ఎకరాలున్న ఒక ధాకడ్ కుటుంబం 150 కండీల ధాన్యాన్ని పండిస్తున్నది. తల్లితో పాటు ఇద్దరు కూతుళ్లు కూడా అంగన్‌వాడీ కార్యకర్తలుగా పని చేస్తుండడంతో వ్యవసాయంలో బంధువులతో పాటు స్వల్పంగా కూలీలపై ఆధారపడాల్సి వస్తున్నది. అంగన్‌వాడీ కార్యకర్తలుగా నెలవారీ జీతాలు పొందుతున్న కారణంగా వీరికి పంటపై వచ్చే ఆదాయం

అదనమే. గ్రామ సర్పంచ్ (గోండు)కు భూమి తక్కువే అయినా (4.73 ఎకరాలు), సర్పంచ్‌గిరి పలుకుబడితో బ్యాంక్ లోన్‌తో ట్రాక్టర్ తీసుకుని వ్యవసాయేతర పనులు చేస్తున్నాడు. వీరుగాక ఆదివాసేతరులలో ముగ్గురు గురుజీ ఉద్యోగాలు చేస్తూ జీతాలు గాక వ్యవసాయంపై వచ్చే ఆ స్వల్ప ఆదాయాలు అదనమనే భావించాలి. వీరంతా మధ్యతరగతి స్థాయిలోనే ఉన్నారు. గురుజీ ఉద్యోగం చేసే ఒక్కొక్కరి ఆదాయం అదే గ్రామంలోని 36 కుటుంబాల మొత్తం వ్యవసాయోత్పత్తుల ఆదాయంతో (687 కండీల ధాన్యం రు. 3,09,000 + 200పై లీల పప్పులు రు. 10,000లు, రు. 3,19,000) సమానంగా ఉంది.

ఆదేవేడ - ఇర్పనారు

ఈ రెండు గ్రామాల్లో మొత్తం 44 కుటుంబాలు ఉన్నాయి. మొత్తం భూమి 226 ఎకరాలు. 2014-15 ఆర్థిక సంవత్సరంలో ఈ భూమిలో 1006 కండీల (302 క్వింటల్స్) ఆహార ధాన్యాలు పండాయి. ధాన్యం 840 కండీలు కాగా, మిగతా వాటిలో కోహలా, మొక్కజొన్న, రాగులు, పప్పులు, నూనె గింజలు ఉన్నాయి. ధాన్యపు దిగుబడి ఎకరాకు 1.34 క్వింటల్ (134 కిలోలు) ఉంది. ఆదేవేడలో అత్యధికంగా పంటదీసే కుటుంబం అయితుది. వీరికున్న 13.5 ఎకరాల భూమిలో ఏటా 90-120 కండీల ధాన్యాన్ని పండిస్తున్నారు. పదిమంది కుటుంబ సభ్యులతో ఉమ్మడి వ్యవసాయం చేయడం వలన ఆ మాత్రం ఆదాయాన్ని పొందగలుగుతున్నారు.

గ్రామం మొత్తంలో వీరిదే అధిక ఆదాయం పొందే కుటుంబం అయినా ఇతరులెవరిని కూలీకి పెట్టుకోక, స్వంత శ్రమపై ఆధారపడి వ్యవసాయం చేయడం జరుగుతున్నది. లేనివాళ్లతో పోల్చితే ఇది కాస్త ఉన్న కుటుంబమే అయినా, పేద కుటుంబాల నడుమ వీరిది మధ్యతరగతి కుటుంబం అనుకోవాలి. ఈ కుటుంబమే గాక, 12-12 ఎకరాలున్న కుటుంబాలు ఈ గ్రామంలో మరో రెండున్నాయి. వీరిరువురి సగటు ధాన్యపు ఉత్పత్తి 60 కండీలు (18 క్వింటల్స్). ఈ గ్రామాలలో ఇంతకు మించిన ఆసాములెవరు లేరు. ఇది నేటి పరిస్థితే కాదు, గతంలోనూ కొంచెం ఎక్కువ తక్కువగా ఈ పరిస్థితే నెలకొని ఉంది. ఇర్పనారులోని మొత్తం కుటుంబాలలో 8 ఎకరాల వరకున్న కుటుంబాలు మూడు ఉన్నాయి. 2.5 ఎకరాలవారు 8 మంది ఉండగా, 5 ఎకరాల లోపువారు మరో 13 మంది ఉన్నారు. రెండు గ్రామాలను కలిపి 80 శాతం పైనే అడవి ఉంది.

మంగనారు

మంగనారు గ్రామం కొడ్డలిపార, పటేల్‌పార, బోద్‌ఘాట్, గోండీపార (గూడెం)లుగా ఉంది. మొత్తం 95 కుటుంబాలలో 5 కుటుంబాలకు మొత్తంగానే భూమిలేదు. 90 కుటుంబాలకు కలిపి 406 ఎకరాల భూమి ఉంది. ఇందులో ఎకరంలోపు వారు ఇద్దరు, రెండున్నర ఎకరాలలోపు వారు 42 మంది, 5 ఎకరాల వారు 28, 8-12 ఎకరాల వరకు 15 మంది ఉండగా, 20 ఎకరాలు ఉన్నవారు ముగ్గురున్నారు. ఈ 90 కుటుంబాల మొత్తం పంట 1273 కండీలు (380 క్వింటల్స్). ఇందులో వరిధాన్యం 1245 కండీలు. మిగతా వాటిలో రాగులు, మొక్కజొన్న, పప్పులు, దుంపలు ఉన్నాయి. ఈ గ్రామం భౌగోళిక భూభాగంలో సాగు భూములు, నివాస భూములు 25 శాతం మాత్రమే. మిగతాదంతా అడివే.

ఈతమెట్ట

ఈతమెట్ట, పావుల్, దుసకొదరా, కప్పెమారి గ్రామాలలో మొత్తంగా 60 కుటుంబాలున్నాయి. వీరందరికి కలిపి 249 ఎకరాల భూమి ఉంది. ఈ గ్రామాలన్నీ ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం తలపెట్టిన బోద్‌ఘాట్ జల విద్యుత్తు ప్రాజెక్టు కింద నీటి ముంపుకు గురయ్యే గ్రామాలు. ఈ నాలుగు గ్రామాల్లో ఏడుగురికి మొత్తానికే భూమిలేదు. ముగ్గురికి ఎకరంలోపు ఉంది. 2.5 ఎకరాలున్న వారు 12 మంది. 5 ఎకరాల వారు 33, 8 ఎకరాలు ఉన్నవారు నలుగురుండగా, 25 ఎకరాలున్న కుటుంబం రాంసింగ్‌ది. రాంసింగ్ బోద్‌ఘాట్ విస్తాపన వ్యతిరేక కమిటీలో సభ్యుడు. ఒకసారి జైలుకు వెళ్లివచ్చాడు. తనకున్న 25 ఎకరాల భూమిలో ఏడుగురు ఆడపిల్లలతో 15 క్వింటల్ల ధాన్యాన్ని (50 కండీలు), ఒక కండీ పప్పులను పండిస్తున్నాడు. ఒక్క పావుల్ గ్రామం తప్ప మిగతా మూడు గ్రామాలు ఈ దశాబ్ద కాలంలో పొందించబడ్డవి. ఈ గ్రామాలు విశాలమైన అటవీ భూ భాగంలో వీరి సాగు భూముల విస్తీర్ణం 10-15 శాతానికి మించదు. మొత్తంగా చూస్తే ఈ గ్రామాల్లో సాగు భూముల విస్తీర్ణం చాలా తక్కువగా ఉంది. ఈ గ్రామాలలోని 60 కుటుంబాలు తమ 249 ఎకరాల భూమిలో 1254 కండీలు (356 క్వింటల్స్) ధాన్యాన్ని ఏటా పండిస్తున్నాయి. పంట దిగుబడి ఎకరాకు 5 కండీలు (1.5 క్వింటల్) మాత్రమే. ఈ గ్రామాల్లో ఒకటి అరా మధ్యతరగతి కుటుంబాలు తప్ప భూస్వామ్య, ధనిక కుటుంబాలు లేవని చెప్పాలి.

తొండవేడ

తొండవేడ, బట్‌వేడ, వట్టెకల్, తాడోనారు గ్రామాలు ఓర్చా బ్లాకులోని నారాయణపూర్ జిల్లాలోనివి. తాడోనారు మాడ్ ప్రాంతానికి సంబంధించినది. నేటికీ ఈ గ్రామంలో పోడు వ్యవసాయమే ప్రధానంగా ఉంది. దీని చుట్టు పక్కల గల గ్రామాలు కూడా పోడు వ్యవసాయానికి మొత్తంగా పూర్తిగా దూరం కాలేదు. ఈ గ్రామాలలోని మొత్తం 74 కుటుంబాలకు గానూ మొత్తంగా 407 ఎకరాల భూమి ఉన్నది. కుటుంబానికి సగటున 5.5 ఎకరాలుంది. ఇవి లోతట్టు గ్రామాలు కావడంతో భూముల సమస్య కొంత తక్కువగా ఉంది. అయినా ఇద్దరికి మొత్తానికే భూమిలేదు. భూములు ఎక్కువకు ఎకువగా 10-14 ఎకరాలున్న కుటుంబాలు ఆరున్నాయి. ఎకరం నుండి మూడెకరాలున్న కుటుంబాలు మూడున్నాయి. మిగతా కుటుంబాలకు 4 నుండి 9 ఎకరాల భూముంది. మొత్తంగా ఈ 60 కుటుంబాలు 2014-15లో తమ 407 ఎకరాల భూమిలో 1483 కండీల ధాన్యాన్ని పండించాయి. ఇందులో చిరు ధాన్యమైన 'కొహలా' 335 కండీలుంది. ఎకరాకు వీరి సగటు ఉత్పాదకత 3.6 కండీలు (1.09 క్వింటల్, 109 కిలోలు). అదే సంవత్సరం 'కొహలా' అనే అతను తనకున్న 9 ఎకరాల భూమిలో గరిష్ట స్థాయిలో 100 కండీలు (30 క్వింటల్లు మార్కెట్ ధర రు. 45 వేలు). మిగతా కుటుంబాల పంట దిగుబడి 40 కండీలకు మించలేదు.

ఈ చుట్టుపక్కల గల దాదాపు అన్ని గ్రామాల పరిస్థితి ఇదే. కనీసం 50 క్వింటల్లు పండించే ఆదివాసి, ఆదివాసేతర రైతాంగ కుటుంబం ఒక్కటి కనిపించలేదు. ఇక వంద క్వింటల్ల ఆసాముల మాటేలేదు. గ్రామాలలో భూములు లేనివారి సంఖ్య తక్కువే అయినా, సరిపడ భూములు లేనివారి సంఖ్య తక్కువేమీ కాదు. ఈ 20 గ్రామాల్లోని 490 కుటుంబాలలో నేటికి ఎకరం నుండి 2.5 ఎకరాలలోపు వారి కుటుంబాలు 209 ఉన్నాయి. ఇక ఐదెకరాల లోపువారి సంఖ్య 218

ఉంది. 1970లో ప్రభుత్వం ఏర్పర్చిన 'నేషనల్ అగ్రికల్చర్ కమిటీ' ఆదివాసి (షెడ్యూల్డ్) ప్రాంతంలో ఉన్న భౌగోళిక పరిస్థితుల రీత్యా ఐదెకరాల భూమి గలవారిని భూమి హీనులుగానే పరిగణించాలని పేర్కొన్నది. ఈ ప్రాంతంలోని అత్యధిక ప్రజానీకంలో 86.5 శాతం పేద, చిన్న తరగతి రైతులే ఉన్నారు. మిగతా వారిని మధ్యతరగతి కింద లెక్కించవచ్చు. మొత్తంగా ఈ గ్రామాల్లో ధనిక రైతాంగపు స్థాయిలో గానీ, భూస్వామ్య స్థాయిలో గానీ ఎవరూ లేరనే చెప్పుకోవాలి. దళితులు మొదలు భూములు లేని వారితో సహా ఎకరం నుండి రెండు మూడెకరాలున్న పేద రైతాంగం కడు భారంగా, దయనీయంగా బతుకులీడ్వాల్సి వస్తున్నది. పేద రైతులతో పోల్చితే ఐదెకరాలు గల రైతుల జీవన స్థితిగతులు కూడా ఏమంత మెరుగ్గా లేవు. వీరివద్ద అతి తక్కువ ఉత్పాదకతనిచ్చే నాసి రకమైన భూములు, పురాతనమైన సాగు పద్ధతులు అమలులో ఉండడంతో ఉత్పాదకత చాలా తక్కువగా ఉంది.

తక్కువ మోతాదులో ఉన్న భూముల్లో వ్యవసాయం చేయడమనేది బస్తర్‌లో ఆదివాసి, ఆదివాసేతర రైతాంగానికి ఎలాంటి బతుకు భరోసాని కల్పించలేకుండా పోతున్నది. వ్యవసాయం అభివృద్ధి చెందిన ప్రాంతాల్లోనే వ్యవసాయం కోలుకోలేని తీవ్ర సంక్షోభంలో కొట్టుమిట్టాడుతుండగా, అత్యంత వెనుకబడ్డ ఆదివాసి ప్రాంతాల్లో వ్యవసాయం దుస్థితి ఎలా ఉందో పై వివారాల ద్వారా అర్థం చేసుకోవచ్చు. ఈ గ్రామాల్లోని 90 శాతం మంది అటవోత్పత్తుల సేకరణ ద్వారా లభించే ఆదాయం, కూలీకి వెళ్లడం ద్వారా వచ్చే ఆదాయాలపై ఆధారపడక తప్పడం లేదు. గ్రామాల్లో కనీసం కూలీ పనులైనా చేద్దామనుకుంటే, మైదాన ప్రాంతాలలో లాగా వ్యవసాయ కూలీలతో పని చేయించుకునేంత భూములు ఎవరి దగ్గరా లేవిక్కడ. భూమంతా ప్రభుత్వాల దగ్గర కేంద్రీకరించబడి ఉంది.

ఆదివాసులతో పోల్చితే ఆదివాసేతరులలో భూమి సమస్య మరీ తీవ్రంగా ఉంది. ఒకప్పుడు వ్యవసాయం మీదనే ఆధారపడి జీవనం సాగించిన ఆదివాసేతర కుటుంబాలు నేడు తమ పిల్లలకు వారసత్వంగా భూములను పంచివ్వలేక (భూములు లేకపోవడంతో) వారిని కూలీకి పంపే దుస్థితికి నెట్టబడ్డాయి. అదే ఆదివాసులలో ఏటేటా కొంత కొత్త అడవిని నరుకుతూ, కొత్తగా భూమిని సాగులోకి తేవడమనేది ఒక సాంప్రదాయంగానే కొనసాగుతున్నందున ఆదివాసేతరులతో పోల్చితే భూమి సమస్య కొంత తక్కువే. అలా అని ఆదివాసులలో భూమి సమస్య లేదని కాదు. దిప్పపారలోని ఆదివాసుల భూముల వివరాలు చూస్తే ఈ విషయం అర్థమవుతుంది.

భూమి సమస్య ఈ పదేళ్లలో తీవ్రరూపం దాల్చింది. అతి తక్కువగా ఉన్న భూమి మీదనే అత్యంత శ్రమతో కూడిన వ్యవసాయం ఇక్కడ కొనసాగుతున్నది. ఇక్కడ వ్యవసాయమంటే తల్లి పిల్ల, ముసలి ముతకా అనే తేడా లేకుండా కుటుంబంలో అందరూ పాల్గొనాల్సిందే. అతి తక్కువ భూమిగల ఆదివాసి రైతాంగం ఇంటిల్లిపాదీ తమ భూములపై దాదాపుగా గొడ్డు చాకిరిని చేస్తూ, ఆ వచ్చిన కొద్దిపాటి ఆదాయంతోనే తమ బతుకులను వెల్లదీస్తున్నారు. భూముల కోసం కొత్తగా ఈ ప్రాంతంలో అడవిని నరకడం లేదు. ఒకప్పుడు అడవిని నరికితే రెంజర్లు, నాకెదార్లు అరెస్టులు చేసి జైల్లో పడేసినా, పందులు, కోళ్లు, మేకలను తిన్నా, తాగినా చివరికింత భూమి అయితే దొరికేదని జనం చెప్పుకొస్తున్నారు. ఇప్పుడు సర్కారు (జనతన) మనదేనని, జల్ జంగల్ జమీన్‌పై కూడా అధికారం మనదేనని చెబుతున్నా భూములు దొరకడం కష్టంగానే ఉందంటున్నారు.

1987తో పోల్చితే గ్రామాల్లో సాగు భూముల విస్తీర్ణం ఏమాత్రం పెరగలేదు. జనాభా నిష్పత్తిలో సాగు భూములు పెరగలేదు. 1987లో ఐదుగురితో ఉన్న కుటుంబం పెరిగి నేడు రెండు మూడు కుటుంబాలు పరిణతి చెందినా, ఆ కుటుంబాలకు భూములు మాత్రం పెరగలేదు. భూములు పెరగకపోయినా కనీసం వ్యవసాయంలోనైనా అభివృద్ధి లేకపోవడంతో, ఆ ఉన్న భూములపైనే తీవ్ర ఒత్తిడి పెరిగింది. వీరు గతంలో లాగే పంటను పండిస్తున్నా, ఆ పంటనే ఇప్పుడు ఐదుగురికి బదులు 10–15 మంది పంచుకు తినాల్సి వస్తున్నది. ఇక్కడ రైతులకు సరిపడ భూములు లేకపోవడానికి కారణం భూములన్నీ ఏ కొద్దిమంది చేతుల్లోనే కేంద్రీకరించబడ్డాయని అనలేం. తెలంగాణలో సరిపడ భూములున్నా అవి పేద రైతాంగం చేతుల్లో లేకపోవడమనేది అక్కడి ప్రధాన సమస్యగా భావించాలి. బస్తర్‌లో (షెడ్యూల్డ్ ప్రాంతాలలో) మొదటికే సాగు భూములు చాలా తక్కువగా ఉండడమనేది ఇక్కడి సమస్యగా భావించాలి. బస్తర్‌లో ప్రస్తుతం భూమంతా (రిజర్వ్‌డ్ ఫారెస్ట్ పేరుమీద) భూస్వామిగా వ్యవహరించే ప్రభుత్వం దగ్గర కేంద్రీకరించబడి ఉంది. 30 ఏళ్ల క్రితం విప్లవోద్యమ ప్రభావంతో బస్తర్‌లోని ఆదివాసి ప్రజానీకం స్వాధీనం చేసుకున్న మొత్తం 5 లక్షల ఎకరాల భూమిలో, పెత్తందార్ల నుండి (భూస్వాములనబడే) స్వాధీనం చేసుకున్న ప్రైవేట్ భూములు 0.5 శాతానికి మించవు.

బస్తర్‌లో అక్కడక్కడ విసిరేసినట్లుగా దినేష్ కశ్యాప్, మహేంద్ర కర్మాల్, పొదియా పటేల్ లాంటి భూస్వాములు ఉన్నా, అది జనరలైజు కాదు. గ్రామీణ సమాజంలో దాన్నొక ఫినామినాగా స్వీకరించలేం. కారణాలేవైనప్పటికీ బస్తర్‌లో ఫ్యూడల్ ధృవీకరణ జరగలేదనేది ఎవరూ కాదనలేని వాస్తవం. బస్తర్ గ్రామాల్లోని ఆదివాసి ప్రజల దుస్థితికి, వారి పేదరికానికి కారణం గ్రామీణ సమాజంలో అంతర్గతంగా జరుగుతున్న వర్గ దోపిడి (శ్రమ దోపిడీ రూపాలైన కూలీ, కౌలు, వడ్డీ) ప్రధానం కాదు. ఆదివాసుల అస్థిత్వానికి, వారి మనుగడకి సంబంధించినటువంటి అడవిని వారికి కాకుండా చేసి అడవిని, అడవితో సహా అక్కడి జల, ఖనిజ వనరులను దోచుకుపోవడమే ప్రధాన కారణం. హర్రెకొడ్డెర్, పిచ్‌కొడ్డెర్, ఆదేవేడ, ఇర్పనారు, మందనారు, తొండవేడ, పావుల్ లాంటి గ్రామాల్లో అంతరాలు లేవనిగాదు. ఉత్పత్తి చాలా ప్రాథమిక స్థాయిలో ఉండి వర్గాలు సైతం ప్రాతమిక స్థాయిలో ఉన్నాయి. ఈ ప్రాంతంలోని (బస్తర్) (బస్తర్ సంభాగ్ మొత్తంగానే షెడ్యూల్డ్ ప్రాంతం) భూమంతా భూస్వాముల చేతుల్లో గాక, సామ్రాజ్యవాద దన్నుతో పరిపాలన సాగించే బడా బూర్జువా – భూస్వామ్య 'రాజ్యం' చేతుల్లో ఉంది. రాజ్యమే ఇక్కడ పెద్ద భూస్వామి.

వ్యవసాయానికి తమ ఇష్టానుసారం అడవిని నరకడంపై మావోయిస్టు పార్టీ గతంలో వాస్తవంగా కంట్రోల్ విధించింది. కానీ, అది కిందికి వెళ్లవెళ్లగా పూర్తి నిషేధంగా మారింది. కుటుంబాలకు సరిపడ పంట పండని భూముల స్థితి, వ్యవసాయంలో వారనుసరిస్తున్న పురాతన పద్ధతుల వల్ల, కొత్తగా అడవి నరకడం గురించి పునరాలోచించాల్సి ఉంది. మొత్తంగానే భూములు లేని వారితో పాటు భూములు తక్కువున్న వారికి సరిపడ భూములు వచ్చేలా వెంటనే కార్యక్రమాన్ని రూపొందించాల్సిన అవసరం ఉంది. మావోయిస్టు ప్రభావిత ప్రాంతంలో భూ సంస్కరణలు సమగ్ర రూపకంగా ఇప్పటికే అమలు జరగాల్సి ఉండే. జనతన సర్కార్లకు, విప్లవ ప్రజా సంఘాలకు లభించిన ద్వీ దశాబ్దాల వెసులుబాటు అవకాశం తక్కువదేమీ కాదు.

(రచయిత సామాజిక కార్యకర్త) వీ

స్పెయిన్‌లో కాటలోనియా పోరాటం

సుదీర్ఘ చరిత్ర, ప్రత్యేక భాష, సంస్కృతి, సంప్రదాయాలు కలిగి ఉన్న కాటలోనియా ప్రజలు రెఫరెండం ద్వారా స్వతంత్ర దేశ ఆకాంక్షను వ్యక్తం చేసినా అక్కడి పాలకులు దాన్ని అణగదొక్కేశారని అంటున్నారు **బైరెడ్డి సతీశ్**

బార్సిలోనా అనగానే 1992 నాటి ఒలంపిక్ క్రీడలు, ఫుట్‌బాల్, ఆర్కిటెక్చర్, ఉల్లాసభరితమైన వాతావరణం తనదైన ప్రత్యేక సంస్కృతితో కూడిన ప్రాంతమని ప్రపంచానికి తెలుసు. అక్టోబర్ 1న స్పెయిన్‌లోని 17 స్వతంత్ర ప్రావిన్స్‌లో ఒకటైన కాటలోనియా స్వతంత్ర రిపబ్లిక్‌గా ఏర్పడాలనే లక్ష్యంతో జరిపిన రెఫరెండం, ఆ రోజున స్పెయిన్ ఆర్మీ ఆ రెఫరెండంను విచ్ఛిన్నం చేయాలని చేసిన బలవంతపు ప్రయత్నాలతో బార్సిలోనా మరోసారి ప్రపంచ దృష్టిని ఆకర్షించింది. కాటలాన్ ప్రధాన నగరమైన బార్సిలోనా ఇతర ప్రాంతాలలో నిర్వహింప తలపెట్టిన ఈ రెఫరెండం సన్నాహక ప్రయత్నాలన్నీ స్పెయిన్ దేశంలోనే కాకుండా అంతర్జాతీయ వార్తల్లో ప్రధాన వార్తగా ఉంటూ వస్తున్నది.

ఈ రెఫరెండం అంతిమం కాబోతున్నదని ఫలితాన్ని అనుసరించి కాటలాన్‌ను ప్రత్యేక రిపబ్లిక్‌గా ప్రకటిస్తామని కాటలాన్ నాయకత్వం ముందే ప్రకటించడం, మరోవైపు స్పెయిన్ రాజ్యాంగ న్యాయస్థానం ఈ రెఫరెండం రాజ్యాంగ విరుద్ధమని ప్రకటించడంతో స్పెయిన్ యూనియన్ ప్రభుత్వం కూడా ఈ ప్రయత్నాన్ని విఫలం చేయడానికి కేంద్ర ఆర్మీని రంగంలోకి దించింది. పోలింగ్ రోజున జరిగిన ఘర్షణలో వెయ్యి మందికి పైగా గాయపడడం, పోలింగ్ అడ్డుకోవడంలాంటి చర్యలతో మరింత ఆగ్రహానికి గురైన కాటలాన్ ప్రజలు అక్టోబర్ 3న లక్షలాదిగా బార్సిలోనా వీధుల్లో ప్రదర్శనగా రావడంతో తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది. ప్రపంచ వ్యాప్తంగా ప్రత్యేక రాజ్యకాంక్షను కలిగిన అనేక ప్రాంతాలకు, జాతి స్వయం నిర్ణయాధికార పోరాటంలో ఉన్న అనేక జాతులకు కొత్త ఊపును ఉత్సాహాన్నిచ్చిన ఈ కాటలాన్ ప్రాంతానికి, ఉద్యమానికి సుదీర్ఘ చరిత్రనే ఉన్నది.

స్పెయిన్ దేశం ఈశాన్య భాగంలో ఉన్న కాటలాన్ ప్రాంతానికి తనదైన వెయ్యేళ్ల చరిత్ర ఉన్నది. స్వంత భాషను, జాతీయ జెండాను, జాతీయ గీతం కలిగి ఉన్న ఈ ప్రాంతం దాదాపుగా వంద ఏళ్లుగా స్వతంత్ర దేశం కోసం పోరాడుతూనే ఉన్నది. దేశంలో స్వతంత్ర ప్రతిపత్తి కలిగివున్న 17 ప్రాంతాలలో ఒకటైన కాటలాన్ అత్యంత సంపద్వంతమైన ప్రాంతం. 19వ శతాబ్దం నాటి సాంస్కృతిక పునరుజ్జీవన నేపథ్యంలోనే కాటలాన్ జాతీయవాద మూలాలు కనిపిస్తాయి. ఈ పునరుజ్జీవన ఉద్యమ ప్రభావంతోనే కాటలాన్ భాషను, సంస్కృతిని, సంప్రదాయాలను నిలబెట్టుకోవాలనే తాపత్రయమే కాటలాన్ జాతీయ ఉద్యమంగా రూపుదిద్దుకున్నది. అదే స్వతంత్ర రాజ్య ఏర్పాటుకు బీజాలు వేసింది. 1850-1910 ప్రాంతంలోనే వ్యక్తులు, సంస్థలు, రాజకీయ పార్టీలు అనేకం స్పెయిన్ నుండి విడిపడి స్వతంత్ర దేశ ఆవిర్భావంకై అనేక రూపాలలో ఆకాంక్షను వక్తీకరిస్తూ ఉద్యమ నిర్మాణ పునాదుల్ని వేయడం జరిగింది. ఫ్రాన్సెన్ మాసియా 1922లో కాటలిన్ స్టేట్ పార్టీని స్థాపించడం జరిగినా ప్రిమోడి రివేరా నియంత కాలంలో అటువంటి ప్రయత్నాలు సఫలం కాకపోగా మాసియా విదేశాల్లో తలదాచుకునే పరిస్థితి ఏర్పడింది. 1931లో రివేరా పాలన కూలిపోవడంతో ఇతర పార్టీలతో జతకట్టి మాసియా తన నాయకత్వంలో రిపబ్లికన్ లెఫ్ట్ ఆఫ్ కాటలోనియా (ఇఆర్‌సి)ను ఏర్పరచిన అనతి కాలంలోనే జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో ఘనవిజయం సాధించడంతో రెట్టించిన ఉత్సాహంతో కాటలన్ ప్రత్యేక దేశ డిమాండ్‌ను బయటపెట్టినప్పటికి ఆనాటి ప్రత్యేక పరిస్థితుల వల్ల క్యాటలోనియా అటానమీతో మాత్రమే సరిపెట్టుకోవాల్సి వచ్చింది. అయితే ఈ స్వతంత్ర ప్రతిపత్తి స్పెయిన్ అంతర్యుద్ధంతో అధికార పగ్గాలు చేపట్టిన జనరల్ ఫ్రాన్సిస్కో ఫ్రాంక్ ఈ అటానమీని రద్దుచేయడం, మాసియా నేతృత్వంలోని ఇఆర్‌సి చీలిపోవడం అనేక సోషలిస్టు పార్టీలుగా విడిపోవడం జరిగింది. దీని ఫలితంగా జనరల్ ఫ్రాంకో మరణించేంత వరకు (1975) కాటలన్ జాతీయోద్యమం స్తబ్ధుగా ఉండిపోయింది. 1978 నాటికి 'ప్రజాస్వామ్య' స్థితికి చేరుకోవడం, నూతన రాజ్యాంగాన్ని రూపొందించుకోవడం జరిగింది. ఈ రాజ్యాంగంలో స్పెయిన్ దేశ అఖండతను నొక్కి చెబుతూనే స్పెయిన్‌లోని భాగాలైన అనేక ప్రాంతాలకు, జాతులకు స్వయం పాలాధికారం ఉంటుందనే అంశాలను చేర్చడం జరిగింది. ఈ రాజ్యాంగ ప్రతిపాదనలు కాటలాన్ జాతి స్వయం నిర్ణయాధికారానికి విరుద్ధంగా ఉన్నాయిని తీవ్రంగా ప్రతిఘటించాయి కాటలన్ పార్టీలు, సంస్థలు. ఈ వ్యతిరేకత, ప్రతిఘటన ఫలితంగా 1979లో కాటలోనియా స్వతంత్ర పాలనా చట్టం ఏర్పడింది. మరోపైపు మిలిటెంట్ సంస్థలు ఏర్పడడం, కాటలాన్ మేధో జీవుల కృషి ఫలితంగా కాటలోనియా భాషా పరిరక్షణకై బార్సిలోనా విశ్వవిద్యాలయంలో ఉద్యమం రాజుకొన్నది. ఈ ఉద్యమంలో అనేక ప్రాపంచిక దృక్పథాలు, భిన్న వైఖరులు తీసుకునే సంస్థలు, పార్టీలు పాల్గొన్నాయి. కాటలన్ స్వతంత్ర రిపబ్లిక్‌ను ఆకాంక్షించే వామపక్ష పార్టీలు, స్పెయిన్‌లో అంతర్భాగంగా ఉండి మరింత స్వయం ప్రతిపత్తిని కోరుకునే పార్టీలు, వామపక్ష భావజాలాన్ని వ్యతిరేకిస్తూనే స్వతంత్ర దేశాన్ని కోరే జాతీయవాద వర్గం, స్పెయిన్‌లోనే అంతర్భాగంగా ఉండాలని కోరుకునే వామపక్ష పార్టీలు అనేక రకాలుగా భిన్న మార్గాలను అనుసరించే పరిస్థితి ఏర్పడింది. 2003 నుండి 2006 వరకు జరిగిన అనేక తర్జనభర్జనల తర్వాత కొత్తగా స్వతంత్ర ప్రతిపత్తితో కూడిన చట్టపరమైన ఏర్పాటు జరిగింది. ఈ చట్టంలోని ఆర్థిక, భాషా, జాతి పరమైన అంశాలపై అభ్యంతరం వ్యక్తంచేస్తూ స్పెయిన్ రాజ్యాంగ కోర్టులో కాటలన్ జాతీయ వాదులు సవాల్ చేయడంలో కొత్త చట్టంలోని ఈ అంశాలను రాజ్యాంగ

వ్యతిరేకమయినవిగా పేర్కొంటూనే కాటలన్ జాతీయతను గుర్తించేలా తీర్పునిచ్చింది. దీని ఫలితంగా ఆ తదుపరి కాలంలో అనేక ఉద్యమాలు చోటుచేసుకున్నాయి. గతంలో మొన్నటి అక్టోబర్ 1 నాటి రెఫరెండం లాంటివి అనేకం ప్రతీకాత్మకంగా నిర్వహించబడ్డాయి. అత్యంత కీలకమైన 2013 నాటి ముసాయిదా 'కాటలిన్ సార్వభౌమత్వం, భవిష్యత్తు స్వయం నిర్ణయాధికారం' ను స్పెయిన్ ప్రభుత్వం మళ్లీ రాజ్యాంగ ధర్మాసనాన్ని ఆశ్రయించడంతో కోర్టు దానిని రాజ్యాంగ విరుద్ధమని కొట్టివేసింది. అయితే తన రాజకీయ భవిష్యత్తును నిర్దేశించుకునే హక్కు ఆ ప్రజలకు ఉందని స్పష్టం చేయడంతో ఆ తర్వాతి కాలంలో ప్రజలు పెద్ద ఎత్తున వీధుల్లోకి వచ్చి ప్రదర్శనలు, ర్యాలీలతో ఉద్యమాన్ని జరిపారు. 2014లో కూడా జరిగిన రెఫరెండంలో భారీస్థాయిలో ప్రజలు పాల్గొని తమ ప్రత్యేక రాజ్య ఆకాంక్షను పెద్ద పెట్టున వ్యక్తం చేశారు. 2015లో కాటలన్ ప్రభుత్వం స్వతంత్ర్యాన్ని ప్రకటించుకునే ప్రక్రియ మొదలైందని పార్లమెంటులో ప్రకటించుకోవడంతో స్పెయిన్ కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా స్పందించి తమకు రాజ్యాంగం ప్రకారం అందుబాటులో ఉన్న అన్ని ఉపకరణాలను ఉపయోగించి ఈ ప్రక్రియను అడ్డుకుంటామని స్పష్టంచేయడంతో ఘర్షణాయుతమైన వాతావరణం పెరిగి రెండు ప్రభుత్వాల మధ్య తీవ్ర ఉద్రిక్తతలకు దారితీస్తూ వచ్చింది. 2017 అక్టోబర్ 1 రెఫరెండం నిర్ణయాత్మకమైనదని కాటలిన్ అధ్యక్షుడు క్యార్లెస్‌పుయ్‌జిమో ప్రకటించడంతో ఈ ఘర్షణాయుత వాతావరణం తారాస్థాయికి చేరుకున్నది. కాటలిన్ పార్లమెంట్‌కు, ప్రభుత్వానికి పరిమితమైన అధికారాలు మాత్రమే వున్నాయి. విద్య, వైద్య, పోలీసు వ్యవస్థపై నియంత్రణ ఉన్నప్పటికినీ కేంద్రం రాజ్యాంగంలోని 155 ఆర్టికల్ ఉటంకిస్తూ వస్తూ, రెఫరెండం చట్ట విరుద్ధమని కోర్టు కూడా చెప్పడంతో ఆ ఆర్టికల్ ప్రకారం స్పెయిన్ జాతీయ సమగ్రత, సమైఖ్యతను దెబ్బతీసే ఏ చర్యనైనా బలప్రయోగంతోనైనా అడ్డుకుంటామని స్పెయిన్ ప్రధాన మంత్రి మ్యారియానో రహొయ్ స్పష్టం చేయడంతో మొత్తంగా నామమాత్రంగా ఉన్న స్వయం ప్రతిపత్తి కూడా ప్రమాదంలో పడింది. ఈ రాజ్యాంగ అధికరణాన్ని అడ్డుపెట్టుకొని కాటలన్ స్వయం ప్రతిపత్తిని రద్దుచేయడమే కాకుండా పాలనా వ్యవస్థనే తన చెప్పుచేతుల్లోకి తీసుకునే దిశగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తూ 6 నెలల్లో ఆ ప్రాంతంలో ఎన్నికలు జరపాలని కూడా నిర్ణయం తీసుకున్నది.

మొన్నటి రెఫరెండంలో అర్హులైన ఓటర్లలో పాల్గొన్న 43 శాతం మందిలో 90 శాతం స్వతంత్ర రిపబ్లిక్‌కు అనుకూలంగా ఓటు వేశారని స్వతంత్ర ప్రకటనను మాత్రం వాయిదా వేస్తున్నట్టు ప్యూజిమో ప్రకటించారు. కేంద్రం కఠిన వైఖరి, యురోపియన్ యూనియన్ సభ్య దేశాల ఒత్తిడి కూడా తీవ్రంగా పనిచేయడంతో వాయిదా అనివార్యమైంది. కాటలన్ రెఫరెండం పట్ల స్పెయిన్ కేంద్ర ప్రభుత్వం కఠిన వైఖరిని అవలంబించడం వెనుక ఇయు సభ్యదేశాల ప్రభావం స్పష్టంగా కనిపిస్తున్నది. అసలే ఒకవైపు బ్రెక్సిట్ పేరుతో బ్రిటన్ ఆ సమూహం నుంచి నిష్క్రమించిన అయోమయ నేపథ్యంలో మరో కీలక సభ్య దేశమైన స్పెయిన్ అంతర్గత సంక్షోభంలో కూరుకపోవడం ఇయూకు ఏ మాత్రం సానుకూల పరిమాణం కాజాలదు. ఈ నేపథ్యంలోనే అనేక సభ్య దేశాలు ప్రధానంగా ఫ్రాన్స్, జర్మనీ లాంటీ దేశాలు కాటలన్ రెఫరెండం ప్రక్రియను నిర్ద్వందంగా వ్యతిరేకిస్తూ స్పెయిన్‌కు బాసటగా నిలబడ్డాయి.

స్పెయిన్ మొత్తం జనాభాలో 16 శాతం కాటలన్‌దే. స్పెయిన్ ఎగుమతుల్లో 25 శాతం (ప్రధానంగా యురోపియన్ యూనియన్ సభ్య దేశాలకు) వాటా ఈ ప్రాంతానిదే. స్పెయిన్ దేశపు జిడిపిలో 19 శాతం కాటలన్ ఆదాయ వనరులనుండే సమకూరుతుంది. టూరిజం పరంగా ప్రతి సంవత్సరం 75 మిలియన్ల టూరిస్టులు స్పెయిన్ సందర్శిస్తే 18 మిలియన్లు ఒక్క కాటలన్ ప్రాంతాన్నే సందర్శిస్తారు. మద్యం తయారీ, రసాయన పరిశ్రమలు, వ్యాపార పోర్టుల పరంగా కాటలన్ ఎంతో కీలకమైనది.

కాటలన్ ప్రజల అభివృద్ధిపై చేసే ఖర్చులో వాటా కన్నా విధించే పన్నులే ఎక్కువగా ఉన్నాయి. ఇంత కీలకమైన ఆర్థిక పాత్రను పోషిస్తున్న కాటలన్‌ను వదలడం స్పెయిన్ కన్నా యురోపియన్ యూనియన్ దేశాలకు అస్సలు ఇష్టంలేదు. స్వతంత్ర దేశంగా విడిపోతే యురోపియన్ యూనియన్‌లో తిరిగి సభ్యత్వం రాదని, స్వంత కరెన్సీలేక ఆర్థిక సంక్షోభం వస్తుందని, యురోపియన్ సెంట్రల్ బ్యాంక్‌తో లావాదేవీలు నిలిచి పోతాయని ఫలితంగా ఒక స్వతంత్ర రాజ్యాంగ కాటలన్ మనలేదనేటటు వంటి అనేక భయాలతో ఈయూ కూడా కాటలన్ స్వతంత్ర రాజ్య ఆకాంక్షల మీద నీళ్లు జల్లే ప్రయత్నాలని తీవ్రంగానే చేస్తున్నది.

నిజానికి ఇంత సుదీర్ఘమైన పోరాటాల చరిత్ర ఉండి కూడా స్వతంత్ర రిపబ్లిక్‌గా కాటలన్ ఏర్పడకపోవడానికి బయటికి కనిపిస్తున్న కారణాలతో పాటు చారిత్రకంగా మరుగునపడిన అనేక కారణాలు కూడా ఉన్నాయి. ప్రగతిశీల వామపక్ష శక్తుల మధ్య ఐక్యత కొరవడడమే కాకుండా మరోవైపు రాజరికం, న్యాయవ్యవస్థ, పోలీసు యంత్రాగం, ఆర్మీ, పెట్టుబడి ఆధిపత్య వర్గాల చేతుల్లోని మీడియాతో పాటు వారి ప్రయోజనాలను కాపాడే ప్రస్తుత దేశ ప్రధాని మారియానో రహొయ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పీపుల్స్ పార్టీలాంటివి కూడా కాటలన్‌లోనే కాకుండా స్పెయిన్ దేశవ్యాప్తంగా యథాతథ స్థితిని కొనసాగించేలా బలమైన బంధాన్ని ఏర్పరచుకున్నాయి.

కాటలన్ జాతి నిర్ణయాధికార సిద్ధాంతాన్ని అడ్డుకోవడానికి స్పెయిన్ జాతీయ వాదాన్ని కూడా బలంగా ముందుకు తోయడం జరుగుతున్నది. స్పెయిన్ నియంతృత్వ పాలకుడు జనరల్ ఫ్రాంకో హయాంలోనే ఇటువంటి అనేక ఆధిపత్య శక్తులు పాతుకుపోయినవి. ఈ శక్తులే కాటలన్‌లో అంతర్గతంగా ఉన్న ఆధిపత్య వర్గాలతో కలిసి దేశ వ్యాప్తంగా ఏ ప్రజా ఉద్యమాన్ని ఎదగనీయడం లేదు. కాటలన్ విడిపోతే తమ ప్రయోజనాలకు, ఆధిపత్యానికి విఘాతం కలుగుతుందనే వారంతా మొత్తంగా ఆ ఆకాంక్షనే తుంచివేయాలనే దిశగా పనిచేస్తున్నారు. ఈ శక్తులే జనరల్ ఫ్రాంకో అనుసరించిన రాజరికపు విధానాలను కొత్త రూపంలో ప్రజాస్వామ్య ముసుగులో కొనసాగించే లక్ష్యంతోనే 1978 రాజ్యాంగాన్ని రూపొందించారు. ప్రజా ఉద్యమం సాధించిన కొన్ని హక్కులకు మాత్రమే చట్టబద్ధత కల్పించారు తప్ప అనేక రకాల ఆధిపత్యాలను రాజ్యాంగం పేరుతో స్థిరపరచుకుని పార్లమెంటరీ రాజరికాన్ని కొనసాగిస్తూ ఉన్నారు.

కాటలన్ జాతీయవాద శక్తుల్లో కార్మిక వర్గం, యువత ప్రధాన పాత్రలో విప్లవకర పద్ధతుల్లో కాటలన్ స్వతంత్ర రాజ్య ఆకాంక్షను నెరవేర్చుకునే సిద్ధాంతాన్ని వ్యతిరేకించేవారు ఉన్నారు.

కార్మికవర్గ పాత్ర స్వతంత్ర రాజ్య సాధనతో ఆగిపోదని వారికి

వికృత తుపాకీ సంస్కృతి

జాతి విద్వేషం, ఆయుధ వ్యాపారుల లాభాపేక్ష అమెరికాలో రోజురోజుకూ తుపాకి దాడులు పెరగడానికి కారణమవుతున్నాయనీ, ఈ వికృత సంస్కృతి వల్ల ప్రజలు బలవుతున్నారనీ అంటున్నారు **రాజేంద్రబాబు అర్విణి**

అమెరికాలో అందాలు విరబూసే నగరం లాస్ వెగాస్. ప్రపంచంలోనే అత్యధిక సంఖ్యలో పర్యాటకులు సందర్శించే ప్రదేశం అది. ధనవంతుల విలాస విడిది లాస్ వెగాస్. అది జూదానికి ప్రసిద్ధి. సరదాలకు, వినోదాలకు నెలవు. వయోజనుల రాత్రి జీవితానికి పెట్టింది పేరు ఆ ఊరు. అమెరికన్లు ఆ పట్టణాన్ని ముద్దుగా 'సిన్‌సిటి' అని పిలుచుకుంటారు. అంటే 'పాపాల నగరం'. జూదం, అశ్లీలం లాంటి సమాజం తప్పు అని భావించే ఏ పనినైనా బహిరంగంగా, చట్టబద్ధంగా ఆచరించవచ్చు. స్పానిష్ భాషలో లాస్ వెగాస్ అంటే 'పచ్చిక బయళ్లు' అని అర్థం. ఆ 'పచ్చిక బయళ్లు' నగరంలో వర్షాకాలపు సాయంత్రం రక్తం ఏరులై పారింది. ఆడుతూ పాడుతూ సరదాగా ఆనందపు డోలికల్లో తేలియాడుతున్న స్త్రీ, పురుషులు తుపాకీ మోతలతో ఒక్క సారిగా ఉలిక్కిపడి, క్షతగాత్రులయి నేలకొరిగినవారు నేలకొరగగా, మిగిలినవారు గాయాలతో స్రవిస్తున్న రక్తంతో చెల్లా చెదురయ్యారు.

అమెరికన్ల జీవన శైలిలో గమనించవలసిన అంశం ఒకటుంది. జీవతంలోని ఆనంద పార్శ్వాలను అన్నింటినీ అనుభవిస్తూనే సామాజిక పరిణామాల పట్ల తమదైన రీతిలో స్పందిస్తూ ఉంటారు. విచ్చలవిడిగా పెరిగిపోతూ, వికృత రూపం దాలుస్తున్న తుపాకీ సంస్కృతికి నిరసనగా ఆ లాస్ వెగాస్ నగరంలో ఓ ఖరీదైన, విలాసవంతమైన హోటల్లో మొన్న అక్టోబర్ ఒకటి (2017) ఆదివారం సాయంత్రం ఓ సంగీత కార్యక్రమం జరుగుతూ ఉండింది. ఆ సంగీత విభావరిలో గాయకుడు ఒకరు పాట పాడుతూ చివరి చరణంలో 'ఓ భగవంతుడా నా అమెరికా దేశం పట్ల దయకలిగి ఉండు. నా దేశాన్ని ఆశీర్వదించు' (గాడ్ బ్లెస్ అమెరికా)

స్పష్టంగా తెలుసు కాబట్టే వారి పాత్రను పరిమితం చేస్తూనే వారి సిద్ధాంతాలకు ఆమోదం లేకుండా చేసే ప్రయత్నాలను చేస్తున్నారు. దీనికి తోడు కాటలన్ ప్రాంతంలోని పారిశ్రామిక ఆధిపత్యవర్గాలు కంపనీలు మూతపడుతాయని, తరలి పోతాయని ఆర్థిక సంక్షోభం వస్తుందని కూడా భయపెడుతూ ఆ వర్గాలను ఉద్యమంలోకి రాకుండా చేస్తున్నారు. అనేక వైఖరులతో కూడిన వామపక్ష శక్తులు కూడా ఎదురెదురుగా పనిచేస్తున్న పరిస్థితి. మొత్తంగా స్పెయిన్ దేశ వ్యాప్తంగా పరివర్తన రాకుండా, యధాతథ స్థితిలో తమ ఆధిపత్యం నిలుపుకునేలా మొన్నటి రెఫరెండం తర్వాత అక్టోబర్ 8న రైట్‌వింగ్ శక్తులన్నీ కాటలన్ సివిల్ సొసైటీ పేరుతో పెద్ద ర్యాలీనే నిర్వహించాయి. ఈ శక్తులు, సంస్థలు రెండు లక్ష్యాలతో పనిచేస్తున్నాయి. ఒకటి కాటలన్ రిపబ్లిక్ ఆకాంక్షను రూపుమాపడం, రెండవది దేశ వ్యాప్తంగా సామాజిక పరివర్తన ఉద్యమాలు తలెత్తకుండా అడ్డుకోవడం.

రాజ్య వ్యవస్థ సమస్త యంత్రాంగం మొత్తం వీరి వెనకాల నిలబడిఉన్నది. ఐదురోజుల వ్యవధిలోనే నిర్వహించిన ఈ ర్యాలీకి ఆర్మీ, పోలీసు పూర్తి స్థాయి సహకారం అందించింది. అదే కాటలన్ బార్సిలోనా ప్రదర్శనలో బలప్రయోగానికి పాల్పడింది. వీటికి తోడు మీడియా పాత్రకూడా తక్కువేమికాదు. ఉద్యమాన్ని నెగటివ్‌గా చిత్రీకరించే ప్రయత్నాల్లో ఉద్యకారుల శాంతియుత నిరసన రూపాలను కూడా అభివృద్ధిని అటంకపరిచే చర్యలని మిగతా సమాజాన్ని రెచ్చగొట్టే రీతిలో వ్యవహరించింది. ప్రభుత్వ యంత్రాంగ కనుసన్నల్లోనే పత్రికా నిర్వహణ జరుగుతున్నది.

రెఫరెండం జరిగిన రోజున ఆర్మీ అరాచాలకాను నిరసిస్తూ జరిగిన అక్టోబర్ 3 నాటి ర్యాలీని జూలై 18, 1936న ఆనాటి పాసిస్టు పాలకులకు వ్యతిరేకంగా జరిగిన తిరుగుబాటు ర్యాలీని తలపించిందని విశ్లేషకులు వ్యాఖ్యానించారు. నిజానికి ఆనాడు సామ్యవాద విప్లవ మార్గాలు తెరుచుకున్నాయనేలా జరిగిన నిరసనోద్యమం స్పెయిన్‌లోనే కాకుండా ఇయూ సభ్య దేశాల్లో కూడా కొత్త కదలికను తెచ్చింది. సరిగ్గా ఇదే ఇయులో ఉన్న ఆధిపత్య దేశాలకు కంటగింపుగా మారింది. ఇటలీలోని వెనెటా, సార్డినీయా ప్రాంతాలు, బెల్జియంలోని ఫ్లాండర్స్, స్పెయిన్‌లోనే బాస్క్, నార్తర్న్ ఐర్లాండు ఎలాగు ఉంది. ఇవే కాకుండా మరిన్ని దేశాల్లో మరిన్ని ప్రాంతాల్లో స్వతంత్ర రాజ్య ఆకాంక్ష పెరిగిపోతుందని ఇయూ ఆందోళన. ఈ నేపథ్యంలోనే కాటలన్ ఉద్యమ శక్తులు తమ ఉద్యమ పంథాను, అనుభవాన్ని సమీక్షించుకొని మరిన్ని శక్తులను సమీకరించు కుంటే తప్ప సమీప భవిష్యత్తులో స్వాతంత్ర్యం సాధ్యం కాకపోవచ్చు.

ఆధిపత్య దోపిడీ శక్తులకెపుడు తమ ప్రాంతమెపుడు విశాలంగా ఉండాలని కోరుకుంటాయి. ఒక విశాల భూభాగం నుండి విడిపడి మరో కొత్త రాజ్యాన్ని నిర్మించాలనుకునే వాళ్లకు పూర్వపు రాజ్య లక్షణాలు, స్వభామే ఉంటే స్వతంత్ర దేశంగా ఏర్పడినా ప్రజలకు ఒరిగేదేమి ఉండదు. అన్ని ఆధిపత్యాలను దోపిడీ రూపాలను కూల్చేదిగా నూతన రాజ్య నిర్మాణమే లక్ష్యంగా ఉండే శక్తులే కాటలన్ కలను నెరవేర్చగలవు. ఏ ప్రజా ఉద్యమానికైనా అంతిమంగా ఇలాంటి లక్ష్యాలు ఉండాల్సిందే. కార్పొరేట్ల రాజ్యంలో కాటలన్‌లైనా, కాశ్మీర్‌లైనా చరిత్ర పొడుగూతా రక్తతర్పణలు, త్యాగాలు అనివార్యమవుతాయి. చరిత్ర ఆసాంతం చెపుతున్న పాఠం ఇదే.

(రచయిత ఆంగ్ల ఉపన్యాసకులు) వీ

అని గొంతెత్తి బిగ్గరగా పాడుతూ ఉన్నాడు. ప్రేక్షకులందరూ అతనితో గొంతు కలిపారు. 'బ్లెస్ అమెరికా' అని అందరూ గట్టిగా పాడుతూ ఉన్నారు. అంతలో తుపాకీ పేలిన శబ్దాలు... నేలకొరుగుతున్న మనుషులు. కుప్పలు కుప్పలుగా శవాలు. మొత్తం 9 నుండి 11 నిమిషాల వరకు తుపాకీ గుళ్లవర్షం కురిసింది. అదే హోటల్‌కు చెందిన ఓ రూంలోంచి తుపాకులు పేలాయి. గదిలో వ్యాపించిన పొగవల్ల అలారం మోగడంతో పోలీసులు ఆ గదిని గుర్తించగలిగారు. పోలీసులు వెళ్లేసరికి తనకు తాను చేసుకున్న గాయాలవల్ల హంతకుడు కొన ఊపిరితో ఉన్నాడు. ఆ వెంటనే మరణించాడు.

ఆ కాల్పులలో 59 మంది మరణించారు. 527 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఓ సంవత్సరం క్రితం 2016 జూన్‌లో ఫ్లోరిడా రాష్ట్రంలోని ఓర్లాండో నగరంలో జరిగిన కాల్పుల ఘటనలో 49 మంది అమాయక పౌరులు మరణించారు. 59 మంది తీవ్రంగా గాయపడ్డారు. 2012 డిసెంబర్‌లో కనిక్టికట్ రాష్ట్రంలోని న్యూటవున్ అన్న ప్రదేశంలో సాండిహుక్ ఎలిమెంటరి స్కూల్‌లోకి ప్రవేశించి ఓ దుండగుడు 20 మంది ఆరు, ఏడు సంవత్సరాల పిల్లలను, ఆరు మంది ఉపాధ్యాయులను కాల్చి చంపాడు. అంతకు కొద్ది సేపటి క్రితం ఆ ఎలిమెంటరి స్కూలుకు వస్తూ వస్తూ తన ఇంట్లో తల్లిని చంపేసి వచ్చాడు. అమెరికాలో పెట్రేగిపోతున్న తుపాకీ సంస్కృతికి ఇవి కొన్ని ఉదాహరణలు మాత్రమే. ఇలాంటి సంఘటనలు జరగడానికి కారణం అమెరికాలో కూరగాయలు కొన్నంత సులభంగా తుపాకులు గొనగలిగే పరిస్థితులు నెలకొనడమే.

లాస్ వెగాస్‌లో కాల్పులు జరిపిన ఉన్మాది బసచేసిన హోటల్ గదిలో 23 తుపాకులు లభించాయి. లాస్ వెగాస్ నుండి 80 మైళ్ల దూరంలో ఉన్న ఆ ఉన్మాది స్వగ్రామంలోని ఆయన భవంతిలో 19 తుపాకులు ఉన్నాయి. అంటే ఆ ఉన్మాది వద్ద మొత్తం 42 తుపాకులు ఉన్నాయన్న మాట. ఈ తుపాకులతో పాటు వేల సంఖ్యలో మందుగుండు సామాగ్రి ఉండింది. ఇంట్లో, కార్లో బాంబులు కూడా ఉన్నట్లు కనుగొన్నారు.

అమెరికాలోని చాలా రాష్ట్రాలలో 40 దాలర్లతో ఓ తుపాకీ కొనవచ్చు. మామూలు తుపాకీని ఆటోమేటిక్ తుపాకీగా మార్చవచ్చు. ప్రస్తుతం అమెరికా జనాభా 32 కోట్ల 52 లక్షలయితే, ఆ దేశంలో ఉన్న మొత్తం ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లో ఉన్న తుపాకుల సంఖ్య 33 కోట్లు. 1968లో ఇందులో సగం ఉండేవి. ప్రస్తుతం ఆ దేశంలో ప్రైవేట్ దుకాణాలలో ప్రతి సంవత్సరం 45 లక్షల తుపాకులు అమ్ముడవుతుంటాయట. అమెరికా మొత్తం జనాభాలో మూడో వంతుమంది బహిరంగ మార్కెట్‌లో ఆయుధాలు కొనుగోలు చేస్తున్నారు. ప్రతిరోజూ సగటున 93 మంది అమెరికన్లు పెచ్చరిల్లిపోయిన తుపాకీ సంస్కృతికి బలైపోతున్నారు. నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ జస్టిస్ వారు 2009లో వెల్లడి చేసిన అంచనా ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా ప్రైవేట్ వ్యక్తుల దగ్గర 65 కోట్ల తుపాకులు ఉంటే, ఒక్క అమెరికాలోనే అందులో 48 శాతం అంటే 31 కోట్ల తుపాకులు ఉన్నాయి. అక్కడ ప్రతి పదిమందిలో నలుగురికి ఒక తుపాకీ ఉండడమో లేదా తుపాకులు ఉన్న ఇంట్లో నివసించడమో అన్న పరిస్థితి ఉందని ఒక అధ్యయనంలో వెల్లడయింది. వారిలో ఎక్కువ మంది ఒకటి కంటే ఎక్కువ తుపాకులు కలిగినవారే! అమెరికా చాలా దేశాల సార్వభౌమత్వంలో తలదూర్చి యుద్ధాలకు కారణమవుతుంది. యుద్ధాలలో కలగజేసుకుంటుంది కూడా. ఉదాహరణకు వియత్నాం యుద్ధం. ఇప్పుడు ఆఫ్ఘనిస్తాన్‌లో పోగా. ఇలా బయట జరిగే యుద్ధాలలో సైనికులు మరణించడం సహజం. ఇటీవలి కాలంలో ఇంతవరకు యుద్ధాలలో మరణించిన అమెరికన్ సైనికుల కంటే ఎక్కువ సంఖ్యలో వ్యక్తులు ఉన్మాదంగా ప్రవర్తించి చేతిలో ఉన్న తుపాకీతో విచ్చలవిడిగా జనం మీదకు కాల్పులు జరపడం వల్ల మరణించారని మరొక వార్తా సంస్థ ఉటంకించింది.

లాస్ వెగాస్‌లో నరమేథం సృష్టించిన 64 ఏళ్ల స్టీఫెన్ పడ్డాక్ చాలా ధనికుడైన రియల్ ఎస్టేట్ వ్యాపారి. లాస్ వెగాస్ నగరం నెవెడా రాష్ట్రంలో ఉంది. స్టీఫెన్ పడ్డాక్ కూడా నెవెడా రాష్ట్ర నివాసియే. నెవెడా రాష్ట్రంలో తుపాకీ కొనాలంటే లైసెన్సు అవసరం లేదు. రిజిస్ట్రేషన్ అక్కర లేదు. సరాసరి గన్‌లు, పిస్తోళ్లు, మందుగుండు సామాగ్రి అమ్మే దుకాణానికి (మాల్) కి వెళ్లి తనకు కావలసిన మారణాయుధాలను కొనేయ్యవచ్చు. అయితే, అమ్మకందార్లు నేరస్థులు, స్మగ్లర్లు, మానసిక వైకల్యం ఉన్నవారికి అమ్మకుండా కొన్ని జాగ్రత్తలు వహిస్తే సరిపోతుంది. స్టీఫెన్ పడ్డాక్ మానసిక వైకల్యం ఉన్నవాడు కాదు. తాను పోగుచేసిన అన్ని ఆయుధాలను చట్టబద్ధంగానే కొన్నాడు. ఆయనకు ఖరీదైన ఇళ్లు, కార్లు ఉన్నాయి. పైలట్‌గా లైసెన్సు కూడా పొందాడు. రెండు చిన్న సొంత విమానాలు కూడా ఉన్నాయి.

ఈ మారణ హోమం వెనక అసలు లక్ష్యం ఏమిటో ఇప్పటికీ అంతుచిక్కలేదు. అతడు (స్టీఫెన్ పడ్డాక్) తమ సభ్యుడే అని, అది తమ పనేనని ఉగ్రవాద సంస్థ ఐసిస్ ప్రకటించినా అందుకు అవకాశం లేదని నిఘా వర్గాలు కొట్టి పారేశాయి. కారణమేదైనా, అడ్డూ అదుపు లేకుండా అమెరికాలో మారణాయుధాలు బహిరంగ మార్కెట్‌లో అత్యంత సులువుగా లభించడమనేది ఈ అనర్థాలకు మూలం అన్నది నిర్వివాదాంశం.

అమెరికాలో ఎన్నికలను, ప్రభుత్వ పనితీరును చాలా రీతులలో ప్రభావితం చేయగల సంస్థ ఒకటుంది. దానిపేరు నేషనల్ రైఫిల్ అసోసియేషన్. తుపాకీ స్వేచ్ఛ వల్ల సంభవిస్తున్న మరణాలకు జవాబు ఇంకా ఎక్కువ గన్స్ మార్కెట్‌లోకి రావడమే అన్నది నేషనల్ రైఫిల్ అసోసియేషన్ వాదన.

అమెరికా ఆయుధాల వ్యాపారి. ఆ దేశంలో గన్‌లాబి చాలా పటిష్టమైనది. అమెరికా ఇంటా, బయటా ఆయుధాలు, మారణాయుధాలు అమ్ముకోవడం దానికున్న ప్రబలమైన ఆసక్తి. ఇంతవరకు తుపాకుల నియంత్రణ కోసం అమెరికా చట్టసభ 15 సార్లు ప్రయత్నించింది. ప్రతిసారి ప్రతిపాదించిన తీర్మానాలు తిరస్కరించ బడ్డాయి. తుపాకుల అమ్మకాలకు సంబంధించిన చట్టాలలో లొసుగులు తొలగించాలని పూర్వ అధ్యక్షుడు బరాక్ ఒబామా తన పరిపాలన చివరి రోజులలో ప్రయత్నించాడు. కాని సాగలేదు. ఎన్నికల కంటే ముందు ప్రస్తుత అధ్యక్షుడు ట్రంప్ ఓ ఎన్నికల సభలో మాట్లాడుతూ 'ఒకవేళ డెమొక్రటిక్ అభ్యర్థి గెలిస్తే వారి ఆలోచన ప్రకారం మాకిక తుపాకులు కొనడానికి దొరకడం దుర్లభమవుతుంది' అన్నాడు. వికృత తుపాకీ సంస్కృతి అంతం కావాలంటే అమెరికా ప్రజలు తీవ్ర స్థాయిలో ఉద్యమ నిర్మాణం చేస్తేనే సాధ్యమవుతుంది.

(రచయిత రిటైర్డ్ ప్రిన్సిపల్) వీ

జర్మన్ పార్లమెంటులోకి నియో నాజీలు

జర్మనీలో అధికార పార్టీ పై ఉండే వ్యతిరేకత నయా నాజీలు బలపడడానికి కారణమైందనీ, సామ్రాజ్యవాద శక్తుల మధ్య పోటీ పెరిగి ఫాసిజం వైపు మళ్లే ప్రమాదాన్ని నివారించవలసిన బాధ్యత ఉందనీ అంటున్నారు **సంతోష్**

జర్మన్ ఫెడరల్ పార్లమెంటు (బుండెస్టాగ్)కు సెప్టెంబర్ 24న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో చావు తప్పి కన్ను లొట్టబోయిన పరిస్థితే తప్ప సంపూర్ణ విజయం కాదు. గుడ్డిలో మెల్ల అన్నట్లు ఏంజెలా మెర్కెల్ పార్టీ ప్రథమ స్థానంలో నిలిచింది. ఆమె వరసగా నాలుగోసారి విజయం సాధించినా, ఆమె నాయకత్వం వహిస్తున్న పార్టీకి ఓట్లు సీట్లు తగ్గాయి. క్రిస్టియన్ డెమోక్రటిక్ యూనియన్ (సిడియు), క్రిస్టియన్ సోషల్ యూనియన్ (సిఎస్‌యు) కూటమికి ఆమె నాయకురాలు. ఇవి రెండూ కన్సర్వేటివ్ పార్టీలు. 2013 ఎన్నికల్లో 41.5 శాతం ఓట్లు పొందిన మెర్కెల్ కన్సర్వేటివ్ కూటమికి ఈ ఎన్నికల్లో 33.2 శాతం ఓట్లే లభించాయి. ఆమె 2005 నుంచి జర్మన్ చాన్సలర్‌గా పదవిలో కొనసాగుతున్నా, 2013 ఎన్నికల తర్వాత అధికార కూటమిలోకి సోషల్ డెమోక్రటిక్ పార్టీ(ఎస్‌పిడి)ని కూడా కలుపుకొని అధికారం నెరిపారు.

2013 నుండి ప్రభుత్వంలో భాగస్వామ్యమైన రెండవ పెద్ద పార్టీ సోషల్ డెమోక్రటిక్ పార్టీ నాజీ పార్టీకి ప్రధాన ప్రతిపక్ష హోదా దక్కకుండా చేసేందుకు, కోల్పోయిన ప్రజాతోడ్పాటును పునరుద్ధరించుకునేందుకు గాను ప్రతిపక్షంలో కూర్చోవాలని నిర్ణయించింది. దీంతో మెర్కెల్ రెండు చిన్న పార్టీలు ఫ్రీ డెమోక్రటిక్ పార్టీ (ఎఫ్‌డిపి), గ్రీన్స్ మద్దతు పొందేందుకు ప్రయత్నిస్తున్నది. ఈ ఎన్నికల్లో మెర్కెల్ కూటమి బలం 8.6 శాతం, ఎస్‌పిడి బలం 5.2 శాతం తగ్గింది. ఆమె నేతృత్వంలోని క్రిస్టియన్ డెమోక్రటిక్ యూనియన్ (సిడియు) బలం ఇదివరకుకెన్నడూ లేనంత కనిష్ట స్థాయికి పడిపోయింది. 1949లో జరిగిన తొలి జాతీయ ఎన్నికల నుంచి కన్సర్వేటివ్‌లకు ఇదే తక్కువ ఓటు శాతం.

మరోవైపు రెండో ప్రపంచ యుద్ధానంతరం నాజీ అనుకూల పచ్చిమిత వాద పార్టీ ఆల్టర్నేటివ్ ఫర్ జర్మనీ (ఎఎఫ్‌డి) ఈ ఎన్నికలతో జర్మన్ పార్లమెంటు బుండెస్టాగ్‌లోకి మొదటిసారిగా ప్రవేశిస్తోంది. ఈ పార్టీ 13.3 శాతం ఓట్లతో దాదాపు 94 సీట్లు సాధించుకుంది. ఎఎఫ్‌డి మొదటిసారిగా 2013లో సార్వత్రిక ఎన్నికల్లో పాల్గొంది. అయితే ఆ పార్టీ 5 శాతం కంటే తక్కువ ఓట్లు పొందినందున పార్లమెంటుకు అనుమతించలేదు. ఇవాళ జర్మనీలో రైటు, లెఫ్ట్ పార్టీల మధ్యన ఎఎఫ్‌డి మూడో శక్తిగా తలెత్తింది. ఇది జర్మనీ సమాజానికి ఒక సవాల్‌గా మారనుంది. పచ్చి మితవాద పార్టీ ఎఎఫ్‌డితో కలిసి పని చేయడానికి ఏ రాజకీయపార్టీ సిద్ధంగా లేకపోవడమే మెర్కెల్‌కు కలిసివచ్చిన అంశం. నాజీ పార్టీని నిరోధించి మూడవ స్థానంలోకి ఎదగాలని వామపక్ష పార్టీ డై లింక్ చేసిన ప్రయత్నం ఫలించలేదు.

జర్మన్ పార్లమెంటులో సభ్యుల సంఖ్య 2013లో 631 ఉండగా అది ఈసారి 709కి చేరింది. మెర్కెల్ పార్టీ సిడియు 200 స్థానాలలో తమ అభ్యర్థులను నామినేట్ చేస్తుంది. అంటే ఈ పార్టీకి గతంకంటే 55 సీట్లు తగ్గుతాయి. అలాగే సిఎస్‌యుకి 10 సీట్లు తగ్గుతాయి. ఎస్‌డిపి సీట్లు కూడా 193 నుండి 123కి తగ్గాయి. సోషల్ డెమోక్రాట్స్ ఓటు 20.8 శాతానికి దిగజారింది. ఎఫ్‌డిపి 80 సీట్లను పొందింది. 2013లో 255 స్థానాలు ఉండగా ఈసారి పార్లమెంటులో 200 స్థానాలకు పరిమితమైంది. రెండవ ప్రపంచ యుద్ధానంతర జర్మనీలో ఈ పర్యాయం మెర్కెల్‌కు పరిపాలనా కత్తిమీద సామే. ఎఫ్‌డిపి వ్యాపారులకు అనుకూలమైనది. గ్రీన్ పార్టీ వ్యతిరేకమైనది. ఈ రెండు పరస్పర భిన్న పార్టీల మద్దతుతో నెట్టుకురావడం కష్టమే. వామపక్ష ఎస్‌డిపి ప్రతిపక్షంగా ఉంటుంది. జాత్యభిమాన పచ్చి మితవాద పార్టీ ఎఎఫ్‌డి 94 సీట్లతో తనదైన రీతిలో ముందుకు సాగుతుందనడంలో సందేహం లేదు. ఇది ఎంతగా కరుడుకట్టి ఉందంటే, తమ నాయకురాలు ఫ్రాక్ పెట్రీ మెతకదనాన్నే ఆమోదించలేకపోయింది. దీంతో ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే పెట్రీ పార్టీని వీడిపోయారు.

2013 నుండి జర్మనీ సంకీర్ణ ప్రభుత్వంలో భాగస్వామ్యంగా ఉన్న ఎస్‌పిడి(సోషల్ డెమోక్రాటిక్ పార్టీ)కి తమ సంకీర్ణ ప్రభుత్వం చేసిన తప్పిదాలకు ప్రజలు తగిన బుద్ధి చెప్పారు. మిలిటరీ రంగాన్ని ఉసిగొల్పుతూ, కార్పొరేట్ దోపిడీలకు పచ్చజెండా ఊపినందుకుగాను సోషల్ డెమోక్రాట్లు భారీమూల్యాన్ని చెల్లించారు. పెరుగుతున్న నిరుద్యోగం, ఆర్థిక అసమానతలు, యువతరం ఎదుర్కొంటున్న సాంఘిక సమస్యలను ఎత్తిచూపి పరిష్కారమార్గాలకై తమను ఎన్నుకోవాలని నియోనాజీలు చేసిన విజ్ఞప్తివైపు ప్రజలు ఆకర్షితులైనారు. ముఖ్యంగా మధ్య ప్రాశ్చ్యంలోని సిరియా, ఆఫ్ఘనిస్తాన్, లిబియా, ఇరాక్ దేశాల నుండి వస్తున్న శరణార్థులకు వ్యతిరేకంగా ఎఎఫ్‌డి పార్టీ ప్రచారం చేసుకొని, జర్మనీ జాతీయవాదాన్ని జోడించి, శరణార్థుల వలన దేశం చిన్నదైపోతుందని, పరాయి సంస్కృతులకు జర్మనీ జాతి ప్రభావిత మౌతుందని ప్రజల్లోకి వెళ్లగా, ఓట్ల రూపంలో అనుకూల ఫలితాలనిచ్చాయి.

నిజానికి సోషల్ డెమోక్రాట్లు, సిడియు/సిఎస్‌యులు శరణార్థులను సానుభూతితో ఆదుకోవడానికి ఆహ్వానించలేదు. గడిచిన నాలుగు సంవత్సరాలలో పది లక్షలకు పైగా శరణార్థులు జర్మనీకి వలసలుగా వచ్చారు. వీరిని ఆదరించడానికి గల ముఖ్యోద్దేశం వారితో అదమ స్థాయి (సి గ్రేడ్) పనుల్ని చేయించుకోడానికి, చౌకగా శ్రమశక్తిని దోచుకోవడానికి మాత్రమే. రెండవది అమెరికాతో కలిసి లిబియా, ఇరాక్, సిరియా, ఆఫ్ఘనిస్తాన్ యుద్ధాల్లో పాల్గొన్న మెర్కెల్ ప్రభుత్వం అక్కడి ప్రజల వలసలకు కారణమవ్వడాన్ని జర్మనీ ప్రజలు ఈ ఎన్నికల ద్వారా ఎదిరించినట్లు అర్థం చేసుకోవాలి. మూడవది అమెరికా అంతర్జాతీయ వ్యూహంలో భాగంగా చైనా, రష్యా, ఇరాన్, వెనిజులా వంటి దేశాలపై

అమలు చేస్తున్న ఆర్థిక ఆంక్షల వలన ఈ దేశాలతో జర్మనీ వాణిజ్యం మందగించింది. ఫలితంగా ఎగుమతులు సన్నగిల్లి రైతులు నానా అవస్థలు పడుతున్నారు. పారిశ్రామిక రంగంలో వృద్ధిరేటు మందగించింది. పర్యవసానాల్ని ప్రజలు మోస్తున్నారు. ఇది కూడా ఎన్నికల ఫలితాలపై ప్రతికూల ప్రభావాల్ని అధికార పార్టీలకు చూపాయి.

2008 ఆర్థిక సంక్షోభం తర్వాత అభివృద్ధి చెందిన పెట్టుబడిదారీ దేశాలు మితవాదం వైపు మొగ్గుతుండడం ఒక ధోరణిగా కనిపిస్తోంది. అమెరికాలో ట్రంప్ ఎన్నిక, ఫ్రాన్స్‌లో మెరీన్ లీపెన్ నాయకత్వంలో నేషనల్ ఫ్రంట్‌కు మద్దతు పెరగడం, నెదర్లాండ్స్‌లో ఫ్రీడమ్ పార్టీ, నేడు జర్మనీలో ఆల్టర్నేటివ్ ఫర్ జర్మనీ (ఎఎఫ్‌డి) మూడవ అతి పెద్ద పార్టీగా అవతరించడం ఈ ధోరణికి సంకేతాలు. ఈ దేశాల్లోని ప్రధాన సోషల్ డెమొక్రటిక్ పార్టీలు అనుసరిస్తున్న దివాళాకోరు రాజకీయాలు ఈ మితవాద శక్తుల ఎదుగుదలకు ఒక ప్రధాన కారణం. యూరప్‌లో సోషల్ డెమొక్రాట్లు గత మూడు దశాబ్దాలుగా సామ్రాజ్యవాద, ప్రపంచీకరణ విధానాలను చాలా పెద్దయెత్తున అమలు చేస్తున్నాయి. ఫలితంగా ఆర్థిక అసమానతలు, ప్రాంతీయ అసమానతలు విపరీతంగా పెరిగిపోయాయి.

2008లో ఆర్థిక సంక్షోభం తలెత్తిన తరువాత ఈ దాడి మరింత వికృతరూపం దాల్చింది. బడా కార్పొరేట్ సంస్థలకు బెయిలవుట్లు, పొదుపు చర్యల పేరుతో సామాన్యులపై ఎడాపెడా భారాలు మోపుతున్నాయి. సామ్రాజ్యవాద ప్రపంచీకరణ ఆర్థిక విధానాలకు మానవీయ ముఖం కల్పిస్తున్నామని చెప్పే మాయ మాటలను ఇంకెంత మాత్రం విశ్వసించే స్థితిలో ఆ దేశాల ప్రజలు లేరు. ఈ విధానాలు ఒక వైపు పేదలను మరింత పేదరికంలోకి నెడుతున్నాయని, ఇంకో వైపు ద్రవ్య పెట్టుబడిదారులు, బడా పెట్టుబడిదారుల వద్ద సంపద వందలు వేల రెట్లు పెరుగుతుండడాన్ని సాధారణ ప్రజానీకం అనుభవం ద్వారా గ్రహిస్తున్నారు. ఈ విధానాలను అనుసరిస్తున్న ప్రభుత్వాలపై ప్రజల్లో నెలకొన్న అసంతృప్తి ఆగ్రహంగా మారి ఎన్నికల ఫలితాల్లో ప్రతిబింబిస్తోంది. సోషల్ డెమొక్రాట్లు అనుసరించే అవకాశవాద రాజకీయాలు, సూత్ర రహిత పొత్తులపై వారు విసుగెత్తిపోయారు. అందుకే ప్రధాన రాజకీయ పార్టీలను పక్కన పెట్టి ప్రత్యామ్నాయం కోసం ప్రజలు చూస్తున్నారు.

సంక్షుభిత పెట్టుబడిదారీ వ్యవస్థకు ఎటువంటి సవాలు ఎదురవని శూన్యంలో నుంచి అత్యంత అభివృద్ధి నిరోధక రాజకీయ శక్తులు ప్రజల ప్రతినిధులుగా ఆవిర్భవించడం ఒక విషాదం. ప్రజలలో నెలకొన్న సామాజిక అసంతృప్తిని ఈ శక్తులు మితవాద, జాతీయవాద దారులవైపు మరల్చాయి. ఈ శక్తుల ప్రజానుకూలత ఒక బూటకం. అధికారంలోకి వచ్చిన చోట ఇవే శక్తులు ప్రజా సంక్షేమం కోసం చేసే సామాజిక వ్యయాన్ని గణనీయంగా తగ్గించడమే కాకుండా కార్పొరేట్ వర్గాలు చెల్లిస్తున్న పన్నులను కుదించాయి. దీనర్థం కార్మిక జనావళి జాతి వ్యతిరేక, ఫాసిస్టు విధానాలకు మద్దతునిస్తున్నారని కాదు. మితవాద అభివృద్ధి నిరోధక ఫాసిస్టు శక్తులకు లభిస్తున్న మద్దతు ఆయా దేశాలలోని పాలక పార్టీలకు వ్యతిరేకంగా ప్రజలు ప్రకటిస్తున్న నిరసనే. ఈ దేశాలలోని ప్రత్యామ్నాయ పార్టీలు ప్రజలు వ్యక్తం చేస్తున్న సామాజిక అసంతృప్తికి వేదిక కావడం లేదు. అంతేకాకుండా కుహనా బూర్జువా లిబరల్, వామపక్ష పార్టీలు పెట్టుబడిదారులు, బ్యాంకులు డిమాండ్ చేసినట్టుగా సామాజిక వ్యయంలో కోతలు పెడుతున్నాయని ప్రజలకు బాగా తెలుసు.

గతంలో బ్రిటన్‌లో టోనీ బ్లెయిర్, గార్డన్ బ్రౌన్‌ల నాయకత్వంలోని లేబర్ పార్టీ ప్రభుత్వం, ఫ్రాన్స్‌లో హోల్లాండే నాయకత్వంలోని సోషలిస్టు పార్టీ ప్రభుత్వం, ఆ పార్టీ నాయకత్వంలోని ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసిన ఎమ్మాన్యుయల్ మాక్రాన్ అధ్యక్షతన ఏర్పడిన ప్రభుత్వం, జర్మనీలో 1998-2005 మధ్యకాలంలో పాలించిన సోషల్ డెమొక్రటిక్-గ్రీన్ పార్టీల సంకీర్ణ ప్రభుత్వం సామాజిక వ్యయానికి దారుణంగా కోతలు విధిస్తూ, కార్పొరేట్ వర్గాలకు ఊడిగం చేస్తూ కాలం గడిపాయి. గడుపుతున్నాయి. అలాగే అమెరికాలో డెమొక్రటిక్ పార్టీ నాయకత్వంలోని ఒబామా ప్రభుత్వం అమెరికా చరిత్రలో ఎన్నడూలేని స్థాయిలో ఉద్దీపనల పేరుతో కార్పొరేట్ కంపెనీలకు దోచిపెట్టింది. అమెరికాకు వలసొచ్చిన ప్రజల హక్కులపై ట్రంప్ దాడి చేస్తుంటే డెమొక్రటిక్ పార్టీ పట్టించుకోవడం లేదు. అమెరికాలో, ఐరోపాలో, ఆసియా, లాటిన్ అమెరికా దేశాలలోని ప్రజలు ప్రజా వ్యతిరేక పార్టీలను వ్యతిరేకించిన పర్యవసానమే ఇది.

ఫ్రాన్స్‌లో చాలా కాలంపాటు రాజ్యమేలిన రెండు ప్రధాన సోషల్ డెమొక్రటిక్ పార్టీలను పక్కన పెట్టి మాక్రాన్‌కు పట్టం గట్టారన్నా, బ్రిటన్‌లో తనకు ఎదురే లేదనుకుని ముందస్తు ఎన్నికలకు వెళ్లిన థెరిసా మే నేతృత్వంలోని కన్సర్వేటివ్ పార్టీ గాలి తీసేశారన్నా కారణమిదే. జర్మనీలోనూ చాలా కాలంగా రెండు పార్టీల ఆధిపత్యమే కొనసాగుతూ వచ్చింది. ఇప్పుడీ ఎన్నికల్లో రెండు పార్టీలకు ప్రజలు కీలెరిగి వాత పెట్టారు. అధికార సిఎస్‌యుకు ప్రధాన ప్రత్యర్థి అయిన ఎస్‌పిడికి ఓటింగ్ శాతం ఇదివరకెన్నడూ లేనంత తక్కువ స్థాయికి అంటే 20.5 శాతానికి పడిపోయింది. యూరప్‌తో సహా సామ్రాజ్యవాద ప్రపంచీకరణ ఆర్థిక విధానాలు అనుసరిస్తున్న చాలా దేశాల్లో ఇదొక ధోరణిగా కొనసాగుతోంది. అమెరికా అధ్యక్ష పదవికి డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థిత్వం కోసం జరిగిన పోటీలో సోషలిస్టు బెర్నీ శాండర్స్‌కు, బ్రిటన్ లేబర్ పార్టీలో సోషలిస్టుగా పేరొందిన జెరిమి కార్బిన్‌కు లభించిన మద్దతు దీనికి ఒక సంకేతం. సరైనా ప్రత్యామ్నాయం లేనిచోట మితవాద పార్టీలు ఎన్నికల్లో లబ్ధి పొందుతున్నాయి.

యూరోపియన్ యూనియన్‌లో మెర్కెల్ బలమైన నాయకురాలిగా, రాజకీయ సుస్థిరతకు ప్రతీకగా ప్రశంసలు పొందిన మెర్కెల్ ఇప్పుడు స్వదేశంలో అస్థిరతను ఎదుర్కొబోతున్నారు. జాత్యభిమాన పోకడలు పెరగకుండా ఓ మేరకు చర్యలు తీసుకున్నారు. నిరుద్యోగ సమస్యను కూడా మిగతా యూరప్‌తో పోలిస్తే చాలా తక్కువకే పరిమితం చేశారు. కనీస వేతనాలు తదితర విధానాలపైన సోషల్ డెమొక్రటిక్ పార్టీ విధానాలను అనుసరిస్తూ వచ్చారు. జర్మనీ ఆర్థిక వ్యవస్థ పటిష్ఠంగానే ఉంది. అయితే ఎక్కడ తప్పిదం జరిగింది? పెట్టుబడిదారీ వ్యవస్థ స్వభావమే అసమానతలు పెంచడంగా ఉంటుంది. ఈ వ్యవస్థలో ఆర్థిక వృద్ధి పటిష్ఠంగా ఉండడం వేరు, ఆ ఫలితాలు ప్రజలందరికి అందుబాటులోకి రావడం వేరు. మన దేశంలో మాదిరిగానే అక్కడ అభివృద్ధి ఫలాలు పేద, మధ్యతరగతి వర్గాలకు చేరకపోవడమే మెర్కెల్ పాలనలోని వైఫల్యం.

ప్రపంచీకరణ, ఆర్థిక సంస్కరణల నేపథ్యంలో జర్మనీలో కూడా సంపద కొందరి చేతుల్లోనే కేంద్రీకృతం కావడంతో ప్రజల మధ్య అంతరాలు పెరిగాయి. రెండో కారణం, యూరోపియన్ యూనియన్ బలపడే కొద్దీ ఆ దేశాల్లో జాతీయ ప్రభుత్వాలు బలహీన పడ్డాయి. దేశ ఆర్థిక విధానాలపై పార్లమెంటు అధికారాన్ని కోల్పోయింది. దీంతో తమ అస్తిత్వం ప్రమాదంలో పడిందనే భావనను సామాన్య జర్మనుల్లో పెంచడంలో జాత్యాభిమాన పార్టీ ఎఎఫ్‌డికి అవకాశం దొరికింది. యూరోపియన్

యూనియన్‌కు వ్యతిరేకంగానే ఈ పార్టీ 2013లో అవతరించింది. క్రమంగా జనంలో తన పట్టును పెంచుకొంది. ఆఫ్రికా, అరబ్ దేశాల్లో అమెరికా, దాని మిత్రదేశాలు చేసిన యుద్ధాల వల్ల ఏర్పడిన సంక్షోభం నేపథ్యంలో జర్మనీలోకి వలసలు పెరిగాయి. ఈ శరణార్థుల సమస్యనే తమ అస్త్రంగా వాడుకొంది. హిట్లర్ ఆరాధ్య నాయకుడిగా జర్మనీ గత చరిత్రను ప్రశంసిస్తూ రెండో ప్రపంచ యుద్ధంలో ప్రాణ త్యాగాలు చేసిన సైనికులను కీర్తిస్తూ, ముస్లిం వ్యతిరేకత తదితర అంశాలతో ఆ పార్టీ ఈ ఎన్నికల్లో ప్రచారం చేసింది.

ఏదిఏమైనా ఇప్పుడు జర్మనీలో రాజకీయ అస్థిరత నెలకొంది. సహజంగా ఎంతో జాగరూకతతో ఆచరణాత్మక ఆలోచనతో ఉండే మెర్కెల్ ప్రస్తుతం దేశంలో నాజీలు, వారి సంస్కృతి బలపడి సమాజానికి ప్రమాదకరంగా మారకుండా ఎలా పాలన సాగిస్తారనే దానిపైనే జర్మన్ల భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది. కాందిశీకుల సమస్యే కాదు. ముస్లిం వ్యతిరేకత, నిరుద్యోగం, ఆర్థిక మాంద్యం వంటి వాటిని ఉపయోగించుకుని అమెరికాలో, యూరప్‌లో మితవాద శక్తులు బలపడడంలో భాగంగానే నాజీపార్టీ ఫలితాలను చూడవలసి ఉంటుంది. దాని మూల సిద్ధాంతాలపై లిబరల్ డెమొక్రటిక్, వామపక్ష పార్టీలన్నీ దాడిచేయకపోతే అది ప్రమాదకరశక్తిగా ఎదగవచ్చు. ఆ పార్టీ ఆరాధించే హిట్లర్ కూడా ప్రజానుకూల నినాదాలు, వాగాడంబరంతో పార్లమెంటరీ మెజారిటీ ద్వారానే అధికారంలోకి వచ్చాడు. జర్మన్ జాతి ఆధిక్యత సిద్ధాంతం, సైనిక బలగర్వంతో రెండవ ప్రపంచ యుద్ధానికి దిగి ఎంత వినాశనం సృష్టించాడో ప్రపంచ ప్రజలు మరిచిపోలేదు. కాబట్టి ఈ ఎన్నికల ఫలితాలను ఆమె ఓ గుణపాఠంగా తీసుకొని భవిష్యత్తు చర్యలు చేపట్టకపోతే మళ్లీ జర్మనీ నాజీల ఉచ్చులో చిక్కుకునే ప్రమాదం ఉంది.

రెండవ ప్రపంచ యుద్ధానంతరం జర్మనీలో రాజకీయ ఆధిపత్యం వహిస్తున్న మెర్కెల్ కూటమిలోని రెండు పార్టీలకు దాదాపు 50 శాతం పైగా ఓటర్లు తిరస్కరించడం తీవ్రమైన పరిణామం. పచ్చిమితవాద పార్టీ ఎఎఫ్‌డి దేశంలోని పదహారు రాష్ట్రాల్లో పదమూడింటిలో తన ఉనికిని చాటుకొంది. ప్రధానంగా తూర్పు జర్మనీలో అధిక ఓట్లు సాధించడం ఆశ్చర్యకరమైన అంశం. అమెరికా, యూరప్‌లో మితవాద శక్తులు బలపడడంలో భాగంగానే నాజీ పార్టీకి వచ్చిన సీట్లు, ఓట్లను చూడాల్సి ఉన్నా, దాన్ని తక్కువగా అంచనా వేయకూడదు. దాని మూల సిద్ధాంతంపై దేశంలోని కన్సర్వేటివ్, లిబరల్ డెమొక్రటిక్, లెఫ్ట్ పార్టీలన్నీ ఐక్యంగా ప్రతిఘటన కొనసాగించకపోతే అది ప్రమాదకరంగా అవతరించే అవకాశం ఉంది. మెర్కెల్ వ్యాఖ్యానించినట్లు 'నాజీపార్టీ ఫలితాలు జర్మన్‌లకు పరీక్ష, ప్రజల సాధకబాధకాలను విని, వారిని వెనక్కి తెచ్చుకోవడం ఇప్పటి అవసరం'. అయితే పెట్టుబడిదారీ విధానంలో ప్రజల మౌలిక సమస్యలు పరిష్కారమవుతాయని ఆశించడం వట్టి భ్రమే.

ఇయు జర్మనీ కనుసన్నల్లో నడుస్తున్నదని ఇక్కడ గుర్తుంచుకోవాలి. 26 ఐరోపా దేశాల ప్రజలు ఒక దేశం నుంచి మరో దేశానికి నిరాటంకంగా ప్రయాణించడానికి, స్థిర నివాసం ఏర్పరచుకోవడానికి వీలు కల్పిస్తున్న షెంజెన్ వీసానూ ఎఎఫ్‌డి వ్యతిరేకిస్తోంది. జర్మనీలో మరే పార్టీ ఈ ధోరణిని సమర్థించడం లేదు. అలాగే ఐరోపా దేశాలకు ఉమ్మడి ఆర్థిక మంత్రి ఉండాలని, అన్ని దేశాల పెట్టుబడి అవసరాలను తీర్చడానికి ఉమ్మడి యూరో బాండ్లు జారీ చేయాలని మెర్కెల్‌తో సహా అన్ని పార్టీలూ భావిస్తున్నాయి. ఒక్క ఎఎఫ్‌డి తప్ప! రష్యాపై మాత్రం భిన్నస్వరాలు వినిపిస్తున్నాయి. అత్యధిక పార్టీలు రష్యాతో ఘర్షణ కాకుండా సహకారం నెరపాలని కోరుతుండగా, మెర్కెల్ కఠినమైన పంథా అనుసరిస్తున్నారు. పారిస్ వాతావరణ ఒప్పందం నుంచి వైదొలగిన ట్రంప్‌ను బాధ్యతలేని వ్యక్తిగా వర్ణించారు.

2008లో ఏర్పడిన ఆర్థిక సంక్షోభం ఇప్పట్లో కుదుటపడే అవకాశాలు కనిపించడం లేదు. మరోవైపు సంపన్న దేశాల్లో రక్షిత విధానాలు అమలు చేయడం వల్ల వాణిజ్య పోటీ పెరిగింది. అమెరికా, బ్రిటన్ వంటి సంప్రదాయ మిత్రదేశాలపై ఇక ఎంత మాత్రం ఆధారపడే పరిస్థితి లేదు. ఇక వ్యాపార వర్గాల అనుకూల పార్టీ లిబరల్ ఫ్రీ డెమొక్రాట్స్, పర్యావరణ పరిరక్షణ, యుద్ధ వ్యతిరేక పార్టీ గ్రీన్స్‌తో కన్సర్వేటివ్ పార్టీ ఇంతకు ముందెన్నడూ సంకీర్ణం నడపలేదు. ఇప్పుడు అనివార్యమైన పరిస్థితి ఏర్పడింది. మెర్కెల్ ప్రయత్నాలు ఫలిస్తాయో లేదో వేచిచూడాల్సిందే. ఒకవేళ త్రిపక్షం సంకీర్ణం ఏర్పడినా దాని మనుగడ ప్రశ్నార్థకమే. జర్మనీలో అస్థిరత యావత్ యూరప్‌కు ఇబ్బందికరంగా పరిణమించే అవకాశాలున్నాయి.

సామ్రాజ్యవాద ప్రపంచీకరణ విధానాలు ప్రపంచ దేశాలన్నింట్లో అమలులోకి వచ్చిన తర్వాత సంపద కేంద్రీకరణ పెరిగింది. ఇవాళ 8 మంది కుబేరులు ప్రపంచ సంపదలో 50 శాతం కలిగి ఉన్నారు. ఆర్థిక, సామాజిక అసమానతలు పెచ్చరిల్లాయి. ఈ స్థితిలో చాలా దేశాల్లో విప్లవకర శ్రామిక, కర్షక విప్లవ సంఘాలు బలంగా లేనిచోట్ల ఎఎఫ్‌డి వంటి మితవాద శక్తులు ఆ స్పేస్‌ను ఆక్రమించుకుంటున్నాయి. పాలకపార్టీల పట్ల ప్రజల్లో ఉన్న వ్యతిరేకత మితవాద పార్టీ ఎఎఫ్‌డికి బాగా లాభించింది. ఈ నయా నాజీలు బలపడితే అది జర్మనీకే కాదు, ప్రపంచానికే ప్రమాదకరం. సామ్రాజ్యవాద పెట్టుబడిదారీ వ్యవస్థను వ్యతిరేకించకుండా తిరిగి ఆవిర్భవిస్తున్న ఫాసిజాన్ని ఎదుర్కోవడం అసాధ్యం. వర్గపోరాటమే లక్ష్యంగా, ప్రత్యామ్నాయ విధానాలతో కమ్యూనిస్టు పార్టీ ప్రజలకు విశ్వాసం కల్గించగల స్థాయిలో అభివృద్ధి చెందని ఫలితమే ఇది. ఈ వాస్తవాన్ని గుర్తించడం ద్వారానే మితవాదశక్తులను నిలువరించగలం. రెండవ ప్రపంచ యుద్ధానంతరం యూరప్‌లో అభివృద్ధి కుంటుపడి, అమెరికావైపు మళ్లింది. అణ్వాస్త్రాల్ని అమెరికా కనిపెట్టి ప్రయోగించి ప్రజల్ని చంపింది. ప్రచ్ఛన్నయుద్ధం సోవియట్ యూనియన్‌తో ప్రారంభించింది. సోవియట్ యూనియన్ పతనమైనా ఫాసిస్టు శక్తుల, సామ్రాజ్యవాద యుద్ధదాహాలు తీరడం లేదు.

ఈ నేపథ్యంలో జర్మన్ పార్లమెంటులోకి హిట్లర్ వారసులు అడుగు పెట్టడాన్ని తక్కువగా అంచనా వేయకూడదు. ప్రస్తుతం అమెరికా, చైనా తీవ్రస్థాయిలో వ్యూహాత్మక పోటీలో ఉన్నాయనేది ఉత్తర కొరియా సంక్షోభాన్ని బట్టి తెలుస్తున్నది. అయితే పెద్ద రాజ్యాల మధ్య వైషమ్యాలు సవరించలేని స్థితికి దిగజారకుండా జర్మనీ లేదా ఇయు చొరవ తీసుకుంటాయా? ఈ ప్రశ్నకు లభించే సమాధానాన్ని బట్టి రాబోయే అంతర్జాతీయ వ్యవస్థ (అవ్యవస్థ కాకుండా ఉంటే) ఆధారపడి ఉంటుంది. ఫాసిజం రెండవ అవతారాన్ని మొక్కగా ఉన్నప్పుడే ప్రపంచ కార్మికశక్తి తుంచివేయాలి. మరొక ప్రపంచ యుద్ధమంటూ వస్తే మానవజాతి మనుగడే ఉండదు. పైగా నాటి సోవియట్ యూనియన్ త్యాగాలకు నేడు ప్రత్యామ్నాయం లేదు. ఫాసిజాన్ని, ఫాసిస్టు పోకడల్ని మానుగా ఎదగనీయకూడదు. అదే నేటి మనందరి ముందున్న తక్షణ కర్తవ్యం. పెట్టుబడిదారీ విధానానికి సోషలిజమే ప్రత్యామ్నాయం. అందుకు శ్రామికవర్గ నాయకత్వాన వర్గపోరాటాలే శరణ్యం. ప్రపంచ శాంతికి సోషలిజం అనివార్యం. విప్లవకర సోషలిస్టు ఉద్యమం నేటి చారిత్రక అవసరం.

(రచయిత ఉపాధ్యాయులు) వీ

అక్టోబర్ విప్లవం తర్వాత పరిణామాలు

శతాబ్దం క్రితం బోల్షివిక్ పార్టీ సాధించిన విజయం కొద్దికాలం కూడా మనుగడ సాధించలేకపోయిందనీ, దాని గురించిన సమగ్ర విశ్లేషణ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందనీ అంటున్నారు **ఎం. నిర్మల్ కుమార్**

ఇది 1917 అక్టోబర్ విప్లవ శత వార్షికోత్సవ సంవత్సరం. రష్యాలో 100 సంవత్సరాల కిందట బోల్షివిక్ పార్టీ రాజ్యాధికారాన్ని చేపట్టింది. మార్క్స్, ఎంగెల్స్‌లు ప్రతిపాదించిన కమ్యూనిజంను సాధించబోతున్నారనే భావనలు ప్రపంచాన్ని ఉఱ్రూతలూగించాయి. వెనుకబడిన జారిస్టు రష్యా అతికొద్ది కాలంలో ప్రపంచంలోనే 'నెంబర్ వన్' అగ్ర రాజ్యంగా ఎదిగింది. దీని ప్రభావంతో అనేక దేశాల్లో శ్రామిక ఉద్యమాలు ఊపందుకున్నాయి. రష్యా విప్లవం స్ఫూర్తితో చైనా, వియత్నాం, క్యూబా దేశాల్లో కమ్యూనిస్టు ఉద్యమాలు ప్రారంభమయ్యాయి. భారతదేశంలో కూడా కమ్యూనిస్టులు ఎదిగారు. రెండో ప్రపంచ యుద్ధంలో నాజీ జర్మనీ సోవియట్ రష్యా చేతిలో ఓడిపోయింది. రష్యాలో ప్రజలు చేసిన సాహసాలు ప్రపంచ ప్రజలను ఉత్సాహపరిచాయి. సమ సమాజం-సోషలిస్టు స్వర్గం రష్యాలో నిర్మాణమవుతుందని ప్రజలు భావించారు. ప్రపంచంలోని నాలుగింట మూడో వంతు ప్రజ ఎర్ర జెండా వెనుకకు వచ్చేస్తోందని, మొత్తం ప్రపంచమంతా సోషలిజంలోకి ప్రవేశించే రోజులు దగ్గరపడ్డాయనే భావనలు ప్రచారమయ్యాయి. కానీ, హఠాత్తుగా 1991లో యు.ఎస్.ఎస్.ఆర్. కూలిపోయింది. కమ్యూనిస్టు పార్టీ రద్దు చేయబడి నిషేధించబడింది. ప్రపంచవ్యాప్తంగా కమ్యూనిస్టులూ, శ్రామికోద్యమ అభిమానులూ ఖంగుతిన్నారు. ఏం జరుగుతోందో, ఎందుకు జరుగుతోందో తెలీక తలలు పట్టుకున్నారు.

లెనిన్, విగ్రహాలు కూల్చివేయబడ్డాయి. ఎర్ర జెండాలను దగ్ధం చేశారు. పార్టీ కార్యాలయాలు ధ్వంసం చేయబడ్డాయి. ప్రజల అభ్యున్నతి కోసం పుట్టిన పార్టీనీ, వ్యవస్థనూ రక్షించుకోవాల్సిన ప్రజలు అందుకు విరుద్ధంగా ఈ పరిణామాలను ఆహ్వానించారు. కానీ, ప్రపంచవ్యాప్తంగా ఉన్న కమ్యూనిస్టు శ్రేణులూ, శ్రామికోద్యమ ప్రియులూ హతాశులయ్యారు. ఏం జరుగుతోందో, ఎందుకు జరుగుతోందో తెలీక తల్లడిల్లిపోయారు. కానీ సంతృప్తికరమైన సమాధానాలు లభించలేదు. దురదృష్టమేమిటంటే ఈ డెబ్బై ఏండ్ల కాలంలో ఏం జరిగిందో సమగ్రంగా చిత్రించిన పుస్తకాలేమీ రాలేదు. ఈ పరిణామాలను సీరియస్‌గా, శాస్త్రీయంగా విశ్లేషించే ప్రయత్నాలు జరగలేదు. కమ్యూనిస్టు పార్టీలు కూడా దీన్ని గురించి పరిశోధించే ప్రయత్నం చేయలేదు. కానీ, తమ సభ్యులకు ఏవేవో సమాధానాలు చెప్పేవి. కొన్ని పార్టీలు "పెట్టుబడిదార్ల, భూస్వాముల కుట్రల వల్లే అలా జరిగిందని" చెప్పాయి. మరికొన్ని పార్టీలు "అమెరికా సామ్రాజ్యవాదమే కారణం" అన్నాయి. కొన్ని పార్టీలు "ఇది రివిజనిజం, కమ్యూనిజం కాదు" అన్నాయి. మరికొందరు, గోర్బచేవ్, ఎల్ట్సిన్‌లే కారణం అన్నారు.

అయితే ఇవన్నీ శాస్త్రీయమైన విశ్లేషణలు కావు. 1917 నుంచి 1991 వరకు రష్యాలో ఏం జరిగిందో తెలియని పరిస్థితి ఏర్పడింది. అక్కడ సోషలిస్టు వ్యవస్థా, కమ్యూనిస్టు పార్టీలూ పతనం చెందడం ఒక విషాదమయితే, అలా ఎందుకు జరిగిందో తెలియకపోవడం ఇంకా పెద్ద విషాదం. ఈ విషయాల పట్ల వాస్తవాలు తెలియకపోవడం ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని నష్టం.

ఈ విప్లవానికి 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ సంవత్సరం చర్చలు మొదలయ్యాయి. ఈ విప్లవం ఎలా జరిగింది? ప్రపంచాన్ని ఎలా ప్రభావితం చేసింది అనే చర్చలు జరుగుతున్నాయి తప్ప ఎందుకు కూలిపోయిందనే కోణంలో చర్చలు సాగడంలేదు. రష్యాలో విప్లవం ఎలా జరిగిందో అనే అంశానికున్న ప్రాధాన్యత కంటే, ఎందుకు పతనమయ్యిందనే అంశానికి ఎక్కువ ప్రాధాన్యతుంది. కానీ, అంతా చీకటి. ఏం జరిగిందో తెలీని పరిస్థితి. ఇట్లాంటి పరిస్థితుల్లో వచ్చింది స్వీట్ హోమ్ పబ్లికేషన్స్ పుస్తకం "1917 అక్టోబర్ విప్లవం ఎందుకు పోయింది? సోవియట్ రష్యాలో ఏం జరిగింది?" - ఇది ఫ్రెంచి ఆర్థిక శాస్త్రవేత్త చార్లెస్ బెతల్‌హామ్ రాసిన "క్లాస్ స్ట్రగుల్స్ ఇన్ ది యు.ఎస్.ఎస్.ఆర్." అనే 4 సంపుటాల పుస్తకానికి సంక్షిప్త పరిచయం. పరిచయకర్త, రచయిత్రి రంగనాయకమ్మ.

ఈ పుస్తకం 1917 నుండి 1941 వరకు సోవియట్ రష్యాలో ఎట్లాంటి మార్పులు జరిగాయో చిత్రించింది. బోల్షివిక్ పార్టీ పనితీరూ, కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ పనితీరూ, రష్యా విదేశీ వ్యవహారాలు, కార్మికుల స్థితిగతులు, వ్యవసాయ సమస్యలు, రెండో ప్రపంచ యుద్ధం, స్పెయిన్ అంతర్యుద్ధం తదితర అంశాలను గూర్చి బెతల్‌హామ్ చర్చించాడు.

శ్రమ దోపిడీ గురించీ, దానిని తొలిగించడం గురించీ ప్రధానంగా చర్చించిన పుస్తకం మార్క్స్ 'కాపిటల్'. సోషలిజాన్ని నిర్మించాలని అనుకునేవారు కాపిటల్ పుస్తకం అందించే జ్ఞానం వెలుగులో పని చేయాలి. అధికారం చేజిక్కించుకున్న తర్వాత పెట్టుబడిదార్ల, భూస్వాముల ఆస్తులను స్వాధీనం చేసుకోవడం సులువే! అయితే, అంతమాత్రం చేతనే వర్గాలు రద్దయిపోవు. ఎట్లాంటి శ్రమ విభజనల ద్వారా ప్రజల్ని నడిపించాలో విప్లవ పార్టీకి తెలిసుండాలి. మార్క్సిజాన్ని అధ్యయనం చేస్తే కొత్త శ్రమ విభజనల పట్ల అవగాహన పెరుగుతుంది. దీన్ని గురించి ప్రధానంగా వివరించిన పుస్తకం 'కాపిటల్' కాబట్టి, ప్రతి పార్టీ సభ్యుడికి 'కాపిటల్' జ్ఞానాన్ని అందించాలి. ఇదే సరిపోదు. ఇదే జ్ఞానాన్ని ప్రజలందరికీ నేర్పాలి. అప్పుడే వాళ్లు సోషలిజం తమ జీవిత అవసరమని గ్రహిస్తారు. ఆ వ్యవస్థ నిర్మాణంలో చురుగ్గా పాల్గొంటారు. ఆ వ్యవస్థను రక్షించుకోవడానికి ప్రయత్నిస్తారు.

కానీ, 1917 తర్వాత కూడా ప్రజలకు అతి ముఖ్యమైన 'కాపిటల్'ను నేర్పలేదు. ప్రజల సంగతి అటుంచి కనీసం పార్టీ సభ్యులు కూడా ఆ విషయాలు నేర్చుకోలేదు. నాయకత్వ స్థానాల్లో ఉన్నవారు ఈ కార్యక్రమం

పట్ల దృష్టి పెట్టలేదు. ఎంతసేపూ ఉత్పత్తి శక్తుల్ని పెంచాలి, ఉత్పత్తి పెంచాలి అంటూ రైతుల్ని, కార్మికుల్ని, మేనేజర్లను, తొందరపెడుతూ వారితో విపరీతమైన శ్రమ చేయించారు.

"ఉత్పత్తుల్ని పెంచాలి. సోషలిజాన్ని నిర్మించాలి. ఇంకా శ్రమించాలి" అంటూ ఇచ్చే ఉపన్యాసాలనూ, ఆర్డర్లనూ కార్మికుల్ని చైతన్యపర్చడంగా చిత్రించారు. కానీ, కార్మికులకు దక్కే జీతాలు మాత్రం అతి తక్కువగా ఉండేవి. దుర్భర పరిస్థితుల్లో వారు జీవించేవారు. మరో వైపు మేనేజర్ల, అధికార్ల జీతాలు మాత్రం ఎక్కువగా ఉండేవి. అదనపు విలువ అంటే ఏమిటి? పెట్టుబడిదారీ వ్యవస్థలో అదేమయ్యేది, ప్రస్తుత వ్యవస్థలో అదెలాంటి రూపం తీసుకుంది అనే విషయాల పట్ల కనీస అవగాహన కూడా అక్కడ లేదు. శారీరక, మేధో శ్రమల మధ్య వైరుధ్యాలను ఎట్లా తగ్గించాలి అనే దానిపట్ల చైతన్యం కనీస స్థాయిలో కూడా లేదు. స్వచ్ఛందంగా, ఉత్సాహంగా, బాధ్యతతో జరగాల్సిన సోషలిస్టు ఉత్పత్తి క్రమం బెదిరింపులు, బలవంతాలు, ఆదేశాలు, శిక్షలతో సాగింది. సమానత్వం అనే లక్ష్యం వైపు వ్యవస్థ నడవలేదు. ఫ్యాక్టరీల్లో జీతాల నిష్పత్తి 1:14గా ఉండేది. మరోవైపు సమాజంలో కూడా జీతాల అంతరాలు పెరిగాయి. ఈ అంతరం 1:25గా ఉండేది.

విప్లవానికి పూర్వం పెట్టుబడిదార్లు, భూస్వాములు, రాచ కుటుంబం దోపిడీ వర్గంగా ఉన్నారు. విప్లవానంతరం అధికార్లు, పార్టీ నాయకులూ కొత్త దోపిడీ వర్గాలుగా రూపాంతరం చెందినట్టు నిదర్శనాలున్నాయి. పాత వర్గాల స్థానంలో కొత్త వర్గాలొచ్చాయి తప్ప వర్గాలు రద్దయ్యే క్రమంలో వ్యవస్థ నడవలేదు. ఎంతసేపూ "ఉత్పత్తులు పెరగాలి; "ఉత్పత్తి శక్తులు" పెరగాలి. అప్పుడు దానంతటదే సోషలిజం వచ్చేస్తుందనే నాన్ మార్క్సిజాన్ని బోధించారు. శారీరక శ్రామికుల మేధో నైపుణ్యాలు పెంచకపోగా, వారి శ్రమ ఫలితాన్ని వారికి దక్కనీయలేదు. కార్మిక వర్గ నియంతృత్వం అంటే కార్మికులపైనే నియంతృత్వం అనే లాగా పీడించారు.

ఇక వ్యవసాయ సమిష్టీకరణ పేరుతో జరిగిన బీభత్సం అంతా ఇంతా కాదు. భూస్వాముల భూములను జాతీయం చేయడం సోషలిస్టు చర్యే! కానీ, మధ్యతరగతి రైతులనూ, పేదరైతులనూ భయభ్రాంతులకు గురిచేశారు. ఈ వ్యవసాయ సమిష్టీకరణను వ్యతిరేకించేవారిని ప్రవాస శిక్షలకూ మరణశిక్షలకూ గురిచేశారు. కార్మికవర్గ నియంతృత్వం అంటే ఇట్లాంటి అణిచివేతలే అని భావించేలా చేశారు. ఎంతో ఓపికతో, దీర్ఘకాలిక ప్రణాళికలతో ప్రజాస్వామ్య బద్ధంగా సాగాల్సిన వ్యవసాయ సమిష్టీకరణను ఆదేశాలతో, అణిచివేతలతో బలవంతంగా సాగించారు. చిన్న రైతుల్నీ, కూలీలనూ కూడగట్టి వారిని వర్గ పోరాటాలలోకి నడిపించాల్సిన కనీస కర్తవ్యాన్ని కూడా పార్టీ చేపట్టలేదు. వర్గ పోరాటాలకు దిక్సూచిలా పనిచేయాల్సిన పార్టీ ఆ బాధ్యతను పట్టించుకోలేదు.

ఈ పరిణామాలను వ్యతిరేకించేవారిని భూస్వాములుగా చిత్రించి నిర్మూలించారు. రైతుల్ని రైళ్లల్లో కుక్కి సైబీరియాకు పంపేవారు. మార్గమధ్యంలోనే అనేకమంది చనిపోయేవారు. అందుకే వీటికి 'చావు బళ్లు' అని ప్రజలు పేరుపెట్టారు. వీటిని గురించి అన్నా లూయీ స్ట్రాంగ్ రాసిన 'స్టాలిన్ యుగం' పుస్తకం కూడా చిత్రించింది. మార్క్సిజం భూస్వాముల్ని కూడా పనిలోకి దించమంటుంది. నిర్మూలించమనదు. కానీ రష్యాలో అనేక మంది సామాన్య రైతుల్ని పని స్థలంలోనే కాల్చివేసిన సంఘటనలు జరిగాయి. రైతుల్ని సోమరిపోతులుగా, మూర్ఖులుగా చిత్రించారు. ఇది మార్క్సిస్టు వైఖరి కాదు. ఫ్యూడలిస్టు వైఖరి. బానిస యజమానుల వైఖరి.

ఇతర జాతుల పట్ల ఇరుగు పొరుగు దేశాలపట్ల మార్క్సిస్టు వైఖరితో అంటే, సమానత్వ వైఖరితో కాకుండా ఆధిపత్య వైఖరితో వ్యవహరించారు. జార్జియా, ఉక్రెయిన్, అజర్ బైజాన్, బైలో రష్యా వంటి ప్రాంతాలను బలవంతంగా రష్యాలో కలిపేశారు. దీనిని వ్యతిరేకించిన ఆ యా ప్రాంతాల కమ్యూనిస్టు పార్టీలను అణిచివేశారు. జార్జియా కమ్యూనిస్టు నాయకుల్ని సమావేశాలలోనే రష్యా నాయకుడు కొట్టాడు.

రెండో ప్రపంచ యుద్ధం ప్రారంభంలో రష్యా ప్రభుత్వం, జర్మనీ ఇటలీలతో స్నేహం చేసింది. హిట్లర్, ముస్సోలినీలను సమర్థించింది. అక్కడి కమ్యూనిస్టు పార్టీలు వ్యతిరేకిస్తున్నా వినకుండా సమర్థించింది. ఫాసిజం, నాజీయిజంలు పెరగడానికి పరోక్షంగా సహకరించింది. హిట్లర్ ఎప్పటికైనా తనపై దాడి చెయ్యొచ్చనే అంచనాకు రాలేకపోయింది. హఠాత్తుగా హిట్లర్ దాడి చేస్తే సరైన సన్నద్ధత లేని కారణంగా భారీగా నష్టపోయారు. ఈ యుద్ధంలో రష్యాలో సగటున ఇంటికొక మనిషి మరణించాడు. ముందు నుండే జాగ్రత్తగా వ్యవహరిస్తే ఇంతటి భారీ నష్టం జరిగేది కాదన్నది నిపుణుల అంచనా.

1935లో జరిగిన స్పెయిన్ అంతర్యుద్ధం విషయంలో రష్యా నిజాయితీతో కూడిన విశ్వసనీయమైన పాత్రని పోషించలేదు. స్పెయిన్‌లో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన వర్కర్స్ అండ్ రిపబ్లిక్ ప్రభుత్వాన్ని దించేందుకే 1935లో జనరల్ ఫ్రాంకో ఆధ్వర్యాన మిలిటరీ కుట్ర జరిగింది. ప్రపంచవ్యాప్తంగా వేలాదిమంది యువతీ యువకులు ఈ కుట్రకు వ్యతిరేకంగా పోరాడేందుకు స్పెయిన్ వెళ్లి అమరులయ్యారు. ఇటలీ జర్మనీలు ఫ్రాంకోకు మద్దతుగా నిలిచి సహాయం చేశాయి. స్పెయిన్ అంతర్యుద్ధంలో సోవియట్ రష్యా ముందుండి వర్కర్స్ ప్రభుత్వాన్ని రక్షించాలి. కానీ, రష్యా, సహాయం పేరుతో, వ్యాపార దృక్పథంతో వ్యతిరేకించింది. ఎక్కువ బంగారాన్ని గుంజి, నాసి రకం ఆయుధాలను అంటగట్టింది. కొన్ని ఒప్పందాల్లోనైతే అప్పు పత్రాలపై సంతకాలయితే పెట్టించుకుంది కానీ ఆయుధాలు మాత్రం అందించలేదు.

ఈ పరిణామాలనన్నింటిని గమనిస్తే స్టాలిన్ నాయకత్వాన ఉన్న బోల్షివిక్ పార్టీ గానీ, సోవియట్ ప్రభుత్వం గానీ విప్లవ స్వభావంతో, సోషలిస్టు స్ఫూర్తితో కృషి చేయలేదని తేలుతుంది. తన సొంత రైతుల పట్ల, కార్మికుల పట్ల, ఇరుగు పొరుగు జాతుల పట్ల, సోదర కమ్యూనిస్టు పార్టీల పట్ల రష్యా ఎందుకిలా ప్రవర్తించింది? పైకి మాటల్లో సోషలిజం, విప్లవం, వర్గ పోరాటం, కార్మిక వర్గ అంతర్జాతీయత, ప్రజాస్వామ్యం అంటూ మాట్లాడినా ఆచరణలో అందుకు వ్యతిరేకంగా ప్రవర్తించింది. పార్టీలో పట్టు పెంచుకొని ప్రశ్నించే వారిపట్ల స్టాలిన్ కక్షపూరితంగా వ్యవహరించాడు. ప్రశ్నించేవారిని సహించలేదు.

సోషలిజం స్థానే స్టేట్ కాపిటలిజం నిర్మాణం కాసాగింది. పార్టీలో దొంతరల శ్రేణులు (హైరార్కీ) ఏర్పడ్డాయి. తన విధానాలను వ్యతిరేకించే వారిని తప్పుడు ఆరోపణలతో, తప్పుడు విచారణలతో నిర్మూలించాడు. ట్రాట్స్కీ, బుఖారిన్, కామినోవ్, రైకోవ్, టామ్‌స్కీ వంటి నాయకులు చంపబడ్డారు. సెంట్రల్ కమిటీ మెంబర్లు 134 మందిలో 98 మంది అంటే 70 శాతం మంది చంపబడ్డారు. ఇంతటి దారుణం ప్రపంచ చరిత్రలో మరెక్కడా జరిగుండదు. మొత్తం తన మద్దతుదారుల్తో పై నుంచి క్రిందికి పార్టీని స్టాలిన్ నింపేశాడు. కమ్యూనిస్టు పార్టీ స్టాలినిస్టు పార్టీగా మారిపోయింది. ఆర్థిక రంగంలో సోషలిజం కాకుండా స్టేట్ కాపిటలిజం నిర్మించబడింది. మార్క్సిజం బదులుగా స్టాలినిజం అమలైంది. స్టేట్ కాపిటలిజం, పార్టీ కాపిటలిజంగా, అది జనరల్ సెక్రటరీ కాపిటలిజంగా దిగజారిపోయింది.

స్టాలిన్ కొన్ని తప్పుడు సూత్రీకరణలు కూడా చేశాడు. 1930ల నాటికే రష్యాలో వర్గాలు రద్దయ్యాయని, సోషలిస్టు ఆస్తిని దొంగల నుంచి రక్షించేందుకే రాజ్యం ఉందని సూత్రీకరించాడు. మార్క్సిజం గురించి

'రాజ్యం-విప్లవం' : అక్టోబరు విప్లవ నేపథ్యం

రష్యా ప్రజలను విప్లవ వ్యతిరేక శక్తుల ప్రభావం నుండి విప్లవం వైపు మళ్లించడంలో లెనిన్ చేసిన కృషిని వివరిస్తున్నారు

కొండూరి వీరయ్య

బోల్షివిక్ విప్లవాన్ని ఒక ఘటనగా చూస్తే పెట్రోగ్రాడ్‌లో సైనికులు తిరుగుబాటు చేసి జార్ రాజ ప్రాసాదం వింటర్ పాలెస్‌ను ఆక్రమించుకోవటంతో రాజ్యాధికారం తాత్కాలిక ప్రభుత్వం చేతుల నుండి కార్మికవర్గం చేతుల్లోకి బదిలీ అవడంగా కనిపిస్తుంది. కానీ అలా బదిలీ అయిన రాజ్యాధికారాన్ని కొద్దిమందిగా ఉన్న కార్మికవర్గం ఎలా కాపాడుకోగలిగింది? లక్ష సభ్యత్వానికి పరిమితమైన బోల్షివిక్ పార్టీ విప్లవాన్ని ఎలా నడిపించింది? శక్తివంతమైన జార్ రాచరికపు రాజ్యాంగ యంత్రం పేకమేడల్లా ఎలా కూలిపోయింది? పెట్రోగ్రాడ్ సైనిక తిరుగుబాటుకు ముందు జరిగిన పరిణామాలేమిటి? అక్టోబరు విప్లవోద్యమంలో వాటి పాత్ర, ప్రాధాన్యత ఏమిటి అన్న ప్రశ్నలకు సమాధానం చెప్పే ప్రయత్నమే ఈ వ్యాసం.

బూర్జువా రాజ్యాంగ యంత్రం స్థానంలో కార్మికవర్గ రాజ్యాంగ యంత్రం రాజ్యాధికారం చేపట్టడం గురించి మార్క్స్ 1847లో రాసిన తత్వశాస్త్ర దారిద్ర్యం అన్న గ్రంథంలో తొలిసారిగా తన అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తాడు. ఈ గ్రంథంలో "వర్గ వైషమ్యాలు, వర్గ దోపిడీకి సాధనం కాని ఒక సంస్థ ఏదో ఒక పద్ధతిలో బూర్జువా రాజ్యాంగ యంత్రం స్థానంలో రాజ్యాధికారానికి వస్తుంది" అని సూత్రీకరిస్తాడు. సంవత్సరం తర్వాత 1848లో విడుదల చేసిన కమ్యూనిస్టు ప్రణాళికలో ఈ అంశంపై మరింత లోతుగా వ్యాఖ్యానిస్తూ ప్రజాస్వామిక వ్యవస్థలో కార్మికవర్గం విజయం సాధించి అధికారానికి రావటానికి హింసాత్మక పద్ధతుల్లోనైనా బూర్జువా వర్గాన్ని గద్దె దించక తప్పదని ప్రతిపాదిస్తాడు. పాలకవర్గాలను గద్దె దించటానికి ప్రజాసామాన్యం విప్లవోద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించాలని స్పష్టం చేస్తాడు.

1848-51 మధ్యకాలంలో బ్రిటన్, జర్మనీ, ఫ్రాన్స్‌లలో జరిగిన తిరుగుబాట్లు, ఆందోళనలు, ఉద్యమాలు సంఘటిత కార్మికవర్గం అధికారానికి రావటానికి జరిగిన చైతన్యయుత ప్రయత్నాలు. ఫ్రాన్స్

ఓనమాలు తెలియని వ్యక్తే ఇట్లాంటి తప్పుడు సూత్రీకరణలు చేస్తాడు. ఇట్లాంటి నాన్ మార్క్సిస్టు 30 సంవత్సరాలపాటు రష్యన్ కమ్యూనిస్టు పార్టీకి నాయకత్వం వహించాడంటే ఆశ్చర్యంతోపాటు, ఆందోళన, కోపం, కలుగుతాయి. ఇట్లాంటి వ్యక్తిని ఇంకా మార్క్సిస్టు మహోపాధ్యాయుడని నెత్తి మీద పెట్టుకోవడం పెద్ద తప్పు. లెనిన్ కాలాన్ని తప్పిస్తే మిగిలిన 70 సంవత్సరాల కాలంలో వర్గ విభేదాలను, దోపిడీ ఉత్పత్తి సంబంధాలను, మార్చాలనే ప్రయత్నాలు జరగలేదు.

ఈ మొత్తం పరిణామాల ఫలితంగా ప్రజలు భయాందోళనలతో, చురుకుదనం కోల్పోయారు. ప్రజలు ప్రేక్షక పాత్రకు పరిమితమయ్యారు. కమ్యూనిస్టు పార్టీ సామాజిక అభివృద్ధికి మార్గదర్శిగా వ్యవహరించాల్సింది పోయి సమాజానికి గుదిబండగా తయారయింది.

స్టాలిన్ గురించి గతంలో అనేక విమర్శలొచ్చాయి. కానీ అవన్నీ అతని ఫ్యూడల్, నిరంకుశ వైఖరులకు సంబంధించినవే! కానీ బెత్లహామ్ పరిశీలనలు దీనికే పరిమితమైనవి కావు. వ్యవసాయ, పారిశ్రామిక రంగాల్లో వచ్చిన మార్పుల గురించి, విదేశీ వ్యవహారాల్లో రష్యా వైఖరి గురించి బెతల్‌హామ్ చర్చించాడు. బెతల్‌హామ్‌కు ప్రపంచవ్యాప్తంగా కమ్యూనిస్టు మేధావి వర్గంలో మంచి విశ్వసనీయత ఉంది. అందుచేత ఇతని పరిశీలనలను, నిర్ధారణలను అంత సులభంగా తోసిపుచ్చలేం.

ఈ పుస్తకానికి రాసిన చివరి మాటలో పరిచయకర్త రంగనాయకమ్మ ఇలా వ్యాఖ్యానించారు. "బెతల్‌హామ్‌ను అంగీకరించని వాళ్లు సోవియట్ చరిత్రపై స్వంత కృషి చేయాలి. సరైన ఆధారాలు చూపిస్తూ నిజా నిజాల్ని వివరించాలి. స్టాలిన్ పాలనలో జరిగిందంతా మార్క్సిస్టు పంథాయే అని చూపగల్గితే అంతకన్నా సంతోషించే వార్త ఉండదు."

బెతల్‌హామ్ పుస్తకాన్ని ఈ దృక్కోణంలో నుంచే చూడాలి. ఇక్కడ బెతల్‌హామా? స్టాలినా? రంగనాయకమ్మా? అనే వ్యక్తుల చర్చ ముఖ్యం కాదు. 1917-1991ల మధ్య రష్యాలో ఏం జరిగింది? అక్టోబర్ విప్లవం ఎందుకు నిలువలేదు? అనే అంశాలకు సమాధానాలు కనుకొనడమే ముఖ్యం. తన పరిశోధనల సారాంశంగా బెతల్‌హామ్ కొన్ని నిర్ధారణలు చేశాడు. రష్యాలో సోషలిజం కాకుండా, స్టేట్ కాపిటలిజాన్ని నిర్మించ ప్రయత్నించారని, అది క్రమంగా పార్టీ కాపిటలిజంగా, అట్నుంచి జనరల్ సెక్రటరీ కాపిటలిజంగా మారింది అనేది బెతల్‌హామ్ నిర్ధారణ. దీనికే ఇతను స్టాలినిజం అని పేరు పెట్టాడు. రష్యాలో పాలకవర్గాలు నశించ లేదనీ; భూస్వామ్య, పెట్టుబడిదారీ వర్గాల స్థానంలో పార్టీ నాయకులూ, ప్రభుత్వ అధికార్లూ అనే కొత్త రకం పాలక వర్గాలు తయారయ్యాయనీ; ఈ వర్గాలు కార్మికుల్నీ, రైతుల్నీ దోచుకున్నాయనీ, అణిచివేశాయనీ బెతల్‌హామ్ మరో నిర్ధారణ చేశాడు. అందుకే అక్టోబర్ విప్లవం కూలిపోయిందని ఇంకో నిర్ధారణ చేశాడు. ఈ అంశాలపైనే చర్చ జరగాలి. అందుకే అక్టోబర్ విప్లవం కూలిపోయిందా లేక మరేదయినా కారణాలున్నాయా? అనే అంశం గూర్చి చర్చ జరగాలి.

ఇప్పటిదాకా కమ్యూనిస్టు పార్టీలన్నీ ఈ విషయాన్ని గూర్చి (విప్లవ పతనం) మౌనంగానే ఉన్నాయి. బెతల్‌హామ్ పుస్తకం ఆధారంగా రంగనాయకమ్మ ఈ చర్చను ప్రారంభించారు. ఈ చర్చ ముందుకు నడవాలి. భావాల మధ్య ఘర్షణ నుంచే సరైన విషయాలు బయట పడగలవు. మనమేమీ ఫాసిస్టులం కాదు, విభిన్న ఆలోచనలకు అడ్డు పడడానికి.

(రచయిత సామాజిక కార్యకర్త) వీ

రాజు లూయిస్ ఫిలిప్పె సింహాసనం వదిలి పారిపోతాడు. ఇంగ్లాండ్‌లో కార్మికులు చార్టిస్టు ఉద్యమానికి శ్రీకారం చుడతారు. ప్రష్యాలో సైతం నాల్గవ ఫ్రెడరిక్ విలియమ్స్ చట్టసభలను ప్రజా ప్రాతినిధ్య సభలుగా మార్చేందుకు అంగీకరిస్తాడు. ఈ ఉద్యమాల్లో మార్క్స్, ఏంగెల్స్‌లు ప్రత్యక్షంగా పాల్గొన్నారు. ఇటువంటి తిరుగుబాట్లను ఎదుర్కోవటానికి వీలుగా చిన్న చిన్న రాయితీలు, తాయిలాలతో పాటు అవసరమైన చోట్ల అణచివేత ద్వారానైనా బూర్జువా రాజ్యాంగ యంత్రం తన అధికారాన్ని సువ్యవస్థీకరించుకునే లోతైన శక్తి సామర్థ్యాలు కలిగి ఉందన్న అంచనాకు వస్తారు. ఫ్రెంచి విప్లవం విఫలమవటానికి గల కారణాలు మథించే క్రమంలో వచ్చిన గ్రంథమే లూయి బోనపార్టె 18వ బ్రూమెయిర్. ఈ గ్రంథంలో బూర్జువా రాజ్యాంగ యంత్రం తన ఉనికిని, ఆధిపత్యాన్ని పౌర సమాజంలో శాఖోపశాఖలకు విస్తరిస్తున్న తీరును మార్క్స్ ప్రస్తావించాడు. అప్పటి వరకు జరిగిన తిరుగుబాట్ల వలన రాజ్యాంగ యంత్రం ధ్వంసం కాలేదనీ, రాజ్యాంగ యంత్రపు దోపిడీ స్వభావాన్ని మరింత పటిష్టపర్చుకోవటానికి బూర్జువా వర్గం ఆయా విప్లవాలు, తిరుగుబాట్ల నుండి గుణపాఠాలు నేర్చుకున్నదని వ్యాఖ్యానిస్తాడు.

ఈ అనుభవాల నేపథ్యంలో లెనిన్ అక్టోబరు విప్లవం సందర్భంగా రాజ్యాంగ యంత్రాన్ని కూలదోయటంతో పాటు ప్రత్యామ్నాయ రాజ్యాంగయంత్రాన్ని ప్రతిష్టించడం గురించి సాగించిన మేధోమథనం ఫలితమే రాజ్యము – విప్లవం గ్రంథం. రష్యా విప్లవానికి అడుగడుగునా మార్గదర్శనం చేసిన లెనిన్ రాజ్యాంగ యంత్రం విషయంలోనూ అదే తరహా మార్గదర్శనం చేశాడు. యావత్తు రష్యా విప్లవ కోలాహలంలో మునిగి ఉంటే లెనిన్ మాత్రం బూర్జువా రాజ్యాంగ యంత్రాంగం స్థానంలో కార్మిక కర్షక రాజ్యాంగ యంత్రాన్ని సుస్థాపితం చేసేందుకు అవసరమైన రాజ్యం – విప్లవం : రాజ్యాంగ యంత్రం గురించిన మార్క్సిస్టు సిద్ధాంతం రచనలో తలమునకలౌతాడు. 1916లో విప్లవానంతర రష్యాలో ఉండాల్సిన రాజ్యాంగ యంత్రం గురించి బుఖారిన్‌తో జరిగిన చర్చలు ఈ రచనకు తక్షణ నేపథ్యం. మార్క్స్ అవగాహనను మక్కికి మక్కి అర్థం చేసుకున్న బుఖారిన్ విప్లవానంతరం రాజ్యాంగ యంత్రం అంతర్ధానమవ్వాలని ప్రతిపాదిస్తాడు. లెనిన్ దీనికి భిన్నంగా దోపిడీదారులను నియంత్రించి అదుపులో ఉంచటానికి రాజ్యాంగయంత్రాన్ని కొనసాగించాలని ప్రతిపాదిస్తాడు. అయితే ఉన్న రాజ్యాంగ యంత్రాన్ని యథాతథంగా ఉపయోగించుకోవటమా? ప్రత్యామ్నాయ రాజ్యాంగయంత్రాన్ని నిర్మించుకోవటమా అన్న ప్రశ్నకు విప్లవ నేపథ్యమే సోవియట్ల రూపంలో సమాధానమిచ్చింది.

1917 జూలైలో సెంట్ పీటర్స్‌బర్గ్ నావికాదళం తిరుగుబాటు నేపథ్యంలో తాత్కాలిక ప్రభుత్వం బోల్షివిక్కులను నిర్బంధిస్తుంది. మిగిలిన కొందరు అజ్ఞాతంలోకి వెళ్లారు. విప్లవాన్ని పాలకవర్గాలు అడ్డుకునే క్రమంలో పాలకవర్గం చేతుల్లో తనకు ఏమన్నా జరిగితే రాజ్యాంగ యంత్రం గురించి తాను రూపొందించిన నోట్సును మార్క్సిజం – రాజ్యాంగ యంత్రం అన్న శీర్షికన ప్రచురించాలని లెనిన్ తన దీర్ఘకాల మిత్రుడు కామినీవ్‌ను కోరాడు. విప్లవోద్యమం విజయవంతమయ్యాక మాత్రమే లెనిన్ తన ఈ రచనను ప్రచురించగలుగుతాడు. కార్మికవర్గం విప్లవం సాధించి సంపూర్ణాధిపత్యంతో అధికారానికి వస్తే యావత్తు సమాజాన్ని పునఃనిర్మిస్తుందని లెనిన్ ఈ గ్రంథంలో విశ్వాసం వ్యక్తం చేస్తాడు. రాజ్యాంగయంత్రానికి సంబంధించిన సమకాలీన విప్లవ రష్యా ఎదుర్కొంటున్న నిర్దిష్ట తక్షణ సమస్యలను లెనిన్ ఈ గ్రంథంలో లోతుగా చర్చిస్తాడు. బూర్జువా రాజ్యాంగ యంత్రం, సోషలిస్టు రాజ్యాంగ యంత్రం గురించిన మౌలిక అవగాహన కల్పించటంలో ఈ గ్రంథం యావత్తు ప్రపంచ విప్లవకారులకు కరదీపికగా ఉంది.

మొదటి ప్రపంచ యుద్ధం ప్రారంభం వరకు బూర్జువావర్గ రాజ్యాంగ యంత్రం – కార్మికవర్గ రాజ్యాంగ యంత్రం గురించి లెనిన్ అంత లోతుగా పరిశీలించలేదు. కానీ అప్పటికే ఫ్రాన్స్, అమెరికా, బ్రిటన్‌లలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యం ముసుగులో బూర్జువా రాజ్యాంగ యంత్రం వేళ్లూనుకుని ఉంది. ఈ నేపథ్యంలో కార్మికవర్గ విప్లవం అనంతరం ఏర్పడే ప్రభుత్వం తీరు తెన్నులు, విధి విధానాలు గురించి మొదటి ప్రపంచ యుద్ధ కాలంలో అధ్యయనం ఆరంభించాడు లెనిన్. అప్పటి వరకు రెండో కమ్యూనిస్టు ఇంటర్నేషనల్‌లో భాగస్వాములైన యూరోపియన్ దేశాల కమ్యూనిస్టు పార్టీలు బూర్జువా వ్యవస్థల నుండి సోషలిస్టు వ్యవస్థకు శాంతియుత పరివర్తన జరుగుతుందని ప్రతిపాదిస్తాయి. దీంతో విభేదించిన లెనిన్ సాయుధ పోరాటం మాత్రమే ఈ పరివర్తన సాధించగలదని వాదిస్తూ వచ్చాడు.

కార్మికవర్గ పార్టీలు పార్లమెంటరీ మార్గంలో అధికారానికి వచ్చినంత మాత్రాన బూర్జువా రాజ్యాంగ యంత్రం ప్రజాస్వామిక విలువలను అంగీకరించి అధికారం వదులుకోవటానికి సిద్ధంకాబోదని లెనిన్ వాదిస్తూ వచ్చాడు. బూర్జువా రాజ్యాంగ యంత్రం కేవలం అధికారంలో కనిపించే రాజకీయ పార్టీల రూపానికో, దాన్ని నడిపించే అధికార యంత్రాంగానికో పరిమితం కాదని, తనను తాను కాపాడుకోవటానికి అవసరమైన వ్యవస్థాగత, సంస్థాగత ఏర్పాట్లతో సిద్ధంగా ఉంటుందన్నది లెనిన్ వాదన. ప్రత్యామ్నాయ కార్మికవర్గ రాజ్యాంగ యంత్రం గురించి అప్పటికి లెనిన్‌కు నిర్దిష్ట అభిప్రాయాలు లేకపోవటాన్ని విమర్శించిన తొలి బోల్షివిక్ నికొలాయ్ బుఖారిన్. 1916 జూలైలో బుఖారిన్ సామ్రాజ్యవాద రాజ్యాంగ యంత్రం గురించిన సిద్ధాంతం అన్న కరపత్రంలో "సమకాలీన రాజ్యాంగయంత్రాన్ని యథాతథంగా సమర్థించటం అంటే సైనిక ప్రభుత్వాన్ని సమర్థించటమే. తక్షణ రష్యా నేపథ్యంలో విప్లవకారుల ముందున్న కర్తవ్యం ఉత్పత్తి శక్తులను అభివృద్ధి చేయటం కాదు. దోపిడీ పాలకవర్గాలను కూకటి వేళ్లతో సహా పెకలించటమే విప్లవకారుల కర్తవ్యంగా ఉండాలి." అని వాదించాడు. అంతేకాదు. "పురోగమిస్తున్న విప్లవోద్యమం బూర్జువా రాజ్యాంగయంత్రాన్ని ధ్వంసం చేయటంతో పాటు రాజ్యాంగయంత్రానికి సంబంధించిన భౌతిక నిర్మాణాలను స్వాధీనం చేసుకుని తాత్కాలిక రాజ్యాంగయంత్రాన్ని ఏర్పాటు చేసుకోవాలి" అని కూడా ప్రతిపాదిస్తాడు.

1916 డిశంబరులో రాజ్యాంగ యంత్రం గురించి ప్రారంభించిన అధ్యయనంలో బుఖారిన్ అవగాహనకు మరింత పదును పెట్టాడు లెనిన్. అందువల్లనే డేవిడ్ మెకల్లాన్ వంటి 21వ శతాబ్దపు రాజనీతి శాస్త్రజ్ఞులు లెనిన్ గ్రంథం రాజ్యం – విప్లవంను రాజనీతి శాస్త్రానికి లెనిన్ అందించిన అత్యుత్తమ గ్రంథంగా వ్యాఖ్యానించాడు. డిశంబరు 1916లో రాసిన ఒక వ్యాసంలో లెనిన్ "కార్మికవర్గ విముక్తి కోసం ప్రస్తుతం ఉన్న రాజ్యాంగ యంత్రాంగాన్ని ఉపయోగించుకోవాలని సోషలిస్టులు ప్రతిపాదిస్తున్నారు. పెట్టుబడిదారీ రాజ్యాంగ యంత్రం నుండి సోషలిస్టు రాజ్యాంగ యంత్రంగా పరివర్తన సాధించేందుకు కూడా దీన్ని సాధనంగా ఉపయోగించాలన్న అభిప్రాయం కూడా వ్యక్తమవుతోంది. మరోవైపున కామ్రేడ్ నోటా బెనె (బుఖారిన్ కలం పేరు) మొత్తం రాజ్యాంగ యంత్రాన్ని పేల్చివేయాలని ప్రతిపాదిస్తున్నాడు..." అంటూ విమర్శిస్తాడు. విప్లవ

సాధన సమయానికి ఉనికిలో ఉన్న రాజ్యాంగయంత్రాన్ని స్వాధీనం చేసుకుని దోపిడీదారులపై ఎక్కుపెట్టాలన్న సూత్రాన్ని లెనిన్ తన రాజ్యం– విప్లవంలో ప్రతిపాదిస్తాడు.

బుఖారిన్‌తో ఈ అంశంపై ఉన్న సైద్ధాంతిక విబేధాన్ని తేల్చుకోవటానికి రాజ్యాంగ యంత్రంపై మార్క్సిస్టు అవగాహనను అభివృద్ధి చేసే క్రమంలో సాగించిన పరిశోధన మొత్తాన్నీ ఒక ప్రత్యేక నోట్స్‌లో రాసుకుంటాడు. 1917 తొలినాళ్లల్లో జ్యూరిచ్‌లో లెనిన్ ఈ అంశంపై తన పరిశోధన పూర్తి చేసుకుంటాడు. ఈ పరిశోధనలో భాగంగా 1905 విప్లవం నేపథ్యంలో ఆవిర్భవించిన సోవియట్ల వ్యవస్థను ప్రత్యామ్నాయ కార్మికవర్గ రాజ్యాంగయంత్రపు మౌలిక నిర్మాణాలుగా లెనిన్ పరిగణిస్తాడు. తద్వారా అణచివేతకు సాధనమైన రాజ్యాంగయంత్రాన్ని ధ్వంసం చేయాలన్న మార్క్స్, ఏంగెల్స్ నిర్ధారణలను లెనిన్ స్వీకరిస్తూనే సోవియట్లను ప్రత్యామ్నాయ రాజ్యాంగ యంత్రంగా మల్చుకోవాలని ప్రతిపాదిస్తాడు. రాజ్యము– విప్లవం రచనలో తన నిర్ధారణలకు బుఖారిన్ అందించిన తోడ్పాటును లెనిన్ అంగీకరించక పోయినప్పటికీ రాజ్యం–విప్లవం విషయంలో బుఖారిన్‌తో తనకున్న భిన్నాభిప్రాయాలు సమసిపోయాయని లెనిన్ తన భార్య క్రుపస్కయా ద్వారా బుఖారిన్‌కు 1917 మేలో కబురు పెడతాడు.

జర్మన్ సోషల్ డెమొక్రటిక్ పార్టీ నాయకుడు కార్ల్ కాట్స్కీ రెండో కమ్యూనిస్టు ఇంటర్నేషనల్‌లో తిరుగులేని నాయకుడుగా చలామణీ అవుతున్న రోజులవి. రాజ్యాంగ యంత్రం గురించి మార్క్స్ అవగాహనను కాట్స్కీ వక్రీకరించాడన్నది లెనిన్ విమర్శ. కాట్స్కీ వైఖరి కారణంగానే మొదటి ప్రపంచ యుద్ధాన్ని వ్యతిరేకించటంలో యూరోపియన్ కమ్యూనిస్టు పార్టీలు జాతీయ దురభిమానం దశను అధిగమించి కార్మికవర్గ దృక్పథాన్ని ప్రదర్శించలేకపోయాయన్నది లెనిన్ ఆరోపణ. 1848లో జర్మనీలో చోటు చేసుకున్న విఫల విప్లవానికి నాయకత్వం వహించినందుకు మార్క్స్, ఏంగెల్స్‌లను జర్మన్ ప్రభుత్వం దేశం నుండి బహిష్కరిస్తుంది. దాంతో జర్మనీలో లాసాల్ నాయకత్వంలో జర్మన్ సోషల్ డెమొక్రటిక్ పార్టీపేరుతో కమ్యూనిస్టులను ఏకం చేసే పనికి మార్క్స్ ఏంగెల్స్‌లు ఇంగ్లాండ్ నుండే మార్గదర్శనం చేస్తూ వచ్చారు.

మార్క్స్, ఏంగెల్స్‌ల మరణం తర్వాత ఎడ్వర్డ్ బెర్న్‌స్టీన్ మార్క్సిస్టు సిద్ధాంతానికి కాలం చెల్లిందని, ప్రత్యేకించి వర్గ పోరాటానికి కాలం చెల్లిందనీ, పెట్టుబడిదారీ వ్యవస్థను శాంతియుత పరివర్తన దిశగా నడిపించటమే జర్మన్ సోషల్ డెమొక్రటిక్ పార్టీ లక్ష్యంగా ఉండాలని పిలుపునివ్వటం ద్వారా సంపూర్ణ రివిజనిజానికి తెరతీస్తాడు. దాన్నే పరిణామాత్మక సోషలిజం అని బెర్న్‌స్టీన్ సూత్రీకరిస్తాడు. దాని కొనసాగింపే ది రోడ్ టు పవర్ అన్న రచనలో కాట్స్కీ ముందుకు తెచ్చిన రాజకీయ దృక్పథం. ఈ గ్రంథంలో కాట్స్కీ రివిజనిస్టు ప్రతిపాదనలు ఎంత పతాక స్థాయికి చేరాయంటే చివరకు జర్మన్ సోషలిస్టు డెమొక్రటిక్ పార్టీ ఆ పుస్తకాన్ని ప్రచురించటానికి సైతం తిరస్కరించింది. రెండో ఇంటర్నేషనల్‌ను మార్క్సిస్టు పంథా నుండి రివిజనిస్టు పంథా వైపు నడిపించటంలో బెర్న్‌స్టీన్, కాట్స్కీలు కీలక పాత్ర పోషించారు.

రోడ్ టు పవర్ గ్రంథంలో కాట్స్కీ సోషల్ డెమొక్రటిక్ పార్టీ జర్మన్ పార్లమెంట్‌లోనూ రాష్ట్ర ప్రభుత్వాల్లోనూ పార్టీ ప్రాతినిధ్యం పెంపొందించుకోవాలని పిలుపునిస్తాడు. మార్క్స్, ఏంగెల్స్‌లకు అత్యంత సన్నిహిత శిష్యుడుగా గుర్తింపు పొందిన కాట్స్కీ మొదటి ప్రపంచ యుద్ధకాలం నాటికి రివిజనిస్టుగా మారతాడు. వర్గపోరాటానికి బదులు శాంతియుతపరివర్తన ద్వారా బూర్జువా వ్యవస్థను మార్చవచ్చుని ప్రతిపాదిస్తాడు. రష్యాలో పలువురు విప్లవకారులు జర్మన్ రచనల ద్వారానే మార్క్సిజానికి పరిచయం కావటం, కాట్స్కీని ప్రామాణిక మార్క్సిస్టుగా పరిగణిస్తున్న ఆ సమయంలో రష్యా విప్లవోద్యమంపై రివిజనిజం ప్రభావం విస్తరించకుండా చూడటం కూడా పార్టీ నిర్మాణ కర్తవ్యాల్లో భాగంగా మారింది. కాట్స్కీ రివిజనిస్టు ప్రభావం నుండి మార్క్స్, ఏంగెల్స్‌ల చారిత్రక భౌతికవాద సిద్ధాంతాన్ని, విప్లవ కమ్యూనిజం సైద్ధాంతిక పునాదులను పరిరక్షించే భారం లెనిన్ మీద పడింది. ఈ క్రమంలోనే రాజ్యం – విప్లవం గ్రంథంలో ఇదే అవగాహనను మరింత క్రోడీకరిస్తాడు లెనిన్. కాట్స్కీ ప్రతిపాదించిన పరిణామాత్మక సోషలిజం సాధన – రాజ్యాంగ యంత్రాన్ని కూలదోయటం ద్వారా కార్మికవర్గం అధికారాన్ని కైవశం చేసుకోవటానికి బదులు బూర్జువా రాజ్యాంగ యంత్రాన్ని పరివర్తన చేసుకుంటూ కార్మికవర్గ రాజ్యాంగ యంత్రంగా మార్చుకోవటం – మార్క్స్ సూత్రీకరణలు, నిర్ధారణలకు భిన్నమైనదే కాక వ్యతిరేకమైనది అని లెనిన్ అంచనాకు వస్తాడు.

రాజ్యం– విప్లవం కోసం సాగించిన అధ్యయనంలో బూర్జువా రాజ్యాంగ యంత్రాన్ని కూలదోసి కార్మికవర్గం అధికారం హస్తగతం చేసుకున్న తర్వాత రాజ్యాంగయంత్రపు స్వభావం, పరిపాలన తీరు తెన్నుల గురించిన ప్రశ్నకు లెనిన్ సమాధానం మార్క్స్ రచనల్లోనే వెతికాడు. మార్క్స్ ప్రతిపాదించిన కార్మికవర్గ నియంతృత్వం దీనికి సమాధానంగా భావించాడు లెనిన్. పెట్టుబడిదారీ వ్యవస్థ సరుకుల ఉత్పత్తితో మొదలై సంక్షోభం వరకు పయనించిన తీరును విశ్లేషించి వ్యాఖ్యానించినంత లోతుగా కార్మికవర్గ నియంతృత్వం రూపు రేఖల గురించి మార్క్స్ వ్యాఖ్యానించలేదు. దాంతో ఈ భావనకు విషయ పుష్టి కలిగించాల్సిన బాధ్యత లెనిన్ వంతైంది. ఈ కర్తవ్యాన్ని ముందుకు తీసుకెళ్లే క్రమంలో మార్క్స్ ముందుకు తెచ్చిన మూడు నిర్ధారణలే ప్రామాణికంగా తీసుకుంటాడు లెనిన్. మొదటిది, కార్మికవర్గ విప్లవం ద్వారా వర్గ సహిత పెట్టుబడిదారీ సమాజాన్ని వర్గ రహిత సమాజంగా మార్చటం, రెండోది, కార్మికవర్గ విప్లవం అంటే బూర్జువా రాజ్యాంగయంత్రాన్ని ధ్వంసం చేయటం, మూడోది, ధ్వంసం చేసిన బూర్జువా రాజ్యాంగ యంత్రం స్థానంలో కార్మికవర్గ నియంతృత్వం తనదైన రాజ్యాంగయంత్రాన్ని సృష్టించుకోవటం. ఈ మూడు కర్తవ్యాలు ఒకదానికొకటి సంబంధం కలిగి ఉండటమే కాదు. ఈ మూడు అంశాల్లోనూ అనివార్యంగా విజయం సాధిస్తేనే విప్లవం చివరి గమ్యస్థానం వరకు చేరగలుగుతుంది.

రాజ్యాంగ యంత్రం గురించి తన పరిశోధన ద్వారా నిర్దిష్ట అవగాహనకు, నిర్ధారణలకు వచ్చిన లెనిన్ ఆయా అవగాహనలు, నిర్ధారణలను అక్టోబర్ విప్లవం నేపథ్యంలో ప్రయోగాత్మకంగా అమలు చేస్తాడు. 1917 ఫిబ్రవరిలో తాత్కాలిక ప్రభుత్వం రాజ్యాంగ యంత్రం నిర్వహణ భారాన్ని నెత్తికెత్తుకున్నంత మాత్రాన రష్యా సామ్రాజ్యవాద యుద్ధం నుండి విముక్తి కాబోదన్నది లెనిన్ అవగాహన. అందువల్లనే కాట్స్కీ ప్రతిపాదనకు భిన్నంగా (పరిణామాత్మక సోషలిజం) తాత్కాలిక ప్రభుత్వాన్ని కూడా కూలదోసి కార్మికవర్గ నియంతృత్వాన్ని సాధించే దిశగా విప్లవాన్ని నడిపించాడు. మార్క్సిజం అధ్యయనం చేయదల్చుకున్న ప్రతి ఒక్కరు గమనించాల్సిన, అర్థం చేసుకోవాల్సిన ఒక నిర్దిష్ట పరిణామం రష్యాలో 1917లో జరిగింది. అది సోవియట్ల నిర్మాణం. 1917 మార్చి 7వ తేదీన లెనిన్ ఒక ఉపన్యాసంలో సోవియట్ల రూపంలో

బలహీనమైనదైనా, అనధికారికమైనదైనా ఒక ముఖ్యమైన ప్రత్యామ్నాయ రాజ్యాంగ యంత్రం నిర్మాణమవుతోందన్న విషయాన్ని గుర్తిసాడు. అందువల్లనే తాత్కాలిక ప్రభుత్వానికి, సోవియట్లకు మధ్య జరుగుతున్న పోరాటం పారిస్ కమ్యూన్‌తో సరితూగ గల పోరాటమని లెనిన్ భావించాడు. ఈ రెండు రకాల ప్రభుత్వాలు : గ్రామీణ ప్రాంతం, ఫ్యాక్టరీలు, పట్టణాల్లో సోవియట్లు – జాతీయ స్థాయిలో బూర్జువా ప్రభుత్వం కొనసాగటం తాత్కాలిక పరిణామం. రష్యా విప్లవంలో ఈ ద్వంద్వ ప్రభుత్వాల పాలన ఏడెనిమిది నెల్లపాటు సాగింది. ఈ రకంగా రెండు రకాల పరిపాలన వ్యవస్థలు సమాంతరంగా కొనసాగటం కూడా రాజ్యాంగ యంత్రం స్వరూప స్వభావాలను సరిగ్గా అర్థం చేసుకునేందుకు ప్రజలకు అవకాశం కల్పించింది.

రాజ్యం – విప్లవం గ్రంథంలో లెనిన్ నిర్ధారణలు అమలు చేసే క్రమంలో లెనిన్ విడుదల చేసిన మరో రచన విప్లవం కర్తవ్యాలు. ఈ రచనలో లెనిన్ అన్ని అధికారాలు సోవియట్లకే అని పిలుపునిస్తాడు. అప్పటికే బోల్షివిక్కేతర పార్టీలన్నీ తాత్కాలిక పార్లమెంట్, అది ఏర్పాటు చేయబోయే రాజ్యాంగ పరిషత్ లాంటి నినాదాలకు పరిమితమైన సమయంలో అసలు తాత్కాలిక ప్రభుత్వం, దాన్ని నడిపిస్తున్న పార్లమెంట్ కూడా బూర్జువావర్గపు రాజ్యాంగ యంత్రాలేననీ లెనిన్ సూత్రీకరిస్తాడు. వీటిని కూల్చివేసే క్రమంలో ప్రత్యామ్నాయ రాజ్య వ్యవస్థగా ముందుకొచ్చిన సోవియట్లకు అధికారం అప్పగించాలన్న ఆచరణాత్మక పరిష్కారాన్ని ముందుకు తెచ్చే ప్రయత్నంలో భాగంగానే అన్ని అధికారాలు సోవియట్లకే అన్న నినాదం ముందుకు వచ్చింది. గ్రామీణ ప్రాంతంలో బోల్షివిక్కుల ప్రాబల్యం తక్కువగా ఉన్నా, నాటికి ఉనికిలో ఉన్న సోవియట్లలో మూడోవంతు కంటే తక్కువ మాత్రమే బోల్షివిక్కుల ఆధీనంలో ఉన్నా ఈ నినాదం ద్వారా మొత్తం సోవియట్లను అక్టోబరు తిరుగుబాటు స్థావరాలుగా మార్చగలమన్న దార్శనికత లెనిన్‌కు మాత్రమే సాధ్యం.

సోవియట్లకు అధికారాలు అప్పగించటం అంటే ప్రజాతంత్ర పరిపాలనకు అవరోధంగా ఉన్న దోపిడీ పరిపాలన, దాని నిర్మాణ వ్యవస్థలన్నింటినీ కూలదోయటం. వాటి స్థానంలో ప్రజల ప్రత్యక్ష భాగస్వామ్యంతో నిర్ణయాలు తీసుకునే సోవియట్లకు పూర్తి స్థాయి పరిపాలన బాధ్యతలు అప్పగించటం. తద్వారా శీర్షస్థానం నుండి కూలదోయలేని బూర్జువా రాజ్యాంగ యంత్రాంగానికి పునాదుల్లో గండికొట్టడం. అట్టుడుగు స్థానాల నుండి కూలదోసుకుంటూ రావటం. సామ్రాజ్యవాదపు గొలుసులో అత్యంత బలహీనంగా ఉన్న రష్యాలో విప్లవం సాధించటం సాధ్యమే అన్న సూత్రీకరణ బూర్జువా రాజ్యాంగ యంత్రాన్ని కూలదోసేందుకు లెనిన్ అనుసరించిన వ్యూహానికి కూడా వర్తిస్తుందని చెప్పవచ్చు. గ్రామీణ స్థాయిలో బూర్జువా రాజ్యాంగ యంత్రం బలహీనంగానూ, చిన్నదిగానూ, పరిమిత ప్రభావం కలిగింది గానూ ఉంటుంది కనుక ఆయా స్థానాల్లో దాన్ని కూలదోయటం కార్మిక, కర్షక, సైనిక సోవియట్లకు సులభ సాధ్యమైన పని అని లెనిన్ భావించాడు. అంతేకాదు. అప్పటి బూర్జువా పార్లమెంటరీ ప్రాతినిధ్యం పద్ధతిని అనుసరించి దిగువ నుండి వచ్చే ప్రతినిధులు డ్యూమా సభ్యులను ఎన్నుకోవాలి. వడ్డించే వాడు మనవాడు అయితే అన్న సామెతను గుర్తు తెచ్చుకుంటే ఆ ఎన్నికల్లో ఓటు వేసే వాళ్లే మనవాళ్లైనపుడు డ్యూమాలో సైతం ప్రాతినిధ్యం అనివార్యంగా సోవియట్లకు దక్కుతుంది. ఈ ఆచరణాత్మక కోణాలన్నీ ప్రత్యామ్నాయ రాజ్యాంగ యంత్రాన్ని తెర మీదకు రావటంలో పరిశీలనకే పరిమితం కాకుండా ప్రయోగాత్మకంగా అమలు చేయబడ్డాయి. రష్యా విప్లవ క్రమానికి సంబంధించిన చరిత్ర ఈ విషయాన్ని రూఢీ చేస్తుంది.

సోవియట్లకు తొలుత తాత్కాలిక ప్రభుత్వం, రాజ్యాంగ పరిషత్ ఏర్పాటు విషయంలో దాని హామీల పట్ల విశ్వాసం ఉన్నది. కాబట్టే గ్రామాల్లోని కర్షక సోవియట్లలో సంఖ్యాబలం కలిగిన సోషల్ రివల్యూషనరీ పార్టీ భూ సమస్యను రాజ్యాంగపరిషత్ ద్వారా పరిష్కరించుకోవాలన్న ప్రతిపాదనకు ప్రజా మద్దతు కూడగట్ట గలిగింది. కానీ ఏప్రిల్ 18న రక్షణ మంత్రి మిల్యుకోవ్ ఫ్రాన్స్, బ్రిటన్‌లకు రాసిన రహస్య లేఖ బహిర్గతం కావటంతో తాత్కాలిక ప్రభుత్వం పట్ల ప్రజల్లో అపనమ్మకం పెరిగింది. ఆ లేఖలో జార్ ప్రభుత్వం ఏ ఒప్పందంతో మొదటి ప్రపంచ యుద్ధంలోకి ప్రవేశించిందో ఆ ఒప్పందపు షరతులతో తాత్కాలిక ప్రభుత్వానికి అభ్యంతరం లేదని ప్రకటించింది. దేశవ్యాప్తంగా పెరుగుతున్న యుద్ధ వ్యతిరేక ఆందోళనలు, సైనికులను వెనక్కు పిలవాలన్న డిమాండ్‌కు పెరుగుతున్న ప్రజాదరణ నేపథ్యంలో ప్రభుత్వపు ఈ నిర్ణయం బహిర్గతం కావటం అటు మెన్షివిక్కులతో పాటు సోషల్ రివల్యూషనరీ పార్టీకి కూడా పెద్దఎత్తున సమస్యలు తెచ్చి పెట్టింది.

ఈ నేపథ్యంలోనే మొదటి ప్రపంచ యుద్ధంలో రష్యా కొనసాగాలా వద్దా అన్న అంశంపై జరిగిన చర్చను కూడా పరిశీలించటం రష్యా విప్లవం రూపుదిద్దుకున్న తీరుతెన్నులకు సంబంధించిన మరింత స్పష్టమైన అవగాహనకు తోడ్పడుతుంది. ఫిబ్రవరి విప్లవానికి ముందు మొదటి ప్రపంచ యుద్ధంలో జర్మన్ చక్రవర్తి కైజర్ విజయం సాధిస్తే జార్ ప్రభుత్వాన్ని మించిన స్థాయిలో నియంతృత్వ విధానాలు అమలవుతాయన్న ఆందోళనతో వామపక్షాల్లో సైతం కొందరు యుద్ధంలో రష్యా భాగస్వామ్యాన్ని సమర్థిస్తారు. కానీ ఫిబ్రవరి విప్లవం తర్వాత ఈ పరిస్థితి మారుతుంది. విప్లవానంతర రష్యాను కాపాడుకోవాలంటే యుద్ధంలో రష్యా విజేతగా నిలవాలన్న వాదనను మెన్షివిక్కులు ముందుకు తెస్తారు. ఈ రెండు రకాల వాదనలను తిప్పి కొట్టే క్రమంలో లెనిన్ రష్యా విప్లవం మొదటి ప్రపంచ యుద్ధ ఫలితాన్ని శాసించేదిగా ఉండాలే తప్ప యుద్ధ విజయంపై ఆధారపడినదిగా ఉండకూడదన్న అభిప్రాయాన్ని బోల్షివిక్ పార్టీలో అంగీకరింపచేయటమే కాక ఈ అభిప్రాయానికి ప్రజా మద్దతు కూడగట్టడంలో సైతం విజయం సాధిస్తాడు.

ఈ విధంగా సార్వత్రిక ప్రజాగ్రహాన్ని, ఆందోళనలను, వాటి గతి విధులు సరైన సమయంలో సరైన రీతిలో అర్థం చేసుకున్న బోల్షివిక్ పార్టీ గ్రామీణ సోవియట్ల రూపంలో ప్రజాభిప్రాయాన్ని విప్లవోద్యమానికి, జార్ ప్రభుత్వ కూల్చివేతకు అనుకూలంగా మళ్లించటంలో పెద్దఎత్తున పథకం ప్రకారం కృషి సాగించింది. రాజ్యాంగ యంత్రపు కుంభస్థలాన్ని బలహీనం చేయటానికి దిగువ స్థాయి నుండి ప్రత్యామ్నాయ రాజ్యాంగ యంత్రాన్ని యావత్తు రష్యా అంతటా, ప్రత్యేకించి యూరోపియన్ భూభాగంలో ఉన్న రష్యా అంతటా కృషి చేసింది. ఈ తరహా ప్రణాళికా బద్ధమైన కృషి, సందర్భోచిత జోక్యం చేసుకుని మార్గదర్శకం వహించటం ద్వారానే బోల్షివిక్ పార్టీ సంఖ్యరీత్యా చిన్నదైనా లెనిన్ నాయకత్వంలో గ్రామీణ రష్యాను విప్లవోద్యమానికి సిద్ధం చేసింది.

(రచయిత వ్యవసాయ కార్మిక సంఘం
అఖిల భారత వర్కింగ్ కమిటీ సభ్యులు)

వీ

పూష్కిన్ గురించి గోర్కీ ప్రశంస

రష్యన్ కాల్పనిక కవి పూష్కిన్‌ను ప్రశంసిస్తూ మాక్సిమ్ గోర్కీ రాసిన వ్యాసాన్ని అనువదిస్తున్నారు ఎన్.వి.ఎస్. నాగభూషణ్

చాలా కాలం పాటు పూష్కిన్ ఒంటరి మార్గమైన రొమాంటిసిజంను అనుసరిస్తూ, బైరన్, బత్యూష్కోవ్, ఝుకోవ్‌స్కిలను మించిపోయే విధంగా, అలాగే పలువురు ఫ్రెంచి కవుల్నీ మించిపోయే రీతిగా, తన అసాధారణ మైన కవితా శక్తినీ, ఇంకా ఎంతో కొనియాడదగిన సంగీతాత్మకమైన తన నూతన పద్యాలను రాస్తూ బహుళ ప్రశంసలు పొందాడు. కానీ అదే సమయంలో, అతడు తన స్వంత మార్గంలో, కేవలం రష్యన్ మార్గంలో, ఆకాశం మీద నుంచి నేల మీదికి దిగి, తన స్వంత కాళ్లపై నడవడం మొదలెట్టి, జానపద రీతుల్ని సంగీతంలోకి ప్రవేశపెట్టి, జీవితాన్ని వాస్తవికంగా, సరళంగా, ప్రకాశవంతంగా వర్ణించడం మొదలెట్టగానే, నాగరిక సమాజమంతా ఎదురు తిరిగి, వంకర నవ్వుతో అతడి మీద దాడులు చేస్తూ, క్రూరంగా నిందిస్తూ, అతడు ఎలాంటి కవితా వేశాలు లేని చప్పటి, విసుగెత్తించే ఒక మామూలు కవి మాత్రమేననీ, ఏమాత్రం పట్టించుకోదగని తక్కువ రకపు వాడనీ హేళన చేశారు.

అతడికి శిక్షగా సైబీరియాకు బదులు, ఒదెస్సాకు ప్రవాసం పంపించేందుకు అనుమతించారని చెబుతున్నారు. ఒదెస్సాలోని ఉద్యోగ జీవితంలో కూడా అతడి ప్రతిభను చిన్నచూపు చూస్తూ, క్రూరంగా, మోసపూరింతంగా వ్యవహరిస్తూ, ప్రవాస శిక్షకు గురైన ఒక మామూలు చిన్న ఉద్యోగిగా చూడబడడంతో, పూష్కిన్ ఉడికిపోయాడు. నిజానికి అతను అత్యంత ఆత్మాభిమానం గల ఉన్నత శ్రేణి మేధావి మాత్రమే గాక, ఆరు శతాబ్దాల నుంచీ కులీన వంశ వారసత్వం గలవాడు.

పూష్కిన్ తల్లి తరఫున ముత్తాత 'అబ్రామ్ గన్నీబాల్' (హనీబాల్‌ని రష్యన్ యాసలో గన్నీబాల్ అంటారు) సెంట్రల్ ఆఫ్రికాలోని నేటికీ మెరూన్ ప్రాంతంలోని ఒక రాజ వంశానికి చెందినవాడు. ఇతడు 7 సంవత్సరాల బలుడిగా ఉన్నప్పుడు (1703లో) కిడ్నాప్‌కి గురై టర్కీ సుల్తానులకు (ఒట్టోమాన్ సుల్తాను) బహుమతిగా అందజేయబడ్డాడు. ఆ తర్వాత ఒక సంవత్సరానికి (1704లో) ఆ బాలుణ్ని ఉష్యన్ ఉప రాయబారి తీసుకువచ్చి రష్యన్ చక్రవర్తి పీటర్ (పీటర్ ది గ్రేట్‌గా ప్రసిద్ధుడు) కు బహుకరించాడు. ఆ పిల్లాడి తెలివి తేటలూ, మిలటరీ పరిజ్ఞానానికీ ఆశ్చర్యపడిన పీటర్ చక్రవర్తి ఆ బాలుణ్ని తన ఇంట్లోనే ఉంచి, తనకు దైవమిచ్చిన బిడ్డ (గాడ్ చైల్డ్) గా స్వీకరించి, ఉన్న విద్య చెప్పించి, ఫ్రాన్స్ దేశానికి పంపించి, అక్కడి మిలటరీ కాలేజీలో చేర్పించి, మిలటరీ ఇంజనీరింగ్ చదివించాడు. (అబ్రామ్ కూడా పీటర్‌ని దేవుడిచ్చిన తండ్రిగా (గాడ్ ఫాదర్) గా భావించి ఎంతో ప్రేమించాడు). తన చదువు పూర్తి చేసుకుని 1723లో రష్యాకు తిరిగి వచ్చిన గన్నీబాల్ మిలటరీ ఇంజనీర్‌గా సర్వీసులోకి చేరాడు. అయితే 1725లో పీటర్ మరణించగానే, పీఠాన్ని అధిష్టించిన మెన్షికోవ్, అబ్రామ్ విజాతీయత, విదేశాల్లో ఉన్నత విద్యల పట్ల అనుమానంతో, అతణ్ని సైబీరియాకు ప్రవాసం పంపించాడు (1727లో). కానీ కొద్ది సంవత్సరాలకు, అబ్రామ్ ఇంజనీరింగ్ నైపుణ్యం వల్ల, అతణ్ని క్షమించి వెనక్కి పంపించారు. అనంతరం 1741లో పీటర్ కూతరు ఎలిజబెత్ సింహాసనాధిరూఢ కాగానే, తనకు సోదర ప్రాయుడైన అబ్రామ్ పట్ల ఎంతో అభిమానాన్నీ, గౌరవాన్నీ ప్రదర్శించి, రాజ దర్బార్‌లో ప్రముఖ స్థానాన్నిచ్చింది. అబ్రామ్ సైన్యంలో తన అసాధారణ మిలటరీ ఇంజనీరింగ్ నైపుణ్యాల్ని ఉపయోగించి ఎంతో సేవచేసి, ఉన్నత పదవుల్ని పొంది, సైన్యంలో 3వ అత్యున్నత స్థానానికి చేరుకున్నాడు. తన ఉద్యోగ జీవితంలో అతడు సముద్ర తీరాలలో గల కోటలపైన, కాలువలపైన అధిపతిగా పనిచేశాడు. అనంతరం రేవాల్ ప్రాంత గవర్నర్‌గా నియమించబడి, ఒక పెద్ద ఎస్టేట్‌ని, వందలాది మంది బానిస రైతులతో సహా బహుమానంగా పొందాడు. అంతే గాక అంతకు ముందే రాజరిక హోదానీ, రాజ చిహ్నాల్నీ పొందాడు. ఈ అబ్రామ్ కొడుకు ఓసిప్ కుమార్తె నదెజ్డాయే మన కవి పూష్కిన్ తల్లి. పూష్కిన్ తండ్రి కూడా కులీన వంశం వాడే.

అబ్రామ్ గురించి పూష్కిన్ తన ప్రసిద్ధ అసంపూర్తి నవల 'మహా మహుడు పీటర్ నీగ్రో'లో వర్ణించాడు. అయితే నల్లజాతి వాడైన అబ్రామ్ స్కాండినేవియన్ రాజ వంశానికి చెందిన స్త్రీని వివాహం చేసుకున్నా, అనంతరం అతడి పిల్లలూ, మనవరాల్లూ (పూష్కిన్ తల్లి నదేజ్డా) కూడా స్థానిక ఉన్నత వంశాల పిల్లల్ని వివాహం చేసుకున్నా పూష్కిన్ నల్లజాతి లక్షణాలు పూర్తిగా పోలేదు. వీటిని చూసి అతన్ని ఎంతో మంది హేళన చేస్తుంటే, పూష్కిన్ ఎంతో బాధపడేవాడు – అను.) కుటుంబంలో కూడా ఇతడి పట్ల హీనంగా, అనుమానంతో చూసే వారు. ఒకసారి తండ్రి, తన కొడుకు ఎవరినో హత్య చేసినట్లు అనుమానించి, జైలు శిక్ష ఖాయమంటూ అతణ్ని బెదిరించాడు. (తల్లి కూడా అతణ్ని చిన్నప్పుడు చిన్న చూపు చూసేది. ఇతడికన్నా, ఇతడి సోదరుణ్నీ, సోదరినీ ప్రేమగా చూసేది – అను.)

ఇతడు బుల్గరిన్ చేత వేధించబడ్డాడు. డెన్‌కెన్‌డార్ఫ చేత క్రూరంగా బహుకాలం అవమానించబడ్డాడు. సెన్సార్ల చేత అమితంగా బాధించబడ్డాడు. 'నా అసమ్మతి' తిరిగి స్వాధీనం చేసుకోబడ్డ లుకుల్లస్ రాజ్యం (ది రికవరి ఆఫ్ లుకుల్లస్' – 'లుకుల్లస్' అనే పేరుగల ప్రసిద్ధ రోమన్ సైన్యాధిపతి చేత తిరిగి స్వాధీనం చేసుకోబడ్డ రాజ్యం – అను.) ఇంకా తను రాసిన పలు నాలుగు పాదాల కవితలలో వరుసబెట్టి తన

బాధను పూష్కిన్ వ్యక్తం చేశాడు. ఎలాంటి నైతిక సూత్రాలూ పాటించని ఆ జనం ప్రతీకారంతో, తమ సహజసిద్ధమైన నైపుణ్యంతో, ఇతరుల్ని అతడిపైకి పురిగొల్పి, ద్వంద యుద్ధం పేరుతో అతడిపై తుపాకి తూటాలు కాల్పించి, అతడి మరణానికి కారకులయ్యారు. రాజదర్బార్ కుట్ర ఈ ద్వంద యుద్ధంలో దాగి ఉందని ప్రతీతి. ఈ సంఘటనపై 'కవి మరణం' అనే ప్రసిద్ధ పద్యాన్ని లెర్మంతోవ్ రాసి, ప్రవాస శిక్షకు గురయ్యాడు-అను.)

అందరు గొప్ప వ్యక్తులకు వలెనే చరిత్ర అభీష్టం మేరకు హీనులైన, నీచులైన, స్వార్థపరులైన జనం చేత ఎవరైతే తమ జీవితాన్ని బలి చేయాల్సి వచ్చిందో అటువంటి వారు – మైకేల్ యాంజిలో, అయొనార్డో డావిన్సిల లాగానే, పూష్కిన్ అదృష్టం కూడా ఉంది. యూరపియన్ కళలకు డావిన్సీ ఎలాంటి సేవ చేశాడో, రష్యన్ భాషకు పూష్కిన్ కూడా అలాంటి సేవే చేశాడు. మనం చాలా జాగ్రత్తగా ఉంటూ, అంతా అదృష్టంపై ఆధారపడి ఉంటుందనే మాటల్నుంచి అతణ్ని వేరు చేసి చూడాలి. ఎందుకంటే, జరిగేదంతా చరిత్రకూ, ఆయా వ్యక్తులకూ సంబంధించిన నియమాల్ని బట్టే జరుగుతుంటుంది. ఇతడిలో గల పరం పరాగత గుణాలు – సంక్లిష్టమైన కులీనత, భౌతికమైన ఇతర లక్షణాలు – వీటితో మనకు సంబంధం లేదు. ఎందుకంటే అవి విదేయమైనవి.

ఎప్పుడైతే వీటన్నింటినీ పరిగణించడం పక్కనబెట్టామో అప్పుడు ఒక గొప్ప రష్యన్, ఒక ప్రజల కవి, అసాధారణమైన వెలుగులు విరజిమ్మే ఒక సృజన పౌరుడు, అందమైన, హేతుబద్ధమైన మొట్ట మొదటి వాస్తవిక నవల 'ఎవ్‌గెనీ ఒనేగిన్' రాసిన రచయితగా, ఇంకా ఒక చక్కటి చారిత్రక నాటకం 'బోరిస్ గొదొనోవ్' రచయితగా, ఇంకా తన కవితా సౌందర్యం విషయంలోనూ, దాన్ని భావావేశంతోనూ, ఆలోచనాత్మగానూ వ్యక్త పరచడంలో ఇప్పటి దాకా తనను ఎవరూ అధిగమించరాని శక్తి కలిగిన – మన రష్యన్ సాహిత్య నిర్మాతగా – ఈ కవి మనముందు ప్రత్యక్షమవుతాడు.

అయితే ఇంతకూ శ్రామికవర్గ పాఠకులకు పూష్కిన్ అందించేది ఏమిటి?

మొదటిది, తన సృజనాత్మక రచనలలో మనం గమనించేది ఏమంటే, అపార జీవిత జ్ఞానాన్ని తన అనుభవాల గనితో రంగరించి – అందులోనూ తన వర్గ మనస్తత్వానికి అనుగుణమైన రచనా పద్ధతుల చట్రాన్ని బద్దలు కొట్టిమరీ – కళాత్మకంగా చెప్పడం (ఉదా: ఎవ్‌గెనీ అనేగిన్, కౌంట్ నులిన్, దుబ్రోవ్‌స్కీ) తన వర్గ సామాన్య లక్షణాల్ని అధిగమించి, ఆ వర్గాన్ని వాస్తవికంగా – బయటకు కనిపించే కోణంలోని – సంఘానికి అనుపయోగమైన, ప్రజా వ్యతిరేక సంస్థలోని ఒక సెక్షన్ చారిత్రిక అనుభవాల్ని, అలాగే ఆ వర్గంలోని అంతర్గతమైన కోణంలోని – తమ స్వంత ప్రయోజనాల్ని మాత్రమే చూసుకునే మానసిక ధోరణితో, పోటీ పడలేని విధంగా వైరుధ్యాల కలబోత కలవారిగా మనకు చూపెట్టాడు.

సందేహం లేదు, పూష్కిన్ ఒక కులీనుడే. అతడు తనకుతానే ఈ విషయాన్ని సందర్భవశాత్తు స్పష్టంగానే చెప్పాడు. కానీ మనం ముఖ్యంగా తెలుసుకోవాలసిందేమంటే, తన వర్గంలోని యువతలో గల కులీన ఆచారాలయందుగల సంకుచితత్వం, ఉక్కిరిబిక్కిరి తనం, అలాగే తమ వర్గంలో గల మేధోపరమైన లేమిడి – వీటి సాంస్కృతిక ప్రాముఖ్యత, ఇంకా తన వర్గంలో గల నేర మనస్తత్వం, జారధోరణులు – వీటి వివిధ కోణాలు – ఇవన్నీ అతడు తన రచనల్లో చూపించాడు.

ఒక ఉన్నత స్థాయి నైపుణ్యం గల ఈ అగ్రశ్రేణి రచయిత, తాను తీవ్రంగా శ్రమించి సాధించిన నైపుణ్యంలో పరిపూర్ణత సాధించినవాడు, ఆ నైపుణ్యంతో ఒక్కడుగా – ఏ విషయాలైతే ప్రజలలోని సామాన్య జనం మీద ప్రశ్నించరాని విధంగా తప్పనిసరిగా పాటించాల్సిన నియమాలుగా అధికారం చేత విధించబడ్డాయో అవి తిరస్కరించరాని సాంఘిక సత్యాలుగా చెప్పబడుతుండడాన్ని, తన వర్గం ఉద్వేగాలూ, నమ్మకాలూ ఇవి మాత్రమే సరైనవీ, పరిపూర్ణమైనవీ, సత్యపూర్వకమైనవీ అనే ధోరణీ – వీటి అన్ని కోణాలూ జీవితంపై ఎలా ప్రతిబింబించేదీ – ఇలా మానవ జీవితం పరిపూర్ణ అనుభవాల మొత్తాన్నీ ఈ రచయిత తన రచనల్లో మన ముందుంచాడు.

ఒక రచయితగా పూష్కిన్, తనలోని చివరి అంచువరకూ నింపబడ్డ జీవిత ముద్రలను, ఎంతో సత్యపూర్వకంగా, అమిత వాస్తవికంగా వ్యక్తం చేసిన అభిప్రాయాలలో ప్రతిబింబిస్తూ, పద్యాలలోనే గాక, వచనంలోనూ ఎంతో సాధించాడు. దీన్నంతా అతడు ఎంతో త్వరితంగా, ఎంతో నైపుణ్యంతో చేయడంలో సఫలమయ్యాడు. (పూష్కిన్ 37 సంవత్సరాల ప్రాయంలోనే గాయాలతో మరణించాడు – అను.) తన వర్గం ఆచారాలూ, ఆచరణలూ, చరిత్రలో అవి ఏర్పడడానికి దారితీసిన కారణాలూ – వీటిని ఎంతో మేధోపూర్వకంగా, సత్యా నిర్దేశంతో రంగుల చిత్రాలు లిఖిస్తూ, అతడు రష్యన్ చరిత్రకు తన రచనల్ని విలువైన సాక్ష్యాలుగా నిలిపాడు. తన పరిశీలనల్ని వరుసగా పేరుస్తూండడం ద్వారా ఈ ఉన్నత శ్రేణి రచయిత, తన వర్గం పట్ల తనకు గల ఆసక్తిని నిర్ధారిస్తాడు. ఇదంతా ఏం చెబుతుందంటే – 'ఇక్కడే ఉంది సత్యం, మానవ జీవిత పరిశీలన ద్వారా లభించిందిదే, మరో సత్యం లేదు, ఇంకో సత్యం ఉండబోదు' – అని.

ఇదంతా ఒక వర్గం తన స్థితిగతుల్లో వచ్చిన అభివృద్ధి వల్ల, ఆ వర్గం ధోరణులన్నీ ఇతరులందరిపైన బలవంతంగా రుద్దబడి, అవి ప్రజలంతా పాటించే మతం వగైరాల్లో తప్పనిసరి నీతి సూత్రాలుగా, అనుభవ ప్రామాణిక అంశాలుగా మారడం జరుగుతుంది. అయితే దీనివల్ల అధికారంలో ఉన్న వర్గానికి మాత్రమే ఏకపక్ష లాభం కలుగుతుంది. ఇక్కడ కళ, పోరాట ధోరణిలో రాజకీయాలు నడిపేవారికి ప్రయోజనాలకు అర్పించబడి, తన స్థాయిని దిగజార్చుకుని, సంఘర్షణ జరిపేవారి చేతుల్లో ఆయుధంగా మారుతుంది. అప్పుడు ఆ కళలో సత్యం లేకపోవడం వల్ల, మన (శ్రామిక వర్గ) నమ్మతిని పొందలేకపోతుంది.

'నా గతం ఏమిటి? దానికి కారణం ఎవరు? నా ఆలోచనల అభివృద్ధికి నా గతం కారణం కానేకాదు' అంటాడు పూష్కిన్.

ఈ మాటలు ఒక మనిషి తన గురించి బాగా గ్రహించి చెప్పినవి. అంతకు మించి యావత్తు జాతి ప్రయోజనాల కోసం, సంకుచితమైన ఉన్నత వర్గం ప్రయోజనాలను అధిగమించి మరీ, చెప్పినవి. అలా అతడు మాట్లాడడానికి కారణం, తన వ్యక్తిగత అనుభవం ఉన్నత వర్గం అనుభవాన్ని మించిన, విశాలమైన, నిజాయితీ పూర్వకమైన, లోతుగా అధ్యయనం చేసింది కావడం వల్లనే!

హిందుత్వ ప్రత్యామ్నాయంగా చార్వాకవాదం

ప్రజల్ని మూఢ నమ్మకాల్లోకి నెడుతున్న హిందుత్వానికి ప్రత్యామ్నాయంగా హేతుబద్ధతను బలపరిచే చార్వాకవాదమే భారతీయుల విముక్తికి పరిష్కారం అంటున్నారు డా. కత్తి పద్మారావు

భారతదేశంలో ఈనాడు సంఘ పరివారశక్తులు విజృంభించాయి. ఆర్ఎస్ఎస్ నుండి వచ్చినవారే ప్రభుత్వంలో కీలకమైన పదవుల్లో ఉన్నందువల్ల వీరు సాయుధులై, గోరక్షణ దళాల పేరుతో దళితులపై, ముస్లింలపై దాడులు పెంచారు. పోలీస్ స్టేషన్లలో కేసులు పెట్టడం లేదు. ఇప్పటివరకు లౌకికవాదాన్ని బోధించిన పత్రికలు ఒక్కసారిగా సంఘ్‌పరివార్ చర్యలను సమర్థిస్తున్నాయి. లౌకికవాదానికి కట్టుబడి ఉండనవసరం లేదు. ఇది హిందూ రాజ్యం, హిందూ మతేతరులంతా హిందువులకు లోబడి బతకాలని వాదిస్తున్నాయి. అసలు హిందూమతం ఆవిర్భావం క్రీస్తుశకం 6వ శతాబ్దం వరకు మనకు కనిపించలేదు. క్రీస్తుపూర్వం 50 ఏళ్లకు పైగా అనేక యుగాలను నిర్మించిన దళితులనే వీరు మీరు హిందువులు కాదు కాబట్టి మీకు జీవించే హక్కు లేదంటున్నారు. అసలు హిందూ పదం పారశీకులకు 'స'కారం పలకడం రాక 'హ'గా పలకడం వల్ల వచ్చింది. వారు 'సింధూ'ని హిందూ అని పలికారు. బ్రాహ్మణులు ఈ పదాన్ని మోసుకొచ్చి భారతీయులు హిందువులు అని అందరి మీద రుద్దుతున్నారు. భారతదేశంలో గిరిజనులు, దళితులు, ముస్లింలు, క్రైస్తవులు, బౌద్ధులు ఎవరూ హిందువు కాదు. ఈశాన్య రాష్ట్రాల్లో హిందూ మతానికి ఒక మతగ్రంథం లేదు. ఒక దేవుడు లేదు. అందరూ దేవుళ్లు ఒకరిని ఒకరు తిట్టుకొంటారు.

పూష్కిన్ గురించిన పరిచయం

ఆధునిక రష్యన్ పితామహుడిగా ప్రసిద్ధికెక్కిన పూష్కినే (పూర్తి పేరు అలెక్సాండ్ర్ సెర్గేయ్‌విచ్ పూష్కిన్, పాత కేలండర్ ప్రకారం జననం 1799 మే 26, మరణం 1837 జనవరి 29). ప్రముఖ కవి, నాటక, నవలా, కథా, లేఖ రచయిత మాత్రమే గాక, వైవిధ్య భరితమైన పలు సంగీత రూపక రచనలూ చేసి, సాహిత్యంతో పాటు సంగీతానికీ ఎనలేని సేవ చేశాడు. అల్ప కాలంలోనే (కేవలం 37 సంవత్సరాలే జీవించాడు) అసంఖ్యాకమైన, అదే సందర్భంలో ప్రతిదీ గొప్ప సాహిత్య విలువ కలిగిన రచనలు చేసి, నేటికీ ఆయా రంగాలలో అద్వితీయునిగా ప్రశంసించ బడుతున్నాడు. 14వ ఏటనే కవిత్వం రాసి ప్రకటించిన ఇతడు, అప్పుడే తన ప్రతిభా పాటవాలతో భవిష్యత్ మహాకవి అనిపించుకున్నాడు. 21వ ఏట వరకూ సంప్రదాయ రీతుల్లో కవిత్వం రాసి, అప్పటికే మహా మహుల్ని మించిపోయి, తనే 21వ ఏట సంప్రదాయ భిన్నంగా, జానపద రీతుల్ని మేళవించి, అలాగే ఒక జానపద కథనూ తీసుకుని, 'రుస్లాన్, లూద్మిలా' అనే ప్రసిద్ధ కావ్యం రాసి, సంప్రదాయ అభిమానుల చేత తిరస్కరించబడి, అనేక అవమానాల పాలయ్యాడు. అయినా అతడు లెక్కించక ఆ మార్గాన్ని వారింతముందుకు తీసుకెళ్లి, రష్యన్ ప్రజల వివిధ సెక్షన్ల జీవన రీతుల్ని, వారి సాధక బాధకాల్ని విషయాలుగా తీసుకుని, వైవిధ్యభరితమైన విశాల రష్యా ప్రజల జీవితాన్ని ఒడిసి పట్టుకున్నాడు. కొద్ది మాటల్లో వారి బాధల గాథల వర్ణ చిత్రాల్ని లిఖించి, ప్రజల గుండెల్లో చోటు సంపాదించుకుని, ప్రజా కవిగా చిర స్థాయిగా నిలిచిపోయాడు.

ఇక రష్యన్ విప్లవానికీ, ముఖ్యంగా 1825లో జరిగిన డిసెంబరిస్టు విప్లవానికీ, పూష్కిన్‌కూ అవినాభావ సంబంధం ఉంది. ఆ తిరుగుబాటులో మరణ శిక్షల పాలైన ఐదుగురు విప్లవకారులూ, కఠిన శిక్షలకు గురైన మరెంతో మంది పూష్కిన్‌కు స్నేహితులే. ఒకపక్క ప్రభుత్వం కొలువు చేస్తూనే, నిరంకుశత్వానీ, అధికార దుర్వినియోగాన్నీ, బానిస రైతు విధానాన్నీ వ్యతిరేకిస్తూ రాశాడు. దీంతో అతడు రాజాస్థానం వారితో పాటు, ఉన్నత వర్గం అతణ్ని వెంటాడింది. ప్రవాస శిక్షల పాల్జేసింది. అసత్య కథనాలల్లింది. అవహేళనల పాలు చేసింది. హత్యా నేరం కూడా ఆరోపించింది. అయినప్పటికీ అతడు లెక్కించక, తన మార్గాన్ని వీడక ముందుకే సాగాడు. అతడి విజయాలకు లెక్క లేదు. పలు సాహిత్య ప్రక్రియలకు అతడే ఆద్యుడయ్యాడు. అన్నీ విలువైన మనులు, మాణిక్యాలు. ఆఖరికి చరిత్రను కూడా అతడు ఒదిలిపెట్టలేదు. చరిత్రను తవ్వితీసి, ఎన్నో నిజాల్ని బయటపెట్టి, గొప్ప రచనలు చేశాడు. 'బోరిస్ గొదునోవ్' అనే ప్రసిద్ధ నాటకం, 'పుగబోవ్ చరిత్ర' అనే ప్రసిద్ధ విప్లవకారుని జీవిత నవల అలాంటివే చివరి క్షణం దాకా రాస్తూనే ఉన్న పూష్కిన్, చివరికి రాజస్థాన ఉద్యోగుల కుట్రకు బలై, ఒక ద్వంద యుద్ధంలో (భార్యని అవమానించినందున చివరకు ఏ మార్గం లేక ఆ పని చేశాడు) అకాల మరణం పాలయ్యాడు. ప్రపంచ సాహిత్యానికి 'వాస్తవికత' అనే గొప్ప సాహిత్య సిద్ధాంతాన్ని అందించిన ఇతడు, రష్యన్ సాహిత్యంలో ఎందరికో గురువు. గొగోల్, లెర్మంతవ్, తుర్గేనెవ్, తొల్‌స్త్రాయ్ మొదలైన ప్రపంచ ప్రసిద్ధ సాహిత్య రచయితలు పూష్కిన్ నడిచిన మార్గంలోనే ముందు వెళ్లి, రష్యన్ సాహిత్యాన్నీ, ప్రపంచ సాహిత్యాన్నీ సంపద్వంతం చేశారు. పూష్కిన్ బతికుండగా తీవ్రంగా ఇబ్బంది పెట్టిన సెన్సార్లు ఆయన చనిపోయినా వదల్లేదు. ఆయన కొన్ని రచనలు పూర్తి రూపంలో ఆ తర్వాత ఎంతో కాలానికి గానీ ప్రచురించబడలేదు. సోవియట్ ప్రభుత్వ కాలంలోనూ, ఆ తర్వాత పూష్కిన్‌కి గొప్ప గుర్తింపు లభించింది. ఆయన వల్ల జాతీయత మూలం గల ఆఫ్రికాలోనూ, ఇతర దేశాల్లోనూ కూడా ఎన్నో స్మారకాలూ, మ్యూజియంలూ నిర్మించబడ్డాయి.

(రచయిత రిటైర్డ్ లెక్చరర్) వీ

వారి పేరు మీద హిందువులు తమలో తాము తన్నుకుంటారు, వధించుకుంటారు.

'హిందూ' పేరుతో దాడులు – అభద్రత

ఇప్పుడు 'హిందూ' పేరుతో వీరిని ఏకం చేసి దళితుల మీద, ముస్లింల మీద ఉసిగొల్పాలని చూస్తున్నారు. ఇప్పుడున్న ప్రధానమంత్రికిగాని, ఇతర రాజకీయ పదవుల్లో ఉన్నవారికి హిందూ గర్భాలయాల్లోకెళ్లే హక్కు లేదు. జంధ్యధారణ హక్కు లేదు. బ్రాహ్మణవాదం హిందూ శబ్దం పేరుతో చలామణి అవుతోంది. హిందూ మతం ప్రపంచంలో ఎక్కడాలేదు. దేవుళ్లంతా కల్పించబడ్డవాళ్లు. ఆయుధధారులు, కక్ష, కార్పణ్యం కలవారు. అటువంటి దేవుళ్లను పూజించే వీరు ఉన్మాదులుగా, దళితులపై, మైనార్టీలపై దాడులు చేస్తున్నారు. ఈ సందర్భంగా ఒక దశాబ్దం భారతదేశానికి ఉపరాష్ట్రపతిగా ఉన్న మహ్మద్ హమీద్ అన్సారీ రాజ్యసభ టివికి ఇచ్చిన ఇంటర్వ్యూలో కరణ్ థాపర్ ...ముస్లింలలో భయం నెలకొంది, వారు అభద్రతతో ఉన్నట్లు భావిస్తున్నారు. భారత్ ముస్లింల మనోభావాల గురించి ఇది సరైన అంచనాయేనా లేక అతిశయీ కరించినదా?" అని ప్రశ్నించారు. హమీద్ అన్సారీ "దేశంలోని విభిన్న వర్గాల నుంచి వినవస్తున్న వాటినన్నిటినీ బట్టి చూస్తే నిజమే. అది సరైన అంచనాయే. బెంగుళూర్‌లో కూడా నేను అదే విషయాన్ని వింటున్నాను, దేశంలోని ఇతర ప్రాంతాల నుంచి కూడా విన్నాను. ఉత్తర భారతంలో మరింత ఎక్కువగా విన్నా ఇబ్బందిలో ఉన్న భావన, అభద్రతా భావం మెల్లగా వ్యాపిస్తున్నాయి" అని సమాధానం చెప్పారు. నిజానికి మైనార్టీలు భారతదేశంలో అభద్రతలో ఉన్నారనే మాట 150 కోట్ల భారతీయుల్లో 100 కోట్ల మందినైనా ఆలోచింప చేసినా తప్పదు. ఎందుకంటే అన్సారీ ఆలోచనా పరుడు, తొందరపడి మాట్లాడేవాడు కాదు, సమన్వయం కల్గిన వ్యక్తి. ఆయన నోటిగుండా ఇటువంటి సమాధానం రావడంతో ఒకసారిగా భారతదేశంలో ఉన్న మైనార్టీలు ఆలోచించడం ప్రారంభించారు. అంబేద్కర్ ఒక మేథావిగా అభద్రతను కాకుండా ఆత్మగౌరవాన్ని బోధించాడు. మేథావి అంటే ఎవరు? సత్యమే పలకాలన్న కోరిక ఉన్నవాడే నిజమైన మేధావి. అలాగే ధైర్యం, తార్కిక శాస్త్రీయ అధ్యయనం, నిర్మాణాత్మకమైన విమర్శ మేధావి గుణాలను సూచిస్తాయి. ప్రతి కార్యాన్ని, ప్రణాళికను, వ్యవస్థను ప్రశ్నించగలిగే హేతుబద్ధత ఉన్నవాడు మేధో సంపన్నుడు. సమాజ విమర్శకుడిగా మేధావి అవతరించి, మానవతా విలువలు, పురోభివృద్ధి, హేతుబద్ధమైన నవ సమాజ నిర్మాణానికి కృషి చేస్తాడు. భారతదేశంలో ఈ తరహా మేథావుల సంఖ్య తగ్గుతున్న సందర్భంగా అన్సారీ చెందిన ఆందోళనలో ముస్లింలే కాదు, క్రైస్తవులు, జైనులు, బౌద్ధులు, హేతువాదులు అందరూ ఆందోళనలోనే ఉన్నారు. ఇటీవల హిందూ మతోన్మాదంతో చెలరేగి పోతున్న ఆర్.యస్.యస్., విశ్వహిందూ పరిషత్ వంటి సంస్థలు ఆలోచించే వారిమీద, హేతువాదుల మీద, చరిత్రకారుల మీద దాడులు చేస్తున్న సందర్భంగా అన్సారీ కంటే ముందే అమెరికా, ఇంగ్లాండ్ తదితర దేశాలకు సంబంధించిన మేథావులు ఒక ప్రకటన విడుదల చేశారు. ఆ ప్రకటనలో వారు భారత దేశంలో ప్రస్తుతం నెలకొని ఉన్న రాజకీయ వాతావరణం, సహన సంప్రదాయాలు, వాక్ స్వాతంత్ర్యం, మత స్వేచ్ఛకు హాని కల్గిస్తుండడంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ గత నెల 26న ప్రముఖ భారతీయ చరిత్రకారులు ఒక ప్రకటన జారీ చేశారు. శతాబ్దాలుగా నాగరిక ప్రపంచమంతటా భారతీయ సహన సంప్రదాయాలు ప్రశంసలు పొందుతున్నాయి. ఇప్పుడు వాటికిముప్పు వాటిల్లడంపై చరిత్రకారులు సహజంగానే కలవరపడుతున్నారు. భారత్ వెలుపల అన్ని ఖండాలలోని వివిధ దేశాల విశ్వవిద్యాలయాలలో సమున్నత భారతదేశ చరిత్ర, సమాజం గురించి బోధనా పరిశోధనలు చేస్తున్న మేము భారతీయ చరిత్రకారుల ప్రకటనకు సంఘీభావం వ్యక్తం చేసేందుకు ఈ బహిరంగ లేఖ రాస్తున్నాం అని వారు రాశారు.

శాస్త్రవేత్తల ఆందోళన

భారత్‌లో ఇటీవల కొన్ని పరిణామాలు రచయితల, మేధావుల, కళాకారుల స్వేచ్ఛకు, చారిత్రక సామాజిక పరిశోధనలకు, ప్రతికూల పరిస్థితులను సృష్టించడంపై వ్యక్తమవుతోన్న తీవ్ర ఆందోళనలో మేమూ పాలుపంచుకొంటున్నాం. ఆ పరిణామాలు సంకుచిత తత్వాన్ని, అసహనాన్ని, మత దురహంకారాన్ని దేశంలో సర్వవ్యాప్తం చేస్తున్నాయి. ఈ ప్రకటనలో భారతీయ మేథావులు నారాయణరావు, తేజస్వినీ గంటి, మనుగోస్వామి, అనన్య చక్రవర్తి ఇంకా ఎందరో ఉన్నారు. అంటే అన్సారీ గారు తన పదవిలో ఉన్నప్పుడు చెప్పడానికి అంశాలు వీరు ముందే బయటపెట్టారు. హిందూ మతానికి భిన్నమైన ఏ మతాన్ని, ఏ సిద్ధాంతాన్ని మేము మెజార్టీ ప్రజలు అవ్వడం ద్వారా ఏ మైనార్టీ మతానికి స్వతంత్రత లేదు. అది రాజ్యాంగానికి విరుద్ధమైన అంశం. స్వాతంత్ర్యం వచ్చే కాలంలో భారతదేశంలో ఉండేటటువంటి ముస్లింలు, ముస్లిం హక్కులకు భంగం కలుగకూడదని అజాద్ ముస్లిం కాన్ఫరెన్స్ నిర్ధారించింది. డా. బి.ఆర్. అంబేద్కర్ ముస్లింలు భారతదేశంలో భాగం. వారు బయటివారు కాదు. ఇక్కడ భారతదేశంలో పుట్టి ముస్లిం మతాన్ని స్వీకరించిన వారే. వారిలో జాతియతకు ఎటువంటి కొదువలేదు. పైగా స్వాతంత్ర్యం కోసం పోరాడిన వారిలో ముస్లింలు ఎంతో ఘనమైన పాత్రను నిర్వహించిన వారు ఉన్నారని చెప్పారు. అంతేకాక ఆయన భౌగోళిక, రాజకీయ సరిహద్దులతో ఒక స్వతంత్ర దేశంగా భారత దేశం ఉంటుంది. ఈ దేశ వనరులను అనుభవించడానికి భాగస్వాములుగా ప్రజలందరూ, దేశం నలుమూలల్లోని, ముస్లిం ప్రజల హృదయాలు, స్వగృహాలు, వారి జీవితాలకంటే, వారి చారిత్రక ఔన్నత్యం, మతం, సంస్కృతి వారికి ప్రీతి. అయితే జాతీయతా భావ కోణం నుంచి చూస్తే ప్రతి ముస్లిం భారతీయుడే. ఉమ్మడి హక్కులు, బాధ్యతల విషయానికి కొస్తే ఇతరులతో వీరు సమానమే. ఈ విధంగా పోలిస్తే, ప్రభుత్వ సర్వీసులలోనూ, ప్రభుత్వంలోనూ, ఆర్థిక రంగంలో, ఇతర రంగాల్లో ఒక ముస్లిం దేశంలో ఏ ఇతర పౌరుడితో సమానంగా హక్కులు పొందడానికి అర్హుడే. అదే విధంగా దేశ స్వాతంత్ర్య సాధనకు ఇతరులతో సమానంగా ముస్లింలు కూడా త్యాగాలు చేశారు. నిజానికి డా. బి.ఆర్.అంబేద్కర్ రాజ్యాంగాన్ని రూపొందించక ముందే మైనార్టీ హక్కుల కోసం ఆయన రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్‌లో ఎంతో పోరాడారు. అసలు మైనార్టీలనే భావమే తప్పు. భారతదేశంలో ఉన్న ప్రజలందరికి ఒకే రాజకీయం ఉన్నప్పుడు హక్కులు కూడా సమానంగా ఉండాలని నిర్ధారించారు. ఆ సందర్భంగా అంబేద్కర్

మాట్లాడుతూ శాసనాలను రూపొందించే పద్ధతిలో మన రాజ్యాంగానికి ఆస్ట్రేలియా రాజ్యాంగానికి చాలా పోలికలున్నాయి. ఆస్ట్రేలియా రాజ్యాంగ చట్టం ప్రకారం ఆయా రాష్ట్రాల విధులు, బాధ్యతలు, హక్కులు, విధానాలు కేంద్ర ప్రభుత్వమే నిర్ణయిస్తుంది. కేంద్రప్రభుత్వంతో ప్రజలు సన్నిహిత సంబంధాలను పెంపొందించే ఉద్దేశ్యంతోనే మన రాజ్యాంగచట్టంలో కూడ ఇదే పద్ధతి అనుసరించడమైంది. యావద్భారత దేశానికి ఒకే న్యాయశాఖ. ఒకే విధమైన న్యాయసూత్రం, ఒకే ఉద్యోగ విధానం ఉండడం వల్ల ప్రజలందరికీ ఒకే విధమైన పౌరసత్వపు హక్కులు లభిస్తున్నాయి. వివిధ దేశాల రాజ్యాంగ చట్టాల్లోని సూత్రాలు మన రాజ్యాంగ చట్టంలో జేర్చబడ్డవని కొందరు సభ్యులు విమర్శించారు. అమెరికా, బ్రిటన్, ఆస్ట్రేలియా, స్విట్జర్లాండ్, గ్రీస్ దేశాల రాజ్యాంగ చట్టాల్లోని వివిధ అంశాలను, వాటిపై ఆయాదేశాల అనుభవాలను, మార్పులను, చేర్పులను క్షుణ్ణంగా పరిశీలించిన మీదట వాటిలోని మంచినీ స్వీకరించడంలో తప్పులేదని నా భిప్రాయం. రాజ్యాంగచట్ట నిర్మాణంలో శత్రు, మిత్ర భావం పనికిరాదు. రాజ్యాంగ చట్టాన్ని దేశ ప్రజలంతా విధిగా గౌరవించి అనుసరించాలని అన్నారు. నిజానికి హిందువులు అభద్రతలో నుండి హిందూ మహాసభ పుట్టింది. ముస్లింల అభద్రతలో నుండి ముస్లింలీగ్ పుట్టింది. అభద్రత నుండే ఉగ్రవాద ఉన్మాద చర్యలు పుడతాయి. మానవులను జ్ఞానం నుండి, హేతుభావనల నుండి సాంకేతిక ప్రగతి నుండి ఐక్యం చేయాల్సింది పోయి మత భావన నుండి అభద్రతను కలిగించే మాటలు చేతలు హిందూ మతోన్మాదులు చేస్తున్నారు. ముస్లింలు భారతదేశంలో ఎన్నో కళాఖండాలు సృష్టించారు. అరబ్ భాషలోని అనంత జ్ఞానాన్ని తీసుకొచ్చారు.

హేతువాదులు పెరుగుతున్నారు

ముస్లీం రాజులు అక్బర్ వంటి వాళ్లు శాంతి సామరస్యాలను భారతదేశంలో పాదుకొల్పారు. తాజ్‌మహల్, ఎర్రకోట ఇంకా ఎన్నో కళాత్మకతతో కూడిన చిరస్మరణీయ కట్టడాలు నిర్మించారు. ముస్లీంలు చూపించే అనేక ఆహార పదార్థాలు భారతీయులందరికి పుష్టిని, రుచిని చేకూర్చుతున్నాయి. ముస్లీముల్లో పుట్టి సంగీత విద్యాంసులు భారత రత్నను పొందారు. ముస్లీం అనేది ఒక మతం కాదు. ఒక సంస్కృతిగా విస్తరిస్తుంది అనే ఆధునిక భావాలు విస్తరిస్తున్నాయి. అలాగే క్రైస్తవంలోని మానవత, విద్య, సేవ ద్వారా అవి విస్తరిస్తున్నాయి. సిక్కు మతం నుండి ఎందరో రాజకీయ ఉదండులు మనకు ఆవిర్భవించారు. భారతదేశంలో పుట్టిన ప్రతి ఒక్కరు అనేక సంస్కృత సమ్మేళనాల ద్వారా నూతన రూపాన్ని ఆవిష్కరించారు. ఈ సామాజిక రాజకీయ సత్యాన్ని మరచిపోయి, ఎవరి ధర్మాన్ని వారు ఇతరులకు హాని జరగకుండా బోధించుకోవడం ప్రజాస్వామ్యం అవుతుంది. ఈ మతాలన్నిటి కంటే శాస్త్ర జ్ఞానం పెంపొందే కొలది హేతువాదులు నాస్తికులు పెరుగుతున్నారు. హేతువాదుల సంఖ్య భారతదేశ వ్యాప్తంగా ఈనాడు శాస్త్రజ్ఞానాన్ని జీవితానికి సమన్వయించుకొని పెరుగుతుంది. ఉపాధి కోసమే శాస్త్రాన్ని అధ్యయనం చేయడం కంటే, భౌతిక ప్రపంచాన్ని దాని నియమాల నుండి అధ్యయనం చేయడం ద్వారా మనిషి కులమత భేదాలు లేకుండా అందరిని సమానంగా ప్రేమించ గలుగుతారనే అవగాహన పెరుగుతోంది. వీటన్నింటికి తోడు అసంఖ్యాకులైన భారతీయ శ్రామికులు కారల్‌మార్క్సు భావజాలంతో సంఘటిత స్వరం వినిపిస్తున్నారు. కేవలం మేధావులేకాదు. లేక తమ మేదస్సును రాజకీయ పెట్టుబడిదారీ వర్గాలు అమ్ముకొని బతికే వారి సూత్రాలు కాదు. ఇప్పుడు కావలసింది. అన్ని మతాలకు అతీతంగా మాట ఆలకించండి అని అన్ని కులాల్లో ఉన్న శ్రామికులు తమపై జరుగుతున్న ఆర్థిక అణచివేతను ఎదిరిస్తూ శాస్త్రీయంగా వాస్తవంగా స్వేచ్ఛగా మాట్లాడుతున్నారు. భారతదేశంలో విశ్వవిద్యాలయాల్లో హిందూ మతోన్మాద భావాలున్నవారు ఒక పక్షం ఉంటే తాత్విక భావజాలం ఉన్నవారు మరో పక్క ఉన్నారు. వారందరి మీద మహా తత్వవేత్తలైన సోక్రటీస్, ప్లేటో, అరిస్టాటిల్, అగస్టయిన్, ఆక్వినాస్, డెకార్టె, స్పినోజ, లాక్, బర్కలీ, కాంట్, రాయిస్, జేమ్స్ లాంటి వాళ్లందరూ వృద్ధి చేసిన శాఖలు, వివిధ సిద్ధాంతాలు కూడా తత్వశాస్త్రమే అవుతాయి. ఈ మహానీయులూ, వాళ్ల ఆలోచనాధారలు లేనట్లయితే తత్వశాస్త్రం ఇవాళ ఉన్నంత సంపద్వంతంగా ఉండేది కాదు. మనకి ఈ విషయం ఎరుకలో లేకపోయినా సమాజపు సంప్రదాయంలో మనకి వారసత్వంగా అంది వచ్చిన భావాలు ఎన్నో నిరంతరం మనల్ని ప్రభావితం చేస్తూనే ఉన్నాయి. మతాన్ని రెచ్చగొట్టడం ద్వారా వచ్చే రాజకీయాలు గాలికి కొట్టుకుపోక తప్పదు. అవి అబద్దాల పునాదుల మీద కట్టబడతాయి. ఇంత మంది మతవాదులు జాతీయ వాదులుండగా అంబేద్కరే ఎందుకు రాజ్యాంగ రచన చేయగలిగాడు. హిందువులు అంబేద్కర్‌ను ద్వేషించినంత మరే మేధావిని ద్వేషించలేదు. కాని ఈనాడు ఆయన చూపుడువేలు మార్గంలోనే భారతదేశం నడుస్తుంది. అన్సారీ గారు మేధావుల గురించి పొందిన ఆవేదనను భారత రాజ్యాంగ స్ఫూర్తి గలిగిన ప్రజలు తప్పక అధిగమిస్తారు. ఇందుకు రాజ్యాంగమే మనకు ఆదర్శం. 1948 నవంబర్ 4వ తేదీన రాజ్యాంగ సభలో అంబేద్కర్ చేసిన ప్రసంగంలో అన్నమాటలే మనకు ఆత్మస్థైర్యాన్నిస్తాయి. మన రాజ్యాంగం ఆచరణ సాధ్యమైంది. మన రాజ్యాంగం చాలా సున్నితమైనదిగా కనిపించినా అవసరాన్నిబట్టి అది దుర్భేద్యంగా గూడ తయారుగాగలదు. యుద్ధకాలంలోను శాంతికాలంలోను మన రాజ్యాంగం మొక్కవోనిదై నిలిచి పాలిస్తుంది. ఈ నూతన రాజ్యాంగచట్టం అమల్లోకొచ్చిన తరువాత ఏదైన విషమ పరిణామాలు వాటిల్లినట్లైతే దానికి మానవలోపమే గాని రాజ్యాంగంలోపం కారణంగాజాలదని గట్టిగా జెప్పగలను. నిజానికి భారత పౌరులెవ్వరూ అభద్రతలో ఉండవలసిన అవసరం లేదు. అనేక సందర్భాల్లో రాజ్యాంగాన్ని కుదిపే అంశాలు భారతదేశంలో వస్తాయి. అయితే భారతదేశంలోని లౌకిక ప్రజాస్వామ్య వాదులు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం వస్తుంది. తమ పెదవులతో మాట్లాడటమే కాకుండా తమ మేధస్సుతో అనేక వైరుధ్యాలని సమన్వయం చేసుకోవాల్సివుంది. చిన్న చిన్న వైరుధ్యాలతో చిన్నాభిన్నమై పోతున్న వారంతా మనకు ఎదురొస్తున్న పెను ముప్పును ఆత్మస్థైర్యంతో ఎదుర్కొనాల్సిన అవసరం ఉంది.

భారతదేశానికి పెనుముప్పు

భారతదేశానికి ఇప్పుడు వచ్చిన పెనుముప్పు సామాన్యమైంది కాదు. అది భారతీయుల స్వేచ్ఛమీద, జీవన వ్యవస్థల మీద రాజ్యదండాన్ని

అడ్డంపెట్టుకొని ఒక మతం పెత్తనంతో అణచివేయాలని చూడటమే కాక భారత రాజ్యాంగ స్ఫూర్తికి భిన్నమైన చర్యలకు పూనుకోవడం వాటికి అశాస్త్రీయమైన భాష్యాలు తాము కొనుకున్న మేథావులచేత చెప్పించడం జరుగుతూ ఉంది. బ్రాహ్మణులు అన్ని సందర్భాల్లో అక్షరాలు అవకాశవాదానికి అనుకూలంగా ఉపయోగించటానికి సమకూర్చుకొని ఉంటారు. వారికి 'హిందూ' రాజ్యం ఇష్టం. ఎందుకంటే ఆ రాజ్యాన్ని వారే సృష్టించారు. హిందూ రాజ్యానికి పునాది లేదు. హిందువుల సంఖ్య గణనీయంగా తగ్గిపోతుంది. అందుకేవారు ఆందోళన చెందుతున్నారు. హిందువులకు సౌభ్రాతృత్వం లేదు. కొన్ని కుటుంబాల్లో మనిషి చస్తే ఎత్తుకెళ్లేవాళ్లు లేరు. ప్రపంచవ్యాప్తంగా బౌద్ధం పెరుగుతోంది. బౌద్ధం మళ్లీ భారతదేశంలో పునరుజ్జీవం అవుతుంది. కింది జాతుల్లో సంయమనం ఉంది. వారిని కూడా రెచ్చగొట్టి ఉద్రేకపరచాలని చూస్తున్నారు. హిందువుల్లో ఉన్న ఉద్రేకం బౌద్ధుల్లో ఎప్పటికీ రాదు. హింస వల్ల మనం ఏమీ సాధించలేమని అంబేద్కర్ చెప్పాడు. దళితుల్లో విద్య, జ్ఞానం సంయమనం ఉన్నాయి. దళితులు ప్రత్యామ్నాయ సంస్కృతిని నిర్మిస్తున్నారు. హిందూ దేవుళ్లంతా హంతకులు అని దళితులకు తెలుసు. అందుకే దళితులు హిందూమతం నుండి బయటకు వచ్చి అంబేద్కర్ బౌద్ధాన్ని స్వీకరిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రతిపక్ష విపక్ష మిత్రపక్షాల్లో ఉన్న రాజకీయవేత్తలే కాక, సామాజిక సాంస్కృతిక వైజ్ఞానిక రంగంలో పనిచేస్తున్న వారిని కూడా కలుపుకొని వెళ్లవలసిన చారిత్రక బాధ్యత అందరిమీద ఉంది. మైనార్టీలు ఐక్యమైనప్పుడు మెజార్టీ అవుతారు. మెజార్టీగా ఉన్నవారు ఎప్పుడూ శాస్త్రీయంగా మైనార్టీలే. భారతదేశ రాజ్యాంగ సూత్రమే ఇది. ఎప్పటికైనా హేతువాదానిదే విజయం. మైనార్టీలు కూడా మతం మత్తును వదిలి హేతువాదంలోకి రావాలి. చార్వాక దర్శమే మొదటి భారతీయ దర్శనం. అదే భారతీయులకు విముక్తి దర్శనం కూడా.

చార్వాక దర్శన మార్గం

ఒకసారి చార్వాక దర్శన సూత్రాలను చూద్దాం.

శ్లో॥ యావజ్జీవం సుఖం జీవేత్ నాస్తి మృత్యోరగోచర:॥
భస్మీ భూతస్య దేహస్య పునరాగమనం కుత:॥

తా॥ జీవించినంత కాలం సుఖంగా జీవించాలి. మృత్యువు తర్వాత యింకేమీ లేదు. బూడిదయిన శరీరం తిరిగి వచ్చుట ఎట్లు?

మృత్యువు తర్వాత ఇంకేమీ లేదనే విషయాన్ని చార్వాకుడు సుమారు ఇప్పటికి మూడువేల సంవత్సరాల నాడే చెప్పారు. పునర్జన్మ సిద్ధాంతాన్ని శాస్త్రీయంగా ఖండించారు. జీవితానికి అర్థం చెప్పారు.

శ్లో॥ త్యాజ్యం సుఖం విషయసంగమ జన్మపుంసాం
దు:ఖోప సృష్టమితి మూర్ఖ విచారణై షా।
వ్రీహీన్ జహాసతి సితోత్తమ తండులాఢ్యాన్
కోనామ భోస్తుష కణోప హితాన్ హితార్థ॥

జీవితం పంచేంద్రియ సంబంధం వలన కలిగే సుఖదుఃఖాలతో కూడియుంటుంది,గాన, మానవులు జీవితాన్ని విడిచిపెట్టాలి అనెడి మాట మూర్ఖుల అభిప్రాయం. పొట్టతో కూడి ఉండనంత మాత్రమున స్వచ్ఛమయిన ధాన్యాన్ని వివేకవంతుడు విడిచిపెడతాడా? సుఖ దుః ఖాలతో కూడియున్న జీవితంలో దుఃఖం ఉన్నది కాబట్టి ఈ జీవితం వ్యర్థమనే వేదాంత తత్త్వాలు అసత్యపూర్ణమయినవి.

అగ్ని హెూత్రం త్రమో వేదా: త్రిదండం భస్మగుణనం।
బుద్ధి పౌరుష హీనానాం జీవికేతి బృహస్పతి:॥

అగ్ని హెూత్రం, మూడు వేదాలు, త్రిదండాలు, విభూతి రాసుకోవడం ఇటువంటివి అన్నీ కూడా బుద్ధీ పౌరుషం లేని వారి యొక్క జీవన మార్గాలు అని చార్వాకుల నాస్తిక గురువు బృహస్పతి చెప్పాడు.

అంగనాలింగనాత్ జన్య సుఖమేవ పుమర్థతా।
కంటకాది వ్యథాజన్యం దు:ఖం నిరయ ఉద్యతే॥

పురుషునికి స్త్రీకి కౌగిలించుకోవడం వల్ల వచ్చిందే సుఖం. ముల్లు గుచ్చుకోవడం మొదలయిన వాటివల్ల కలిగే దుఃఖమే నరకం. ఇంక వేరే స్వర్గ నరకాలు లేవు. (పంచేంద్రియాలకు అందని స్వర్గ సుఖాలు లేవని వీరు భావించారు). స్వర్గం నరకం అనేవి సుఖ దుఃఖాలకు సంకేతం తప్ప మరేమీ కాదు. ఆ స్వర్గ నరకాలు పైన ఎక్కడా లేవు. స్వర్గం కేవలం కల్పితం. స్వర్గం రత్న వైఢూర్య గోమేధిక పుష్య రాగమణులతో కూర్చబడింది అనేది ఊహ. ఆ వజ్ర వైఢూర్యాలన్నీ భూతలంలో దొరికే రాళ్లు. స్వర్గానికి పురుషుడు రంభా, ఊర్వశి, మేనకల దేవ వేశ్యల కోసం వెళితే, మరి స్త్రీలు ఎవరికోసం స్వర్గానికెళ్లాలి? ఇంద్రుని కోసమా! వరుణుడి కోసమా..! ఎదురుగా ఉన్న భర్తను అభిమానించకుండా రాళ్లను రప్పలను కొలిచే స్త్రీలు భర్త సుఖాన్ని ఇచ్చే సమయం వచ్చేటప్పటికీ తిథి వార నక్షత్రాలు చూపించి భర్తను వేధిస్తున్నారు. గుళ్ల వెంట తిప్పమని, అన్నవరం, తిరుపతి వంటి క్షేత్రాలకు తీసుకువెళ్లమని కోరుతున్నారు. మరి తిరుపతి వెంకటేశ్వరస్వామికి ఇద్దరు భార్యలు కదా! మరి ఎందుకు ఆడవాళ్లు ఎక్కువగా తిరుపతి వెళ్తున్నారు? ఆ మురికి నీళ్లల్లో ఎందుకు స్నానాలు చేస్తున్నారు? గంటలు, రోజులు నిలబడి ఆ ముక్కు, ముఖం లేని వెంకటేశ్వరస్వామిని ఎందుకు దర్శించుకుంటున్నారు? ఇవన్నీ కూడా చార్వాక దర్శనం చదవకపోవడం వల్ల వచ్చే అనర్థాలు.

ఆడవాళ్లు, మగవాళ్లు ఇద్దరు కలిసి గుళ్లు, గోపురాలకు ఖర్చు పెట్టినదంతా తమ ఆరోగ్యం కోసం కూడా ఖర్చుపెట్టుకోవడం లేదు. వ్రతాలు నోములు అని చెప్పి శరీరాన్ని శుష్కింపచేసుకుని అనేక వ్యాధులకు గురై చనిపోతున్నారు. అందుకే చార్వాకులు దంతా అబద్ధమని వ్యాఖ్యానించారు.

ఈ విషయాన్ని కందుకూరి వీరేశలింగం పంతులుగారు తన ప్రహసనాల్లో నిశితంగా ఖండించారు. చార్వాక దర్శనం భారతీయ భౌతికవాదం. చార్వాక దర్శనం ప్రతి పాఠశాలలో పాఠ్య గ్రంథంగా పెడితే విద్యార్థుల్లో భారతదేశ దర్శనాలపై నూతన అవగాహన వస్తుంది. చార్వాక దర్శనం మానవతావాద దర్శనం మానవ పరిణామాన్ని అది బోధిస్తుంది. దేవుళ్ల ఆధిపత్యాన్ని కూలగొడుతోంది. మనిషిని ప్రేమించడం, సంఘాన్ని ప్రేమించడం, జీవితాన్ని ప్రేమించడం నేర్పుతోంది. జీవన సత్యాలను బోధిస్తుంది. అందుకే మళ్లీ మనం చార్వాకుల యుగాన్ని పునర్నిర్మించాలి. ఈ దిశగా భారతదేశ పునరుజ్జీవ నోద్యమానికి నడుం కడదాం...

(రచయిత ఆంధ్రప్రదేశ్ హేతువాద సంఘ వ్యవస్థాపకులు, పూర్వ ప్రధాన కార్యదర్శి)

వీ

తత్వశాస్త్రం కొంతే, సొంత కవిత్వమే అంతా...-4

రంగనాయకమ్మ రాసిన 'తత్వశాస్త్రం - చిన్న పరిచయం' పుస్తకం తప్పుల తడక అని విమర్శిస్తున్నారు

లంకా పాపిరెడ్డి

(గత సంచిక తరువాయి భాగం...)

గతితర్క నియమాలు ప్రకృతి నుండి గ్రహించినవి కావనుకుంటూనే అవకాశవాదంతోనే వాటిని వివరించారు. అవకాశవాదంతో వివరిస్తే వక్రీకరించడమే జరుగుతుందని రంగనాయకమ్మ మరోసారి రుజువు చేశారు. 'ఎంగెల్స్ చెప్పాడు కాబట్టి చూద్దాం' అని మొదలు పెట్టి, మూడు నియమాలను కూడా పనికి రాని నియమాలుగా నిరూపించడానికే ప్రయత్నించారు. గతితర్కంలో మొదటి నియమం, పరిమాణం గుణంగా మారడం గురించి, అదీఇదీ అంతా చెప్పి చివరకు, "జీవశాస్త్రంలో అయితే, పురుగు సీతాకోక చిలుకగా మారడాన్నీ; గుడ్డు పిల్లగా మారడాన్నీ; చూశాం. కానీ మానవ సమాజ చరిత్రలో అయితే, ఈ నియమం ప్రతి దశలోనూ పని చేస్తుంది – అనడం మీద నాకు సందేహం." (పేజీ75) అవును మరి అవకాశవాదం అంటే ఇలాగే ఉంటుంది. ముందేమో గతితర్క నియమాలు అసలు ప్రకృతి నుండి గ్రహించినవే కాదు అన్నారు. ఇపుడేమో ఆఁ అవును ప్రకృతిలో ఈ నియమం కనిపిస్తున్నది కాని సమాజానికి పనికి వస్తుందా అని సందేహం వెలిబుచ్చుతారు. చివరికి అన్ని సందేహాలను సంఘటితం చేసి, గతితర్కం పైన యుద్ధం చేయడమే రంగనాయకమ్మగారి వ్యూహం.

గతితర్క నియమాలలో రెండవ నియమం విరుద్ధాంశాల మధ్య ఐక్యత (వైరుధ్యాలు). ఈ రెండవ నియమం గురించి కూడా వివరిస్తూ ఎన్నో వ్యతిరేక వ్యాఖ్యలు చేశారు. చివరికి, "అంటే ప్రకృతిలో వ్యతిరేకతలు (వైరుధ్యాలు), సమాజంలో వ్యతిరేకతలు ఒకే రకం కావని అర్థం. కాబట్టి ప్రకృతి వ్యతిరేకతల సూత్రాలే సమాజానికి యథాతథంగా వర్తిస్తాయి అనడానికి వీలు లేదు." (పేజీ 81) అంటారు రంగనాయకమ్మ. ఇంకొంత మార్పు లేదా ఇంకొంత అవకాశవాదమని చెప్పవచ్చు. ఇప్పుడు ప్రకృతిలో ఉన్న వైరుధ్యాలు, సమాజంలో ఉన్న వైరుధ్యాలు వేరు వేరు అంటున్నారు. అంటే ఇపుడు రంగనాయకమ్మగారికి గతితార్కిక నియమాలు ప్రకృతిలోనూ, సమాజంలోనూ కనిపిస్తున్నాయి. కాకపోతే వేరువేరుగా కనిపిస్తున్నాయి. ఎందుకంటే ఇక్కడ కూడా ఆ ప్రకృతి నియమం సమాజానికి వర్తించదు అని చెప్పడం కొరకే. మరింత సులువుగా అంగీకరింప చేయడం కొరకే ఈ విధంగా చెప్పడం. కాని ఎంగెల్స్ మాత్రం ఈ నియమాలు సమాజానికీ, ఆలోచనకూ కూడా వర్తిస్తాయని అంటాడు. ఎంగెల్స్ చెప్పాడు కాబట్టి చూద్దాం అని చెప్పిన రంగనాయకమ్మ, ఇపుడు ఎంగెల్స్ చెప్పినా ఒప్పుకోని పరిస్థితి వద్దకు చేరుకున్నారు. "హెగెల్ చెప్పిన వ్యతిరేకతల నియమం, ప్రకృతికి వర్తించినట్టే సమాజానికి కూడా వర్తిస్తుందా – అనేది అసలు ప్రశ్న. అలా వర్తించదు. కాని ఎంగెల్స్ మాటల్లోనే,' హెగెల్ చెప్పిన నియమాలు ప్రకృతికే గాక సమాజానికి, జిజ్ఞాసకీ (ఆలోచన) కూడా వర్తిస్తాయి,' అని ఉంటుంది." (పేజీ82) అంటే ఎంగెల్స్ చెప్పాడు కాని అలా వర్తించదు అని రంగనాయకమ్మ చెపుతున్నారు అన్నమాట. మూడవ నియమాన్ని కూడా పరిశీలించిన తరువాత, అసలు హెగెల్ నియమాలు ఎంత వరకు పనికివస్తాయనేది తేలుతుందని కూడా అంటారు. అంటే రంగనాయకమ్మ అన్ని నియమాలను తిరస్కరించబోతున్నారన్న మాట.

ఇక మూడవ నియమం గురించి కూడా రంగనాయకమ్మ ఏమన్నారో చూద్దాం. నిజానికి ఈ మూడవ నియమం అంటేనే రంగనాయకమ్మగారికి కోపం కట్టలు తెంచుకుంటుంది. ఎందుకంటే, అభావం, అభావం చెందడం అనే ఈ మూడవ నియమం నిరంతర అభివృద్ధి గురించి చెపుతుంది. ఈమూడవ నియమం వల్లనే రంగనాయకమ్మ గారి కలల సమాజం, కమ్యూనిజం కూడా అభివృద్ధిలో భాగంగా మారిపోతుంది. అందుకే ఈ నియమం అంటే రంగనాయకమ్మగారికి చాలా వ్యతిరేకత. అయితే అసలు రంగనాయకమ్మ ఈ నియమాన్ని అర్థం చేసుకోలేదు. కాలేదు. అందుకే, "అభివృద్ధులు ఎక్కడా ఆగకపోతే, ఏ ప్రత్యేక అంశమూ తన ప్రత్యేకతతో తను నిలబడదు. ప్రకృతిలో ఏ ప్రత్యేక అంశం అయినా, దాని పరిధిలో అది ఆగి, దాని చర్య అది నిర్వహించాలి." (పేజీ 85) అంటారు. అలాగే "ఈ నెగేషన్ నియమం చెప్పే అభివృద్ధి మీద నాకు చాలా పెద్ద సందేహం" (పేజీ 85) అని కూడా అంటారు. ఇప్పటి వరకు చాలానే అంటే చాలానే సందేహాలు చూశాము. కాని ఇది మాత్రం ప్రత్యేకం. ఇది చాలా పెద్ద సందేహం. తను అర్థం చేసుకోలేక, మార్క్స్ ఎంగెల్స్‌లను కూడా సందేహం పరిధిలోకి లాగారు, రంగనాయకమ్మ. "హెగెల్ నియమాల్ని మార్క్స్ ఎంగెల్స్‌లు ఎందుకు అంతగా ఇష్టపడ్డారు" (పేజీ 85) అంటారు. సాధారణంగా ఇటువంటి సందేహం వచ్చినపుడు, మరో సారి ఆ నియమాలను మళ్లీ పరిశీలిస్తారు. మరో సారి అర్థం చేసుకోవడానికి ప్రయత్నిస్తారు. ఎందుకంటే తన గురువుగా చెప్పుకునే మార్క్స్ గారే ఆ నియమాలను అంత ఇష్ట పడుతున్నారంటే, తనే అర్థం చేసుకోవడంలో ఏమైనా లోపం ఉందా అని పరిశీలించుకోవాలి. కాని రంగనాయకమ్మ తన గురువు గారినే పరిశీలనకు గురి చేశారు. హెగెల్ పెద్ద తోపు ఏమి కాదు. ఆయన చెప్పిన దాంట్లో పెద్ద గొప్ప విషయమూ ఏమి లేదు. కాకపోతే, హెగెల్ చెప్పిన నియమాలలో "మార్పులు–అభివృద్ధి అనే మాటలు మార్క్స్ ఎంగెల్స్‌ల్ని ముగ్ధుల్ని చేశాయి." అంటారు. కేవలం రెండు తియ్యటి మాటల కొరకు 'తప్పుడు నియమాలను' జీవితాంతం అంగీకరించే అపరిపక్వ, అమాయక చిన్న పిల్లవాడా మార్క్స్ ? అటువంటి 'అమాయక చక్రవర్తి' రంగనాయకమ్మగారికి గురువు ఎలా అయ్యాడో అర్థం కాదు. మార్క్స్ – ఎంగెల్స్‌లు, హెగెల్‌ను మరీ ఎక్కువగా గౌరవించారనే ఫిర్యాదు కూడా ఉంది రంగనాయకమ్మ గారికి. మంచి మాటలు చెప్పినవారిని గౌరవించాల్సిందే,"కాని ఆ ఇద్దరూ (మార్క్స్, ఎంగెల్స్‌లు) ఆ పని అతిగాచేశారని నా అభిప్రాయం."... ఇంతే అనుకునేరు. "అంతే కాదు, హెగెల్ చెప్పిన నియమాలు సమాజానికి ఎంత వరకు వర్తిస్తాయో, ఆ విషయం మీద కూడా ఆ ఇద్దరు ఎక్కువ పరిశీలన చేయలేదు – అని

కూడా నా అభిప్రాయం." (పేజీ 86) అని చెప్పారు. ముందేమో రెండు మాటలకు పడిపోయారని చెప్పారు. రెండు మూడు పేరాలు దాటేసరికి, అసలు పరిశీలనే సరిగా చేయలేదని అన్నారు. నిజానికి మార్క్స్, ఎంగెల్స్‌లు సరిగా పరిశీలన చేయకపోవడం కాదు, రంగనాయకమ్మ గారే, తను ఎంచుకున్న చట్రానికి అనుకూలంగా ముందే ఏర్పరుచుకున్న అభిప్రాయం వలన, గతితార్కిక నియమాలను సరిగా పరిశీలించ లేదు.

ఈ గతితార్కిక నియమాల గురించి మొత్తంగా ఒకసారి రంగనాయకమ్మ గారి అవగాహనను పరిశీలిస్తే, 1) అసలు గతితార్కిక నియమాలు ప్రకృతి నుండి గ్రహించినవి కావు అన్నారు. 2) మొదటి నియమం గురించి చెపుతూ, ప్రకృతిలో ఈ నియమం కనిపిస్తున్నది కాని ఇది సమాజానికి పనికిరాదు అన్నారు.

3) రెండవ నియమం (వైరుధ్యాలు) గురించి చెపుతూ, గతితార్కిక నియమాలు, ప్రకృతిలోనూ సమాజంలోనూ ఉన్నాయంటు అంగీకరిస్తూనే, అవి వేరువేరు కావున రెండవ నియమం కూడా సమాజానికి పనికిరాదు అన్నారు. 4) ఇక మూడవ నియమం గురించి చెపుతూ, అసలు నిరంతర అభివృద్ధి అనేదే తప్పు. అది ప్రకృతికి పనికిరాదు, సమాజానికీ పనికిరాదు అన్నారు. 5) మార్క్స్ ఎంగెల్స్‌లు, వారికి అనుకూలమైన రెండు మాటలు ఉన్నందుకు, ఈ నియమాలను అంగీకరించినట్లుగా చెప్పారు. (వారి స్థాయిని అవమాన పరిచినారు.)

6) అసలు మార్క్స్ ఎంగెల్స్‌లు ఈ గతితార్కిక నియమాలను, సమాజానికి వర్తిస్తాయో లేదో అని సరిగా పరిశీలించ లేదు అన్నారు. (మంచి మాటల చాక్లెట్స్ తింటూ మరిచి పోయారు.) తత్వశాస్త్రం గురించి, గతితార్కిక నియమాల గురించి, మార్క్స్ ఎంగెల్స్‌ల గురించి, ఇవీ రంగనాయకమ్మగారి అభిప్రాయాలు, అవగాహన.

చివరి మాట లేదా ముగింపు

నిజానికి "తత్వశాస్త్రం చిన్న పరిచయం" అనే పుస్తకానికి ఇది పూర్తి సమీక్ష కాదు. పేరు 'చిన్న పరిచయం' అని పెట్టారు కాని, తత్వశాస్త్రం పైన, మార్క్సిస్టు తత్వశాస్త్రం పైన పెద్ద దాడి రంగనాయకమ్మ గారి పుస్తకం. ఈ మొత్తం దాడిని సమీక్షించాలన్నా, ఎదుర్కోవాలన్నా ఇంకా చాలా వివరంగా రాయవలసి ఉంది. అయితే రంగనాయకమ్మగారి ఈ పుస్తకంపై, స్పష్టమైన అంచనా కొరకు ఇప్పటి వరకు రాసింది సరిపోతుంది. వారి పుస్తకం మొదటి 8 చాప్టర్‌లలోనే వారికి తత్వశాస్త్రం పైన ఉన్న అశాస్త్రీయ అవగాహన అర్థం అవుతుంది. సమాజానికి తత్వశాస్త్రం అవసరమే లేదంటారు. భావవాదం అర్థమే కాలేదు, కాదు కూడా అంటారు. భౌతికవాదాన్ని కూడా, భావవాద దృష్టితో ప్రశ్నించడం కనిపిస్తుంది. తత్వశాస్త్రానికి, సామాజిక శాస్త్రానికి ఉన్న సంబంధాన్ని తలకిందులుగా చూపిస్తారు. వేటికి అవి, అన్ని శాస్త్రాలు ఉన్నాయి, తత్వశాస్త్రం ఎక్కడ ఉంది అంటారు. ఏ చెట్టుకు ఆ చెట్టు, అన్నీ చెట్లే ఉన్నాయి, అడవి ఎక్కడ ఉంది అన్నట్లుగా వాదిస్తారు. అంటే 8 చాప్టర్‌ల వరకే రంగనాయకమ్మగారి తత్వశాస్త్రంలోని ప్రధానమైన అవగాహనా లోపం తెలిసి పోతుంది. ఆ తరువాత 9, 10 చాప్టర్‌లను వదిలేస్తే, అంటే 11 వ చాప్టర్ నుండి 20వ చాప్టర్ వరకు ఉన్న చాప్టర్‌లలో ప్రధానమైనది గతితార్కిక నియమాలు. గతితార్కిక నియమాల గురించి రంగనాయకమ్మ గారి లోపభూయిష్ట అవగాహన ఈ చాప్టర్‌లలో అర్థమైపోతుంది. మొత్తంగానే గతితర్క నియమాలను తిరస్కరిస్తారు. అంటే మార్క్సిజాన్నే తిరస్కరిస్తారు. ఈ విషయం రంగనాయకమ్మ గారికి కూడా తెలుసు. "గతితర్కం లేకపోతే మార్క్సిస్టులు కాలేరు అని లూనాచరెస్కినీ మందలిస్తూ అన్నప్పుడు, లెనిన్ నన్నే మందలించినట్టు నాకు భయం వేసింది." (పేజీ119) అని కూడా రాశారు, రంగనాయకమ్మ. ఈ 20వ చాప్టర్ వరకు, గతితార్కిక నియమాల పట్ల అవగాహన లోపంతో పాటు, వాటిపై దాడి కనిపించినా, ప్రధానం కాదు. కాని 20వ చాప్టర్ తరువాత గతితర్క నియమాల పైన దాడియే ప్రధానంగా కనిపిస్తుంది. మొత్తం మార్క్సిజం పైన్నే దాడి అది. దాని గురించి వివరంగానే రాయవలసి ఉంటుంది. అది రెండవ భాగంగానూ, ప్రత్యేకంగానూ రాయడం అవసరం అనే దానితో ఈ సమీక్షను ఇక్కడికే ముగించాలనుకున్నాను.

ఇంకా రంగనాయకమ్మ పుస్తకంలో శ్రమదోపిడీ, కార్మికవర్గ నియంతృత్వం లాంటి విషయాల గురించి కూడా తప్పుడు అవగాహనలు ఉన్నాయి. మార్క్స్ ఎంగెల్స్‌లకు ముందు మానవ సమాజంలో దోపిడీ ఉన్నదన్న విషయం ఎవరికీ తెలవదు అంటారు. కార్మికవర్గ నియంతృత్వంతో ఏకీభవిస్తున్నట్లుగా చెపుతూనే దాన్ని కార్మికవర్గ నియంతృత్వం అనడం తప్పు అంటారు. రంగనాయకమ్మగారికి కార్మికవర్గ నియంతృత్వం అంటే ఏమిటో ? దాని అసలు సారాంశం ఏమిటో అర్థం కాలేదు. ఇది కొత్త ప్రశ్న, కొత్త చర్చ ఏమి కాదు. పాత చింతకాయ పచ్చడే. వీటి గురించి కూడా రెండవ భాగంలో చర్చించాలని అనుకుంటున్నాను.

ఇక్కడ ఒక ఆశ్చర్యం గురించి చెప్పడం అసందర్భం కాదనుకుంటాను. రంగనాయకమ్మ పుస్తకంలో, నిరంతర అభివృద్ధి నియమాన్ని మార్క్స్ ఎంగెల్స్‌లు ఎలా అంగీకరించారు? దీనితో కమ్యూనిజం కూడా గతించి పోదా ? ఈ విషయాన్ని మార్క్స్ ఎంగెల్స్‌లు ఎందుకు ఆలోచించలేదు, అనే బాధ కోపం అంతా కనిపిస్తుంది. దాని మీదనే దాడి ఎక్కుపెట్టబడ్డది. "మార్క్స్ ఎంగెల్స్‌లకు, నెగేషన్ల నియమం చదివినపుడు, కమ్యూనిజానికి కూడా తిరస్కరణ జరగవలసిందేనా ? సమానత్వ సంబంధాల కన్నా అభివృద్ధి ఉందా ? అనే ప్రశ్నలు రాలేదా – అని నా ఆశ్చర్యం." (పేజీ 92) అని రంగనాయకమ్మ రాశారు. కాని రంగనాయకమ్మగారి అభిమానులు మాత్రం, వీక్షణం పత్రికలో, మార్క్స్ ఎంగెల్స్‌లు కమ్యూనిజమే మానవ సమాజానికి అంతిమ దశని చెప్పారంటూ 'రుజువు' చేయడానికి పాపం చాలా అబద్దాలు ఆడారు. వారు మరొక్క సారి రంగనాయకమ్మగారి పుస్తకం చదవాలి.

చివరిగా.... ప్రపంచాన్ని మనం ఎటువంటి దృష్టి కోణం నుండి చూస్తున్నాం అనే విషయమే, అంటే ప్రకృతిని, మానవ సమాజాన్ని ఎటువంటి దృష్టి కోణం నుండి చూస్తున్నామనే విషయమే మనము, భౌతికవాదులమా? భావవాదులమా ? అనే విషయాన్ని నిర్ణయిస్తుంది. మనం భౌతిక వాదులమా? భావవాదులమా ? అనే విషయమే మనం ఎవరి పక్షానికి చెందిన వాల్లమో, అంటే, శ్రమ చేసే వారి పక్షం వాల్లమా? శ్రమ దోపిడి చేసే వారి పక్షం వాల్లమా? అనే విషయాన్ని తేల్చుతుంది.

కావున తత్వశాస్త్రంతో అవసరం లేదు అనేవారు, అంతిమంగా దోపిడీ చేసే వారికే ఉపయోగపడతారు. మానవ సమాజ చరిత్రను గతితార్కిక భౌతికవాద దృక్పథంతో చూసేవారు మాత్రమే, శ్రమదోపిడీ గురించి తెలుసుకోగలుగుతారు. భావవాద దృక్పథంతో చూసే వారు, అసలు దోపిడీ అనేదే లేదంటారు. అంతా మాయ అంటారు.

మానవ సమాజాన్ని గతితార్కిక భౌతికవాద దృష్టితో చూసేవారు మాత్రమే సమాజం అభివృద్ధి చెందుతూ ఉంటుందని చెపుతారు. సమాజాన్ని జడతార్కిక భౌతికవాద దృష్టితో చూసే వారు మాత్రం, వారికి ఇష్టమైన సామాజిక వ్యవస్థ అంతంకాదు అని చెపుతారు.

(అయిపోయింది)

(రచయిత సామాజిక కార్యకర్త)

వీ

ప్రజాకళామండలి 20 ఏళ్ల సభలు

ప్రజా సాంస్కృతికోద్యమ అమరుల స్మృతిలో ప్రజా కళామండలి 20 ఏళ్ల సభలు సెప్టెంబర్ 24, 25 తేదీల్లో హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించింది. ఈ సభలకు రాష్ట్ర అధ్యక్షుడు జాన్ అధ్యక్షత వహించగా విరసం నేత కాశీం ప్రారంభోపన్యాసం చేశారు. వక్తలు మాట్లాడుతూ బండి యాదగిరి, సుద్దాల హన్మంతు, సుబ్బారావు పాణిగ్రాహి వారసత్వాన్ని ముందుకు తీసుకుపోవాలన్నారు. పౌరహక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జి. లక్ష్మణ్ ప్రజా కళామండలి 20 ఏళ్ల ప్రత్యేక సంచికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ పాడిన పాటల సిడి సాంస్కృతికోద్యమ సేనాని ఆవిష్కరణతో పాటు బెల్లి లలిత పై రూపొందించిన డాక్యుమెంటరీని కూడా ఆవిష్కరించారు. ఈ సభలకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి కళాకారులు, అభిమానులు హాజరయ్యారు.

ప్రజాభిప్రాయ సేకరణను వ్యతిరేకిస్తున్న ప్రజలు

రంగారెడ్డి జిల్లా యాచారం మండలం మేడిపల్లిలో ఫార్మాసిటీ ఏర్పాటుకోసం అక్టోబర్ 11న చేపట్టిన ప్రజాభిప్రాయ సేకరణ సభను భూనిర్వాసితులు నిరసన వ్యక్తంచేయడంతో కొద్ది సేపట్లోనే ముగించారు. పెద్దఎత్తున చెక్‌పోస్టులు, 500 మంది పోలీసులను ఏర్పాటు చేశారు. జిల్లా కలెక్టర్ రఘునందనరావు ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజాభిప్రాయ సేకరణ సభకు ఆధార్ కార్డులున్న స్థానికులే రావాలన్నారు. మీడియాను అనుమతించలేదు. ఈ కార్యక్రమంలో ప్రతిపక్ష పార్టీల నాయకులు పాల్గొన్నారు. ఫార్మాసిటీ వల్ల పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని, ప్రజల ఆరోగ్య పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని ఫార్మాసిటీకి అనుమతి ఇవ్వొద్దని కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు.

బెల్ట్‌షాపును ధ్వంసం చేసిన మహిళలు

పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం సుగ్లాంపల్లి శివారు హన్మాండ్లపల్లి గ్రామంలోని బెల్ట్‌షాప్‌ను మహిళలు అక్టోబర్ 13న ధ్వంసం చేశారు. తాము రోజంతా కష్టపడి కూలి చేసి సంపాదించిన సొమ్ముతో తమ భర్తలు తాగి వచ్చి తమను కొడుతున్నారని పలువురు మహిళలు ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. బెల్ట్ షాప్ నిర్వాహకులను మహిళలు హెచ్చరించారు. ఎన్నిసార్లు చెప్పినా వినిపించుకోకపోవడంతోనే మద్యం ధ్వంసం చేసినట్లు వివరించారు. అనంతరం సుల్తానాబాద్ పోలీసులకు బెల్ట్‌షాపు రద్దు చేయాలని వినతిపత్రాన్ని అందించారు. బెల్ట్‌షాపులు నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఐఓఏ అధ్యక్షురాలు గరిగంటి సరోజ తదితరులు కోరారు.

మానవహక్కుల వేదిక మహాసభలు

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని పద్మనాయక ఫంక్షన్‌హాల్‌లో అక్టోబర్ 14, 15 తేదీల్లో మానవ హక్కుల వేదిక ఉమ్మడి రాష్ట్రాల 7వ మహాసభలు జరిగాయి. ఈ సందర్భంగా రచయిత శివసుందర్ విద్వేష రాజకీయాల నుంచి ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవాలన్నారు. ఈశాన్య రాష్ట్రాల్లో సైనిక చట్టమే కాకుండా సైనిక పాలన పోవాలన్నారు. 2015 నుంచి ఇప్పటి వరకు 54 మందికి పైగా జర్నలిస్టులు హత్యలకు గురయ్యారన్నారు. మతోన్మాద శక్తులు అధికారం చేపట్టాక వాస్తవాలు వెలికితీసే జర్నలిస్టులు హత్యలకు గురవుతున్నారు. మణిపూర్ మానవ హక్కుల కార్యకర్త బబ్లూ లోయితన్‌బం పాలకులు బూటకపు ఎన్‌కౌంటర్‌లను మానుకోవాలన్నారు. సభ అనంతరం పద్మనాయక ఫంక్షన్‌హాల్ నుంచి ఐబి చౌరస్తా వరకు ర్యాలీ తీశారు.

ఆక్వా ఫుడ్ పార్కు దీక్షల భగ్నం

కాలుష్యకారకమైన ఆక్వా ఫుడ్ పార్కును జనావాసాల మధ్య నుంచి తరలించాలని కోరుతూ ఆక్వా ఫుడ్ పార్కు వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం మండలం కె. బేతపూడిలో అక్టోబర్ 14 నుంచి నిరవధిక నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ దీక్షలను భగ్నంచేయడానికి అక్టోబర్ 18న ఉదయమే 400 మంది పోలీసులు ఒకేసారి దీక్ష శిబిరంపై దాడిచేసి కుర్చీలు, ట్యూబ్ లైట్‌లు పగులగొట్టి బీభత్సం సృష్టించారు. దీక్షా శిబిరంలో పాల్గొన్న 21 మందిని బలవంతంగా అరెస్ట్ చేశారు.

కొత్తగూడెంలో పిఓడబ్ల్యు రాష్ట్ర రెండో మహాసభలు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం క్లబ్‌లో ప్రగతిశీల మహిళా సమాఖ్య రాష్ట్ర రెండో మహాసభలు అక్టోబర్ 21, 22,23 తేదీల్లో నిర్వహించారు. ఈ సభలకు ముఖ్య అతిథిగా సోనీసోరీ హాజరై ఛత్తీస్‌గడ్‌లో ఆదివాసీ మహిళలపై అత్యాచారాలు, దాడులకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు. ఆదివాసులను తెలంగాణ ప్రభుత్వం తీవ్ర అణచివేతకు గురిచేస్తుందన్నారు. స్త్రీలపై దాడులను అరికట్టడంలో పాలకులు విఫలమయ్యారన్నారు. మొదటి రోజు మార్కెట్ యార్డ్ నుంచి ర్యాలీగా బయలుదేరి మొర్రేడు వంతెన, ఎంజి రోడ్డు, సూపర్ బజారు, బస్టాండ్ మీదుగా కొత్తగూడెం క్లబ్‌కు చేరుకున్నారు.

పత్తికి గిట్టుబాటు ధరకోసం రైతుల ఆందోళన

పత్తిలో తేమ 12 శాతంకన్నా ఎక్కువ ఉందంటూ పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో సిసిఐ అధికారులు అక్టోబర్ 23న పత్తికొనుగోలు చేయలేదు. సాంకేతికత లోపం పేరుతో అన్‌లైన్‌ను పక్కనపెట్టారు. ఇదే అదునుగా భావించి వ్యాపారులు పత్తి క్వింటాల్‌కి రు. 1,000 నుండి 1,500 వందలకు ఇస్తామని చెప్పారు. దీంతో ఆగ్రహించిన రైతులు పత్తి ఏరడానికైన కూలీ కూడా రావడం లేదంటూ పెద్దపల్లి జాతీయ రహదారిపై రాస్తారోకో చేశారు. పత్తిని తగుల బెట్టడమో లేదా గిట్టుబాటు ధర చెల్లించడమో జరగాలని డిమాండ్ చేశారు. ఒక క్వింటాల్ పత్తికి రు. 7,000 ఇవ్వాలని రైతులు డిమాండ్ చేశారు.

విశాఖలో చైతన్య మహిళా సంఘం ధర్నా, అరెస్టు

తమను మావోయిస్టులుగా చిత్రీకరిస్తూ పోలీసులు, ప్రభుత్వం మహిళా ఉద్యమాలను అణచివేస్తున్నారని ఆరోపిస్తూ మహిళా చేతన, చైతన్య మహిళా సంఘం (సిఎంఎస్) తదితర ప్రజా సంఘాలు అక్టోబర్ 25న విశాఖపట్నంలోని జివిఎంసి గాంధీపార్క్ వద్ద ధర్నా నిర్వహించాయి. ఇటీవల 'ఆదివాసి విద్యార్థిని సంఘం', 'విద్యార్థి చైతన్య సంఘం' పేర్లతో పోలీసులు విశాఖ, పాడేరు, పార్వతీపురం ప్రాంతాల్లో పోస్టర్లు, బ్యానర్లు, ఫ్లెక్సీలు వేసి దుష్ప్రచారం చేయడాన్ని ఖండిస్తూ ధర్నా నిర్వహించారు. ధర్నా ప్రదేశం చుట్టూ సిఎంఎస్ సభ్యుల ఫోటోలతో ఉన్న పోస్టర్లు, బ్యానర్లు కట్టారు. సిఎంఎస్ సభ్యుల ఫోటోలున్న, ఫ్లెక్సీలు, బ్యానర్లతో గిరిజనులతో పోలీసులు ధర్నా ప్రదేశంలోనే ర్యాలీ నిర్వహించారు. దీంతో అక్కడ ఉద్రిక్తత నెలకొంది. తమ ఫోటోలున్న బ్యానర్లను మహిళా సంఘాల ప్రతినిధులు లాక్కొని కాల్చడంతో పోలీసులు అడ్డుకొని ప్రతిఘటించిన వారిని ఈడ్చుకుంటూ వ్యాన్లలో ఎక్కించి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా పలువురు మహిళా సంఘాల ప్రతినిధులను అరెస్టు చేశారు. పోలీసుల చర్యలను నిరసిస్తూ పలు ప్రజా సంఘాల సభ్యులు పోలీస్‌స్టేషన్ వద్ద ధర్నా చేశారు.

గౌరీ లంకేశ్ హత్యకు పాత్రికేయుల నిరసన

జర్నలిస్టులపై జరుగుతున్న దాడులు, హత్యాకాండలను నిరసిస్తూ దేశ రాజధాని ఢిల్లీలోని ప్రెస్‌క్లబ్ వద్ద అక్టోబర్ 2న జర్నలిస్టులు మానవహారంగా ఏర్పడి పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఎన్‌డిటివి జర్నలిస్టు రవీశ్ కుమార్ తనకు సెప్టెంబర్ 22న వాట్సాప్‌లో వచ్చిన బెదిరింపు మెసేజ్ స్క్రీన్ షాట్‌ను సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. గౌరీ లంకేశ్‌కు పట్టిన గతే నీకు పడుతుందంటూ పదేపదే బెదిరింపు మెసేజ్‌లు వస్తున్నట్లు రవీశ్ కుమార్ పేర్కొన్నారు.

జమ్మూ కశ్మీర్‌లో నిత్యం దాడులు, ప్రతిదాడులు

జమ్మూ కశ్మీర్‌లోని శ్రీనగర్ విమానాశ్రయంను ఆనుకొని ఉన్న బిఎస్ఎఫ్ 182 బెటాలియన్ హెడ్‌క్వార్టర్స్‌లోకి అక్టోబర్ 3న ముగ్గురు మిలిటెంట్లు ప్రవేశించి కాల్పులు జరిపారని, ఈ కాల్పుల్లో బిఎస్ఎఫ్ అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ బి.కె. యాదవ్ (50) మరణించగా మరో ముగ్గురు జవాన్లు గాయపడ్డారని జమ్మూ కశ్మీర్ డిజిపి ఎస్.పి. వైద్ తెలిపారు. అక్టోబర్ 9న జమ్మూకశ్మీర్‌లో వేర్వేరు ప్రాంతాల్లో జరిగిన కాల్పుల్లో నలుగురు మిలిటెంట్లు మృతిచెందారు. ఒక జవాను మృతిచెందాడని జమ్మూకశ్మీర్ డిజిపి ఎస్‌పి వైద్ తెలిపారు.

గోద్రా ఘటనపై గుజరాత్ హైకోర్టు తీర్పు

గోద్రా రైలు దహనం, అందులో 59 మంది మరణానికి సంబంధించిన కేసులోని నిందితుల్లో 11 మందికి ప్రత్యేక న్యాయస్థానం విధించిన మరణ దండనను యావజ్జీవ కఠిన కారాగార శిక్షగా మారుస్తూ గుజరాత్ హైకోర్టు అక్టోబర్ 9న తీర్పునిచ్చింది. మరో 20 మంది నిందితులకు మరణ దండనే సబబని ప్రకటించింది. శాంతి భద్రతల నిర్వహణలో రైల్వే శాఖ, రాష్ట్ర ప్రభుత్వం విఫలమయ్యాయని వ్యాఖ్యానించింది. బాధితుల కుటుంబాలకు రు. 10 లక్షల చొప్పున పరిహారాన్ని చెల్లించాలని ఆదేశించింది.

నజీబ్ కోసం విద్యార్థుల ఆందోళన

గతేడాది అదృష్యమైన జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ (జెఎన్‌యు) విద్యార్థి నజీబ్ జాడ ఎక్కడ అంటూ విద్యార్థులు, నజీబ్ కుటుంబ సభ్యులు సిబిఐ కార్యలయం ముందు అక్టోబర్ 13, 14 తేదీల్లో ఆందోళన చేశారు. రాత్రి కూడా విద్యార్థులు సిబిఐ కార్యాలయం ముందు రోడ్డుపైనే పడుకున్నారు. ఏడాదైనా సిబిఐ ఏం చేస్తుందని విద్యార్థులు ప్రశ్నించారు. గతేడాది అక్టోబర్ 14 రాత్రి నుంచి నజీబ్ అదృశ్యమైన నుంచి జెఎన్‌యు విద్యార్థులు, విద్యార్థి సంఘాలు, కుటుంబ సభ్యులు ఆందోళన చేస్తున్నారు. నజీబ్ ఆచూకీ కోసం ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ కూడా వేశారు. సుదీర్ఘ విచారణ అనంతరం నజీబ్ ఆచూకీ కోసం సిబిఐ దర్యాప్తుకు కోర్టు ఆదేశించింది. జెఎన్‌యుఎస్‌యు ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ నజీబ్ ఆచూకీకి సంబంధించిన కేసు వివరాలను తెలపాలని కోరారు.

బీహార్‌లో దళితుల ఇండ్లు దహనం

బీహార్‌లోని ఖగారియా జిల్లాలోని ఛసీమా గ్రామంలో 55 మంది దళితుల ఇండ్లను గుర్తుతెలియని వ్యక్తులు అక్టోబర్ 19న తగులబెట్టారు. ఈ ఘటనలో గృహోపకరణాలు, నిత్యావసర వస్తువులు కాలిపోయాయి. పశువులు, గొర్రెలు మృత్యువాతపడ్డాయి. ఈ గ్రామానికి చెందిన దళితుల స్థలాన్ని బలవంతంగా లాక్కోవాలని మరో వర్గం గత కొంతకాలంగా ప్రయత్నిస్తోందని, నిలువనీడలేని దళితులు భూమిని వదులుకోకుండా భూకామాందులకు ఎదురు నిలిచారని ఆ గ్రామ సర్పంచ్ తెలిపారు. తమ గ్రామంలోకి 50 మంది దుండగులు చొరబడి ఇండ్లకు నిప్పంటించడం తాను ప్రత్యక్షంగా చూశానని గ్రామ సర్పంచ్ అర్జున్ సదా పోలీసులకు ఫిర్యాదు చేశారు.

హిమాచల్‌ప్రదేశ్, గుజరాత్ అసెంబ్లీలకు ఎన్నికలు

హిమాచల్‌ప్రదేశ్ అసెంబ్లీకి గల 68 స్థానాలకు నవంబర్ 9న ఎన్నికలు నిర్వహించనున్నట్లు కేంద్ర చీఫ్ ఎలక్షన్ కమీషనర్ ఎకె జోతి అక్టోబర్ 12న వెల్లడించారు. గుజరాత్ రాష్ట్ర అసెంబ్లీకి డిసెంబర్ 9,14 తేదీల్లో పోలింగ్ నిర్వహిస్తామని, హిమాచల్‌ప్రదేశ్‌తో పాటుగానే 18న ఓట్ల లెక్కింపు చేపడతామని కేంద్ర ఎన్నికల కమీషనర్ అక్టోబర్ 25న ఢిల్లీలో ప్రకటించారు. 182 స్థానాలున్న గుజరాత్ అసెంబ్లీకి తొలి దశలో 89, రెండో దశలో 93 స్థానాలకు ఎన్నికలు నిర్వహిస్తామన్నారు. హిమాచల్‌ప్రదేశ్, గుజరాత్ అసెంబ్లీలకు జనవరి 22, 2018తో ముగియనుంది.

మహారాష్ట్రలో ఆర్‌టిసి ఉద్యోగుల సమ్మె

మహారాష్ట్ర స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్(ఎంఎస్ఆర్‌టిసి) ఉద్యోగులు అక్టోబర్ 16 అర్ధరాత్రి నుంచి సమ్మెకు దిగారు. ప్రభుత్వం తక్షణమే ఫిఫ్త్ పే కమిషన్ ప్రకారం తమ జీతాలను పెంచాలని డిమాండ్ చేశారు. ఎంఎస్ఆర్‌టిసిలో దాదాపు ఒక లక్ష మంది ఉద్యోగులుంటారు. వీరంతా విధులకు గైర్హాజరై నిరసన తెలిపారు. ఫలితంగా పూనె, రత్నగిరీ, షోలాపూర్, థానె డిపోల్లోనే దాదాపు 17 వేల బస్సులు నిలిచిపోయాయి. ఆర్‌టిసి ఉద్యోగులు సమ్మెకు దిగడంతో ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు.

కోల్‌కతా ఫిల్మ్ ఇనిస్టిట్యూట్‌లో విద్యార్థుల నిరసనలు

బెంగాల్ రాజధాని కోల్‌కతాలోని సత్యజిత్ రే ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఇనిస్టిట్యూట్ అడ్మినిస్ట్రేషన్ వ్యవహరిస్తున్న తీరుకు వ్యతిరేకంగా విద్యార్థులు అక్టోబర్ 17న పెద్ద ఎత్తున నిరసన చేపట్టారు. 14 మంది విద్యార్థినులను బహిష్కరించడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్యలపై నిలదీస్తే బహిష్కరిస్తారా? అని ప్రశ్నించారు. అడ్మినిస్ట్రేషన్ అనుసరిస్తున్న నియంతృత్వ పోకడలను ఇకనైనా మానుకోవాలన్నారు. హాస్టళ్లలో మౌలిక సదుపాయాలు కల్పించడం, తక్కువ జరిమానాలు విధించడంతో పాటు క్యాంపస్‌లో ప్లేస్ మెంట్ సెల్‌ను ఏర్పాటుచేయాలని విద్యార్థులు డిమాండ్ చేశారు.

'ది వైర్' పై దావాను ఖండించిన జర్నలిస్టు సంఘాలు

తన అవినీతిపై వార్తలను వెల్లడించిన 'ది వైర్' వెబ్‌సైట్‌పై బిజెపి అధ్యక్షుడు అమిత్‌షా కుమారుడు జయ్‌షా పరువు నష్టం దావా వేయడాన్ని జర్నలిస్టు సంఘాలు తీవ్రంగా ఖండించాయి. మోడీ సర్కారు అధికార పగ్గాలు చేపట్టిన తరువాత జయ్‌షాకు చెందిన కంపెనీ టర్నోవర్ అకస్మికంగా వేల రెట్లు పెరిగిన దానిపై 'ది వైర్' వార్తా కథనాలు వెలువరించింది. జైయ్‌షా దాఖలు చేసిన పరువునష్టం దావా జర్నలిస్టులను, వార్తా సంస్థలను వేధించి వారిని భయభ్రాంతులకు గురిచేయడానికేనని జర్నలిస్టు సంఘాలు విమర్శించాయి. ఈ మేరకు ఢిల్లీలో అక్టోబర్ 16న జరిగిన సదస్సులో ఢిల్లీ జర్నలిస్టు యూనియన్, నేషనల్ అలయెన్స్ ఆఫ్ జర్నలిస్టులు ఒక తీర్మానాన్ని ఆమోదించాయి. జైయ్‌షా దాఖలు చేసిన పరువునష్టం పిటిషన్ పై అహ్మదాబాద్ కోర్టు స్పందించిందిస్తూ అక్టోబర్ 8న ప్రచురించిన కథనాన్ని ఆధారంగా చేసుకొని ఎలాంటి కథనాలూ రాయవద్దని 'ది వైర్' సంస్థను కోర్టు ఆదేశించింది. వీ

కాటలోనియాలో ప్రజాభిప్రాయ సేకరణ

స్పెయిన్‌లోని ఈశాన్య ప్రాంతంలో స్వయం ప్రతిపత్తి కలిగి ఉన్న కాటలోనియా ప్రత్యేక దేశంగా ఆవిర్భవించేందుకు రెఫరెండం నిర్వహించింది. అక్టోబర్ 2న కాటలోనియాలో జరిపిన ప్రజాభిప్రాయ సేకరణలో 90 శాతం కాటలోనియా ప్రజలు తమకు ప్రత్యేక దేశం కావాలని కోరుకున్నారు. ఈ రెఫరెండంలో దాదాపు ఇరవై లక్షలకు పైగా ప్రజలు పాల్గొన్నారు. అయితే స్పెయిన్ రాజ్యాంగ కోర్టు ఈ ప్రజాభిప్రాయాన్ని రద్దు చేసింది. శాంతియుతంగా ఓటింగ్‌లో పాల్గొన్న ప్రజలపై పోలీసులు భారీ ఎత్తున దాడులు చేశారు. ఈ దాడుల్లో వెయ్యి మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. దీంతో ప్రజలు తీవ్రంగా స్పందించి పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శనలు చేశారు. కాటలోనియా ప్రజలు నిర్వహిస్తున్న సమ్మెకు ప్రభుత్వ ఉద్యోగులతో పాటు కార్మిక సంఘాలు కూడా మద్దతు తెలుపుతున్నాయి. కాటలోనియాలోని ప్రముఖ నగరాలు బార్సిలోనో, గిరోనా, టర్రగోనా, లీడా రాష్ట్రాల్లో ప్రజలు పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శనలు జరిపారు. ప్రత్యేక భాష, సంస్కృతి, సంప్రదాయాలున్న కాటలోనియా ప్రజలు ప్రత్యేక దేశం కోసం తీవ్రంగా పోరాటం సాగిస్తున్నారు.

అమెరికాలో దాడి

అమెరికాలోని లాస్‌వెగాస్‌లో అక్టోబర్ 1న రాత్రి ఒక కల్చరల్ ఈవెంట్‌పై జరిగిన దాడిలో అరవై మందికి పైగా మరణించారు. ఐదు వందల మందికి పైగా గాయపడ్డారు. లాస్‌వెగాస్‌లో ప్రముఖ సింగర్ జేసన్ ఆల్డెన్ సంగీత కార్యక్రమానికి హాజరైన ఇరవై రెండు వేల మంది ప్రేక్షకులపై అక్కడి స్థానికుడైన స్టీఫెన్ ఫెడాక్ అనే వ్యక్తి మిషన్ గన్‌తో విచక్షణారహితంగా కాల్పులు జరిపాడు. అమెరికాలో పెరుగుతున్న అసహనానికి, గన్ సంస్కృతికి ఇది నిదర్శనం. అమెరికా చరిత్రలో జరిగిన కాల్పుల సంఘటనలోఇది పెద్దది.

నోబెల్ అవార్డులు - 2017

నోబెల్-2017 అవార్డులు ప్రకటించారు. అమెరికాకు చెందిన ముగ్గురు వైద్యులు జెఫ్రీ సి. హాల్, హైకెల్ రోస్ బాష్, మైకెల్ డబ్ల్యు యంగ్‌లకు వైద్యరంగానికి సంబంధించి నోబెల్ అవార్డు దక్కింది. మానవ జీవక్రియ, మానసిక ఉద్వేగాల మార్పులను శరీరంలోని అణువులు ఏ విధంగా తమ అధీనంలో ఉంచుకుంటాయో వివరించినందుకు, జీవ గడియారం (సిరాడియన్ రిథమ్)పై చేసిన పరిశోధనలకు ఈ అవార్డు దక్కింది. భౌతికశాస్త్రంలో కూడా ముగ్గురు అమెరికా శాస్త్రవేత్తలకు నోబెల్ అవార్డు లభించింది. రైనర్ వీస్, బారీ సి. బారిష్, కిప్ థోర్న్‌లు గురుత్వాకర్షణ తరంగాలపై పరిశోధనలు జరిపినందుకు ఈ అవార్డు లభించింది. రసాయన శాస్త్రవేత్తలైన జాక్వెస్ దుబోచెట్ (స్విట్జర్లాండ్), జోచిమ్ ఫ్రాంక్ (అమెరికా), రిచర్డ్ హెండర్సన్ (గ్రేట్ బ్రిటన్)లకు రసాయన శాస్త్రంలో నోబెల్ గెలిచారు. ఈ ముగ్గురు జీవకణాలను సూక్ష్మస్థాయిలో అధ్యయనం చేసేందుకు క్రయో ఎలక్ట్రాన్ మైక్రోస్కోపీ విధానాన్ని అభివృద్ధి చేశారు. క్రయో ఎలక్ట్రాన్ మైక్రోస్కోపీ విధానం జికా వైరస్ గుట్టును బయట పెట్టడంలో కీలక పాత్ర పోషించింది. నోబెల్ శాంతి బహుమతి ఇంటర్నేషనల్ క్యాంపెయిన్ టు అబాలిష్ న్యూక్లియర్ వెపన్స్ (ఐసిఎఎన్-ఐకెన్)కు లభించింది. అణ్వస్త్ర ప్రయోగంతో ఎదురయ్యే విధ్వంసకర పరిణామాలపై అవగాహన కల్పిస్తూ, అణ్వస్త్ర నిర్మూలనకు ఐకెన్ కృషి చేస్తోంది. ముఖ్యంగా ఈ ఏడాది జూలై 7న అణ్వాయుధ నిషేధ ఒప్పందానికి ఆమోదం కోసం ఐక్యరాజ్య సమితి చేసిన తీర్మానం వెనుక ఐకెన్ కృషి ఎంతో ఉంది. ఆర్థిక శాస్త్రంలో నోబెల్ బహుమతి అమెరికా ఆర్థికవేత్త, యూనివర్సిటీ ఆఫ్ చికాగోలో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న రిచర్డ్ థాలర్‌కు దక్కింది. బిహేవియరల్ ఎకనామిక్స్‌పై చేసిన అధ్యయనానికి గాను నోబెల్ చేజిక్కించుకున్నారు. ఆర్థిక శాస్త్రానికి, సైకాలజీకి మధ్య గల దూరాన్ని రూపుమాపేందుకు ఆయన అధ్యయనం ఉపకరిస్తుంది.

రోహింగ్యాలు - ఆంగ్‌సాన్ సూకీ

మయన్మార్‌లో రోహింగ్యాలపై జరుగుతున్న దాడులు, నిర్బంధం కొనసాగుతూనే ఉంది. అక్కడి సైన్యం ప్రేరేపిత హింస, సంఘర్షణల నుంచి తప్పించుకునేందుకు రోహింగ్యాలు పొరుగు దేశాలకు వలసలు పోతున్నారు. ఇప్పటికే వేలాది మంది రోహింగ్యాలు నిరాశ్రయులయ్యారు. నిర్బంధం, దాడుల నుంచి పారిపోయి పడవల్లో ప్రయాణిస్తూ పొరుగున ఉన్న బంగ్లాదేశ్ వలసపోతున్నారు. నాటు పడవల్లో వందలాదిగా ప్రయాణం చేస్తూ ప్రమాదవ శాత్తు మునిగిపోవడంతో ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారు. ఇప్పటికే బంగ్లాదేశ్‌లో ఇరవై మూడు చోట్ల ఏర్పాటు చేసిన శిబిరాల్లో దాదాపు ఐదు లక్షల మందికి పైగా రోహింగ్యాలు తలదాచుకుంటున్నారు. రోహింగ్యాలపై సైన్యం జరుపుతున్న దాడిపై నోబెల్ శాంతి గ్రహీత ఆంగ్‌సాన్ సూకీ మౌనం వహించడంపై ప్రపంచ దేశాలు నిరసన తెలుపుతున్నాయి. ఆమెకు 1997లో ఆక్స్‌ఫర్డ్ సిటీ కౌన్సిల్ ప్రదానం చేసిన ఫ్రీడమ్ ఆఫ్ ఆక్స్‌ఫర్డ్ బిరుదును వెనక్కి తీసుకుంది.

సొమాలియాలో బాంబు పేలుళ్లు

సొమాలియా రాజధాని మొగదీషులో భీకరమైన ఉగ్రదాడి జరిగింది. అక్టోబర్ 14న మొగదీషు నగరంలో సొమాలియా విదేశాంగ మంత్రిత్వ శాఖ కార్యాలయం సమీపంలోని ఓ హోటల్ ప్రధాన గేటు సమీపంలో శక్తిమంతమైన బాంబు పేలుడు జరిగింది. ఇది జరిగిన కొద్ది గంటల వ్యవధిలోనే నగర పరిధిలోని మదీనా జిల్లాలో రెండు పేలుళ్లు జరిగాయి. మొత్తం మూడు వందల అరవై మంది మరణించారు. మూడు వందల మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. ఈ ప్రాంతంలో ప్రభుత్వ కార్యాలయాలు, పెద్ద హోటల్స్, షాపింగ్ మాల్స్ ఉండడంతో మృతుల సంఖ్య, గాయపడ్డ వారి సంఖ్య అధికంగా ఉంది. స్థానిక ప్రభుత్వానికి, అల్ షబాబ్ ఉగ్రవాద సంస్థకు నడుమ గత కొంతకాలంగా అంతర్యుద్ధం నడుస్తోంది.

పనామా జర్నలిస్టు హత్య

మాల్టా దేశంలో పనామా కుంభకోణం బయటపెట్టిన జర్నలిస్టు డాఫ్నే కారువనా గాలిజియాను అక్టోబర్ 16న చంపేశారు. ఆమె ప్రయాణిస్తున్న కారులో బాంబు పెట్టి పేల్చివేశారు. మాల్టా ఇండిపెండెంట్ అనే వార్తా సంస్థలో కాలమిస్టుగా పనిచేస్తున్న గాలిజియా 'రన్నింగ్ కామెంటరీ' అనే బ్లాగ్‌ను నిర్వహిస్తున్నారు. మాల్టా ప్రధాని జోసెఫ్ ముస్కాట్ భార్య, విద్యుత్ శాఖ మంత్రి అక్రమంగా నిధులు పొందారన్న విషయం, రక్షణ శాఖలోని అధికారులు, డీలర్ల మధ్య జరిగిన అక్రమాల్ని గాలిజియా బయటపెట్టారు.

చైనా అధ్యక్షుడిగా మరోసారి జీ జిన్‌పింగ్

చైనా కమ్యూనిస్టు పార్టీ (సిపిసి) ప్రధాన కార్యదర్శిగా, దేశాధ్యక్షుడిగా, శక్తిమంతమైన సెంట్రల్ మిలిటరీ కమిషన్ చైర్మన్‌గా జీ జిన్‌పింగ్ మరోసారి ఎన్నికయ్యారు. సిపిసి 19వ జాతీయ కాంగ్రెస్ సమావేశాలు అక్టోబర్ 18 నుంచి 24 వరకు జరిగాయి. ఈ సమావేశాల్లో జీ జిన్‌పింగ్‌ను మరోసారి మూడు పదవులకూ ఎన్నుకున్నారు. లీ క్వెకియాంగ్‌ను మరోసారి ప్రధానిగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో సిపిసి రాజ్యాంగాన్ని సవరించింది. రాజ్యాంగంలో అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ పేరును కూడా చేర్చారు. అలాగే జిన్‌పింగ్ ఆలోచనా విధానాలను కూడా రాజ్యాంగంలో చేర్చారు.

జపాన్ ప్రధానిగా మరోసారి అబే

జపాన్ ప్రధానిగా షింజో అబే మరోసారి ఎన్నికయ్యారు. పార్లమెంట్‌లోని 465 స్థానాలకు జరిగిన ఎన్నికల ఫలితాలను అక్టోబర్ 22న విడుదల చేశారు. అధికార కూటమి అయిన లిబరల్ డెమొక్రటిక్ పార్టీ (ఎల్‌డిపి) 311 స్థానాల్లో విజయం సాధించింది. దీంతో ప్రధాని షింజో అబే మరోసారి ప్రధానమంత్రి బాధ్యతలు చేపట్టారు. వీ

అసహజ మరణాల సూచి

సంకలనం: ఎస్. వెంకటేష్

మరణం ఎప్పుడయినా విషాద సూచకమే. మృతుల బంధువులకూ, మిత్రులకూ విచారకరమే కాని అందులోనూ మరణించిన మనిషి నిండు జీవితం గడిపి వయోభారంతోనే మరణిస్తే దాన్ని సహజ మరణంగా అంగీకరించి ఊరట పడవచ్చు. సగటు ఆయు ప్రమాణంలో సగం కూడా అనుభవించక ముందే మరణిస్తున్నారు. ఈ అసహజ మరణాలకు లెక్కలేనన్ని ఆర్థిక, సామాజిక, రాజకీయ కారణాలున్నాయి. మన పక్కనే మనతోనే ఉండే మనుషులు అర్ధాంతరంగా అసహజంగా అకాలంగా అదృశ్యమైపోతున్నారు. ఇటువంటి అసహజ మరణాలు ఇటీవలి కాలంలో విపరీతంగా పెరిగిపోతున్నాయి. ఇవి సామాజిక సంక్షోభానికి, సమాజం దిగజారుడుకు ఒక చిహ్నం. మన రాష్ట్రంలో సాలీనా ఈ రకంగా చనిపోతున్న వారి సంఖ్య వేలల్లోనే ఉంటుందని అంచనా. నిజానికి అసహజ మరణాలన్నీ అసహజ మరణాలుగా నమోదు కావడం లేదు గనుక ఈ సంఖ్య వాస్తవంలో ఒక భాగం మాత్రమే కావచ్చు. పత్రికలలో అచ్చయిన ఇటువంటి ఘటనలన్నిటినీ ఒక్కచోట నమోదు చేయాలని భావిస్తున్నాం. ఈ శీర్షిక ప్రతి నెల ఉంటుంది. అయితే రాష్ట్రంలో ప్రతి గ్రామంలో జరుగుతున్న సంఘటనలన్నీ ఇక్కడ రిపోర్ట్ కాకపోవచ్చు. కొన్నయినా మనల్ని ఆలోచింపజేస్తే, మనం మనచుట్టూ ఉన్న మనుషుల కోసం ఇంకాస్త బాధ్యతగాను, జాగ్రత్తగాను వ్యవహరిస్తూ మొత్తంగా పరిష్కారాలవైపు వెళ్లడానికి ఏమయినా తోడ్పడితే ఈ శీర్షిక విజయవంతమైనట్లే.

(సెప్టెంబర్ 1 నుండి సెప్టెంబర్ 30, 2017 వరకు తెలంగాణలోని 10 జిల్లాలు (1181), ఆంధ్రప్రదేశ్‌లోని 12 జిల్లాలలో (845) అసహజ మరణాల పాలైన వారి సంఖ్య 2026)

జిల్లా	ఆకలి	ఆత్మహత్యలు				చికిత్స అందక, అనారోగ్యం			గుర్తు తెలియని		హత్యలు		ప్రమాదాలు				పోలీసు కాల్పుల్లో		పోలీసులు, సైన్యం	మిస్సింగ్/ లాకప్ మరణాలు	ప్రకృతి వైపరీత్యాలు
		వ్యవసాయ రంగం	చేనేత రంగం	ఇతరాలు స్త్రీ	ఇతరాలు పు.	స్త్రీ	పు.	పి.	స్త్రీ	పు.	స్త్రీ	పు.	పనిచేసే స్థలంలో	కరెంట్	రహదారి	ఇతరాలు	ఉద్యమ కారులు	ఇతరులు			
(1)	(2)	(3)	(4)	(5)	(6)	(7)	(8)	(9)	(10)	(11)	(12)	(13)	(14)	(15)	(16)	(17)	(18)	(19)	(20)	(21)	(22)
ఆదిలాబాద్	1	3	–	22	29	9	12	4	3	3	2	2	1	2	22	29	–	–	–	2	2
హైదరాబాద్	–	–	–	7	13	3	4	5	–	–	2	2	2	3	16	12	–	–	–		
కరీంనగర్	–	1	–	5	13	2	7	2	1	3	1	3	9	4	14	9	–	–	–	–	1
ఖమ్మం	–	1	–	5	6	2	2	4	1	1	3	2	3	21	6	–	–	–	–	–	2
మహబూబ్‌నగర్	–	–	–	4	5	5	9	8	5	2	4	3	5	15	45	2	–	–	–	–	–
మెదక్	3	42	6	9	12	19	2	1	11	19	22	19	15	9	32	69	–	–	–	5	4
నల్గొండ	–	5	–	7	8	2	4	–	–	1	3	2	1	5	19	12	–	–	–	–	–
నిజామాబాద్	–	1	–	2	4	–	2	3	–	3	–	2	1	4	19	13	–	–	–	–	–
వరంగల్	1	22	9	8	11	16	6	14	1	12	16	19	22	16	22	39	–	–	–	6	4
వికారాబాద్	–	2	–	5	2	1	2	1	–	–	–	–	1	6	24	7	–	–	–	–	1
తెలంగాణ	**5**	**77**	**15**	**74**	**103**	**59**	**50**	**42**	**22**	**44**	**53**	**54**	**60**	**85**	**219**	**192**	**-**	**-**	**-**	**13**	**14**
అనంతపురం	–	4	3	19	18	4	3	9	–	2	–	3	16	11	37	1	–	–	–	–	–
చిత్తూరు	–	1	–	3	6	5	17	–	–	–	5	9	10	–	30	22	–	–	–	–	–
కడప	–	–	–	9	5	–	–	–	–	–	4	1	–	2	12	4	–	–	–	–	–
గుంటూరు	–	5	1	9	7	1	4	–	1	4	1	5	1	2	17	12	–	–	–	–	–
కృష్ణా	–	–	–	3	1	–	–	1	1	2	1	1	–	2	11	7	–	–	–	–	–
కర్నూలు	వివరాలు అందలేదు																				
తూర్పు గోదావరి	–	–	–	2	3	4	4	2	–	4	1	–	2	5	19	19	–	–	–	–	–
ప్రకాశం	–	1	–	4	5	13	12	5	–	1	2	1	–	5	19	14	–	–	–	–	–
శ్రీకాకుళం	–	–	–	4	7	7	10	2	2	1	3	1	5	7	21	13	–	–	–	–	3
పశ్చిమ గోదావరి	–	–	–	1	3	2	1	4	–	2	–	4	–	5	17	10	–	–	–	–	–
నెల్లూరు	–	–	–	2	3	5	4	3	1	2	3	1	2	4	15	11	–	–	–	–	2
విజయనగరం	–	–	–	2	11	1	–	2	1	–	2	2	–	2	14	11	–	–	–	–	–
విశాఖపట్నం	–	–	–	9	10	1	2	–	–	4	1	–	7	2	23	12	–	–	–	11	–
ఆంధ్రప్రదేశ్	**-**	**11**	**4**	**67**	**79**	**43**	**57**	**28**	**6**	**22**	**23**	**28**	**43**	**47**	**235**	**136**	**-**	**-**	**-**	**11**	**5**


వీక్షణం విడిప్రతి కొనుగోలు కోసం

మీ సమీపంలోని ఈ కింది న్యూస్‌స్టాల్‌లో వీక్షణం విడి(ప్రతి కొనుక్కోవచ్చు

రైజింగ్ సన్ న్యూస్ ఏజెన్సీ (సోల్ డిస్ట్రిబ్యూటర్)	ఆబిడ్స్, హైదరాబాద్	96666 80857
నవోదయ బుక్‌హౌస్, కాచిగూడ	హైదరాబాద్	90004 13413
సహచర బుక్‌మార్క్	బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్	98483 48173
బాల రాజేశ్వర బుక్ డిపో	నల్లకుంట బస్ స్టాప్	9705055738
వెంకటేశ్వర బుక్ స్టాల్, స్టేషనరీ	నల్లకుంట, శంకర్‌మఠ్	040-66131071
పస్ట్ లక్కీ పాన్ షాప్	విద్యానగర్ సిగ్నల్స్	9848672831
సుధాకర్ బుక్ స్టాల్	సన్‌మాన్ హోటల్ పక్కన, తార్నాక	9949337605
వెంకటేశ్వర బుక్ స్టాల్	రామ్‌నగర్ గుండు	9502964995
భవాని బుక్ స్టాల్	శివం రోడ్	9849836996
శ్రీభవాని బుక్ స్టాల్	శివం రోడ్ (ఇండియన్ బ్యాంక్ దగ్గర)	9640712555
ఓరియన్ బుక్ స్టాల్	అంబర్‌పేట్ (శ్రీరమణ టాకీస్ దగ్గర)	7702535137
అరవింద్ బుక్ స్టాల్	రామంతాపూర్ (టివి స్టూడియో ఎదురుగా)	8977995537
రెడ్డి బుక్‌స్టాల్	అశోక్‌నగర్, హైదరాబాద్	
నేషనల్ బుక్‌హౌస్	అబిడ్స్, హైదరాబాద్	9394495189
దుర్గా భవన్ బుక్‌స్టాల్	నాంపలి, హైదరాబాద్	9030656640
డైమాండ్ బుక్‌స్టాల్	నాంపలి, హైదరాబాద్	9885127491
రాజు రామ్‌దాస్ బుక్‌స్టాల్	మెహిదీపట్నం, హైదరాబాద్	7799244409
రిలెబుల్ బుక్ సెంటర్	నానల్‌గూడ, హైదరాబాద్	040-23512447
ఇస్పెక్ట్రం బుక్‌హౌస్	లంగర్‌హౌజ్, హైదరాబాద్	98486 68354
శ్రీలక్ష్మి బుక్‌స్టాల్	హైదర్‌గూడ, హైదరాబాద్	98855 81249
లక్ష్మణ్	చిక్కడపల్లి, హైదరాబాద్	93910 12051
మల్లిఖార్జున్ బుక్‌స్టాల్	దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్	90594 40756
సుధీర్ బుక్‌స్టాల్	తార్నాక, హైదరాబాద్	95426 04166
లడ్డు బుక్‌స్టాల్	పంజగుట్ట, హైదరాబాద్	99492 15135
వినోద్ బుక్‌స్టాల్	సరూర్‌నగర్, హైదరాబాద్	95536 03603
రాజ్ బుక్స్ స్టేషనరీ	ఓల్డ్ బస్‌స్టాండ్ దగ్గర, మెదక్ రోడ్, సిద్దిపేట్	87905 60097
బాల్‌రెడ్డి బుక్‌స్టాల్	ఆర్‌టిసి బస్‌స్టాండ్, మహబూబ్‌నగర్	98660 18829
శ్రీ స్వయం రాజరాజేశ్వర బుక్‌స్టాల్	ఆర్‌టిసి బస్‌స్టాండ్, హుస్నాబాద్	90592 85948
భాస్కర్ పాన్ షాప్ & జనరల్ స్టోర్	కోహెడ	95021 82545
భండారి కిష్టయ్య బుక్‌స్టాల్	ఫైర్‌స్టేషన్ దగ్గర, గోదావరిఖని	98497 93836
గణేష్ బుక్‌స్టాల్	కళాభారతి ఎదురుగా, కరీంనగర్	97019 99007
సాయిగణేష్ బుక్‌స్టాల్	టు టౌన్ పోలీస్ స్టేషన్ దగ్గర, కరీంనగర్	93979 94268
మహాలక్ష్మి బుక్‌స్టాల్	సిటీ బస్‌స్టాండ్, హన్మకొండ చౌరస్తా, వరంగల్	99893 30297
వినయ్ బుక్‌స్టాల్	ఆర్‌టిసి బస్‌స్టాండ్, మంచిర్యాల	94407 57503
పాండు బుక్ స్టాల్, కూల్ డ్రింక్స్	ఆర్‌టిసి కాంప్లెక్స్, మిర్యాలగూడ	98857 38144
శరత్ బుక్ స్టాల్	షాప్ నం. 3, ఆర్‌టిసి బస్‌స్టాండ్, హుజూరాబాద్	98662 73720
సత్యసాయి బుక్‌స్టాల్	ఖమ్మం	
మహాకవి శ్రీశ్రీ బుక్‌స్టాల్	ఆర్‌టిసి బస్‌స్టాండ్, పార్వతీపురం	73825 60366
మణి బుక్‌స్టాల్	సండేమార్కెట్, నెల్లూరు	73862 23538
గణేష్ పుస్తక ప్రదర్శన	గాంధీ రోడ్, ప్రొద్దటూరు	
పద్మావతి బుక్‌స్టాల్	ఆర్‌టిసి బస్‌స్టాండ్, అనంతపూర్	73965 09767
అనేక బుక్‌స్టాల్	ఏలూరు రోడ్డు, విజయవాడ	92472 53884
మైత్రీ బుక్‌హౌస్	మజీద్ వీథి, అరండల్‌పేట, విజయవాడ	98486 31604
రాజేశ్ బుక్ సర్వీస్	ఆర్‌టిసి బస్‌స్టేషన్ కాంప్లెక్స్, విశాఖపట్నం	99483 19842
వి. భాస్కర్ న్యూస్‌పేపర్ ఏజెన్సీ	డాబా గార్డెన్, విశాఖపట్నం	99482 90318
రాఘవేంద్ర బుక్‌స్టాల్	ఆర్‌టిసి బస్‌స్టాండ్, ఒంగోల్	90595 23091
శ్రీసత్యసాయి బుక్‌స్టాల్	ఆర్‌టిసి కాంప్లెక్స్, రాజమండ్రి	73860 66226, 94419 07321

VEEKSHANAM Telugu Monthly Journal of Political Economy and Society - 196 - November 2017 ● **ISSN 2231-6892**
● RNI Regn.No.APTEL/2003/11482 ● Published on 27/10/2017 ● Postal Regn. No. L II/RNP/HD/1100/2017-19

వర్ణం నుండి కులం దాకా



పేజీలు : **176**
వెల : **రు. 100**

యలవర్తి నవీన్ బాబు థీసిస్, అతని జ్ఞాపకాలు
ఇంగ్లీష్ మూల సంపాదకుడు: బచ్చు రమేశ్ బాబు
అనువాదం: ఎన్. రవి

ఛేంజ్ పబ్లికేషన్స్ గురించి

తెలుగు నేలపై ఎన్నో ప్రచురణ సంస్థలు ఉన్నాయి. అయినా భారతదేశ సామాజిక వ్యవస్థకు పట్టిన చీడ పురుగైన కులవ్యవస్థ గురించి మార్క్సిస్టు అవగాహనతో పుస్తకాలు వెలువరిస్తున్నవి తక్కువే. హిందూ మతోన్మాద ఫాసిస్టులు అధికారం చేజిక్కించుకున్న నేపథ్యంలో ఈ ఫాసిజాన్ని, మతోన్మాదాన్ని అన్ని పార్శ్వాల నుండి విశ్లేషించి అర్థం చేసుకోవటానికీ, దానికి వ్యతిరేకంగా పోరాడేందుకు తగిన విశ్లేషణా పరికరాలు అందించటానికీ పుస్తకాలు తెలుగులో తక్కువే.

ఈ నేపథ్యంలో కులసమస్యను మార్క్సిస్టు దృక్పథంలో అర్థం చేసుకోవడానికీ చర్చించడానికీ ఉపకరించే సైద్ధాంతిక పుస్తకాలను, దళితుల ఆత్మకథలను, కుల సమస్య కేంద్రంగా చేసిన ప్రగతిశీల రచనలను, హిందూమతోన్మాదం గురించిన రచనలనూ నేరుగా గానీ, అనువాదాలుచేసి గానీ ప్రచురించాలనే తలంపుతో "ఛేంజ్ పబ్లికేషన్స్" ఏర్పడింది.

ఈ విషయంపై తెలుగులో వస్తున్న పుస్తకాలను ఇంగ్లీష్‌లో వేయాలన్న ఆలోచనతో "ఛేంజ్ పబ్లికేషన్స్" పేరును ఎంచుకొన్నాము.

కులవ్యవస్థను ధ్వంసం చేయడానికి అవసరమైన సైద్ధాంతిక అవగాహనపై చర్చలకు మా ప్రచురణలు దోహదం చేస్తాయని ఆశిస్తున్నాము. అమరుడు యలవర్తి నవీన్ బాబు సైద్ధాంతిక రచన "వర్ణం నుండి కులం దాకా" మా మొదటి ప్రచురణగా వెలువడటం మాకు గర్వకారణం.

– ప్రచురణకర్తలు

ఛేంజ్ పబ్లికేషన్స్
ఎ–1, స్వేచ్ఛ అపార్ట్‌మెంట్స్,
రెడ్ బిల్డింగ్ దగ్గర,
బాగ్ అంబర్‌పేట,
హైదరాబాద్ – 500013
email: changepublications2017@gmail.com

ప్రతులకు అన్ని ప్రముఖ పుస్తక షాపులు
వీక్షణం దగ్గర కూడా దొరుకుతాయి

Date of Posting : 29th, 30th

Advt.

Edited, printed, published and owned by N. Venugopal Rao, Printed at Charitha Impressions, Azamabad, Hyderabad - 500 020
and Published at 3-6-394, Mythri Residency, Street No. 3, Himayatnagar, Hyderabad 500 029. Editor : N. Venugopal Rao